


ఇతర్లు గుర్తించేలాంటి తెల్లని వంటి చాయను రాధకి సహజంగా, మృదువుగా సమకూర్చింది ఫెయిర్ అండ్ లవ్‌లీ... అదెలాగో చదవండి.


దీపం వెలిగించి ప్రార్థించింది రాధ... తన మీద బంగారు జల్లు కురిపించినందుకు కృతజ్ఞతతో మెరిసిందామె మేను. ఫెయిర్ అండ్ లవ్‌లీ మహాత్యంతో ఆమెకి వచ్చింది తెల్లని, నునుపైన వంటి చాయ. ప్రతీ అమ్మాయీ కనే కలే అది. రాధ ఫెయిర్ అండ్ లవ్‌లీని వాడటం ప్రారంభించి కేవలం రెండు నెలలే అయింది. "ఎంత పసిడి వన్నెతో వికసించింది నీ సొగసు" అంటూ గునగుసలాడిన రమేష్ మాటలే ఇప్పుడామె చెవుల్లో ఇంకా మారుమోగుతున్నాయి.

రాధ లాగే మీరు కూడా 'తెల్లని వంటి చాయ' అనే కలని నిజం చేసుకోవచ్చు—ఫెయిర్ అండ్ లవ్‌లీతో.


ముఖ్యమైన వైజ్ఞానిక విజయం

యిర్ అండ్ లవ్‌లీ... మీ వంటిని సహజమైన లో తెల్లబరచటానికి దీనిలో వుంది ఓ సాటిలేని ర్ములా—ఇది ముఖ్యంగా రెండు విధాల చేస్తుంది. ఒకటి, ఇది చర్మం అడుగున పనిచేసి రీరం స్వతహాగా లోలోనే నల్లబడటాన్ని


ఫెయిర్ అండ్ లవ్‌లీ వాడక ముందు


ఫెయిర్ అండ్ లవ్‌లీ వాడిన తర్వాత

అరికడుతుంది—ఇంకే క్రీమూ చెయ్యలేని తీరులో.



రెండు, దీని డబల్ సన్‌స్క్రీన్ చర్య, నల్లబరిచే సూర్య కిరణాల నుంచి చర్మాన్ని కాపాడుతుంది. అంచేత 6 నుంచి 8 వారాల్లో పైకొచ్చే కొత్త చర్మ పొరలు మరింత మెరుగైన చాయ కలిగి వుంటాయి. మీరు ఫెయిర్ అండ్ లవ్‌లీని నియామానుసారంగా రోజుకు రెండుసార్లు ఉపయోగిస్తూంటే, మీ వంటి చాయ ఎంతో అందంగా, మృదువుగా, తెల్లగా అలాగే నిలిచి వుండటం ఖాయం.

ఉపయోగించే పద్ధతి:

ముఖం, మెడ, చేతులు కడుక్కున్నాక, వాటి మీద ఫెయిర్ అండ్ లవ్‌లీ క్రీము చుక్కచుక్కలుగా రాయండి. ఇప్పుడు వేళ్లను ఎగువకు రుద్దుతూ నెమ్మదిగా మాలిష్ చేయండి. ఫెయిర్ అండ్ లవ్‌లీ పనిచేయటం ప్రారంభించగానే మీకు కొద్దిగా జిమజిమలాడవచ్చు. భయపడకండి, అది తొందరగా తగ్గిపోతుంది.

సులభంగా లోనికి ఇంకుతుంది

ఫెయిర్ అండ్ లవ్‌లీ ఇంతకు ముందుకన్న ఇప్పుడు మృదువుగా, నేవళంగా ఉంటుంది. అది చర్మం అంతటా మరింత సమానంగా పరుచుకొని, మరింత సులభంగా లోనికి ఇంకుతుంది. త్వరలోనే ఆ తేడాని మీరు అనుభూతి చెందుతారు... కంటితో చూస్తారు కూడా!

మీరు ఫెయిర్ అండ్ లవ్‌లీ గురించి ఇంకా ఏమైనా అడిగి తెలుసుకోవాలనుకుంటే, ఈ చిరునామాకు వ్రాయండి: శ్రీమతి కవితా కుమార్, ఫెయిర్ అండ్ లవ్‌లీ అడ్వయిజర్, పి.ఓ. బాక్స్ 758, బొంబాయి-400 021.

కొత్తది! మరింత మృదువైన
ఫెయిర్ అండ్ లవ్‌లీ
వంటి చాయిని తెల్లబరిచే క్రీమ్



వంటి చాయను తెల్లబరుస్తుంది సహజంగా, మృదువుగా... ఇతర్లు గుర్తించేలాగ!

LINTAS FAL 50 2720 TL

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి



ఉత్తరాలు

"ముఖచిత్రం"

నవ్యనాగరికతకు ప్రతీకగా
నవ యవ్వనానికి మెరుగులు దిద్దుకుని
నగుమోములో అమాయకత్వాన్ని నింపుకుని
బుంగమూతితో దొంగచూపు చూస్తున్న
జాతీయ అవార్డు గ్రహిత
ఆరుకోట్ల ఆంధ్రుల అభిమాన నటి
ఊర్వశి సుహాసిని ముఖచిత్రం
అత్యంత ఆకర్షణీయంగా ఉంది

– మంతెన విజయలక్ష్మి, విజయవాడ

సీరియల్స్

ఆంధ్రపత్రిక'లో స్వర్గీయ శ్రీ విశ్వనాద సత్యనారాయణ' గారిచే రచించబడిన "వేయి పడగలు" అన్న నవల ధారావాహికంగా ప్రచురిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది ఈ నవల కొంత మంది జీవితాలకి పారం నేర్పుతుంది

– మహేంద్రవాడ ప్రసాద్, పి తమ్ము, రాజమండ్రి

కథలు

'అస్థిపంజరం" కథ ఆలోచింప జేసేదిగా ఉన్నది కథలో అస్థిపంజరంగా వర్ణించబడిన వారు మన సమాజంలో ఇంకనూ ఉన్నారు రచయితకు నా అభినందనలు – కల్లూరు పద్మావతి, మైల్వరం

★ ★ ★

నటి సుహాసిని ముఖ చిత్రంతో వెలువడిన "ఆంధ్రసచిత్ర వారపత్రిక ఆకర్షణీయంగా వుంది

"అస్థిపంజరం , 'పుత్రేషణ" కథలు చాలా బాగున్నాయి –ఎగినాటి రవీందర్, అమ్మాపాలెం

హర్షదాయకం!

సినిమారంజని ద్వారా, మన దక్షిణాది అందాల అభిమాన తారలు, తమ జన్మదిన సందర్భంగా తీస్కొన్న నిర్ణయాలు నిజంగా హర్షదాయకం! సినిమా తారలంటే వాళ్ళ సరదాలు, వాళ్ళ గొప్పలు, అని అపోహపడే సామాన్య ప్రజలకు, ఈ విధంగా మన తారలు ముందుకు వచ్చి సహాయం చేయడం నిజంగా మెచ్చుకోదగినది ఇదే విధంగా మరి కొందరు నటీనటులు, ముందుకు వచ్చి, ప్రజలు మెచ్చే రీతిలో కొన్ని కానుకలు ఇస్తే, ఇంకొంత మంది అనాదలు, అబాగ్యులు, బీదలకు సహాయ పడిన వారవుతారు

– సునీతామూర్తి, కొపోలి, (మహారాష్ట్ర)

ధర్మపథం

తల్లి దండ్రులు తమ బిడ్డలను తగిన పాళ్ళలో వాత్సల్యంతోనూ, తమ యందు బయ భక్తులు ఉండే విదంగానూ ఉండడం అవసరం యీ విషయాన్ని బయవాత్సల్యాలు ధర్మపథం శీర్షిక ద్వారా బులుసు వేంకట రమణయ్య గారు చక్కగా వివరించారు – జిట్టా రమణిమోహన్, కడప

న్యూఢిల్లీ లేఖ

విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ గురించి వ్రాసిన జయదుబాషి లేఖ చాలా బాగుంది వారికి నా అభినందనలు

– పీలా వి వి నాగేశ్వరరావు, అనకాపల్లి

శీర్షికలు

ఈ కాలం పెళ్ళిళ్ళు, చిన్నారి బాలల దీన గాథలు శీర్షికలు ఉత్సాహంగా చదివించేట్టుగా ఉన్నాయి

– రావెళ్ళ శ్రీనివాసరావు, బలిజేపల్లి

వ్యాసాలు

విద్యా వ్యవస్థలో విక్రమార్కుడయిన శ్రీ సి.వి ఎన్ ధన్‌గారి గూర్చి వ్యాసం బాగుంది సరికొత్త సైన్స్‌క్విజ్ ఆసక్తికరంగా వుంది

– టి జ్యోత్స్న, బళ్ళారి ◘

పై వారమే

దీపావళి సంచిక

కథల పోటీ ఫలితాలు

బహుమతి పొందిన కథలు

ప్రత్యేక వ్యాసాలు, శీర్షికలు, కార్టూన్‌లు

తారల దీపావళి కబుర్లు

విజయశాంతి, రాజేంద్రప్రసాద్, బేబీ శాలిని

ఎక్కువ పేజీలు – వెల మామూలే!

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాధకుడు . (1938-1972)

16-22 అక్టోబర్ '87
శ్రీ ప్రభవ నామ సం ఆశ్వయుజ బ నవమి
సంపుటము 80 : సంచిక 8

ముఖ్య సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు
మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు	2.75.
పోస్ట్‌లో 6నెలల చందా	రు	80 60
పోస్ట్‌లో 12నెలల చందా	రు.	161 20

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003


విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి రమ్యకృష్ణ
(ఫొటో కె ఆర్ వి భక్త)

కథలు :

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు :


దీపావళి
శుభాకాంక్షలు
అలవిగాని ఆశను రేకెత్తించేది
స్వస్తిక్స్
ఇన్‌స్టంట్ గులాబ్ జామూన్ మిక్స్
దీపావళి శుభాకాంక్షలు
స్వస్తిక్స్ కుటుంబమునుండి
swastiks
SUPERFINE INSTANT GULAB JAMOON MIX
15 minutes jamoon

కలి మింగిన వెలగపండు!

జ్యూరిచ్ నగరంలో క్షౌరశాలల కన్నా ఎక్కువ బ్యాంకులున్నాయి జ్యూరిచ్ నగరంలో స్విస్ పౌరులు క్షౌరం కోసం స్టాక్‌హోమ్ దాకా వెళ్ళడానికి ఇది కూడా ఒక కారణమనుకుంటాను ఐతే స్విస్ పౌరులు ఎక్కడికి బడితే అక్కడికి వెళుతూనే ఉంటారనుకోండి ఈ మధ్య భారతీయులు కూడా అట్లాగే వెళుతున్నారు అందువల్లనే నాకు జ్యూరిచ్‌లో అజితాబ్ బచ్చన్ పెద్ద పెట్టె పట్టుకుని తిరుగుతూ కనబడినా నేను ఆశ్చర్య పోలేదు ఆ పెట్టె భారతదేశంలో ఉద్యోగులకు జీతాలిచ్చే క్యాషియర్లు డబ్బు తీసుకొచ్చుకోవడానికి ఉపయోగించేటటువంటి దానిలా ఉంది

బచ్చన్ సోదరులు నాకంతగా తెలియదు గాని, ఈ మధ్య కాలంలో వాళ్ళు చాలా ఇంటర్వ్యూలిచ్చి ఉన్నారు గనుక బచ్చన్ సోదరులలో చిన్న వాణ్ణి గుర్తించడం నాకు కష్టం కాలేదు ఐతే ఆయన చాలా అసాధారణమైన పద్ధతిలో నిర్లిప్తంగా ఉన్నాడు పత్రికలు చెప్పినట్లుగా చాలా ఎక్కువ డబ్బు సంపాదించిన మనిషి లాగా లేడు నేను ఆయనను ఇబ్బందేమిటని అడిగాను

'ఇబ్బందేమీ లేదు నేనిక్కడికి ఒక సినిమా నిర్మించడానికి వచ్చాను' అని అజితాబ్ అన్నాడు

ఏం సినిమా? అని నేనడిగాను నా మిత్రుడు రామ్ జర్మలానీ ఆ ప్రశ్నలన్నీ అడిగినటువంటి పద్ధతిలో కాదనుకోండి

అది ఐన్‌స్టీన్ గురించి మేము ఐన్‌స్టీన్ మీద ఓ సినిమా తీయాలనుకుంటున్నాం అన్నాడాయన


బచ్చన్ సోదరులకు 'హఠాత్తుగా అణుశక్తి మీద ఆసక్తి కలిగిందని నాకు తెలియలేదు కాని విచిత్రమైనటువంటి విషయాలు జరుగుతుంటాయి గదా సినిమా ఎవరు తీయబోతున్నారని నేను అజితాబ్ నడిగాను

అది ఇంకా నిర్ణయించలేదు కాని ఆవిషయంతో కొంచెం పరిశోధన చేయడానికే నేనిక్కడికొచ్చాను మీకు తెలుసు గదా, ఐన్‌స్టీన్ జ్యూరిచ్‌లో నే పుట్టాడు అందుకే నేనిక్కడ ఒక ఇల్లు తీసుకున్నాను ఐన్‌స్టీన్ బంధువులను కలుసుకోబోతున్నాను అన్నాడాయన

ఇది నాకు కొత్త విషయం! నాకు తెలిసినంత వరకూ ఐన్‌స్టీన్ జర్మనీలో పుట్టాడు జ్యూరిచ్‌లో కాదు ఆయన బంధువులెవరూ స్విట్జర్లాండ్‌లో లేరు హిట్లర్ అధికారాని కొచ్చిన తర్వాత వాళ్ళందరూ అమెరికాకు వెళ్ళిపోయారు కాని అది నాకు సంబంధించిన వ్యవహారం కాదు కదా పరిశోధన ఎంతదూరం వచ్చిందని నేను అజితాబ్‌ను అడిగాను

నన్నక్కడే వేచి ఉండమని చెప్పి ఆయన రోడ్డవతల ఉన్న బ్యాంకులో దూరాడు ఆ బ్యాంకు రైల్వేస్టేషన్ ఎదురుగా ఉంది మేము అంతవరకూ ఆ స్టేషన్ కాఫీషాపులో కాఫీ తాగుతూ కూచున్నాము

పదిహేను నిమిషాల తర్వాత ఆయన బైటికొచ్చే సరికి ఆయన ముఖంలో విచారం ఇంకా ఎక్కువయింది కాని ధైర్యంగా కనబడే చిరునవ్వును ఆయన ముఖానికి పులుముకున్నాడు ఐన్‌స్టీన్



న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

గురించి మా సంభాషణ మళ్ళీ కొనసాగించాం సినిమాకు పెట్టుబడి ఎవరు పెడుతున్నారని నేను ఆయనను అడిగాను

స్టాక్ హోమ్ నుంచి రావలసినటువంటి కొందరు వ్యక్తుల కోసం నేను ఎదురు చూస్తున్నాను' అని ఆయనన్నాడు చూడగా వాళ్ళకు కూడా ఐన్‌స్టీన్ గురించి సినిమా పై ఆసక్తి ఉన్నట్లున్నది. పెట్టుబడిలో ఎక్కువ భాగం వాళ్ళే సమకూరుస్తున్నట్లున్నారు మొత్తం వ్యవహారం మీద నాకు కుతూహలం కలిగి ఆ పెట్టుబడి ఎంత ఉండవచ్చునని అడిగాను

దాదాపు 50 కోట్ల రూపాయలు అని ఆయనన్నాడు

'అది చాలా పెద్ద మొత్తం– ఐన్‌స్టీన్ సినిమాకైనా సరే ఎక్కువే అమెరికన్‌లకు కూడా ఈ సినిమాలో ఆసక్తి ఉందా అని నేను అజితాబ్‌ను అడిగాను

'ఔనౌను విన్ ఆ తర్వాతేదో ఉంది ఆ పేరు గల భారతీయుడు ఒకాయన అమెరికాలో ఉన్నాడు సినిమా విషయంలో ఆయనకు ఆసక్తి ఉంది నిజానికి త్వరలో ఆయనిక్కడికి రానున్నాడు స్వీడన్‌కు చెందిన మరి కొంత మందితో కలిసి అని ఆయనన్నాడు

విన్ చడ్డా ది పరిచితమైనటువంటి పేరే. కాని నాకు తెలిసి నంతవరకు ఆయన ఆయుధాల అమ్మకం వ్యాపారంలో ఉన్నాడు గాని సినిమా రంగంలో లేడు ఏదో కొంచెం అర్థమయినట్లయి, స్వీడన్ నుంచి వచ్చేటటువంటి వాళ్ళు నోబెల్‌కు చెందిన వాళ్ళేనా అని అడిగాను

"ఔను. మీరు సరిగ్గానే ఊహించారు కాని మీరెట్లా ఊహించ గలిగారు?" అన్నాడాయన

నోబెల్ వాళ్ళకు బహుమతులివ్వడంలో ఆసక్తి ఉందని వాళ్ళు అటువంటి బహుమతి నొకదాన్ని చాల కాలం క్రితం ఐన్‌స్టీన్ కిచ్చారని, కాని, వాళ్ళు సినిమాలకు కూడా పెట్టుబడి పెడుతున్నారనేది నాకు కొత్త విషయమని నేను వివరించాను

అజితాబ్ చికాకు పడడం మొదలు పెట్టాడు.

మన్నించమంటూ మళ్ళీ బ్యాంకులోకి వెళ్ళాడు రోడ్డు దాటుతుంటే ఓ పెద్ద కారు అయన మీది నుంచి పోయినట్టే కనిపించింది కాని సమయానికి ట్రాఫిక్ లైట్ల రంగు మారడంతో ప్రమాదం నుంచి బయట పడి బ్యాంకు లోకి వెళ్ళగలిగాడు

చాలా సేపటి వరకూ అయన తిరిగి రాలేదు అందుకని నేనే ఆయనను వెతుకుతూ వెళ్ళాను ఇన్నాళ్ళూ నేను ఐన్‌స్టీన్ అభిమానిగా ఉన్నాను కాని ఆ గొప్ప శాస్త్ర వేత్త చదువుకున్న, చదువు చెప్పిన జ్యూరిచ్ నగరం లో నే మరొక ఐన్‌స్టీన్ అభిమానిని కలుసుకోవడం ఇదే మొదటి సారి.

బ్యాంకు మేనేజర్‌తో ఏదో విషయం గురించి అజితాబ్ వాదిస్తున్నాడు నేనదేమిటో అర్థం చేసుకోలేక పోయాను' అజితాబ్ ఇంగ్లీషులో మాట్లాడుతున్నాడు బ్యాంకు మేనేజర్ జర్మన్‌లో అరుస్తున్నాడు అరవడం అంటే పూర్తిగా అరవడం కాదనుకోండి, దాదాపుగా అంతే. బ్యాంకులో ఉన్న వాళ్ళందరూ వాళ్ళనే చూస్తున్నారు.

అంకెల ఖాతాలను గురించి, అటువంటి విషయాలను గురించి చాలా సంగతులు విని ఉన్నప్పటికీ స్విస్ బ్యాంకు లోపలికి అడుగు పెట్టడం నాకదే మొదటిసారి సూరత్, భూలేశ్వర్‌లకు చెందినటువంటి బాన బొజ్జల మనుషులు లోపలి కొచ్చి, కౌంటర్ల దగ్గర ఉన్న స్విస్ యువతుల చెవుల్లో ఏవో అంకెలు గుసగుసలాడు తున్నారు




వాళ్ళు కాగితం ముక్కల మీద ఏదో రాసుకుని ఒక పెద్ద తాళం ఉన్న ద్వారంలోంచి లోపలికి వెళుతున్నారు కొన్ని నిమిషాల లోపే తిరిగి వచ్చి ఆ బాన కడుపుల వాళ్ళతో మళ్ళీ ఏదో గుసగుసలాడుతున్నారు వాళ్ళు ఒక చెక్ బుక్ లాగా కనిపించే దాన్ని అడిగి తీసుకుంటున్నారు తర్వాత వాళ్ళు బ్యాంకులో నో, పక్కన ఉన్న రెస్టారెంట్ లో నో డబ్బు వచ్చే వరకూ వేచి ఉంటున్నారు జేబుల నిండా నోట్లు నింపుకుని పల్చని స్విస్ కొండ గాలిలోకి కదిలి వెళ్ళి పోతున్నారు

మేనేజర్‌తో చాల సేపు మాట్లాడి తిరిగి వచ్చే సరికి అజితాబ్ ముఖంలో నెత్తురు చుక్క లేదు చేతులు వణుకుతున్నాయి నేనాయన చేతిని పట్టుకుని రైల్వే కాఫీ షాపులోకి మళ్ళీ తీసుకెళ్ళాను ఒక 'కపూచినో' తెమ్మని చెప్పాను

"వెధవలు' అన్నాడు అజితాబ్. బ్యాంకు మేనేజర్‌ను, సిబ్బందిని తిడుతున్నాడని నేననుకున్నాను

నాకు పూర్తి కథ తెలియలేదు గాని చూడగా ఆయన ఖాతా రద్దయి పోయినట్టున్నది డబ్బంతా ఎవరో తీసేసుకున్నట్టున్నది ఆయన ఖాతాలో ఇప్పుడొక్క పైసా అయినా లేదు ఆ ఖాతా మూసేయబడింది. ఆయనను కోటీశ్వరుడిని చేసిన వాళ్ళే ఇప్పుడు ఆయనని చిల్లిగవ్వకు కొరగాకుండా చేశారు

కాఫీకి డబ్బులు నేనే ఇచ్చాను ఇద్దరమూ బైటికొచ్చాం. అజితాబ్ ఇంకా జ్యూరిచ్‌లో నే ఉన్నాడు. ఆయన గురించి చాలా కాలంగా మనకేమీ వినబడక పోవడానికదే కారణం □





రావినూతల సువర్ణాకన్నన్

(గత సంచిక తరువాయి)

విషయం విని పిడుగు పడ్డట్టు చూసింది చందన విసురుగా తల్లిదగ్గరి కొచ్చి–

'నేను విన్నది నిజమేనా?' అంది గద్దించినట్టు

"ఏ సంగతి?" శాంతంగా అంది మమతాదేవి

"నా పెళ్ళి సంగతి!"

"నిజమే!"

"నేనీ పెళ్ళి చేసుకోను!" అంది అరిచినట్టు

తల్లి మాట్లాడలేదు

"అమ్మా! వినిపిస్తోందా?"

"ఆ!"

"నిజంగానే నేనిప్పుడు పెళ్ళి చేసుకోను!'

"నిన్ను ఎప్పుడు చేసుకుంటావూ అని ఎవరూ నీదగ్గరికొచ్చి అడగలేదు' కఠినంగా అంది మమతాదేవి.

"అంటే నా కిష్టం లేకుండానే నా పెళ్ళి చేస్తారా?"

"అదంతా నాకు తెలియదు మన సాంప్రదాయ ప్రకారం, మన అంతస్తుకు తగ్గట్టుగానూ చేస్తారని మాత్రమే తెలుసు రెండు మూడు రోజుల్లో నేనూ, మీ నాన్నగారూ అత్తా వాళ్ళింటి కెళుతున్నాం లగ్నాల విషయం మాట్లాడ్డానికి!'

"నాకు విక్రమ్‌ని చేసుకోవడం ఇష్టం లేదు!"

ఎప్పట్నించి?" చివ్వున తలెత్తి గంభీరంగా అంది మమతాదేవి. చందన మాట్లాడలేదు

"మొన్నటిదాకా" బావా బావా' అంటూ విక్రమ్ వెంట తిరిగే దానివిగా ఇప్పుడెందుకిష్టం లేదు? మళ్ళీ ఆవిడే అంది

అతనంటె ఇష్టం లేక కాదు అతనితో పెళ్ళి మాత్రమే ఇష్టంలేదు!" మొండిగా అంది చందన

మమతాదేవి మొహం మరింత కఠినంగా అయి పోయింది చందనా! ఇంకా నువ్వు పసి పిల్లవికాదు మనమేమిటో మన సాంప్రదాయమేమిటో నేను నీకు వేరే చెప్పక్కర్లేదు నీకు, విక్రమ్‌కి పెళ్ళని మొదట్నించీ అనుకుంటున్న విషయమే నువ్వూ నాకిష్టం లేదని చెప్పలేదెప్పుడూ ఇప్పుడు హఠాత్తుగా కాదంటే పరిణామాలు చాలా దారుణంగా వుంటాయి అందుకే ఈ విషయం గురించి ఇంక తర్కించకు! గంభీరంగా అంది

తెలిసీ తెలియని వయస్సులో అభ్యంతరం చెప్పలేదేమో! కానీ . నా కిప్పుడు బావంటే ఇష్టం లేదు

'చందనా! కోపంగా అంది మమతాదేవి

'అవును నాకు విక్రమ్‌ని చేసుకోవడం ఇష్టం లేదు నేను కోరుకున్నదీ, ప్రేమించిందీ ' ఆమె మాట పూర్తి కాకుండానే కూతురి నోరు మూసేసి–

'ఇంక మాట్లాడకు ఇంతకు మించి మాట్లాడితే నీ మూలంగా కొన్ని ప్రాణాలు బలైపోతాయి!' కఠినంగా అంది మమతాదేవి

కానీ ' గొణిగినట్టు ఏదో అనబోయింది చందన

ఒక్క మాట జాగ్రత్తగా విను! కూతురి నోటి మీది నుంచి చేతిని తీసి మెల్లగా అంది తల్లి

బేలగా చూసింది చందన

'మీనాన్నగారు నువ్వు తన రక్తం పంచుకుని పుట్టిన దానివి కాబట్టి తనలాగే చక్రవర్తి కొడుకునే కోరుకుంటావని అనుకుంటున్నారు నువ్వు ఆయన ఆశల్ని నట్టేట ముంచావంటే నీలో ప్రవహించేది ఆయన రక్తమేనా అన్న అనుమానం ఆయన కొచ్చినా ఆశ్చర్యం లేదు!, అందుకే ఈ విషయాన్ని బాగా గుర్తుంచుకో! అనేసి కూతుర్ని వదిలించుకుని వెళ్ళిపోయింది మమతాదేవి

తల్లి నోటంట వచ్చిన ఘోర పదజాలానికి కొయ్యబారి పోయిన చందన అలాగే కూలబడిపోయి భోరుమంది

అలా ఏడుస్తూ ఎంతసేపుందో దాయమ్మ వచ్చి తట్టేవరకు అలాగే వుండి పోయింది చందన

చందమ్మా! మెల్లగా పిల్చింది దాయమ్మ వినిపించినా వినిపించ నట్టుండి పోయింది చందన

జరిగిన కథ- 11· చందనను బైట తిరగకుండా కట్టడి చేస్తారు చందనకు రసన్‌తో స్నేహం ఉన్నట్టు మమతాదేవికి తెలుస్తుంది రహస్యంగా రసన్‌ను కలిసిన చందన రసన్‌ని విడిచి ఉండలేని స్థితికి చేరుకుంటుంది తండ్రి నడిగి చిత్రలేఖనం నేర్చుకోవడం ప్రారంభిస్తుంది రసన్‌ను· రాజ్యం నుంచి పంపేయడానికి మమతాదేవి చేసిన ప్రయత్నాలు ఫలించి ఆమె పుట్టింటి రాజ్యంలో దేవాలయ అలంకరణకు రసన్‌ను తీసుకు పోతారు చందన, విక్రమ్‌ల పెళ్ళి ప్రయత్నాలు మొదలవుతాయి





"ఏం? నీకు పెళ్ళి వయసు రాలేదని నీ ఉద్దేశమా?" అమాయకంగా అంది దాయమ్మ

క్షణం తికమక పడింది చందన

'చెప్పు' ఎందుకిష్టం లేదు?" మళ్ళీ అంది దాయమ్మ



"ఇదంతా కోపమే?" చిన్నగా నవ్వుతూ అంది దాయమ్మ ఆమెని మమతాదేవే పంపింది కూతురికి కాస్త నచ్చజెప్పి బోజనానికి తీసుకురమ్మని

"కోపంకాదు! నాకర్మకి నేనేడుస్తున్నాను!" కోపంగా అంది చందన

ఆ పిల్ల మాటలికి మరీ నవ్వొచ్చింది దాయమ్మకి

"సరేలే! లే! అన్నం తిందువుగాని! అంది నవ్వును పెదవుల్లోనే దాచుకుని

'నాకక్కర్లేదు!"

"ఏం? ఎందుకొద్దు?'

"నాకు ఆకలిగా లేదు!

అయినంతే తిందువుగానిరా!"

"ఒద్దు! ఒద్దు! ఒద్దు!" చిరాగ్గా అంది చందన

"చందమ్మా!" మంచం పక్కనే చతికిల పడి ఆమె తలమీద చెయ్యి వేసి మృదువుగా పిల్చింది దాయమ్మ

చందన మాట్లాడలేదు

ఆమె కంటి నుంచి నీరు మాత్రం ధారగా కారుతోంది

"నీ బాధేమిటో నాకు చెప్పుతల్లీ! అంది దాయమ్మ

"నీకు తెలియకుండానే వుందా?" చురుగ్గా అంది చందన

"ఉఁహూఁ! నిజంగానే తెలియదు!

"నాకు పెళ్ళి చేస్తారట!

"అయితే?"

'నాకు అప్పుడే పెళ్ళి చేసుకోవడం ఇష్టం లేదు

మంజీరనాదం

"అదికాదు దాయమ్మా!.... నేను.... రసన్ని ప్రేమిస్తున్నానని నీకు తెలియదూ?" చటుక్కున లేచి కూర్చుని అంది చందన

తుళ్ళి పడింది దాయమ్మ

"ఏమిటీ?" అంది అర్థం కానట్టు.

"రసనంటే నాకు చాలా ఇష్టం! అతనిక్కూడా నేనంటే ప్రాణం! . నన్నొదిలి ఒక్క రోజైనా వుండలేడు! నేనూ అంతే!. కానీ ... అమ్మేమో .. అతన్ని . తాతగారి ఊరు పంపేసింది నువ్వే చెప్పు దాయమ్మా! ఇదేమైనా న్యాయంగా ఉందా?.. " కాస్త ఆవేశంగానూ, కాస్త ఆవేదనగానూ అంది చందన

దాయమ్మ మొహం తెల్లగా పాలి పోయింది ఇంతవరకు ఆమె అనుమానించిందే తప్ప. రసన్ పట్ల చందనకి ఇంత బలమైన ఆకర్షణ వుందని తెలియదు

"మాట్లాడవేం దాయమ్మా? . రసన్‌ని నేను కోరుకోవడంలో తప్పేమైనా ఉందా?" మళ్ళీ అంది చందన

దిగులుగా చూసింది దాయమ్మ

"దాయమ్మా! అమ్మకి నువ్వు సర్దిచెప్పవూ? నీ మాటంటే అమ్మకెంతో నమ్మకం, గౌరవం." రసన్ లేకుండా నేను బతకలేను దాయమ్మా! "జాలిగా అంది.

"అదెలా కుదురుతుందమ్మా! మీది రాజవంశం, రాజావారికి నువ్వు ఒకే కూతురివి! .. అంటే ఈ రాజ్యానికి కాబోయే మహారాణి వన్నమాట! అలాంటప్పుడు మన రాజ్యంలో సామాన్య ప్రజలో పుట్టిన రసన్ని చేసుకోవడం ఎక్కడైనా జరిగే పనేనా? .. ఇది లోకం హర్షిస్తుందా?. రాజ్య ప్రతిష్ఠ ఏమై పోతుంది?" అనునయంగా అంది దాయమ్మ.

అయితే మనసులో మాత్రం తానా రోజు రాణీకి తెలియకుండా తోటకి ఈ పిల్లని తీసి కెళ్ళడం చాలా పొరపాటని గ్రహించింది.

"ఇందులో ప్రతిష్ఠ పోవడానికేముంది దాయమ్మా! రసన్ వాళ్ళది కూడా మంచి వంశమే!" అమాయకంగా అంది చందన


"కానీ.... రాజవంశం కాదుగా?"

"నేను రాణినైతే అతను రాజు ఎలాగూ అవుతాడు!"

"బొగ్గు నెంత కడినా తెల్లగా అవదమ్మా!"

"అంటే... రసన్ బొగ్గా?" తీక్షణంగా అంది చందన ఆపిల్ల మాటకి నవ్వొచ్చింది దాయమ్మకి.

"ఆవేశపడకు తల్లీ!.... నువ్వు చిన్నదానివి. నేను చెప్పేది నీకు తెలియని లోకరీతిని గురించి!" అంది.



"ఏమిటా లోకరీతి?.... ప్రేమించిన వాళ్ళ్ని పెళ్ళి చేసుకోవడం నేరమంటుందా ఈలోకం?... ఇష్టం లేని వ్యక్తిని కట్టుకుని నూరేళ్ళ నిండు జీవితాన్ని. . నాశనం చేసుకోమంటుందా ఈలోకం?.. చెప్పు దాయమ్మా!" ఆవేశంగా అంది చందన

"అదికాదు చందమ్మా..... ర స న్...."

"బొగ్గంటావ్! రాజవంశస్థుడు కాదంటావ్! అంతేనా? .. కానీ దాయమ్మా! నేను చెప్పేది జాగ్రత్తగా విను! రసన్ బొగ్గయినా ఎలాంటి వంశంలో పుట్టిన వాడైనా అతనే నాక్కావాలి! పెళ్ళంటూ చేసుకుంటే అతన్నే చేసుకుంటాను! ఇది హర్షించని లోకం నాకు వద్దు!.... కానీ దాయమ్మా! రత్నం కూడా బొగ్గులోంచే వచ్చిందన్నది మాత్రం మర్చిపోకు!" ఆవేశంగా అనేసి చరచరా గదిలోంచి బైటికెళ్ళి పోయింది చందన

"ఈపిల్ల . మా చందమ్మేనా ." అన్నట్టు నిర్ఘాంత పోయి నోటి మాట రాక అలాగే నిల్చుండి పోయింది దాయమ్మ

* * * * * * * * * *

రసన్ నిరాసక్తిగా వెళ్ళి పరిసరాలు చూసుకున్నాడు.

ఆలయం తయారయ్యే లోగా రాజ మహల్లోనూ విశ్రాంతి గృహంలోనూ చిత్రించమని కోరాడు రాజు

తప్పనిసరిగా పక్క అడవుల్లో కెళ్ళి ఏవో పసర్లు తెచ్చుకుని రంగులు తయారు చేసుకున్నాడు.

అతను తయారు చేసుకున్న రంగులు యుగాలయినా వెలవ్వు!. .. ఆప్రత్యేకత అతనిలో ఎంతో వుంది.

ఆ రంగులు తయారు చెయ్యడానికే దాదాపు నెల రోజులు పట్టిందతనికి.

ఎన్నో దేశాలు వెళ్ళి చిన్ని చిన్ని పన్లయినా ఉత్సాహంగా చేశాడు. అయితే ఈ సారిమాత్రం అతనికి ఉత్సాహం లేక పోగా ముళ్ళ మీదున్నట్టుంది

చిత్రీకరణ మొదలు పెట్టేలోగా ఓ సారి ఇంటి కెళ్ళొస్తానన్న అతని అభ్యర్థనని కఠినంగా త్రోసిపుచ్చాడు రాజు.

గత్యంతరం లేక. పని మొదలు పెట్టాడు రసన్. అతని చిత్రాలు చూసి పొంగిపోయిన రాజు అతను గీసిన ప్రతి స్త్రీ చిత్రంలోనూ.... చందన పోలికలుండడం కూడా గమనించాడు

"అమ్మాయి అనుమానం నిజమేలా వుంది!" అనుకున్నాడు మమతాదేవి తండ్రి అంతేకాదు అతన్ని పొరపాట్న కూడా స్వదేశం వెళ్ళనివ్వకూడదని కూడా నిశ్చయించుకున్నాడు.

ఆర్నెల్లు అతిభారంగా గడిచి పోయాయి. రసన్ మాత్రం జీవచ్ఛవంలా తయారయ్యాడు. ఏపని చేస్తున్నా అతని కళ్ళముందు చిన్నారి చందనే నిలుస్తోంది రాజు అతన్ని ఎంత ఆదరంగా చూసినా అతని కక్కడ నరక ప్రాయంగానే ఉంది.

మరి కొంత కాలం జరిగిపోయింది రానురాను రసన్‌కి చందనని ఒక్కసారైనా చూడకపోతే తనింక జీవించలేనేమో అన్న పరిస్థితి వచ్చేసింది. ఆమె ఎదుట నిలవాలనే కాంక్ష ఎక్కువై పోయింది.

చివరికి ఆగలేక ఒకరోజు పని ముగించగానే రాజుగార్ని కలుసుకున్నాడు.

"ఏమిటి?" అన్నట్టు చూశాడాయన.

'నే ..ను . నేనోసారి మాఊరెళ్ళొస్తాను!. .." అన్నాడు మెల్లగా రసన్

"ఎందుకు?" కళ్ళు చిట్లించాడు రాజు. .

"మా వాళ్ళని . . చూడాలనుంది!" బ్రతిమాలుతున్నట్టు అన్నాడు

"పని ఇప్పుడు అర్థంతరంగా మానేస్తే అనుకున్న టైముకి అవదు!".

"లేదు!.. నేనెలాగో పూర్తి చేస్తాను..."

"కానీ... "

"లేదు! ... ఒక్కసారి చూసొచ్చేస్తాను!"

"ఎవర్ని?" క్రీగంట చూస్తూ అన్నాడు రాజు.

గతుక్కు మన్నాడు రసన్ వెంటనే తేరుకుని–

"మా అమ్మా వాళ్ళని! ' " అనేశాడు.

"అంతేనా?... "

"అవును!.. వెంటనే వచ్చేస్తాను!" ఉత్సాహంగా అన్నాడు రసన్.

"అయితే ఇప్పుడే మనిషిని పంపి మీ వాళ్ళని పిలిపిస్తాను! . నువ్వేం

కొత్త శీర్షిక

రచయిత్రి



జవాబులు

జి లతాప్రియదర్శిని, గాజువాక

ప్ర : సామాజిక స్పృహవున్న రచనలు చేసి సమాజంలో కొంతైనా మార్పు తీసుకు రావాలనుకుంటున్నారు రచయితలు అవి చదివిన పాఠకులు క్షణంలో వెయ్యో వంతు ఆలోచించినా రచయిత ఆశ నెరవేరినట్టేకదూ! మీరేమంటారు?

జ నిజమే కానీ పదేపదే నిరాశ పడకుండా రాస్తూంటే మార్పు రావచ్చు చూద్దాం

జమదగ్ని, వేములవాడ

ప్ర : సువర్ణాకన్నన్ గారూ! చూస్తే చంద్రుని అందాలే చూడాలి, చదివితే సువర్ణాకన్నన్ గారి నవలలే చదవాలి అంటాను మీరేమంటారు?

జ మీకు నామీద కొండంత అభిమానం అంటాను.

-యల్లపు భాస్కరరావు, అనకాపల్లి

ప్ర : తల్లి, తండ్రి, గురువులలో ఎవరు ఎక్కువ గొప్పవారు?

జ : ఆ దైవం కూడా అమ్మ తర్వాతే!

పోలోజు వెంకటాచారి, హైదరాబాద్

ప్ర . నా అభిమాన రచయిత్రీ! మీ మంజీరనాదం చదువుతుంటే ఓ చక్కని సినిమా చూస్తున్నట్టు అనుభూతి కలుగుతోంది నేటి సాహిత్యం పై మీ అభిప్రాయం ఏమిటి?

జ : మీ అభిమానానికి థాంక్స్ సాహిత్య సుందరిని, పోటీలుపడి తలో వైపుకీ లాక్కెళ్ళాలని ప్రయత్నిస్తున్నారు ఏదిశ ఆమెకి సేద తీరుస్తుందో చూద్దాం

గోర్జిల్ల రమణారావు, ఖరగ్‌పూర్

ప్ర మంజీర నాదానికి వూపిరి పోసిన కాంతి పాత్ర మీ కలంనించి సృష్టించిన సజీవసుందరా, లేక కల్పించిన కన్యకా?

జ : కల్పనా జగత్తులోని సజీవ సుందరి!

ఎస్ మహ్మద్ రఫీ, కాశీబుగ్గ

ప్ర : నేడు జరుగుతున్న అవినీతిని నిర్మూలించి, ప్రజాశ్రేయస్సుకోసం యువత ఏం చెయ్యాలి?

జ : ఏమంచి పనైనా తను ఆచరించి ఇతరుల చేత ఆచరింప చెయ్యాలి

కె. ఎల్ సుగుణకుమారి, కుందేరు

ప్ర : మీరు వర్ణించే లక్షణాలు గల వ్యక్తులు మీకు నిజ జీవితంలో తారసపడ్డారా?

జ : ఆ! చాలా మంది!

ఉత్తమ ప్రశ్న

కాజ సత్యహరిణి, ఏలూరు

ప్ర సువర్ణాకన్నన్‌గారూ! నానాటికీ సాహితీ విలువలు క్షీణిస్తున్నాయి రచయిత్రులు కూడా కొందరు స్త్రీ పాత్రను అశ్లీలంగా చిత్రిస్తున్నారు చిత్ర సీమలోనూ, సాహిత్యంలోనూ మగువను అర్ధ నగ్నం చిత్రిస్తున్నారు ఈ మార్పులు అంతరిస్తాయంటారా? లేక ఇంకా వికృతంగా బలపడతాయంటారా?

జ : నిజమే హరిణీ! సాహితీ విలువలు క్షీణిస్తున్నాయి. మగ, ఆడల మధ్య విచ్చలవిడి తనానికి 'సెక్స్' అని పేరు పెట్టి, విజృంభించి రాస్తున్న పురుషుల రచనల్ని విమర్శించడం పోయి, ఆ పురుషుల్ని మించి అశ్లీలంగా ఆడదాన్ని వర్ణిస్తూ సాటి ఆడవాళ్ళంతా తలదించుకునేలా చేస్తున్నారు కొందరు రచయిత్రులు. అలాంటి రచయిత్రులలో మార్పురావాలి. ఏమో! నాకనుమానమే!

వి, రత్నకుమారి, ఒంగోలు

ప్ర : నేటి నాగరిక ప్రపంచంలోని రచనలు యువతీ యువకులపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయి?

జ . మంచిరచనలు సన్మార్గంలోకి నడిపిస్తున్నాయో లేదో గానీ కొన్ని రచనలు మాత్రం కొందర్ని పెడదారికి తరువు(తున్నాయి

ఎ సురేష్‌కుమార్, హైదరాబాద్

ప్ర 1 నిజం చెప్పండి మీ రచనలు ఎన్ని తిరిగొచ్చాయి? 2 సాటి రచయిత్రి ఆదూరి సావిత్రిగారిపై మీ అభిప్రాయం ఏమిటి?

జ 1 బోల్డు! 2 సావిత్రిగారితో నాకు ముఖపరిచయం కూడా లేదు! సాహిత్య పరంగా అంటారా ఆవిడ నాకు చాలా సీనియర్

కె ఎ రాధ, మద్రాసు

ప్ర మీరు అడవుల్ని గురించి చక్కగా వర్ణించారు మీరు ఎప్పుడైనా కారడవుల్లాంటి (మీరు నవలల్లో రాసినలాంటి) అడవులు చూశారా?

జ ఓ పాటి అడవుల్ని మాత్రమే చూశాను కానీ కారడవులు కూడా చూడాలని ఆశ!

టి శశిధరకుమార్, తిరువూరు

ప్ర 1 "నేను నెంబర్ వన్" అంటే, 'కాదు, నేనే నెంబర్‌వన్" అంటూ పోటీలు పడి విమర్శించుకునే రచయిత (త్రు)లని మీకేమనిపిస్తుంది? 2 నెంబర్‌వన్ లేడీ సూపర్ రైటర్‌గా మీరు ఎన్నికైనప్పుడు మీరెలా ఫీలయ్యారు? 3 మీ ఫోటో పంపుతారా?

జ 1 అమాయకులు" అనిపిస్తుంది. మన గొప్పలు మనం చెప్పుకునే కన్నా ఇతరులు గుర్తించాలని నా అభిప్రాయం 2 స్వాతి బలరామ్ గారి దగ్గర్నించి టెలిగ్రామ్ వచ్చినప్పుడు 'అమ్మో ! నాకు చాలా మంది అభిమానులున్నారే' అనుకుని ముందు ఆశ్చర్యపోయి ఆపై మురిసి పోయాను 3 సారీ!

జి రామచంద్రారావు, అయిజ

ప్ర సువర్ణాకన్నన్ గారూ! 'నేటి బాలురే రేపటి పౌరులు" అంటారు కదా మరి నేటి పౌరుల గురించి పట్టించుకోని ప్రభుత్వం రేపటి పౌరుల గురించి పట్టించుకుంటుందా?

జ ఎందుకు పట్టించుకోదు? పౌరులు లేనిదే ప్రభుత్వమే లేదు పౌరులంతా ఒకే తాటి మీద నడుస్తూ, ఐకమత్యంతో అడుగు ముందుకు వేసిన నాడు ప్రభుత్వమే కాదు, ఆ దేవుడైనా దిగి రావల్సిందే! ☐

దిగులు పడకు!" అన్నాడు రాజు అభయం ఇస్తున్నట్టు

రసన్ మొహం తెల్లగా పాలిపోయింది

"సరేనా?" ఓరగా చూస్తూ అన్నాడు రాజు

"ఊఁ! . శలవు!' అనేసి ఓ సారి ఆయనకి నమస్కరించి చరచరా వెళ్ళిపోయాడు రసన్ -

ఏదో ఆలోచిస్తూ అలాగే నిల్చుండి పోయాడు రాజు ఆతరువాత ఆయన రసన్ తండ్రికి కబురు చెయ్యడం, వెంటనే రసన్ తల్లిదండ్రులు అన్నలు రావడం, అతను చిత్రించిన చిత్రాలు చూడడం, రాజుకి అతని మీద గల ఆదరాభిమానాలకి మురిసి పోవడం జరిగిపోయింది

"ఎంత అల్లరిగా తిరిగే వాడు ఎంత ప్రయోజకుడయ్యాడు" అనుకుని పొంగి పోయింది తల్లి

"ఇదంతా మన రాజాగారి చలవ!" కృతజ్ఞతగా అన్నాడు తండ్రి

"నిజమే!" అన్నట్టు తలలూపారు అన్నలు అయితే ఇవేం ఆనందా న్నివ్వలేదు రసన్‌కి. అతననుకున్న ధ్యేయం నెరవేరనే లేదు


ఒక్కసారి చందనని గురించి అడగాలని ఎంతగానో అనిపించిందతనికి అయితే ఎలా అడగాలా అన్నట్టు ఆలోచిస్తుండి పోయాడు

"అమ్మా! మన దేశపు కబుర్లేమిటమ్మా?" అన్నాడు ఉత్సాహాన్ని కొని తెచ్చుకుంటూ

ఏవు(న్నాయి?" నవ్వింది తల్లి

"రాజావారు బావున్నారా?"

ఆ! రాజావారూ బావున్నారు రాణీగారూ బావున్నారు అన్నట్టు రసన్! నీకోటి తెలుసా? హటాత్తుగా అంది తల్లి





మంజీరనాదం

"ఏమిటమ్మా?"

"రాకుమారి చందనా దేవి నీకు బాగా తెలుసుగా?"

"ఆ! ఏవి?" అతని గుండె లయ తప్పింది

"ఆమె పరిస్థితి ఏం బాగా లేదురా!"

"ఏమ్మా? ఏమైంది? అమ్మాయిగారు కులాసాగా వున్నారా?" ఎంత వద్దనుకున్నా అతని కంఠంలో ఉద్వేగం ఆగడం లేదు.

"కులాసాగనే వున్నారు!. కానీ ... ఎందుకో తెలియదు .. చాలా చిక్కిపోయారట!. ఎవరితో నూ మాట్లాడ్డం లేదట!"

"ఎందుకు?"

"అదేమో! ఆమెని గురించి తెగ బెంగ పడుతున్నారంతా" భారంగా అంది మాయ

రసన్ మనసు అల్లకల్లోలమై పోయింది

"నీకెలా తెలిసిందీ సంగతి?" అన్నాడు ఒణుకుతున్న గొంతుతో.

"నాకేవిఁట్రా! దూరంగా వుండడం మూలాన నీకు తెలియలేదు గానీ అక్కడ అందరికీ తెలుసు"

"రాజవైద్యులకి చూపించలేదూ?"

"చూపించే వుంటారు మనదివాన్ తాతగారందం అమె ఎందుకో మానసికంగా చాలా బాధ పడుతోందని కూతురిలో ని మార్పు చూసి రాజావారు అమెకి పెళ్ళి చేసేద్దామనుకుంటున్నారు

"పెళ్ళా? ... ఎప్పుడు?" చటుక్కున లేచి కంగారుగా అడిగాడు రసన్

కొడుకు ప్రవర్తనకి తెల్లబోయింది మాయ. మిగతా వాళ్ళు కూడా అయోమయంగా చూశారు. వాళ్ళ చూపులక్కాస్త సిగ్గుపడ్డ రసన్ మామూలుగా వుండటానికి ప్రయత్నిస్తూ.

"ఆ విక్రమ్‌బాబుతో నేనా?" అన్నాడు.

"ఆఁ!. అతనేగా మొదట్నించీ అనుకున్నది!"

"అవును అమ్మాయిగారికి అతనే తగిన వాడు" మళ్ళీ కూలబడి తనలో తను అనుకున్నట్టు అన్నాడు రసన్.

"అయినా ఏం లాభం.... అదీ జరిగేలాలేదు" మరింత దిగులుగా అన్నాడు సూర్యదేవ్

"అదేవిఁటే?"

"అమ్మాయిగారు పెళ్ళి చేసుకోనంటున్నారు."

"ఏవిఁటి?" రెట్టించాడు రసన్

"అవును! రాజావారు, రాణీ వారు ఎంత చెప్పినా నాకిప్పుడే పెళ్ళి ఒద్దు అనే పాటే పాడు తున్నారట!..."ఆమెకేదో గాలి సోకిందని అందరూ భావిస్తున్నారు

"ప్చ్! ఏది ఏమైనా బంగారు ప్రతిమలా వుండే రాకుమారి నల్లకప్పేసి నిర్జీవ శిల్పంలా అయిపోయారు రాజావారికి, రాణీవారికే కాక మిగతా అందరికీ కూడా అదో పెద్ద బెంగయిపోయింది." అన్నాడు సూర్యదేవ్ భారంగా

చిత్రంగా రసన్ మొహంలో కి కాంతి వచ్చింది.

"మరి.. విక్రమ్ బాబూ వాళ్ళు" . అన్నాడు మెల్లగా

"ఏం చేస్తారు ముందు చిన్నపిల్లలే అని సరిపెట్టుకున్నారు తర్వాత మండి పడ్డారు. ప్రస్తుతం కాస్త చల్లబడ్డారు కానీ విక్రమ్ బాబు మాత్రం ఆ పిల్ల ఎవరికో మనసిచ్చి వుంటుంది వాడెవరో కనుక్కొని వురితియ్యమని చిందులు వేస్తున్నాట్ట' అంది మాయ

రసన్ మొహం మరింత వెలిగి పోయింది

మనసంతా తేలిగ్గా అయి పోయింది

అతనిలో ని మార్పుని గమనించిన అన్నలు.

"అదేవిఁట్రా రసూ! అమ్మాయిగారు అలావున్నారంటే నీకు దిగులుగా లేదూ?" అన్నారు వింతగా.

గతుక్కుమన్న రసన్ తేరుకుని

"ఇందులో దిగులు పడ్డానికేం వుందన్నయ్యా! అమ్మాయిగారు మొదట్నించీ కాస్త మొండి మనిషి గారాబం ఎక్కువకదూ అందుకే ఆమె మాటకి ఎదురు లేదాఇంట్లో విక్రమ్ బాబు మీద అలిగుంటుంది. అందుకే అలా అని వుంటుంది?" అన్నాడు తేలిగ్గా

"అంతే నంటావా?" అంది మాయ

"అనే అనుకుంటున్నాను ' అంటూ మాటమార్చి మరో విషయం మీదికి తీసి కెళ్ళాడు రసన్

మరికాస్సేపు ఏవేవో మాట్లాడుకున్నారంతా రసన్‌కి పట్టిన అదృష్టాన్ని మరోసారి చర్చించుకున్నారు తర్వాత వాళ్ళకి ఏర్పాటు చేసిన మహల్లో కెళ్ళి పోయారు.

ఆ రాత్రి అందరూ హాయిగా నిద్ర పోతున్నా రసన్‌కి మాత్రం రెప్ప మూత పడలేదు.

ఎందుకో హృదయం గాల్లో తేలుతున్నట్టనిపించింది చెవులకి వేణునాదాలు వినిపిస్తున్నాయి

రాజావారి తోటలో తేనె ఫలాలు దొంగిలించినప్పుడు మొదటి తనని దబాయించిన చందన అరేళ్ళ రూపం కళ్ళముందు నిల్చింది. అతర్వాత అమెతో

చెప్పిన కబుర్లు, అమెతో కలిసి నవ్వుకున్న సంఘటనలు, అనుకోకుండా అమెని కౌగిలిలోకి తీసుకున్న అందయిన వరం, అమె లేత పెదవుల మధురిమ ఒకటొకటిగా గుర్తొచ్చి అతని మనసుని ఏదో లోకాల్లోకి తీసి కెళ్ళి పోయాయి

'అమ్మాయి గారి గురించి ఇలా అలోచిస్తున్నానేవిఁటి? అమె పెళ్ళి చేసుకోనంటే నాకింత ఆనందం ఎందుకు? అమె చిక్కి పోయిందంటే బాధ పడక ఎందుకు పొంగి పోతున్నాడు?" అంటూ తనకి తానే ప్రశ్నించుకుంటున్నాడు

"ఆమెని నువ్వు అరాధిస్తున్నావు! అందుకే అమె పెళ్ళి చేసుకోనంటే పొంగిపోతున్నావు" అంది మనసు

'నిజమే! అమ్మాయిగారు లేక పోతే తనే లేడు అమె లేని చోటు తనకి మరుభూమితో సమానం! "అవును ఎలాగైనా ఆమెని తన దాన్నిగా చేసుకోవాలి!

కానీ ఇది జరిగే పనేనా?

అత్యాశ కదూ?

ఏదో చిన్నతనంలో అల్లరి చిల్లరగా తిరిగే తనని చూసి, రాజావారు పెద్ద మనసుతో ఆశ్రయం ఇచ్చారు దయతల్చి ఇంత వాణ్ణి చేశారు వారి దయవల్లే తనకోదారి ఏర్పడింది వారి మూలంగానే నేనూ ఓ మనిషినే అని నలుగురిలోనూ తలెత్తుకుని తిరగ్గలుగుతున్నాను అలాంటి దేవుడి కూతుర్నే కోరితే . అంతకన్న విశ్వాస ఘాతకం వేరే ఏదైనా వుంటుందా?

అంతేనా? రాజావారు తనని నమ్మి – అంతఃపురంలో అపురూపంగా పెరిగే రాకుమారిని తన దగ్గర వదిలారు నిశ్చయంగా వున్నారు ఇంతవరకు రాకుమారి తన దగ్గర చిత్రలేఖనం నేర్చుకోడానికి మాత్రమే వస్తోందని భావిస్తున్నారు. అలాంటిది తమమనసుల్లోని వూహలు ఆయనకి తెలిస్తే? . క్షమించి వూరుకుంటారా? ఉఁహూఁ! న్యాయ విచారణ కూడా చెయ్యకుండా వురికంభం ఎక్కిస్తారు

అయినా అంతఃపురంలో పన్నీటి జలకాలాడి, పట్టు పరుపుల మీద శయనించే అమ్మాయిగారు తనని చేసుకుంటే ఏం సుఖపడగలరు? తన జీవితం అంతా శ్రమించి సంపాదించినా అమె పడుకునే హంస తూలికా తల్పమంత ఖరీదు సంపాదించ గలడా? ఉఁహుఁ. తనని చేసుకుంటే చీపురుకట్టకి పట్టుకుంచెం కట్టినట్టుంటుంది

కానీ అమ్మాయిగారికి దూరంగా వుండగలడా? అమెని మరవడం తనవల్ల అయే పనేనా?

ఇలా ఆశానిరాశల మధ్య కొట్టు మిట్టులాడాడు రసన్. అతనికేం చెయ్యాలో అర్థం కావటం లేదు, ఎలా ఆలోచించినా మనసు వూరట చెందడం లేదు

ఒకందుకు మాత్రం అతనికి వెర్రి ఆనందంగా వుంది

తనలాగే అమ్మాయిగారు కూడా బాధపడుతున్నారు. అమెక్కూడా తనంటే చాలా ఇష్టం! అందుకే మొదట్నించీ అనుకున్న విక్రమ్ బాబుని కూడా కాదన్నారు!

ఓహ్! రసన్! నువ్వెంత అదృష్ట వంతుడివిరా! అందాల రాకుమారి మనసుని దోచుకున్నావ్!" అనుకున్నాడు ఆనందంగా. అతని ఎద పులకించిపోతోంది

భయం, ఆనందం, ఆరాటం, ఆవేదన అన్నీ కలిసి అతన్ని వుక్కిరి బిక్కిరి చేసేస్తున్నాయి

ఆ భావనలు అతన్ని నిద్రకి దూరం చేశాయి.


తెల్లవార్లూ నిద్రా, మెలకువా కాని అయోమయావస్థలో వుండి పోయాడు

అతనలా ఆలోచనలతో సతమత మౌతూ నిద్రకిదూరం అయితే, అక్కడి రాజావారు ఏర్పాటు చేసిన విడిది గృహంలోని ఏర్పాట్లు చూసి మురిసి పోతూ, తమ కోసం ఏర్పరచిన పట్టు పడుపుల మీద పడుకున్నా, ఆనందంతో నిద్ర పట్టలేదు రసన్ తల్లిదండ్రులకి అన్నలకి!

భారంగా తెల్లారింది

సూర్యదేవ్ వాళ్ళు తృప్తిగా తమ వూరెళ్ళి పోయారు

(ఇంకా ఉంది)



CHAITRA-B-BLS-678TEL



ఎమ్. ఎస్. ఎన్. అన్నవరం

★ ఈ రోజుల్లో ప్రజల కోసం నిస్వార్థంగా పని చేసే రాజకీయ నాయకులెవరూ లేరంటాను మీరేమంటారు?

● అయ్యో వున్నవాళ్ళే వాళ్ళు కదయ్యా! ప్రజంటే ఎవరు? ఓట్లు కద!

★ లోకసభ – ఎసెంబ్లీ సమావేశాలు?

● చేపల బజార్లు!

★ బాబాలు, స్వామీజీలపై మీ అభిప్రాయం?

● నేను నమ్మలేను కాని – వాళ్ళేం అంటున్నారో – అన్న క్యూరియాసిటీ

★ సినిమాల వల్ల యువకులు పాడై పోతున్నారన్న కొంత మంది అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా?

● ఏ రాయి అయితేనేం పళ్ళూడ గొట్టుకుందుకన్నట్టు – ఒక్క సినిమాలనే ఆడిపోసుకోవడం దేనికి? మన పత్రికలేం తక్కువ తింటున్నాయి? మన నాయకులేం అషామాషీ సంప్రదాయాలు సృష్టిస్తున్నారా? క్లాసులు పెట్టి పాఠాలు చెప్తే వినరని – సినిమాల్లో చూపిస్తు, పత్రికల్లో రాస్తూ ప్రవర్తనలో నిరూపిస్తూ యువతకి మార్గ దర్శకత్వం వహిస్తున్నారు పెద్దలు!

★ నేటి వాణిజ్య ప్రకటనలలో స్త్రీని అసభ్యంగా చూపెడుతున్నారు.

● అది చూసే కద – జనం విరగబడేది! స్త్రీ లేనిదే జీవితం లేదు స్త్రీ లేనిదే వ్యాపారం లేదు. కాని ఆ స్త్రీకి మాత్రం విలువ నివ్వలేరు .. ఇది దారుణం కదూ?

జి. ఎమ్. వి. హైద్రాబాదు

★ తెలివేం చేసుకుంటారు? అందం కావలి గాని.

● చిత్తం అందం చాలా శాశ్వతం కాబోలు? వినలేదా? ఒక్క తెలివైన వాళ్ళుంటే ఇద్దరు సంతోషంగా వుంటారని!!

రఫీ. కాశీబుగ్గ

★ ఈ కుళ్ళు సమాజంలో కులవ్యవస్థపై మీ అభిప్రాయం?

● మీరే చెప్తున్నారుగా కుళ్ళు అని! ఇక దానిపై వేరే అభిప్రాయం వుండడానికి అవకాశం లేదు

★ నేటి సమాజంలో కలం కంటే కత్తి గొప్పదంటాను మీరేమంటారు?

● నిజమే ననిపిస్తుంది – ఈ రోజుల్లో రాసి రాసి చంపేదాని కన్న ఒక్క వేటున చంపడం దయ తల్చడమే కదా!?

★ నిజమైన ప్రేమ అంటే ఎలా వుండాలి?

● ఆడదానిపై గౌరవం, ఆమె వ్యక్తిత్వంపై గౌరవం ఆమె ప్రవర్తనపై అపారమైన నమ్మకం కల మగవాడు ప్రేమిస్తే అది ప్రేమ లేకపోతే ప్రలోభం

వై. టి. ఆర్. బెంగుళూరు

★ స్త్రీ పురుషుల కన్న బాగా చదివి ఎక్కువ క్లాసులు తెచ్చుకొనుటకు కారణం తెలుపగలరు

● చదువుపై శ్రద్ధ యీ సమాజంలో ఆడపిల్లలు మగవాడి కంటే పది రెట్లు కష్టపడాలి – రాణించాలంటే.

ఎస్. టి. ఆర్. కోటబొమ్మాళి

★ అక్క మేము అందరం రాసిన ఉత్తరాలకి నీవు జవాబులు రాసుకుంటూంటే సరిపోతుంది టైము. నీకు హెడ్డు డేంజరుగా వుండదా?

● హెడ్డు వుంటే కద దానికో డేంజరు?! సుఖంగా వుంది – జవాబులు రాస్తూ టైమై పోతూంటే!

★ ఆడపిల్ల అయిపుట్టడం పాపమా?

● ఎవరన్నారలా? కనికరం, ఆదరణ, ఆప్యాయత , అనురాగం తల్లితండ్రులపై ఒలక పోయ కల్గేది ఒక్క ఆడపిల్లలే.. (తల్లితండ్రులకి మగపిల్లలే ఎక్కువ అయినా!)

వి. బి. ఏ. తిరుపతి

★ నలభై ఏళ్ళ స్వతంత్రం మనదేశ మహిళలకు ఏం చేకూర్చిందనుకుంటున్నారు?

● మనోవేదన అంతే. స్త్రీల పరిస్థితి – త్వరితగతిని దిగజారిపోతూ వుంది . ఆరాటాలు ఆర్భాటా లు. నిరసనలు వెల్లువగా విరుస్తూ వున్నా – స్త్రీని ఆటవిక సమాజపు పరిధిలోకి లాగేస్తూనే వుందీ పురుషాధిక్య సమాజం

ఎం. ఆర్. కె. మచిలీపట్నం

★ స్వచ్ఛంద్ర స్నేహితులైన ఆడమగ రోడ్డు మీద నడుస్తూంటే తెగించింది అని ఆడదాన్నే అంటారెందు వల్ల?

● మగవాడికి పరువుపోయినా యీ సమాజం అదో గౌరవంగానే భావిస్తుంది – కాని తరాల బాధ్యత వహించే ఆడది పరువు కాపాడాలి కనుక – ఆమె స్వేచ్ఛగా ప్రవర్తిస్తే సహించి వూరుకోలేదు – సమాజం

ఎస్. ఎస్. ఆర్. ద్రాక్షారామ

★ కడిగిన ముత్యం అంటూ సంబోధిస్తారు మరి ముత్యాలకి మలినం లాంటిది వుంటుందా!

● వుండదా సహజంగా – కాని మన చేతిలో పడి అది మలినం కావచ్చు కదా!

ఎస్. అనంతపురం

★ నా వయస్సు పాతిక బర్త పోయారు సంతతి లేదు ఆఫీసులో ఉద్యోగం చేస్తున్నాను నా నడతను శంకించి ఆడిపోసుకుంటున్నారు నేనెట్లు వర్తించవలయును?

● నిర్భయంగా మీ పని మీరు చేసుకోడం ఒక్కటే దారి సోదరీ, ఈ ఆడిపోసుకునే వాళ్ళు, శంకించే వాళ్ళు మిమ్మల్ని ఏం చేయకలరు? ఏం చెయ్యలేరు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ధైర్యంగా నిలబడి వుండండి భయపెట్టి చూస్తారు భయపడితే పిరికి అంటారు లేకున్నా మొండి అంటారు లెక్క చేయడం శుద్ధ దండగ

రాజు, నారాయణపేట


★ కె రా గారూ తమరికి ఏదైనా వారపత్రిక నుండి సమాధానాలు ఇవ్వమని పిలుపు వస్తే పత్రికలో మీ ప్రశ్నావళి మానుకుంటారా?

● నాకలా ఫెన్సుజంప్గ్ అలవాటు లేదు. నాకు కాస్త పాతకాలపు చాదస్తాలున్నాయి – ఈ రోజుల్లో 'లోయారిటీ' అన్న మాటకి విలువ లేదు అయినా నేను జర్నలిస్టునే నీతి దర్మం దాటలేను

సి. హెచ్. కె. వి. విజయనగరం

★ సినీ తారల సమాధానాలలో ఉత్తమ ప్రశ్నకి బహుమతులు యిస్తారు ఎన్నో చక్కని మీ శీర్షికలో వస్తున్నప్పుడు ఉత్తమ ప్రశ్న ఎంచి బహుమతి యివ్వొచ్చు కదా.

● సినిమా తారల కెవరైనా జవాబులు రాసి పెడతారు అది గ్లామర్ జాబ్ దానికి ఊత కావాలి నాకు అలాంటి బాధ లేదు! నాకు ఎలాంటి ప్రశ్న లొచ్చినా అన్నీ ఒక లాగే చూస్తాను □




The Thapar Group

నమ్మకానికి ప్రతీకయైన ప్రసిద్ధ సామర్థ్యం.



క్రికెట్ తార దిలీప్ వెంగ్‌సర్కార్. ఇంతవరకూ ఎప్పుడూ మిమ్మల్ని నిరాశ పర్చలేదు.

ఈ సీజన్‌లో వీరి నుంచి అద్భుతమైన ఆటను ఆశించవచ్చు. విస్డన్‌వారి విశ్వపు ఐదుగురు 'క్రికెట్ ఆఫ్ ది ఇయర్'లో వీరికి స్థానాన్ని అందింపజేసింది వీరి ఆటలోని విశ్వసనీయ సహజశైలి. డెలాయిట్స్ కంప్యూటర్ కూడా వీరికి విశ్వపు నంబర్ 1 బ్యాట్స్‌మ్యాన్ అనే గౌరవాన్నిచ్చింది. అయితే ఈ ప్రకటన మరో నిత్య వినూత్న తార గురించి. క్రాంప్టన్ గ్రీవ్స్ కలర్ టెలివిజన్. అధునికమైన, అత్యంత అధునాతనమైన సాంకేతిక విజ్ఞానంతో నిర్మించబడ్డ టీ.వీ. ఎంతో ప్రత్యేకమైన ఈ టీ.వీ.ని సొంతం చేసుకుని తీరాలనిపించే అనేకానేక విశిష్టతలతో.



అన్నిటిని మించి మరో విశేషం ! క్రాంప్టన్ గ్రీవ్స్ టీ.వీ. 12 నెలల పరిపూర్ణమైన బీమాతో వస్తుంది– అది మీ టీ.వీ.లో అన్నింటికన్నా ఖరీదైన భాగం పిక్చర్ ట్యూబ్‌కి కూడా వర్తిస్తుంది. ఇంకా, అమ్మకాల తర్వాత కొందరే అలా ఇవ్వగల సేవా సౌకర్యం. గుర్తుంచుకోండి. ఇది క్రాంప్టన్ గ్రీవ్స్ టీ.వీ. ఇక క్రాంప్టన్ గ్రీవ్స్ ఏళ్ళ తరబడి గడించుకున్న తమ ఖ్యాతిని నిలుపుకునేందుకు ఎంతటికైనా వెనుకాడరని మరువకండి.

Crompton Greaves

క్రాంప్టన్ గ్రీవ్స్ టీవీ
ఎందుకంటే కొన్ని వస్తువులు ఆనందాన్నిస్తూనే వుంటాయి ఏళ్ళకేళ్ళు.

కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ & హౌస్‌హోల్డ్ అప్లయన్సెస్

కొత్త సీరియల్ ప్రారంభం

ఈతరం యువతి

వల్లమన్నాటి కుటుంబరావు

"వామ్మో!" అంటూ రిమ్మ తిరిగి పడిపోయింది నిర్మల.

"వార్నాయనో!" అంటూ తల తిరిగి పడిపోయింది సుశీల.



"అయ్యో" అంటూ కళ్ళు తేలేసింది కమల. "అమ్మో!" అంటూ మూలుగుతూ ఒరిగిపోయింది మృదుల.

"ఓసి ఇడియట్స్! ఏం జరిగిందే మీకు... అలా పడిపోయారేమిటే? ఏదో యాక్సిడెంట్‌లో నో... లేకపోతే ఎయిడ్స్ వ్యాధితో నో మరణించిన వార్త



విన్నట్టుగా. లేవండే త్వరగా. లేకపోతే మీ అందరి కాళ్ళ మీద నా కాళ్ళు వేసి తొక్కేస్తాను" విసుగ్గా కోపంగా అంది గజబాల.

"వద్దే బాబూ! ఇదుగో లేచేస్తున్నాంలే... నీ కాలు కింద మా కాళ్ళు పడటం కన్నా... ఓ రోడ్డు రోలరు కింద పెడితే నయం" అంటూ బిలబిలా లేచారు నలుగురమ్మాయిలు.

మీ కళ్ళకు నేను ఏనుగులా కనుపిస్తున్నానుటే? బుంగమూతి పెట్టింది గజబాల

అందుకే గదుటే నీకు గజబాల . అన్న అందమైన 'నిక్‌నేమ్' పెట్టింది' అంది నిర్మల

'ఇదుగో నిమ్మీ! నీ కళ్ళల్లో కొడతాను దుమ్ము ఉడుక్కుంది గజబాల

లేకపోతే నీ పాట కచేరీ రేపు అని ఇవ్వాళ వచ్చి మాకు చెపుతావుటే అంతవరకూ మమ్మల్ని బతకమనా చావమనా?" కోపంగా అంది సుశీల

అయితే గజబాలా! రేపు నీ పాట కచేరీకి వచ్చిన శ్రోతల్ని ఇనప గొలుసులతో కట్టే ఏర్పాట్లేవన్నా చేస్తున్నారటే?" కసిగా అంది కమల

"అయితే , నా పాట కచేరీకి మీ రెవరూ రారన్న మాట ఇంకా నేనెందుకూ ఇక్కడ? పోతా పోతా! పోయి నీళ్ళు లేని గోతిలో దూకుతా! కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిప్పుకుంది గజబాల

పరిస్థితి విషమించిందని గమనించింది మృదుల

'ఒసే ఇడియట్స్ ! మన అనుంగు నెచ్చెలిని మన ప్రియాతి ప్రియతమమైన గజబాలని. మాటలతో బాధిస్తారటే మిమ్మల్ని ఈటెలతో పొడవాలే!! రక్తం బొట్టు కిందకు రాలకుండా డోంట్ వర్రీ గజబాలా! నీ పక్కన నేనున్నాను ఖాలా! బైదిబై.. ఎక్స్క్యూజ్ మీ! ఒక్క నిముషం కూర్చో! చక్కగా ఇట్టే వచ్చేస్తాను" అంటూ లోనికి తుర్రుమంది

అది మృదుల వాళ్ళ ఇల్లు

ప్రేక్షకులు కళ్ళు పత్తికాయల్లా చేసుకుని చూస్తూ కూర్చోగా సుతిమెత్తగా వచ్చింది పనిమనిషితో పాటు పనిమనిషి పద్మమ్మ చేతుల్లోని ట్రేలో ఫ్రిజ్‌లోంచి తీసుకొచ్చిన ఫ్రూట్‌శాలడ్ కప్పులు , లిమ్కా బాటిల్స్. ఐస్ వాటరు గ్లాసులూ ఉన్నయ్.

వాటిని చూడగానే. గజబాల కోపం గజం దూరం మెట్రిక్ మానంలో పారిపోయి దాని స్థానే ప్రత్యామ్నాయంగా నోటి నుంచి చొంగ కార సాగింది సీ!" అనుకున్నారు స్నేహితురాళ్ళు.

'ఒసేయ్! ముందు గజబాల నోటికి విందు తరవాత మిగిలినవే మనకు చెందు" అంది మృదుల చిరునవ్వుతో

'హతవిధీ?" అంటూ నెత్తి కొట్టుకుంది నిర్మల

"ఇంకా మిగలటమా. !"పెదాలు తడువుకుంటూ అంది సుశీల

'కలలో మాట" కళ్ళు తిప్పుతూ నిరాశగా అంది కమల

'నోర్మయ్యండే గజబాల ఘనాహార, ద్రవాహార తిండి పుష్టికి మెండుగా దిష్టి తగిలేను ఇంకా ఫ్రిజ్‌లో చాలా ఉన్నయ్ నే తెప్పిస్తాగా నో ప్రాబ్లమ్ అంది మృదుల.

ఇదంతా పట్టించుకునే స్థితిలో లేదు గజబాల

మిగలపండి ఘుమఘుమ సువాసనలు వెదజల్లుతున్న వెలగ పండ్ల అంగడి మీదకు ఓ అడ ఏనుగు దాడి చేసినట్టుగా విజృంభించింది పద్మమ్మ చేతిలోని ట్రే మీదకు.

మొట్ట మొదటగా ఫ్రూట్‌శాలడ్ కప్పుల్ని ఏకబిగిన హాంఫట్ పట్టింది. ఆ తరవాత లిమ్కా బాటిల్స్‌ని హోల్‌సేల్‌గా లాగించేసింది ఆపైన ఐస్ వాటర్ గ్లాసుల్ని నైసుగా పూర్తి చేసింది

వెంటనే "బ్రేవ్" మంది తృప్తిగా త్రేనుస్తూ

"బ్రేవో" అన్నారు నిర్మల, సుశీల, కమలలు బావురు మన్నట్టుగా

'క్యా దోస్త్ రాణీ చాలా?" అంది మృదుల ముదువుగా

"దాంక్సే మృదులా! ప్రస్తుతానికి చాలు అంది గజబాల. మృదుల కొసి

"ఎవరెస్ట్ మసాలాలు పడితే జరిగే అద్భుతం... మంచి భోజనం, మరింత గొప్పగా రుచికరం"




మీ ఇంట్లో వాళ్ళు భోజనం దగ్గర ఇంకా పెట్టు, ఇంకా పెట్టు అనడం గమనించారా మీరెప్పుడైనా? ఎవరెస్ట్ ప్రభావం అది ఏనాడైనాసరే! ఎందుకంటే, ఎవరెస్ట్ ప్యాక్‌లో అత్యంత మేలైన శుద్ధమైన మూలపదార్థాలు వున్నాయి గనక. దాంతో మీ పిల్లలు వద్దనకుండా నోరూరించే వంటకాలు.

ఎవరెస్ట్ మిల్క్ మసాలా

ప్రతి పాల వంటకానికి, మిల్క్‌షేక్‌కి అదనంగా రుచినిచ్చేందుకు అసలైన బాదం పప్పులతో, కేసరి తునకలతో, నూరిన జాజి, జీడిపప్పులతోపాటు మరింకా ఎన్నిటితోనో! సమృద్ధియైన పోషణనిచ్చే పాలలో కలిపేందుకు. కస్టర్డ్స్, బాసుంది, తీపివస్తువులు, శ్రీఖండ్ కోసం కూడా-ఆహా! బలేగా నోరూరించేసేలా.



ఎవరెస్ట్ టీ మసాలా



మామూలు కప్పు టీ మరింత గొప్ప టీ అయేదేలా? ప్రత్యేకంగా కలపబడిన ఎవరెస్ట్ టీ మసాలా సమృద్ధిగా పడి వేడివేడి పొగలు కక్కుతున్నప్పుడే. అదే మరి మీలాంటి వారికి సరిపడే టీ.

ఎవరెస్ట్ గరమ్ మసాలా

మేలుగా నూరిన సుగంధ ద్రవ్యాలతో ప్యాక్ చేయబడింది. బలే అనువుగా, అమ్మ చేసినంత రుచిగా. మీరు బాగా వుండి తీరాలనే వంటకానికి కాస్త కలిపితే చాలు.




ఎవరెస్ట్ పావ్-భాజీ మసాలా

రోడ్డు ప్రక్క పావ్- భాజీ వాలా వేసినంత రుచిగా ఇంట్లోనే వేసుకోవచ్చు ఇంక. మీరు చేసేది చెయ్యండి- ఎవరెస్ట్ మసాలని ప్రేమగా జోడించండి.



ఎవరెస్ట్ పంజాబీ ఛోలే

అసలైన పంజాబీని అడగండి. ఈవంటకం రహస్యం గ్రహించండి. దాంతో దక్షిణ భారతీయులు కూడా చేయొచ్చు ఛోలే బలే బాగా... పంజాబీలు కూడా తేడా గుర్తించలేనంతగా. ఇక దాంతో జాతీయ సమైక్యతే మరి- ఎవరెస్ట్ ద్వారా.





రుచికోసం బెస్ట్

ఎవరెస్ట్

తయారు చేయువారు : ఎస్. నరేంద్ర కుమార్ & కం.
177/79, ఆర్. టి. మహాత్మా మార్గ్ బొంబాయి-400 077
టెలిఫోన్ : 5132367, 337802, 326930 టెలెక్స్: 011-6050 VD IN, 011-72363 PURE IN

ప్రియమైన పాఠకులకు నమస్తే!

నేను ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులకు చిరపరిచితుడనే. ఆంగ్ల భాషలో పది సంఖ్య పక్కన అదే భాషలోని మొదటి అక్షరాన్ని చేర్చి... దాని పక్కన 'ప్రేమ'కు ఆంగ్ల పదంలోని మొదటి అక్షరాన్ని కూర్చి ఇంగ్లీషులో ఇండియాలోని మొదటి అక్షరంతో ముగిస్తే లక్షణంగా నేను పనిచేస్తున్న పట్టణం పేరు యొక్క గుట్టు రట్టవుతుంది. సదరు పట్టణంలో ఇరిగేషను డిపార్టుమెంట్ వారి... కె. డబ్ల్యు. డివిజన్ ఆఫీసులో ఇంజనీరింగ్ విభాగానికి సెక్షన్ హెడ్‌గా పనిచేస్తున్నాను.

కలియుగ దైవం... కల్యాణ చక్రవర్తికి గల ఒక నామధేయం కలం పేరుగా కార్టూన్లు గీస్తున్నాను.

ఇప్పటికి కొన్ని వేల కార్టూన్లు... వందల గేయాలు... కథలు... పదుల నవలలు... వివిధ పేర్లతో వెలుగులోకి వచ్చాయి.

వ్యంగ్య చిత్రకారుడిగా... రచయితగా గత రెండు దశాబ్దాలుగా



రచయిత పరిచయం

నన్నాదరిస్తున్న పాఠకుల ఆప్యాయతకు విలువ కట్టలేను.

నా తొలి కార్టూను... నా తొలి రచన ఆంధ్ర సచిత్ర వారపత్రికలోనే ప్రచురింపబడ్డాయి. అది నేను ఏనాటికి మరువలేని తియ్యని అనుభూతి. ఇప్పటి వరకూ నాకు ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఎనలేని ప్రోత్సాహాన్ని ఇచ్చింది. అందుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు. ఇంకా... వివిధ సచిత్ర వారపత్రికలు, మాస పత్రికలు నా రచనలు వేసి నన్ను ప్రోత్సహించాయి. వాటి సంపాదకులకు కూడా నా కృతజ్ఞతలు.

కాలంతో పాటు మారుతున్న పాఠకుల అభిరుచి కనుగుణంగానే ఆహ్లాదంగా రచనలు చేస్తూనే... సమాజంలోని సమకాలీన సమస్యలకు ఏదో పరిష్కారం చెప్పాలనేదే... నా రచనల ధ్యేయం... లక్ష్యం...

ఈ నవల... 'ఈ తరం యువతి'... నా ఆశయాన్ని ఎంతవరకు సఫలీకృతం చేసిందో. ప్రియమైన పాఠకులే... నిర్ణయించాలి.

నా, ఈనాటి సర్వతో ముఖాభివృద్ధికి నా తల్లిదండ్రులయిన-శ్రీమతి వడ్లమన్నాటి సత్యవతీదేవిగారు, శ్రీ వడ్లమన్నాటి సీతా రామాంజనేయులుగారల ఆశీస్సులే కారణం. వారికి నా శత సహస్ర పాదాభి వందనాలు అర్పించుకుంటున్నాను.

-వడ్లమన్నాటి కుటుంబరావు

ఈతరం యువతి

ప్రసన్నంగా చూస్తూ.

"వెరైటీకి ఇంకో నాలుగు చొప్పున పట్రా మేం కూడా తీసుకుంటాం" పద్మమ్మకి పురమాయించింది మృదుల

"అయ్" అంటూ లోనికి వెళ్ళింది పద్మమ్మ గజబాలది – కడుపా కళ్ళేపల్లి చెరువా . అనుకుంటూ

"ఇక నే వస్తానే! మీరంతా రేపు నా పాట కచేరికి వస్తున్నారు" అంటూ లేచింది గజబాల ఆమె అవస్థ చూసి నలుగురూ నాలుగు చేతులందించి లేవదీద్దాం అనుకున్నారు మళ్ళీ కోపమొస్తే... ఈ సారి తెచ్చే వాటిని కూడా చచ్చు లేకుండా పుచ్చేసుకుంటుందని ఊరుకున్నారు.

యాదాలాపంగా తల లాడించారు నలుగురూ. విజేతలా నడుచుకుంటూ వెళ్ళిపోయింది గజబాల

మళ్ళీ వచ్చింది పద్మమ్మ ట్రేతో

తలా ఒక కప్పు తీసుకున్నారు.. సుతారంగా

గజబాలకి . ఈ అమ్మాయిలకి పోలిస్తే .. రాక్షసి తిండికి... రాజకుమార్తెల తిండికీ ఉన్న తేడా కొట్టొచ్చినట్టుగా కనుపించింది.

అన్నీ పూర్తి చేసిన తరవాత కబుర్లలో పడ్డారు అమ్మాయిలు నలుగురూ

నవ్వులు... పువ్వులు...

అందులో టీనేజ్ గర్ల్స్!

కబుర్ల నిండా కాబోయే మొగుళ్ళ గురించిన ఊహాగానాలే.. తీయని ఆశలరాసులే!

చివర్లో అంది నిర్మల... "నా ప్రియమైన స్నేహితురాళ్ళ లారా! నా పెళ్ళి కుదిరిందే వాళ్ళుప్పుకున్నట్టు ఉదయమే ఉత్తరం వచ్చింది. ముందుగా చెపితే వేళాపాళా లేకుండా మీరు వేళాకోళాలు పట్టిస్తారని చెప్పలేదు. క్షమించండేం?" నొచ్చుకుంది

"కంగ్రాచ్యులేషన్స్" మిగిలిన ముగ్గురు ముద్దు గుమ్మలూ ముక్త కంఠంతో అరిచారు సంతోషంగా.

'బాలూ' గనుక సంగీత ధర్శకుడి హోదాలా అక్కడున్నట్టయితే... ఎంచక్కగా ఆ కోరస్‌ని రికార్డు చేయించి ఉండేవాడు... ఎక్కడయినా 'బిట్'గా వాడుకోవచ్చుని

"థాంక్స్"

"ఒట్టి థాంక్స్ చెబితే మేమూరుకోం చిట్టితల్లీ! గట్టి పార్టీ ఇచ్చి చెప్పాలి" అంది సుశీల

"అలాగేనే .. గట్టి పార్టీ అంటే?" అనుమానంగా చూసింది నిర్మల.

"చెప్పమంటావా?"

"చప్పున చెప్పు చంపక "

"బారులో బీరు. లిమ్కాలో వోడ్కా . ఆనియన్ సూప్‌లో జిన్.. గరమ్ చాయ్‌లో ట్రిపులెక్స్ రమ్ కలిపిన కాక్‌టెయిల్ పార్టీ"

"ఓసీ! నీ కాబోయే మొగుడు నీ నోట్లో స్వీట్ పెట్టా ! హాట్ డ్రింక్స్ గురించి ఇంత బాగా ఎలా తెలుసే నీకు" అవులించేసింది కమల

"ఎలాగయినా అది వైన్ షాపు ఓనరు గారి డాటరు గారు కదుటే... బాటిల్స్ మీద లేబిల్సన్నీ బట్టీపట్టి ఉంటుందిలే అః! నిర్మల మనకి ఈ శుభ సందర్భంలో కోరిన చోట కోరిన రీతిగా పార్టీ ఇస్తుంది" సర్దేసింది మృదుల.

"ఓకె! సుశీ . ఆ మధ్య నీకు పెళ్ళి చూపులయినవి గదా రిజల్టేమయిందే?" అంది నిర్మల ఆసక్తిగా

"పల్టీ కొట్టిందే!" నిర్లక్ష్యంగా అంది

ఈతరం యువతి

"ఎందుకని?" అంది కమల

"అయన గారి ఎమ్ టెక్ చదువుకు కట్నం కాకుండా ఫారిన్ కారు – రోల్స్ రాయిస్‌ది కావాలట. అసలు సంగతి అది కాదులే" గొంతు బాగా తగ్గించి అంది.

"వాట్‌దెన్?" ఉత్కంఠ నాపుకోలేక పోయారు... మిగిలిన ముగ్గురు.

"పెళ్ళి కాకుండానే హీరో గారికి సీక్రెట్ హీరోయిన్లు చాలా మంది ఉన్నారట. ఇల్లాలితో ఇల్లు ఏర్పాటు చేసుకోకుండానే ఓ చిన్నదానితో చిన్నిల్లు ఏర్పాటు చేసుకున్నాడట ఈ విషయం కూపీ లాగిన మా చిన్నాన్న అర్ధాటుగా వెళ్ళి ఘాటుగా నాలుగూ దులిపేస్తే తప్పుకోలేక. ఫారిన్ కారు వంక పెట్టి పారిపోయాట్ట! మన బోటి ఆడపిల్లల పెళ్ళి సంబంధాలు ఎలా ఉన్నాయో చూడండి" బరువుగా నిట్టూర్చింది సుశీల

ఆమె ఫీలింగ్స్‌ని అందరూ షేర్ చేశారు

"నీ సంగతేమిటి కమలా?" మీ తల్లిదండ్రులు పెళ్ళికొడుకులకు వలలు వెయ్యటం లేదా?" నవ్వుతూ అంది నిర్మల వాతావరణాన్ని తేలిక పరచాలని

"పెళ్ళివారు నాలుగు చక్రాల బండి మీద ఎల్లుండి వస్తున్నార్ట మీరంతా పక్క నుండి నాకు ధైర్యం చెప్పకపోతే నేను హాలులోనే "

కమల మాటల్ని పూర్తి చెయ్యనియ్యలేదు సుశీల

"పెళ్ళికొడుకు వళ్ళో వాలి పోతావా?" అంది హాస్యంగా.

ఫక్కుమని నవ్వారు మిగిలిన కన్నెపిల్లలు

యూ సిల్లీ!" అంటూ తనూ వాళ్ళతో శృతి కలిపింది కమల.

'అలాగే బుల్లీ అంది సుశీల వెక్కిరిస్తూ


"ఇక ఆఖరుగా నీ సంగతి మృదులా ! మా అందరిలో కన్నా అందగత్తెవు నువ్వే ఆస్తి అంతస్థుల్లో కూడా నీదే ఫస్టు ప్లేస్. పైగా బాంకు ఉద్యోగినివి ఇప్పటికే నీకు మా అందరి కన్నా ఎక్కువ సార్లే పెళ్ళి చూపులు జరిగాయి. అయినా ఇంకా నీకు వివాహం నిశ్చయం కాకపోవటం మా కందరికీ ఆరాటం గానూ ఆశ్చర్యంగానూ ఉంది. వాటీజ్ ది మాటర్?" అంది నిర్మల ప్రశ్నార్థకంగా

ఉత్సాహంగా ఉన్న వాతావరణం నిప్పుల్లో నీళ్ళు పోసినట్లు చప్పగా చల్లారి పోయినట్లయింది

కళకళ లాడుతున్న మృదుల ముఖం ఒక్క సారిగామ్లానమయింది

ఆమె గుండెల్లో ఏదో చెప్పలేని బాధ బలవంతంగా భరిస్తున్న మూగ వేదన

'సారీ! మృదులా. లీవిట్! నిన్ను హర్ట్ చెయ్యాలని కాదే. నీకు పెళ్ళి కుదిరితే మా కన్నా ఎక్కువ సంతోషించే వాళ్ళుండరే మమ్మల్ని క్షమించు" అంది నిర్మల బాదగా



"ఇట్సాల్‌రైట్! దేనికన్నా టైం రావాలి కదా!" గొంతు పెగుల్చుకుని పొడిగా అంది మృదుల

ఆమె దగ్గర శెలవు పుచ్చుకుని వెళ్ళిపోయారు స్నేహితురాళ్ళు

★ ★ ★ ★

మృదుల తండ్రి మధుసూదనం గారికి విజయవాడ సిటీలో లీడింగ్ బిజినెస్ చేస్తున్న ఆటో స్పేర్‌పార్ట్సు షాపుంది అంతకు కొన్ని సంవత్సరాలకి ముందు అదే షాపులో సేల్స్‌మెన్‌గా పని చేసిన మధుసూదనంగారికి .. మృదుల పుట్టిన తరవాత లక్ష్మీదేవి తలుపు తట్టిందనీ . ఆయన్ని ఆ షాపుకి ఓనరుగా చేసిందనీ ఆపైన సంవత్సరాలు గడిచిన కొద్దీ . అయన పట్టిందల్లా బంగారమయ్యి సిరిసంపదలతో తులతూగేట్టు చేసిందనీ చెప్పుకుంటారు సూర్యారావుపేటలో ఓ సుందరమైన భవనం అందమైన టొయోటా కారు . ఉన్నాయాయనకి

పెద్ద కొడుకు సుదర్శనం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి గవర్నమెంటు ఉద్యోగాన్ని నమ్ముకునే దానికన్నా బిజినెస్‌ను నమ్ముకోవటమే 'బెటర్ ఛాయిస్' అనుకుని తండ్రితో పాటు వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు పెద్ద కోడలు . లక్ష్మిరాణి మంచి కట్నంతో పాటు ఎంబాసిడర్ కారుని కూడా తీసుకొచ్చింది.

పెద్ద కూతురు విజయకి కోరినంత కట్నం ఇచ్చి ఆటో మొబైల్ ఇంజనీరు ఆనంద్ కిచ్చి పెళ్ళి చేశారు

ఈ రెండు పెళ్ళిళ్ళు జరిగి రెండు మూడేళ్ళే అయింది ఎంజాయ్‌మెంటుని దృష్టిలో ఉంచుకుని పిల్లలనే ఝంఝాటం అప్పుడే వద్దనుకొని ఫామిలీ ప్లానింగు వారు .. రేడియోలు పత్రికల్లో సినిమాల్లో టీ విలో పదే పదే బోరు కొడుతూ ప్రచారం చేస్తున్న కంట్రాసెప్టివ్‌లను కాంట్రాక్టు పద్ధతిలో వాడుతున్నారో ఏమో ఇంకా అటు కోడలి కడుపు గానీ ఇటు కూతురి కడుపు గానీ పండలేదు

రెండో కొడుకు రాజేంద్రను ఎం బి ఏ చేయించాలని మధుసూదనంగారి ఆశయం


కానీ పాపం అతను గ్రాడ్యుయేషను పూర్తి చెయ్యటానికే ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారి ఓపికని తీరిగ్గా పరీక్షిస్తున్నాడు


చెడు వ్యసనాలంటివి అంట లేదు గానీ చదువు పాడు చేసే ఐటమ్స్‌ని మాత్రం హిప్నటైజ్ చేసినట్టుగా లో బరుచుకున్నాడు

ప్లే గ్రౌండ్సుకి వెళ్ళి క్రికెట్ ఆడటం కలర్ టి వి లో క్రికెట్ వస్తుంటే ఫ్రెండ్సుతో కలిసి .. క్షణం కూడా వ్యర్థం చెయ్యకుండా చూడటం శ్రీకాంత్ ఫోర్ కొట్టినప్పుడు సంతోషంతో 'యా' అంటూ అరిచి చప్పట్లు కొట్టటం వెంగ్ సర్కార్ సిక్సర్ కొట్టినప్పుడు పాప్ అండ్ జాజ్ మ్యూజిక్‌కి అనుగుణంగా స్టెప్స్ వేస్తున్నట్టు డాన్సు చెయ్యటం . మనవాళ్ళు క్లీన్ బౌల్డ్ గానీ రన్ అవుట్ గానీ అయినప్పుడు దగ్గిర బంధువులు ఎవరో చచ్చిపోయినట్టు విషాదంగా ముఖం వేలాడేయటం (మనవాళ్ళు ఎక్కువగా గెలవలేదు కాబట్టి ఈ ఫోజు ఎక్కువగా పెట్టవలసి రావటం .. రాజేంద్ర తప్పుకాదు మరి!) పెగ్గులు పెగ్గులు వైన్ తాగి తాగి నాలుక బండబారి పోయిన ఇంగ్లీషు యాక్టర్ల మాటలు పూర్తిగా అర్థం కాకపోయినా. ఆ సినిమాలు పిచ్చిగా చూడటం. తెలుగు సినిమా అంతా వట్టి ట్రాష్... హిందీ పిక్చర్లు అప్పుడే వండిన మసాలా బూందీలా మ్యూజికల్స్ హిట్స్! అంటూ వాటిని చూసి తరించటం అప్పుడప్పుడూ మాత్రమే తెలుగు నిర్మాతల మీద జాలి పడి.. ఒకటో అరో తెలుగు సినిమాలు చూడటం రోజుకో ఎ. సి హోటలులో రకరకాల క్లాస్లీ అండ్ టేస్టీ డిషెస్ ఇండియన్. . కాంటినెంటల్ చైనీస్... ఫ్రెంచి మొఘలాయ్ వగైరాలు అరగించటం

ఫ్రెండ్సుతో తన బుల్లెట్ మీద పిక్నిక్కులకు వెళ్ళి జల్సాగా గడిపేయటం ఎప్పుడన్నా బుద్ధి పుడితే టెక్స్టు బుక్స్‌ని అలా. అలా అలవోకగా పేజీలు తిప్పెయ్యటం అంతలోనే బోరు కొట్టేస్తే జోరుగా... వి. సి ఆర్ లో ఓక హిందీ సినిమా కాసెట్ పెట్టి చూసి మైమరచి పోవటం మార్కెట్‌లోకి వచ్చిన లేటెస్టు డిజైన్ పాంటింగ్, షర్టింగ్ పీసులని వెనువెంటనే ఖరీదు చేసి .. టైలరుని వత్తిడి చేసి కుట్టించి తొడిగెయ్యటం మెడలోని బంగారు గొలుసు . షర్టు గుండీ తీసిన మేరకు ఖాళీ కనుపింపజెయ్యడం రాజేంద్ర అనుభవిస్తున్న ఆనందిస్తున్న రాచరికపు హోదాల హాబీలు!

తండ్రి గట్టిగా కేకలేసినప్పుడు. . "సారీ డాడీ!"... "ఎస్ డాడ్..!" "అలాగే





ఫాదర్!" అంటూ వినయవిధేయతలు ప్రదర్శించటం అతనికి అలవడిన ఆర్ట్!

అయితే ఒకందుకు. ఆ కనుపించని భగవంతుడికి కృతజ్ఞత చెప్పుకుంటూ .. కన్నతండ్రిగా. బిజినెస్ మాగ్నెట్‌గా మధుసూధనంగారి అదృష్టాన్ని మెచ్చుకోకపోతే. ఆయనకి ఉపచారం చెయ్యకపోగా అపకారం చేసినట్టవుతుంది.

అదేమిటంటే . సాధారణంగా డబ్బున్న వాళ్ళు కొందరికి స్వతహాగా కొన్ని జబ్బులు పట్టుకుంటాయి!

అందులో అన్నటి కంటే ముందు ... మందు. బ్లాక్‌నైట్ లార్డ్, షివాస్ రీగల్... జానీవాకర్ .. స్కాచ్... రాయల్ సెల్యూట్ .. జర్మన్ బీర్ లాంటి వాటిని సెర్చి చేసి మరీ తాగి . తాగి . రీసెర్చి చేస్తారు!

ఆ మత్తుకు గమ్మత్తుగా అమ్మాయిలు అనుభవం కావాలి కదా! అందుకని స్త్రీ వ్యామోహంలో మునిగి తేలుతుంటారు

ఇక, ఆ తరవాత ఒక గాంగ్‌ని మెయిన్‌టెయిన్ చెయ్యటం. తమ ఆనందానికీ .. ఆహ్లాదానికి అడ్డొచ్చిన వాళ్ళని చితక బాదించటం... రేప్ అండ్ మర్డర్ కేసుల్లో ఇరుక్కోవటం... తమ తండ్రుల పరపతితో. డబ్బు బలంతో వాటిని ఛేదించుక బయటికి రావటం. ఇత్యాదులు!

ఒక్క డబ్బు పుష్కలంగా ఖర్చు పెట్టటం.. సరదాగా తిరగటం తప్ప ఇలాటి వేమీ అబ్బలేదు రాజేంద్రకు. పిచ్చి నాయన! ఏదో చిన్నతనం అని సరిపెట్టుకుంటుంది అతని తల్లి .. రుక్మిణమ్మగారు.

ఇకపోతే రెండో కూతురు మృదుల. పేరుకు తగ్గట్టు మృదువుగా... అందంగా ఉంటుంది. వినయం. బిడియం.. సమవాళ్ళలో మేళవించి పొందికగా ఉంటుంది. అవసరమయినప్పుడు చలాకీగానూ ఉండగలదు.

బి. కామ్ పాసయ్యి ఊరికే గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుంటే ఏం బాగుంటుందని బాంక్ పరీక్ష రాసింది. పాసవటం .. సెలక్టు కావటం . తండ్రి పలుకుబడితో . విజయవాడ సూర్యారావుపేటలోని ఆంధ్రా బాంకు వుమన్స్ సెక్షనులో నే ఉద్యోగం రావటం. . కలవారి అదృష్టంగా... జరిగిపోయాయి

ఇదిలా వుండగా పెద్ద దిక్కుగా .. అటు మధుసూదనం గారికీ ఇటు రుక్మిణమ్మ గారికీ గం. భా, స రాళ్ళయిన తల్లు లిద్దరున్నారు

కొడుకు కొడుకు కడుపునో కూతురి కూతురు కడుపునో ఒక కాయకాస్తే ఆ కాయని పదే పదే ముద్దాడుతూ . శేష జీవితం గడిపెయ్యాలని ఆ ముసలమ్మల తాపత్రయం.

కానీ ఇంకా రాలేదా సమయం! అందుకని ఇంటిలోని ప్రతి చిన్న విషయాన్ని నిశితంగా పరిశీలిస్తూ... తిక్కశంకరయ్య లాంటి ఆఫీసరు లెక్కలేనన్ని అక్కరలేని రిమార్కులు రాసి పారేసినట్టుగా. . అడిగినా అడక్కపోయినా తమ అమూల్యమయిన ఉత్తమ చెత్త అభిప్రాయాలు ఉరఫ్ విమర్శల్ని... ఎవరన్నా ఏమన్నా అనుకుంటారన్న సమస్య లేకుండా విసిరి పారేస్తుంటారు... ఆ ముదుసలి శాల్తీలు!

మగవాళ్ళకి మాత్రమేనా మోటారు వెహికిల్స్? మాకు మాత్రం అక్కర లేదా? అని అడిగి పోతారేమో .. తనని కడిగి వేస్తారేమో నన్న భయంతోనో . లేక అభిమానంతోనో . భార్యామణికో ఫియట్ కారు . తన గారాల పుత్రిక మృదులకు చేతక్ స్కూటర్ కొనిపెట్టారు మధుసూధనంగారు.

బాగా డబ్బున్న వాళ్ళందరి ఇంటిలో ఉండే జెర్మన్ షెపర్డ్ ఆయనకి కూడా ఉంది. ట్రాంక్విలైజర్స్‌తో పగలల్లా దాన్ని చీకటి గదిలో ఉంచి . ఖరీదైన మటన్. డాగ్ బిస్కట్స్ వగైరాలతో మేపుతూ రాత్రి పదకొండు గంటలకి అందరూ ఇల్లు చేరిన తరవాత గేట్లు మూసేసి ఆకలి కడుపుతో దాన్ని వదులుతారు తెల్లారే వరకూ చాలా ఫెరోషియస్‌గా ఉంటుందది

దొంగతనంలో అప్రెంటిస్‌గా ట్రెయినింగ్ అవుతున్న వాడెవడైనా.. పొరపాటున దాని పరిధిలోకి వచ్చాడో ... ఆ రాత్రి వాడికి చదువు రాత్రి కాగా వాడి శరీరం మాత్రం ఖండఖండాలు రక్తం... మాంసం. ఎముకలతో విభజించబడుతుంది

మళ్ళీ మృదుల విషయం – ఈడొచ్చిన పిల్లకి పెళ్ళి చేసి జోడు... మగతోడు ఏర్పాటు చెయ్యాలన్న విషయానికి అందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు . ఆ యింట్లో

తమ ఆస్తికీ... అంతస్థుకీ తగిన వరుని అన్వేషణలో పడ్డారు మధుసూదనం గారు సుదర్శనం .. రాజేంద్రలు..

అందానికి అందం . ఆస్తి... ఐశ్వర్యం ఉన్న అమ్మాయంటే ఏ వరుడికి ఇష్టం ఉండదు?!

మధుసూదనం లాంటి బిజినెస్ మాగ్నెట్‌తో వియ్యమందటం... తమ ప్రెస్టేజీని కూడా బాగా పెంచుతుందని పెళ్ళి కొడుకుల తల్లిదండ్రులకి తెలుసు

అందుకే వాళ్ళబ్బాయిల చెయ్యి పుచ్చుకుని పరుగెత్తుక వచ్చేశారు కార్లలో.

ప్రతి ఇంటర్వ్యూకు అట్టహాసంగానే జరగేవి ఏర్పాటన్నీ

ఖరీదైన టిఫిన్లూ.. కాఫీ మర్యాదలు , మంచి మాటలూ మన్ననలూ . అన్నీ బాగానే ఉండేవి.

కట్నం కూడా వరుని తల్లిదండ్రుల అంచనాలని మించి ఉండేది.

పెళ్ళి కొడుకు తరపున వచ్చిన ఆడవాళ్ళు మృదువుగా మృదులని వేరే గదిలోకి నడిపించుకు వెళ్ళి. తనివి తీరా మాట్లాడి కూడా వెళ్ళేవారు

శాస్త్ర ప్రకారం... పెళ్ళికూతురు కుంటితనం. మూగతనం లాంటి అవలక్షణాల మీద ఈ క్రతువు. శల్యపరీక్ష లాంటిదన్న మాట!

ఆ తరవాత.. "సీ యూ.." "బై. ' "థాంక్స్ ఎలాట్.." "వుయ్ విల్ మీట్ ఎగైన్.." "వెరీకైండ్ ఆఫ్ యూ" లాంటి ఊతపదాలు దొర్లేవి!

మీ అమ్మాయి నచ్చలేదు అని ఏ పెళ్ళి కొడుకు తండ్రీ రాయలేదు! కట్నం చాలలేదని అంతకన్నా రాయలేదు

కానీ . ఇంతవరకూ మృదులకు పెళ్ళి సంబంధమే నిశ్చయం కాలేదు.

ఏమిటీ మిస్టరీ?. . ఏమిటా చిదంబర రహస్యం?

ఏమో .. ఏమిటో ?! అంతా అయోమయం!

(ఇంకా ఉంది)

వ్యక్తిగతం

వి. పి. సింగ్‌కు విశేష ఆదరణ




శ్రీ విశ్వనాథ ప్రతాప్ సింగ్ దేశంలో అత్యధిక సంఖ్యాకులను ఆకర్షిస్తున్న నాయకుడని ఇంటిలిజెన్స్ బ్యూరో నివేదికలు కూడ తెలుపుతున్నాయి. ఆ నివేదికల ప్రకారం దేశంలోని ఐదు పెద్ద బహిరంగ సభా స్థలాలకు ఎక్కువ మందిని ఆకర్షించ గల వాళ్ళు జాతీయ నాయకులు కాగలరట. ఢిల్లీలో రామలీలా మైదానం, బొంబాయిలోని శివాజీ పార్కు, మద్రాసులోని మెరీనా బీచ్, కలకత్తాలోని బ్రిగేడ్ పెరేడ్ గ్రౌండ్, పాట్నాలోని గాంధీమైదాన్ ఈ ఐదు సభాస్థలాలు. నెహ్రూ కుటుంబాన్ని మినహాయిస్తే ఈ అయిదు చోట్లా అతి పెద్ద బహిరంగ సభలు జరిపిన ఘనత గతంలో జయప్రకాశ్ నారాయణ్ ఒక్కరికే దక్కింది. ఇప్పుడు శ్రీ వి. పి. సింగ్ కూడా ఆ స్థానాన్ని సాధించారు.....

మహిళయినా మరణశిక్షే!



స్త్రీలకు మరణ శిక్ష విధించడం చాలా అరుదు. అందులోనూ ఏ దేశపు న్యాయస్థానమైనా ఒక విదేశీ స్త్రీకి మరణ శిక్ష విధించడం ఇంకా అరుదు. ఈ అరుదైన పనిని మలేషియాలోని పెనాంగ్ హైకోర్టు చేసింది. ఈ అత్యున్నత శిక్ష పొందిన స్త్రీ లోరైన్ ఫిల్లిస్ కొహెన్. న్యూజిలాండ్ పౌరురాలు. నలభై నాలుగు సంవత్సరాల వయసు గల ఫిల్లిస్ మాదక ద్రవ్యాలను రవాణా చేస్తుండగా పెనాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పట్టుబడింది......

విలియం హేలీ అస్తమయం



బ్రిటిష్ ప్రచారసాధనాల అభివృద్ధి కోసం జీవితమంతా ధారపోసిన కురు వృద్ధుడు సర్ విలియం హేలీ 86వ ఏట మరణించారు. 18వ ఏట స్వస్థలమైన జెర్సీ నగరంలో మార్నింగ్ న్యూస్ అనే పత్రికలో జూనియర్ రిపోర్టర్‌గా చేరిన హేలీ మాంచెస్టర్ ఈవినింగ్ న్యూస్‌కు మేనేజింగ్ ఎడిటర్‌గా బ్రిటిష్ డొమెస్టిక్ ప్రెస్ అసోసియేషన్ రాయిటర్స్ వార్తా సంస్థలకు డైరెక్టర్‌గా బిబిసికి డైరెక్టర్- జనరల్‌గా పని చేశారు. ప్రతిష్ఠాత్మక మైన "ది టైమ్స్" పత్రికకు ఆయన 14 సంవత్సరాల పాటు సంపాదకుడుగానని, చేశారు. టైమ్స్ న్యూస్ పేపర్స్ గ్రూప్‌కు ఛైర్మన్ గానూ, ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికాకు ప్రధాన సంపాదకుడి గానూ కూడా ఆయన బాధ్యతలు నిర్వహించారు.......

అమితాబ్‌పై ఆరోపణలు అబద్ధమా?




అమితాబ్ బచ్చన్ తన పవిత్రతను ప్రదర్శించ డానికి ఒక అగ్నిపరీక్షకు సిద్ధపడ్డారు. స్వయంగా ఆయనే తన మీద వచ్చిన అవినీతి ఆరోపణల గురించి వాస్తవాలు వెల్లడించమని కోరుతూ బోఫోర్స్ సంస్థకు లేఖ రాశారు. ఆయనకు గానీ, ఆయన బంధువులకు గానీ లంచాలు ముట్టలేదని బోఫోర్స్ సంస్థ సమాధానం వ్రాసింది. ఆ సమాధానం ఆధారంగా అమితాబ్ బచ్చన్ పత్రికల మీద, విమర్శకుల మీద విరుచుకు పడ్డారు. బోఫోర్స్ కూడా దొందూదొందే గనుక వారి సమాధానం నమ్మనవసరం లేదని జనతా పార్టీ నాయకుడు శ్రీ జైపాల్ రెడ్డి అన్నారు. ఏదేమైనా ఇప్పుడు డిట్టా రుజువైన పవిత్రతతో అమితాబ్ బచ్చన్ అలహాబాద్ పార్లమెంటరీ స్థానానికి మళ్ళీ పోటీ చేయవచ్చుని ఊహాగానాలు సాగుతున్నాయి......

పార్టీ కోసం పదవీ త్యాగం



కాంగ్రెస్ (ఐ) సంస్థాగత వ్యవహారాలలో నిరాశాపూరిత మైనటు వంటి, నిర్లక్ష్యంతో కూడినటు వంటి ధోరణులు తలెత్తుతున్నాయని, వీటిని సరి చేసి పార్టీని పునర్నిర్మించ చేయడానికి ప్రభుత్వంలో ఉన్న నిర్మాణ కార్యకర్తలందరూ తమ పదవులకు రాజీనామా చేసి సంస్థను బలోపేతం చేయడానికి పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వంలోని ఆహార, పౌర సరఫరాల శాఖ రాష్ట్ర మంత్రి శ్రీ గులామ్ నబీ ఆజాద్ పిలుపిచ్చారు. దేశ వ్యాప్తంగా "అభివృద్ధి నిరోధక, భూస్వామ్య, మత తత్వ శక్తులు తలపెట్టిన దుష్ప్రచార దాడికి" ఇంకా బలమైన జవాబు ఇచ్చి ఉండవలసిందని ఆయన అభిప్రాయ పడ్డారు. తన పిలుపును తన రాజీనామా లేఖలో భాగం చేసి ఆయన తానే ఆదర్శంగా నిలిచారు......

గాయనిగా ప్రముఖురాలైన మాజీనటి!



రెండు దశాబ్దాల క్రితం నాయికగా పాకిస్తాన్ వెండితెర మీద అసమాన ప్రతిభ ప్రదర్శించిన ముసర్రత్‌నజీర్ ప్రస్తుతం మరొక రంగంలో విజయం సాధిస్తున్నది. రెండు దశాబ్దాల క్రితం వైవాహిక జీవితం కోసం కెనడా వెళ్ళిపోయిన ముసర్రత్ ఇప్పుడు నేపథ్య గాయనిగా పాకిస్తాన్‌కు తిరిగి వచ్చింది. ఐతే ఆమెకు శాస్త్రీయ సంగీతంతో ఓనమాలు కూడ తెలియవు. ఏ ఖాన్ సాహెబ్ వద్దనో, ఉస్తాద్ వద్దనో ఆమె సంగీతం నేర్చుకో లేదు. లలిత సంగీతానికి, శాస్త్రీయ సంగీతానికి తేడాను కూడా ఆమె గుర్తించ లేదు. కానీ సాధారణ ప్రజానీకంలో అతి ఎక్కువ మందిని ఆకర్షిస్తున్న గాయనిగా ఆమె ప్రముఖురా లయింది. నూర్‌జహాన్ వంటి గాయనికి పోటీగా ఆమె సినిమాలలోనే గాక రేడియో, టి. వి. లలో కూడా పాడుతూ ప్రజల దృష్టిలో జానపద సంగీతానికి ప్రతీకగా నిలిచి పోతున్నది....

ఇవాన్‌లెండిల్ హాట్‌ట్రిక్



చెకొస్లవేకియాకు చెందిన టెన్నిస్ క్రీడాకారుడు ఇవాన్ లెండిల్ దిగ్గజాల వంటి క్రీడాకారులెందరినో ఓడించి వరుసగా మూడోసారి కూడా దిగ్విజయం సాధించాడు. ఈ 27 సంవత్సరాల ఆటగాడు క్వార్టర్‌ఫైనల్స్‌లో జాన్ మెకన్రోను, సెమీఫైనల్స్‌లో జిమ్మి కానర్స్‌ను, ఫైనల్స్‌లో మాట్స్ విలాండర్‌ను ఓడించి అమెరికా ఓపెన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ పోటీలలో మరొక సారి విజయం సాధించాడు. జలుబుతో బాధ పడుతూ కూడా ఆయన ఆటను కొనసాగించి విజయం సాధించ్చాడు. ఇవి ఇంత ప్రతిష్ఠాత్మకమైన పోటీలు కాకపోయి ఉంటే 4 గంటల 47 నిమిషాల పాటు నడచిన ఈ పోటీలలో తాను పాల్గొనే వాణ్ణి కానని ఆయనన్నాడు... □



పూర్తి వివరాలకై మీకు దగ్గరలోని న్యూ ఇండియా కార్యాలయానికి విచ్చేయండి, లేదా ఏజెంటును కలవండి.

న్యూ ఇండియా ఎష్యూరెన్స్

నష్టాలలో మీకు నమ్మకమైన ఆధారం — భీమా!

జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ

పిలుపు

వేపినేని ఉష

"రాజేశ్వరీ! అంటూ భర్త పిలుపు వినిపించింది వంట గదిలో కొబ్బరి పచ్చడి రుబ్బుతున్న రాజేశ్వరికి

ఇక్కడ పనిలో ఉన్నాను విసుగ్గాఅరిచింది

ప్రసాదరావు వంట గదిలోకి వచ్చాడు చెమటలు కక్కుతున్న భార్యను చూసాడు

ఏమిటా కేకలు? అపసోపాలు పడుతూ పత్రాన్ని గిరగిరా తిప్పుతూ అడిగింది

ఆవిడది స్థూల శరీరం వయసు యాభై సంవత్సరాలే అయినా బాగా ఒళ్ళు రావటం చేత ఏ పనీ సులువుగా చేయలేదు దానికితోడు ఆయాసం కీళ్ళ నొప్పులు రెండు రోజులు పని చేస్తే రెండు రోజులు పడక వేయాల్సిందే

అలాటి భార్యను జాలిగా చూసాడు ప్రసాదరావు

రాజేశ్వరీ! నీకు శ్రమ తగ్గివ్వడానికి మంచి యంత్రాన్ని తెచ్చానోయి అన్నాడు

రాజేశ్వరి మూతి తిప్పింది

ఒక్క మిక్సీ కొనలేకపోయారు కానీ ఇక యంత్రాలు తెస్తారా!

అలా అనకు నువ్వు ఆ రోలు దగ్గర నుండి లేచి వాకిట్లోకి రా' పిలిచాడు

భర్త అసత్యాలు ఆడరని ఆవిడకు తెలుసు 'ఏం తెచ్చారో!' అనుకుంటూ కుతూహలంగా చేతులు కడుక్కొని లేచింది

వాకిట్లోకి వచ్చిన రాజేశ్వరికి అక్కడ కనిపించింది సన్నగా, పొడుగ్గా పాతబడి పోయిన పరికిణీ, జాకెట్‌తో నిలబడి భయం భయంగా చూస్తున్న పదిహేను ఏళ్ళ అమ్మాయి

ఎవరండీ ఈ పిల్ల? రాజేశ్వరి ఆశ్చర్యంగా అడిగింది

'ఈ అమ్మాయి పేరు సీత! నా స్నేహితుడు రాజారావు ఇంట్లో ఆరు సంవత్సరాల నుండి పనిచేస్తోంది నీకూ తెలుసు కదా రాజారావుకు ఈ మధ్య రాజమండ్రి ట్రాన్స్‌ఫర్ అయిందని వాళ్ళు ఈ పిల్లను వాళ్ళతోనే తీసుకు వెళ్ళిపోవాలనుకున్నారు కానీ నేనే ఇక్కడకు తీసుకు వచ్చాను

ఎందుకు? భర్త మాటకు అడ్డు వస్తూ వింతగా అడిగింది

ఎందుకేమిటి? నీకా ఆరోగ్యం బాగుండదు మన పని మనిషి మానేసింది నువ్వు చాకిరీ చేసుకోలేక పోతున్నావని మన ఇంట్లో నీకు సాయంగా ఉంటుందని తీసుకు వచ్చాను

అది సరే ఈ పిల్లది ఏ కులము? విసుగ్గా అడిగింది

ప్రసాదరావు చెప్పాడు

రాజేశ్వరి అంతెత్తు ఎగిరిపడింది

వీళ్ళేదు కాని కులం దానికి మన ఇంట్లో చోటులేదు నిష్కర్షగా చెప్పేసి గిరుక్కున లోపలకు వెళ్ళిపోయింది

సీత మొహం తెల్లగా పాలిపోయింది రాజారావుదీ సీతదీ ఒకే కులం సీత తొమ్మిదేళ్ళ వయసులో అనాథ అయితే ఎవరో తెచ్చి రాజారావు ఇంట్లో పనికి పెట్టారు సీత స్వభావం చాలా మృదువైనది రాజారావు ఇంట్లో ఊడిగం చేసింది రాజారావుకు ట్రాన్స్‌ఫర్ అయింది అతని స్నేహితుడు ప్రసాదరావు సీత పనితనం, అణుకువ ఎప్పటి నుండో చూస్తున్నాడు అందుకే రాజారావును బ్రతిమాలి సీతను ఇక్కడకు తీసుకు వచ్చాడు భార్యకున్న పట్టింపులూ అతనికి తెలుసు అంతేకాదు ఆమె రోగాలు కూడా తెలుసు మడీ, దడీ అంటుంది సీతను ఒప్పుకోలేదని తెలిసినా ప్రసాదరావు సాహసించి సీతను తీసుకు వచ్చాడు

వాళ్ళకున్న ఏకైక సంతానం రవి రవి ప్రస్తుతం శ్రీహరికోటలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు అతను తల్లిదండ్రులు కుదిర్చిన అమ్మాయినే పెళ్ళి చేసుకున్నాడు ఆమె పేరు అరుణ వాళ్ళకు ఆరు నెలల పాప ఉంది రాజేశ్వరి కోడలిని తమతో సాటి రాగల కుటుంబంలో నుండి ఘనంగా తెచ్చుకుంది అరుణ బాగా చదువుకుంది ఆమెకు అత్తమామ లంటే విలువలేదు శ్రీహరికోటలో కాపురం పెట్టాకా రవి భార్యను ఒక్కసారి ఇక్కడకు తీసుకు రాగలిగాడు అరుణ అత్తగారితో మనసు విప్పి మాట్లాడలేదు ఏరి కోరి తెచ్చుకున్న కోడలవటం వల్ల రాజేశ్వరి ఆ అమ్మాయిని నిందించ లేక పోయింది రవికూడాభార్య అడుగుజాడల్లోనే నడుస్తాడు

ప్రసాదరావు గవర్నమెంట్ ఉద్యోగి రిటైర్ స్టేజీలో ఉన్నాడు స్వంత ఇల్లు ఉంది కాస్త పొలం ఉంది ఒక్కగానొక్క కొడుకు దూరం అయ్యాడన్న దిగులు తప్ప ఆ దంపతులకు ఆర్థిక లోపం ఏమీలేదు

రాజేశ్వరి ఆరోగ్యం మంచిదికాదు భర్తకు పెట్టి తను ఇంత తినాలనుకున్నా ఆమె ఒళ్ళు అందుకు సహకరించదు మొన్నటి వరకు ఇంట్లో రాజేశ్వరికి నచ్చిన మనిషి రుక్మిణమ్మ ఇంటిపనీ, వంట పనీ చేసేది రుక్మిణమ్మ తీర్థయాత్రలకు వెళ్ళిపోయింది రాజేశ్వరి ఇరకాటంలో పడింది

* * * * *

ఆ రోజంతా సీతను వరండాలోనే ఉంచి భార్యకు ఎన్నో విధాలుగా నచ్చజెప్పాడు ప్రసాదరావు

ప్రసాదరావు మాటలు నమ్మి రాజారావు సీతను అతనికి అప్పగించి ఈ ఉదయమే తన కుటుంబంతో రాజమండ్రి వెళ్ళిపోయాడు తన మాట పోకూడదని ప్రసాదరావు ఆరాటం

రాజేశ్వరి చివరకు అంగీకరించక తప్పలేదు

ఆ పిల్ల వంట గదిలోకీ, దేవుడి గదిలోకీ రాకూడదు ఆమె చెయ్యాల్సిన పనంతా అవతలే ఉండి చేయాలి షరతుపెట్టింది

భార్య ఆమాత్రం అయినా తన మాట నిలబెట్టి నందుకు ప్రసాదరావు సంతోషించాడు

అలాగే అయినా ఆ పిల్లను నీ సుఖం కోసమే తీసుకు వచ్చాను నాకు ప్రతి రోజా ఆఫీసుకు హడావుడీ పని సాయం కోసం తీసుకు వచ్చాను

నిజమే కానీ మనవాళ్ళ పిల్ల అయితే బాగుండేది రాజేశ్వరి గొణుక్కుంది

ఆ రోజు నుండి సీత అక్కడే ఉండిపోయింది సీత చాకులాంటి పిల్ల ఎంత పని అయినా అవలీలగా చేసేస్తుంది వాకిళ్ళు చిమ్మటం ముగ్గులు పెట్టటం అంట్లగిన్నెలు కడగటం, బట్టలు ఉతకడం, బజారు పనులు అన్నీ చేసేది అయితే రాజేశ్వరి సీత తోమిన గిన్నెలు నీళ్ళు జల్లుకుని శుద్ధి చేసుకొని లోపల పెట్టుకొనేది సీత ఉతికిన బట్ట కూడా ఆవిడ మరోసారి నీళ్ళలో ముంచి ఆరవేసేది

అయినా ఆవిడకు సీత రాక వల్ల కాస్తంత పని తగ్గి హాయిగానే ఉంది సీతను వంట గదిలోకి, దేవుడి గదిలోకి మాత్రం రానిచ్చేది కాదు సీతకు ఒక కంచం గ్లాసు ఇచ్చి ఆమెకు వరండాలోనే అన్నం పెట్టేది

ఆ రోజు రాజేశ్వరికి నూట రెండు డిగ్రీలతో జ్వరం ముంచుకొచ్చింది ఆవిడకు అది మామూలే సడన్‌గా వస్తుంది మళ్ళీ ఒకటీ రెండు రోజుల్లో చెప్పాపెట్టకుండా పారిపోతుంది

సీతను వంటింట్లోకి రానివ్వకూడదు కనుక ఆ పూట వంట ప్రసాదరావుకు తప్పలేదు ఉదయం హడావుడిగా వండి తను తిని, భార్యకు రెండు టాబ్లెట్స్ తెచ్చి ఇచ్చి వెళ్ళిపోయాడు ఆఫీస్‌కు

ఆ పగలంతా రాజేశ్వరి మంచం దిగలేకపోయింది సీతకు అన్నంపెట్టాలన్న ధ్యాసే ఆవిడకు కలగలేదు సీత వరండాలోనే ఉండిపోయింది అన్నంతినలేదు అలాటి తిరస్కారాలు ఆ పిల్లకు అలవాటే కనుక పెద్దగా బాధపడలేదు

ఆ రాత్రి వంట ప్రయత్నం మొదలుపెట్టాడు ప్రసాదరావు సీత అన్నం తిందా! అని అప్పుడు అతనికి సందేహం వచ్చింది సీతను కేకేసి అడిగాడు సీత తినలేదన్నట్టు తలూపింది ఒక పక్క జ్వరంతో ఉన్న భార్యను ఏమీ అనలేకపోయాడు పగలంతా పస్తు ఉన్నందుకు సీతమీద జాలి కలిగింది గబగబా వేడి అన్నం కూర వండి ముందు సీతకు పెట్టాడు సీత తింటుంటే ప్రసాదరావు హృదయం శాంతించింది

* * * * *

సీత ప్రసాదరావు ఇంటికి వచ్చి రెండేళ్ళు గడచిపోయాయి ఆ రెండేళ్ళలో రవి, అరుణ కూతుర్ని తీసుకొని ఒకసారి వచ్చి రెండు రోజులు ఉండి వెళ్ళిపోయారు వాళ్ళ అమ్మాయి సుష్మను ఆ రెండు రోజులూ సీతే ఎత్తుకు మోసింది సీత సుష్మను ఎత్తుకు తిప్పడం రాజేశ్వరికి నచ్చలేదు అయినా కోడలు ఆవిడ మాట లెక్కచేయ లేదు పనిపిల్ల ఇంట్లో ఉండగా పిల్లను తను ఎత్తుకోవాల్సిన అవసరం లేదంది రవి కూడా భార్యనే సమర్థించాడు రాజేశ్వరి తన గోడు

ప్రసాదరావు దగ్గర వెళ్ళబోసుకుంది

రాజేశ్వరీ! సీత ఎత్తుకుంటే సుష్మ మైలపడదు సీత కులం సుష్మకు అంటదు పిల్లను సీత మోస్తే నీకూ నీ కోడలికీ కాస్త పని సులువు అవుతుంది నచ్చ జెప్పాడు రాజేశ్వరి మూతి మూడు వంకర్లు తిప్పి అక్కడనుండి వెళ్ళిపోయింది

★ ★ ★ ★ ★

సీత దగ్గర సోమరితనం, దొంగతనం లేవు ఆ పిల్లలో రాజేశ్వరికి నచ్చిన గుణాలు అవే ఈ రెండేళ్ళకూ సీత మరింత ఏపుగా పెరిగింది విచ్చీ విచ్చని గులాబీలోని సోయగాలు ఆ అమ్మాయిలో సంతరించుకున్నాయి

వయసు వస్తున్న పిల్లను ఎంత కాలం ఇంట్లో పెట్టుకోవాలో అని రాజేశ్వరికి దిగులుగా ఉంది సీత వంచిన తల ఎత్తదు బజారు పనులకు పంపినా ఆమె పనేదో ఆమె అంతే ఇరుగు పొరుగులు కూడా రాజేశ్వరి దగ్గర సీతను ఎంతో మెచ్చుకుంటారు సీత తమ ఇంటి పరువు తీసే రకం కాదని రాజేశ్వరి ఇప్పుడు రాజేశ్వరి ఎక్కడికైనా వెళ్ళాలంటే సీతను వెంట పెట్టుకొని వెళ్తోంది సీత మీద ఆవిడకు కాస్త అభిమానం ఏర్పడింది

ఒకసారి ప్రసాదరావు ఆఫీసులో ప్యూన్ కారేజీకి ప్రసాదరావు ఇంటికి వచ్చి సీతను చూచాడు అతనికి పెళ్ళికాలేదు ప్రసాదరావు ద్వారా సీత గురించి అంతా విన్నాడు

పైసా కట్నం లేకుండా సీతను తను పెళ్ళి చేసుకుంటానని ప్రసాదరావును అడిగాడు ప్రసాదరావు పరమానందభరితుడై ఇంటికి వచ్చి రాజేశ్వరికి చెప్పాడు రాజేశ్వరికి ఆ వార్త ఏమంత ఆనందం కలిగించలేదు ఆవిడ ఆరోగ్యం రాను రాను క్షీణిస్తోంది సీత వెళ్ళిపోతే ఈ ఇంట్లో పని ఎవరు చేస్తారు?

ఏవండీ, ఇప్పుడేం తొందర? మరో రెండేళ్ళు ఆగండి అంది

ప్రసాదరావు తెల్లబోయాడు ఇన్నాళ్ళు ఆమె దిగులుపడింది తీరా ఇప్పుడు ఇలా మాట్లాడుతోంది ఏమిటి?

రాజేశ్వరి భర్త అనుమానం గ్రహించింది

ఏమండీ! నేను చూస్తే ఇలా ఉన్నాను మరో రెండేళ్ళు అయితే మీరు రిటైర్ అయిపోతారు అప్పుడు మనం సీత పెళ్ళి చేసి పంపేసినా ఫరవాలేదు మీరు ఇంట్లోనే ఉంటారు మనం



నిశ్చింతగా ఉంటుంది

ఏమండీ ఆ పిల్లను ఇలా మన ఇంట్లో ఎంతకాలం పెట్టుకుంటాం? అనేది ప్రసాదరావుతో

అంతా ఆ దేవుడే చూసుకుంటాడు నువ్వు ఆలోచించకు రాజేశ్వరికి నచ్చజెప్పాడు

ఎలాగో కాలక్షేపం చేయువచ్చు

రాజేశ్వరి మాటలకు ప్రసాదరావు కూడా అంగీకరించాడు సీత పెళ్ళి వాయిదా పడింది

రవికి, అరుణకు సుష్మ తరువాత ప్రమోద్ పుట్టాడు ప్రసాదరావుకు, రాజేశ్వరికి కొడుకు,

కోడలూ దగ్గరుండి సేవలు చేస్తారన్న ఆశ ఏమాత్రం లేకుండా పోయిందీ

సీత మాత్రం ఆ ఇద్దరి ముసలివాళ్ళనూ స్వంత మనుషుల్లా భావించుకోసాగింది రాజేశ్వరి వంట గదిలోకి, దేవుడి గదిలోకి రానివ్వక పోయినా, ఆవిడ ఎంత చాదస్తంగా ప్రవర్తించినా సీతే అన్ని రకాలుగా సరి పెట్టుకోసాగింది

ప్రసాదరావు మాత్రం సీతను నిజమయిన ఆదరంతో చూసుకుంటున్నాడు

★ ★ ★ ★ ★

అనుకోకుండా పిల్లలు ఇద్దరినీ తీసుకుని రవి వచ్చాడు వెంట అరుణ లేదు అతని మొహం అంతులేని బాధతో కమిలిపోయి ఉంది పిల్లలు చిక్కిపోయి బలహీనంగా కనబడుతున్నారు

తల్లి లేకుండా పిల్లలను తీసుకు వచ్చిన రవిని చూసి రాజేశ్వరి, ప్రసాదరావు ఆశ్చర్యపోయారు రవి చెప్పిన సంగతులు వింటూనే అదిరిపడ్డారు అరుణ కొంతకాలంగా ఇంటిని, పిల్లల్ని, భర్తనూ అలక్ష్యం చేసి ఒక ఛీఫ్ ఇంజనీర్‌తో ప్రేమాయణం సాగించింది రవి ఎంత చెప్పినా అహంకారంతో కన్ను మూసుకు పోయిన ఆమె మారలేదు చివరకు పది రోజుల క్రితం భర్తనూ, పిల్లల్నీ వదిలేసి అతనితో ఢిల్లీ వెళ్ళిపోయింది రవి కుంగిపోయాడు రవి ఈ పది రోజుల నుండి ఆఫీసుకు వెళ్ళటం మానేసి ఇంట్లోనే ఉండి పోయాడు చివరకు పిల్లల్ని తల్లికి అప్పగించాలని తీసుకు వచ్చాడు

కొడుకు నోటి నుండి అంతా విన్న ప్రసాదరావు, రాజేశ్వరి క్రుంగిపోయారు ఒక్కగా నొక్క కొడుకు జీవితం ఇలా అయినందుకు, ఏరి కోరి తెచ్చుకున్న ముద్దుల కోడలు కుటుంబ పరువును గంగలో కలిపినందుకు వాళ్ళు తల్లడిల్లి పోయారు. ఆ పసివాళ్ళు ఎప్పటికి పెరిగి పెద్ద అవుతారు? తాము చూస్తే జీవిత చరమాంకంలో ఉన్నారు వాళ్ళను పెంచి పెద్ద చేసే ఓపిక తమలో లేదు

విలువలు

"రవీ! నేను రెండు రోజులు లేస్తే రెండు రోజులు లేవలేను వీళ్ళను నేను పెంచలేనురా!" దీనంగా అంది

రవి మొహం వేదనగా అయిపోయింది

"అమ్మా! నాన్న, నువ్వు, సీతా ఉన్నారు. ఈ పిల్లల్ని పెంచలేరా? నేను ఇంతకాలం అరుణ మాట విని మిమ్మల్ని నిర్లక్ష్యం చేసానని కోపం కాబోలు నాకు బుద్ధి వచ్చిందమ్మా! ప్రేమతో పెంచిన నిన్నూ, నాన్ననూ అశ్రద్ధ చేశాను భార్యే శాశ్వతం అనుకున్నాను నన్ను క్షమించండమ్మా!" రవి తల్లి ఒడిలో తల దాచుకుని కుమిలి కుమిలి ఏడ్చాడు

ఆ కన్నవారి హృదయాలు ఆర్ద్రం అయ్యాయి ఇద్దరూ కొడుకును అనేక విధాలుగా ఓదార్చారు

కొడుకు పిల్లల బాధ్యత ఆ ముసలి దంపతులు స్వీకరించక తప్పలేదు రవి శ్రీహరికోట వెళ్ళి పోయాడు.

★ ★ ★ ★ ★

రవి వెళ్ళిన మర్నాడే దిగులుతో ఉన్న రాజేశ్వరికి జ్వరం వచ్చేసింది ఒక పక్క పసిపిల్లలు, ఆఫీస్‌కి వెళ్ళాల్సిన ప్రసాదరావు పిల్లలు సీత ఎత్తుకుందామన్నా అలవి కావటంలేదు.రాత్రి పడుకొనే వేళకు ఉన్న తండ్రి తెల్లవారి లేచేసరికి కనబడక పోయేసరికి పిల్లలు బెంబేలు ఎత్తిపోయారు ప్రసాదరావు, సీతా ఎంత ఓదార్చినా వాళ్ళు కెవ్వుమంటూ ఏడుస్తున్నారు మంచం మీద అశక్తతగా పడుకున్న రాజేశ్వరికి ఆ పిల్లల్ని ఎలా దారికి తేవాలో అర్థం కావటంలేదు. ప్రసాదరావు ఆఫీసుకు వెళ్ళిపోయాడు పిల్లలకు అన్నం పెట్టాలంటే పెద్ద యజ్ఞం అయ్యేలా ఉందని భయపడసాగింది రాజేశ్వరి

"అమ్మగారూ! నేను వాళ్ళకు అన్నం తినిపించనా!" సీత బెరుకుతనంతో అడిగింది.

అంత బాధలోనూ రాజేశ్వరి మొహం చిట్లించింది తన పిల్లలకు సీత అన్నం పెట్టటం రాజేశ్వరికి ఇష్టం లేకపోయింది. కానీ పిల్లలకు దిగులు తోడు ఆకలి బాధ అధికం అయి మరింత ఏడుపు మొదలు పెట్టారు. రాజేశ్వరికి వాళ్ళకు అన్నం పెట్టే ఓపిక లేకపోయింది

"నానమ్మా! మమ్మల్ని నాన్న దగ్గరకు పంపేయి సుష్మ ఒకటే ఏడుపు

"అన్నం పెట్టనా తల్లీ! రాజేశ్వరి అడిగింది

"వద్దు మేం వెళ్ళిపోతాం " ఒకటే మొండితనం ప్రసాదరావు మధ్యాహ్నం సెలవు పెట్టి వచ్చాడు పిల్లల్ని చూచిన అతని గుండె తరుక్కుపోయింది భార్య చాదస్తానికి చాలా కోపం వచ్చింది సీతను పిలిచి పిల్లలకు అన్నం పెట్టే పళ్ళెం ఆమెకు ఇచ్చాడు సీత పిల్లల్ని దొడ్లోకి తీసుకు వెళ్ళి ఎలాగో మాయచేసి అన్నం తినిపించింది ఆ పూట గండం గట్టెక్కింది

"రాజేశ్వరీ! నీ చాదస్తంతో ఆ పసివాళ్ళ ప్రాణాలు తీసేలా ఉన్నావు సీత వయసులో ఉన్న పిల్ల ఎలాగో బుజ్జగించి పిల్లలకు అన్నం తినిపించ గలదు. పిల్లల బాధ్యత పూర్తిగా ఆ అమ్మాయికి అప్పగించు" కటువుగా అన్నాడు ప్రసాదరావు

రాజేశ్వరి మౌనంగా తల వూపింది

ఆ రోజు నుండి పిల్లల్ని తనే చూసుకోసాగింది సీత వాళ్ళకు ఆమె అన్నం తినిపిస్తుంటే రాజేశ్వరి గొణుక్కునేది, తమ పిల్లలకు దానిచేత కూడు తినే కర్మ పట్టింది అంటూ.

ప్రసాదరావు సలహా మీద సీత రాజేశ్వరి ఏమన్నా మనసులో పెట్టుకునేది కాదు పిల్లలకు ఆటల్లో అన్నం తినిపించేది వాళ్ళను కంటి రెప్పలా జాగ్రత్తగా చూసుకుంటోంది నెల రోజులు గడిచేసరికి పిల్లలిద్దరూ సీతకు బాగా మాలిమి అయిపోయారు తల్లీ, తండ్రి మీద వాళ్ళకు దిగులు తగ్గుముఖం పట్టింది పోయిన ఆరోగ్యం మళ్ళీ వాళ్ళలో పుంజుకుంది.

ప్రసాదరావుకు తృప్తిగా ఉంది రాజేశ్వరి మనసులో సంతోషంగా అనిపించినా పైకి కనబడనివ్వలేదు.

ఆ రోజు హఠాత్తుగా ప్రమోద్‌కు జ్వరం వచ్చింది రాజేశ్వరి, ప్రసాదరావు కంగారుపడి పడిపోయారు జ్వరంతో బాటు ప్రమోద్ కలవరింతలు ప్రారంభించాడు


సీతను తప్ప ఎవరినీ ప్రమోద్ ఒంటిమీద చేయి వేయనీయటంలేదు పిల్లల్ని సముదాయించ లేక రాజేశ్వరికి విసుగు, దుఃఖం వచ్చేస్తోంది

సీతే ఓపికగా బాబుకు సేవ చేసింది. వాంతులు, మోషన్స్ కూడా మొదలయ్యాయి. అవన్నీ చేసే శక్తి రాజేశ్వరికి లేదు చిన్న పిల్ల అయినా, కన్నబిడ్డ కాకపోయినా సీత బాబుకు అంతా శుభ్రం చేసేది

బాబు దాదాపు పదిహేను రోజులు మంచాన పడ్డాడు

ప్రమోద్‌కు ఆ రోజు పథ్యం తినిపించింది సీత.

"సీతా! మా అమ్మ మమ్మల్ని వదిలేసి వెళ్ళి పోయింది నువ్వూ వెళ్ళి పోతావా?" అడిగింది సుష్మ



"మీ అమ్మ పెద్ద కులం బిడ్డ తగిన అండ వుంది వెళ్ళిపోయింది నేను ఎక్కడకు వెళతాను? దిక్కులేని అనాధను" అంది ఆమె కళ్ళలో బొటా బొటా నీళ్ళు కారాయి

అప్పుడే అక్కడకు వచ్చిన ప్రసాదరావు ఆ మాటలు విన్నాడు సీత దగ్గరగా వచ్చి ఆ పిల్ల తల నిమిరాడు

'సీతా! కులంతో పెద్ద బుద్ధి రాదమ్మా! మా కోడలు ఏం చేసింది? పసివాళ్ళను నిర్దాక్షిణ్యంగా వదిలేసి వెళ్ళిపోయింది నీది వేరే కులం అయినా నువ్వు వాళ్ళను చేరదీశావు ఇంతకంటే ఏం కావాలి?

పసిపిల్లలు దేవుళ్ళు వాళ్ళ మనస్సుల్లోనే స్థానం ఏర్పరచుకున్న నువ్వు అనాధవు ఎలా అవుతావు?" అన్నాడు

సీత ప్రసాదరావు మాటలకు తల వంచుకుంది

* * * * *

రాజేశ్వరి మళ్ళీ మంచానపడింది అదే సమయం లో రవి తన స్నేహితుడితో వచ్చాడు

వాళ్ళకు వండి పెట్టే ఓపిక రాజేశ్వరికి లేదు ప్రసాదరావు చివరకు సాహసం చేసాడు. సీతను వంట గదిలోకి తీసుకు వెళ్లాడు.

సీత శ్రద్ధగా వంట చేసింది. రవి, అతని స్నేహితుడికి వడ్డించింది. ప్రసాదరావు సీత వంట చూసి ఆశ్చర్యపోయాడు సీత చాలా బాగా వంట చేసింది

రాజేశ్వరికి ఆ సంఘటన నచ్చలేదు అయినా ఏం అనలేకపోయింది. అస్వస్థత ఆమెను మూగదాన్ని చేసింది ప్రసాదరావు సలహాపై సీతే రాజేశ్వరికి జ్వరం తగ్గాకా మిరియాలచారు, బీరకాయ కూరతో అన్నం పెట్టింది.

పశ్చాత్తాపంతో రాజేశ్వరి కళ్ళలో నీళ్ళు తిరిగాయి కోడల్ని ఘనంగా తెచ్చుకుంటే కోడలు ఏనాడూ అత్తా, మామలకు అన్నం పెట్టలేదు. సీతది వేరే కులం అని దూరంగా ఉంచితే ఆమె ఈ ఇంటికి దిక్కు అయింది

పిల్లలు వచ్చి సీత దగ్గర జేరారు

'రాజేశ్వరీ! అన్నం తిను' ప్రసాదరావు అన్నాడు

"ఏమండీ! మట్టిలో మాణిక్యాలు ఉంటాయని తెలుసుకోకుండా మూర్ఖంగా ప్రవర్తించాను. నన్ను క్షమించండి" గద్గద స్వరంతో అంది రాజేశ్వరి

"ఏమిటి నువ్వు అనేది?" ఆశ్చర్యంగా అడిగాడు ప్రసాదరావు.


"సీత మన కుటుంబానికి ఎంతో చేసింది. నా కోడలి స్థానం ఆమెకు ఇవ్వదలుచుకున్నాను"

ప్రసాదరావు కళ్ళు మెరిసాయి 'ఏమంటావు'? అన్నట్టు సీతను చూసాడు

సీత మొహం రాగరంజితం అయింది. పని ఉన్న దానిలా వరండాలోకి వెళ్ళిపోయింది పిల్లలు ఆమె వెంటబడ్డారు.

"రాజేశ్వరీ! కులంలో ఏమీ లేదని, మనిషికి గుణమే ప్రధానమని తెలుసుకున్నావు. అంతే చాలు!" తృప్తిగా అన్నాడు ప్రసాదరావు రాజేశ్వరి మొహం వికసించింది ◻

ధర్మపథం ధనికులు – దరిద్రులు



ధనం ఉన్నంత మాత్రాన – ఉదారబుద్ధి ఉంటుందని అనుకోరాదు. శ్రీమంతుల లోనే ఉదార బుద్ధి కలవారు తక్కువ. వారికంటే సామాన్యులు –దరిద్రులూ కూడా ఎక్కువ ఔదార్యం చూపగలరు. పుష్కలంగా జీతాలు తెచ్చుకుంటున్న వారి మనస్సులో సత్సంకల్పం జనించవచ్చును. కాని అంతలోనే మనస్సు మారిపోయి ముందుకు చాచబోతున్న చేతిని వెనక్కు లాగి వేస్తుంది. మంచిపని చేయనివ్వదు. ఇది చాలా చోట్ల కానవస్తుంది.

18వ శతాబ్దిలో ఉండిన సుప్రసిద్ధ విద్వత్కవి అడిదం సూరకవికి విజయనగర రాజులిచ్చిన మాన్యాలు ఎండడమే కాని పండడం లేదట! ఆయన దేశాలు తిరిగి రాజులను, ప్రభువులను తన కవిత్వం ద్వారా మెప్పించి డబ్బు సంపాదిస్తూ జీవయాత్ర సాగించేవాడు. ఒకప్పుడు –పాలకొండకు వెళ్ళాడు. రాజును దర్శిస్తే ధనం సంపాదించ వచ్చునని అతని ఆశ. ఆ కాలంలో రాజ దర్శనమే దుర్లభం.రాజుదగ్గర ఉన్న వారు సామాన్యంగా రాజదర్శనం కానీయరు. నాలుగయిదు రోజులు అక్కడి వారి నాశ్రయించినా ప్రయోజనం లేక పోయింది. ఎవరో కవిపైదయతలచి, రాజుకు తెలిపినా –సరసుడు కాని ఆ రాజు పట్టించుకోలేదు. అందువల్ల సూరకవి మనస్సులో చాలా బాధపడి "ఈ ఫాజీ పట్టణమేల వచ్చితిని? నా పాపంబు సర్వేశ్వరా!" అని చెప్పుకుని వెనక్కు మళ్ళాడు. ఆ పట్టణానికి కొంచెం దూరంలో ఒక పల్లెటూరున్నది. అక్కడ బత్తుల అయ్యన్న అనే పద్మశాలి బట్టలు నేసుకుని జీవించేవాడు. అతడుకొంత చదువుకున్న వాడు. కవులూ, పండితులూ అంటే గౌరవం. ఆ సంగతి సూరకవి విని, అయ్యన్నను ఒకసారి చూచి పోదామని ఆ వూరికి బయలుదేరాడు. ఆ గ్రామాన్ని సమీపించే సరికి ఒకవ్యక్తి గ్రామం నుంచి ఎక్కడికో పోతూ కనబడగా "అయ్యన్న ఊరిలో ఉన్నాడా?"అని అడిగాడు. "తమరెవరండీ!" అని అతడు ప్రశ్నించగా "సూరకవిని" అని కవిఅన్నాడు..ఆ వ్యక్తి అయ్యన్నే! ఆ సంగతి చెప్పక "ఉన్నాడు వెళ్ళండి" అని, తాను మరొక దారిని త్వరగా ఇల్లు చేరుకుని సూరకవి కోసం ఎదురు చూడగా, ఆయన ఆ యింటికి వచ్చాడు. అయ్యన్నని చూచిసూరకవి నిర్ఘాంతపోయి, తనకు దారిలో కనబడిన వ్యక్తి అయ్యన్నేఅని తెలుసుకున్నాడు. అయ్యన్నకు సూరకవి ప్రఖ్యాతి బాగా తెలుసు. అతడు కవికిసాష్టాంగపడి, సన్నని నూలు పంచెలచాపు మధ్య పదహారురూపాయలు పెట్టి మడిచి, ఆచాపు సమర్పించాడు."నేను బీదవాణ్ణి. మిమ్మల్ని ఘనంగా సత్కరించలేక పోయాను" అని అన్నాడు. ఆ సన్మానం చూచి సూరకవి ఆనందబాష్పాలు విడుస్తూ "అయ్యన్నా! ఈ పదహారు రూపాయలూ రాజు లిచ్చేవెయ్యిన్నూటపదహార్ల కంటే ఎంతో విలువైనవి" అని అంటూ ఆశు పద్యాలుచెప్పి అతణ్ణి దీవించాడు.

ఔదార్యానికి సంపదతో నిమిత్తం లేదు. అయ్యన్న త్యాగం సూరకవి కీర్తితో పాటు ప్రఖ్యాతిని సంపాదించు కొన్నది.

–బులుసు వేంకట రమణయ్య

భారత దేశంలో మొట్టమొదటి జాతీయ సైన్సు ఉత్సవం


భారత జన విజ్ఞాన యాత్ర

ఈ రోజున ప్రపంచం శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎంతో పురోగమించింది అధునిక శాస్త్ర సాంకేతికాభివృద్ధి ప్రతి మనిషి జీవితాన్ని ప్రభావితం చేస్తున్నది మన దేశం కూడా గత 40 ఏళ్ల కాలంలో ఈ రంగాలలో ఎంతో ముందుకు పోయింది. కాని శాస్త్ర, సాంకేతిక పురోభివృద్ధి ఫలితాలు మాత్రం అందరికీ అందుబాటులో లేవు ముఖ్యంగా మన దేశం ఒకవంక ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని రంగాలలోనూ ప్రవేశ పెడుతున్నప్పటికీ మరో వంక అత్యధిక సామాన్య ప్రజానీకం విజ్ఞాన శాస్త్రానికి దూరంగా మసుగడ సాగిస్తున్నారు ఈ ప్రజానీకంలో శాస్త్ర విజ్ఞానాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి అధునిక సాంకేతిక విధానాలు వారి నిత్య జీవితంలో ఉపయోగించుకునేలా చేయాలి ఈ కర్తవ్య నిర్వహణ కోసం, ప్రజలలో విజ్ఞాన శాస్త్రాన్ని విస్తృతంగా ప్రచారం చేసే నిమిత్తం మన దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 26 ప్రజాసైన్సు సంస్థలు కలిసి "భారత జన విజ్ఞాన యాత్ర అనే ఒక విశిష్టమైన కార్యక్రమం నిర్వహించ దలుచుకున్నాయి

జనం కోసం శాస్త్రీయ విజ్ఞానం!
దేశం కోసం శాస్త్రీయ విజ్ఞానం!!
సత్యాన్వేషణ కోసం శాస్త్రీయ విజ్ఞానం!!!

అనే ఈ నినాదాలతో అక్టోబరు 2వ తేదీన దేశంలోని 5 కేంద్రాలనుండి 5 శాస్త్ర విజ్ఞాన ప్రచార యాత్రలు బయలు దేరి నవంబరు 7వ తేదీనాటికి భోపాల్ చేరుకుంటాయి ఈ యాత్రలు మొత్తం 25,000 కిలో మీటర్ల దూరం ప్రయాణించి దేశం మొత్తం మీద 500 కేంద్రాలలో ప్రదర్శనలిస్తాయి నవంబరు 7వ తేదీన భౌతిక శాస్త్రంలో నోబుల్ బహుమతి గ్రహీత సర్ సి వి రామన్ మహాశయుని వర్ధంతి రోజున – మధ్య ప్రదేశ్ రాజధాని భోపాల్‌లో పెద్ద సదస్సు జరుగుతుంది ఈ సదస్సులో 5 వేల మంది ఉపాధ్యాయులు, వెయ్యిమంది శాస్త్రజ్ఞులు పాల్గొనబోతున్నారు

అయిదు విజ్ఞాన ప్రచార యాత్రలూ దేశంలోని అయిదు ప్రాంతాలలో పర్యటించి భోపాల్ చేరుతాయి వీటిలో ఉత్తర యాత్ర, పశ్చిమ యాత్ర, ఈశాన్య యాత్ర, తూర్పు యాత్ర, దక్షిణ యాత్రలు ఉన్నాయి దక్షిణ భారత దేశ విజ్ఞాన యాత్ర మద్రాసులో బయలుదేరి పాండిచేరి, తమిళనాడు, కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, లక్ష ద్వీపాలు పర్యటించి నవంబరు 7న భోపాల్ చేరుతుంది ఈ యాత్ర ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబరు 25వ తేదీన ప్రవేశించి అనంతపురం (25వ తేదీ) ద్రోణాచలం, కర్నూలు (26), నందికొట్కూరు, ఆత్మకూరు, గుంటూరు (27), మంగళగిరి, మీదుగా విజయవాడ 28వ తేదీన చేరుకొంటుంది అక్కడి నుండి 29న మధిర, వైరా, ఖమ్మం, 30న నేలకొండపల్లి, కోరాడ, సూర్యాపేట, నల్గొండ, 31న హైదరాబాదుల మీదుగా నవంబరు ఒకటో తేదీన వరంగల్ చేరి అక్కడి నుండి మహారాష్ట్రలో ప్రవేశిస్తుంది ఇలా ఈ యాత్ర మొత్తం 17 కేంద్రాలలో ఆగి అక్కడల్లా పాటలు, కళాప్రదర్శనలు, వంటి రూపాలలో సైన్సును ప్రజలకు హత్తుకు పోయేటట్లు ప్రదర్శిస్తారు 3 బస్సులలో అనేక మంది కళాకారులు, శాస్త్రజ్ఞులతో బృదం పయనిస్తుంది



దీనితో బాటు మన రాష్ట్రంలో మరో మూడు ఉప సైన్సు యాత్రలు కూడా జరుగుతాయి వాటిలో ఒకటి అక్టోబరు 17న తిరుపతిలో బయలుదేరి సూళ్ళూరుపేట (18), గూడూరు (19), నెల్లూరు (20), కావలి (22), సింగరాయకొండ(23), చీరాల (24), బాపట్ల (25), పొన్నూరు (26), తెనాలి(27), మీదుగా 28వ తేదీన విజయవాడ చేరి అక్కడితో ముగుస్తుంది మరొకటి అక్టోబరు 23న విశాఖలో బయలుదేరి అనకాపల్లి (24), కాకినాడ(25), రాజమండ్రి (26), ఏలూరు (27), మీదుగా 28న విజయవాడ చేరుతుంది మూడవ యాత్ర కడపలో అక్టోబరు 21న బయలుదేరి ఖాజీపేట, మోదుకూరు(23), నంద్యాల (24), సిమ్మెంటు నగర్ (25), మీదుగా 26న కర్నూలు చేరి అక్కడితో ముగుస్తుంది

ప్రధాన యాత్ర, ఉపయాత్రలూ ఆగే అన్ని కేంద్రాలలోనూ ఒక నెలరోజుల ముందునుండి పాఠశాలలలో, కళాశాలలలో, సామాన్యులు నివసించే ప్రాంతాలలో స్లైడులు, పోస్టర్లు, ఎగ్జిబిషన్లు, వీడియో చిత్రాల ద్వారా సైన్సును ప్రచారం చేస్తారు అయా కేంద్రాలలో సైన్సుక్విజ్, వక్తృత్వ పోటీలు, నిర్వహిస్తారు ప్రముఖులలో విజ్ఞాన శాస్త్ర అంశాలమీద సదస్సులూ, సమావేశాలూ జరుగుతాయి మొత్తం మీద అక్టోబరు నేలంతా దేశంలోనూ, మన రాష్ట్ర ప్రాంతంలోనూ సైన్సు ఉత్సవం పెద్దయెత్తున జరుగుతుంది

ఇంత బృహత్కార్యాన్ని నిర్వహించడానికి దేశ వ్యాపితంగా జాతీయ యాత్రా నిర్వహణ కమిటీ, మన రాష్ట్రంలో రాష్ట్ర నిర్వహణ కమిటీ ఏర్పడ్డాయి రాష్ట్ర కమిటీకి డా కె వినోద్‌గౌర్ (డైరెక్టర్, ఎన్' జి ఆర్ ఐ) అధ్యక్షులు, గుంటూరు ప్రజా చైతన్య వేదికకు చెందిన శ్రీ బి లక్ష్మణరెడ్డి కార్యదర్శి ప్రధాన యాత్ర ఉపయాత్రలు మజిలీచేసి సైన్సు ప్రచారం నిమిత్తం ప్రదర్శనలు ఇచ్చే ప్రతి కేంద్రంలోనూ స్థానిక నిర్వహణ కమిటీలు ఏర్పడ్డాయి ఈ అన్ని కమిటీలలోనూ ప్రభుత్వ అధికారులు, కళాశాలలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, డాక్టర్లు, సాంకేతిక నిపుణులు, ఇంకా విజ్ఞాన శాస్త్ర ప్రచారం పట్ల అనక్తి గల అన్ని వర్గాల ప్రజలు సభ్యులుగా ఉండి మొత్తం కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి సమిష్టిగా కృషి చేస్తున్నారు

కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేయడమే కాక నిర్వహణ విషయంలో ప్రత్యక్షంగా పాల్గొంటోంది దూరదర్శిని, ఆకాశవాణి స్థానిక పత్రికలు ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతున్నాయి భారత జన విజ్ఞాన యాత్రకు సహకరించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం విజ్ఞప్తి చేసింది ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు జిల్లా కలక్టర్లకు డి ఇ ఓ తదితర అధికారులకు ఈ కార్యక్రమానికి సహకరించమని కోరుతూ లేఖలు పంపారు ఈ విధంగా ప్రభుత్వం కూడా ఇందులో పరోక్షంగా పాల్గొంటున్నప్పటికీ ఇది ప్రధానంగా ప్రజల కార్యక్రమం. ప్రజల విజ్ఞానాభివృద్ధి కోసం ప్రజలే స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న కార్యక్రమం అందుకే ఈ భారత జన విజ్ఞాన యాత్రను దిగ్విజయం చేయడానికి ప్రతీ వారూ ముందు రావాలి ముఖ్యంగా సైన్సు టీచర్లు, లెక్చరర్లు, విద్యార్థులు మీ మీ కేంద్రాలలో స్థానిక నిర్వహణ కమిటీలకు అన్ని విధాలా సహకరించాలి కళాకారులకు యితరులకు భోజన వసతి సౌకర్యాల నిమిత్తం ఆర్థికంగానూ, ఇతర రూపాలలోనూ ప్రతివారూ సహాయం చేయాలి సామాన్య ప్రజానీకంలో శాస్త్ర విజ్ఞాన ప్రచార నిమిత్తం మీ మీ నైపుణ్యాలను, పరిజ్ఞానాన్ని అందించేందుకు ముందుకు రావాలి

–ఎస్. వెంకటరావు


వయసు మీరినా జుట్టు నెరవకుండా చూసుకోవడం ఎలా?

వెనకటి రోజుల్లో తల తెల్లబారకుండా యుండాలంటే బాల్యం నుండే ప్రతి రోజూ తలలో నూనెను పెట్టుకోవడం ప్రారంభించాలి అని ఆయుర్వేదం ఆదేశిస్తుంది

ప్రతి దినం ఉదయాన్నే తలలో (మాడు) శుద్ధమైన నువ్వుల నూనెను పెట్టుకోవడం వలన తర్వాతి రోజుల్లో తల తెల్లబారడం తగ్గిపోవడమే గాకుండా మరెన్నో గొప్ప లాభాలు గూడా కలిగేట్లు చరక సంహితలో ఇలా చెప్ప బడింది.—

నిత్యంస్నేహార్ద్ర శిరసః
శిరశ్శూలో నజాయతే!
నఖాలిత్యం నపాలిత్యం
నకేశాః ప్రపతంతిచ!!
బలం శిరః కపాలానాం
విశేషేణాభి వర్ధతే!
దృఢమూలాశ్చ దీర్ఘాశ్చ
కృష్ణాః కేశాః భవంతి చ!
ఇంద్రియాణి ప్రసీదంతి
సుత్వగ్భవతి చాననమ్!
నిద్రా లాభః సుఖం చ స్యా-
న్మూర్ధ్ని తైల నిషేవణాత్!

ప్రతి దినం తలలో నువ్వుల నూనెను పెట్టుకోవటం వల్ల— తలనొప్పి, బట్టతల ఏర్పడ్డం, తల వెంట్రుకలు నెరసి పోవడం, రాలి పోవడం సంభవించదు తల యెముకలకు మంచి బలం కలుగుతుంది తల వెంట్రుకలు దిటవైనవిగానూ, పొడవైనవి గానూ, నల్లనైనవిగానూ అవుతాయి జ్ఞానేంద్రియాలకు ప్రసన్నత కలుగుతుంది ముఖం చక్కటి చర్మ సౌందర్యం గలదిగా అవుతుంది తేలికగా గాఢమైన నిద్ర పడుతుంది



అప్పుడు పుట్టిన శిశువుకు కూడా మాడులో ఎల్లవేళల యందు నువ్వుల నూనెను పెట్టి యుంచాలి అని సుశ్రుత సంహితలో తెలుప బడింది

తలలో పెట్టుకొనుటకు నువ్వుల నూనెకు బదులుగా సాధారణంగా "క్షీరబలా తైలం' అనే నూనెను వాడడం చాలా మంచిది. కొంచె ముష్ణతత్వం గలవారు "భృంగామలక తైలం" అనే తైలాన్ని వాడొచ్చు చల్లటితత్వం గల వారు "అసన ఏలాది తైలం" అనేదాన్ని వాడాలి మంచి కేశ సంపదను కోరే వారు "నీలీ భృంగాది తైలం" అనే తైలాన్ని వాడడం చాలా మంచిది ఈ తైలం ఎర్రగా నుండు వెంట్రుకలూ, తెల్లబడిన వెంట్రుకలూ నల్ల బడుటకు గూడా చాలా వరకు ఉపకరిస్తుంది ఈ తైలాన్ని ప్రతి దినం తలకు బూసుకుని దువ్వుకోవడంతో బాటు "త్రిఫలాఘృతం అనే నేతి మందును గానీ, లేక 'చవన ప్రాశ రసాయనా"న్ని గానీ కొన్ని మాసాలు లోనికి సేవిస్తే చాలా లాభ ముంటుంది కొబ్బరి నూనెతో తయారైన నీలీ భృంగాది తైలం నువ్వుల నూనెతో తయారైన దానికంటే కొంత తేటగా యుంటుంది ఏది నచ్చితే అది వాడుకోవచ్చు.

—ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వర శర్మ



సీరియల్

రెబెల్ మహిళ

సి. ఆనందారామం

(గత సంచిక తరువాయి)

పర్సులోంచి ఎడ్రస్ స్లిప్ తీసి ఇంటి నెంబరు సరి చూసుకుంది మృదుల సిటీకి బాగా దూరంగా కుసాయిగుడాలో విసిరేసి నట్టుంది ఆ డాబా యిల్లు ఇల్లు కట్టుకొన్న వాళ్ళెవరో గోడలకి ప్లాస్టరింగ్ చేసేసాక వెల్ల వేయడానికి డబ్బులేక అలా వదిలేసి నట్టున్నారు ఊరికి దూరంగా వుండటం వల్ల చుట్టు పక్కల ఇళ్ళు లేకపోవడం వల్ల అల్లరి పిల్ల లెవరో గోడలమీద రకరకాల బొమ్మ లేసి చేతికొచ్చిన పిచ్చి రాతలేవో రాసారు చూసీ చూడగానే మతి స్థిమితం తప్పిన మనిషి నోటి కొచ్చినట్టు పేలుతున్న భావన కలిగిస్తోంది ఆ ఇల్లు ఇంటికి కాలింగ్ బెల్ లేదు. తలుపు మీదతట్టింది మృదుల చిన్నగా కొడ్తే రెస్పాన్స్ రాలేదు దబదబ బాదింది

"ఎవరూ?" లోపల్నించి ఆడగొంతుక వినిపించింది

"నేను మృదులని, దేవకిగారి కోసం వచ్చాను," తలుపు సంధు మధ్య నోరు పెట్టి గట్టిగా అరిచింది. తలుపులు తెరుచు కున్నాయి నడి వయసు ఆడమనిషి మృదులని నఖశిఖ పర్యంతం పరీక్షగా చూస్తూ, "కూర్చోండి," అంది ఆ హాల్లో పేము అల్లిక ఊడిపోయిన పేము కుర్చీలు, ఇనుము తుప్పు పట్టిపోయిన గాడ్రెజ్ కుర్చీలు అడ్డదిడ్డంగా ఉన్నాయి. పైన అల్లిక ఊడిపోయిన కేన్ కుర్చీలో కూర్చుంది లోపల మనుష్యులు తిరుగుతున్నట్టు సందడి వినిపిస్తోంది నడివయసు మనిషి మృదులని చూస్తూ, "డాన్స్ నేర్చుకోడానికి వచ్చారా?' అడిగింది.

"కాదు."

"డాక్టరుగారితో పరీక్ష చేయించుకోడానికా?"

"డాక్టరు గారెవరు?"

"దేవకి గారిని ఇంటర్వ్యూ చెయ్యడాని కొచ్చారా?"

"దేవకిగారితో మృదుల వచ్చిందని చెప్పండి నేనెందు కొచ్చానో వారికే తెలుస్తుంది." ఆవిడ లోపలి గదిలోకి వెళ్ళింది. మరు నిముషం దేవకి వచ్చింది ముందు గదిలోకి నాగార్జునా హోటల్‌లో కేబరే డాన్స్ చేసిన దేవకికి ఈ దేవకికి పోలికే లేదు. మామూలు వెంకటగిరి చీర కట్టుకుని ఒదులుగాజడ వేసుకుంది. మొహాన చిన్న బొట్టు తప్ప ఏ అలంకరణ లేదు. రెండు చేతులూ చాపి ఆప్యాయంగా మృదులని కౌగలించుకొని, "ఎంతదృష్టం? నువ్వు వస్తావని అనుకోలేదు అంతకు ముందు నాతో పరిచయం ఉన్న వాళ్ళంతా నన్ను చూసి తెలియని వాళ్ళలా మొహం తిప్పుకుని వెళ్ళి పోతున్నారు నువ్వొక్క దానివి స్నేహానికి అచ్చమైన నిర్వచనంలా నన్ను వెతుక్కుంటూ వచ్చావు" అంది

మృదుల నవ్వింది తను దేవకిని వెతుక్కుంటూ రావడానికి అసలు కారణం లాయర్ యశోధరాదేవి అని చెప్పలేదు పైకి దేవకి ఏదో ట్రాప్‌లో ఇరుక్కున్నట్టు యశోధరాదేవి అనుమానించి నట్టు గూడా చెప్పలేదు

"ఏవిటి విశేషాలు చెప్పు ఈ ఫ్లెమింగ్ గారెవరు? ఈయనేనా నువ్వు పెళ్ళి చేసుకున్న ఫారిన్ సైంటిఫిక్ రిసెర్చి స్కాలర్ నువ్వు వస్తున్నట్టు తెలిసి నిన్ను రిసీవ్ చేసుకుందామని బొంబాయి ఎయిర్‌పోర్ట్ కొచ్చాను నువ్వు కనపడ లేదు ఆ తరువాత ఎప్పుడేనా వచ్చావా? హైదరాబాదు ఎప్పు డొచ్చేవు? ఎన్నాళ్ళుంటావు? ఇక్కడికి కేవలం రెండు మూడు డాన్స్ ప్రోగ్రాంలు యివ్వడాని కొచ్చావా? లేక ఏదేనా ప్రణాళిక వేసుకున్నావా?"

నర్వెస్‌గా అటూ యిటూ కదిలింది దేవకి. "ఉండుండు అన్ని ప్రశ్నలూ ఒక్కసారి వెయ్యకు ప్రస్తుతం ఒక్కదానికే సమాధానం చెప్తాను నేను కొన్నాళ్ళుంటాను ఇక్కడ కనీసం కొన్ని నెలలు "

"కేబరే డాన్స్‌లు చేస్తూనే ఉంటావా?"

నిట్టూర్చింది దేవకి "చెయ్యాలి తప్పదు ఫ్లెమింగ్‌కి డబ్బు కావాలి– అతడి రీసెర్చి వర్క్‌కి "

"అతడి రీసెర్చి వర్క్ స్టేట్స్‌లో సాగుతుం దన్నావు కదా!"

"స్టేట్స్‌లోనే సాగింది మొన్నటివరకూ కాని నాకే కొన్నాళ్ళు ఇండియాలో ఉండాలని పించింది ఫ్లెమింగ్‌ని ఒప్పించి నేనే ఇక్కడికి తీసు కొచ్చాను రిసెర్చి వర్క్ ఇక్కడ కూడా కొనసాగించుకోవచ్చు చాలావరకు ఎక్విప్‌మెంట్ ఫ్లెమింగ్ దగ్గరఉంది అయినా ఇంకా ఫండ్స్ కావాలి తడబడిపోతూ నట్టుకుంటూ చెప్పింది నమ్మినట్టు నటించినా ఒక్క అక్షరం కూడా నమ్మలేదు మృదుల స్టేట్స్‌లో స్కాలర్‌షిప్‌తో రీసెర్చి చేసుకునే అవకాశం ఒదులుకుని స్వంత ఫండ్స్‌తో రీసెర్చి కంటిన్యూ చెయ్యడానికి ఎలాంటి మూర్ఖుడూ ముందుకు రాడు ఇక్కడే ఏదో మెలిక ఉంది. ఎదుటి వాళ్ళని ఇబ్బందిపెట్టే ప్రశ్నలు వెయ్యడం మృదులకి ఎప్పుడూ అలవాటు లేదు ఇంతలో లోపలి గదిలోంచి ఎలక్ట్రిక్ బెల్ వినిపించింది దేవకి గభాల్న లేచి, "ఇప్పుడే వస్తాను" అని వెళ్ళి పోయింది వెళ్తూ వెళ్తూ లోపల్నించి తలుపులు బోల్టు పెట్టుకుంది సరిగ్గా అదే మృదుల అనుమానానికి దారి తీసింది, ముందు గదిలో తను కూర్చుని ఉండగా లోపలి గదిలోకి వెళ్తూ దేవకి తలుపు బోల్టు పెట్టుకోవడంలో అర్థం లేదు. అది దేవకి స్వభావం కాదు. దేవకి తడబాటు– ఖంగారు, తలుపు బోల్టు పెట్టుకోవడం– అన్నీ అంతకు ముందే మృదుల మనసులో ఉన్న అనుమానాన్ని మరింత ఎక్కువ చేసాయి. కూర్చున్న చోటు నుంచి లేచి తలుపు సందు దగ్గిర కన్ను పెట్టి చూసింది ఏమీ కనపడ లేదు. చెవి ఆనించి వినడానికి ప్రయత్నించింది. అతి నెమ్మదిగా– అస్పష్టంగా మాటలు వినిపిస్తున్నాయి. రెండు మూడు గొంతులు మాట్లాడు తున్నాయి

జరిగిన కథ- 10: మృదుల ఒక గిరిజన ప్రాంతంలో సేవా కార్యక్రమాలు ప్రారంభిస్తుంది. గిరిజనుల జీవితం మీద నవల రాస్తానని అనంగ్ మృదులతో పాటు బయలుదేరుతాడు మృదుల అరెస్టవుతుంది ఏవేవో ఊహించుకొని భాగవతార్ కంగారు పడతాడు. రాజభూషణం చేసిన పనివల్లనే మృదుల అరెస్టు గొడవ జరిగిందని తెలుస్తుంది. అందరూ మృదులను అభినందిస్తుండగా భాగవతార్‌కు కసి రగిలిపోతుంది. భాగవతార్ రాజభూషణం ఇంట్లో ఎందుకు వెళతాడు

'కొత్తవాళ్ళని ఇక్కడికి అహ్వానించొద్దని చెప్పానా?"

"మృదుల చాలా మంచి పిల్ల. నాకు బాగా తెల్సు చేతనైతే మనకి ఉపకారం చేస్తుంది కాని అపకారం చెయ్యదు."

"అవన్నీ ముందే ఎలా ఊహించ గలవు? తీరా అసలు విషయం తెలిసిన తరువాత ఎదురు తిరిగితే నువ్వేం చేస్తావు?"

"అసలు విషయం తెలియ నివ్వను. భాగవతార్‌కి సమాజంలోని అన్ని రంగాలలో నూ మంచి పలుకుబడి ఉంది. అది ఉపయోగించుకొని నాకు మరి కొన్ని డాన్స్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయించు కుందామని ప్రయత్నం. అంతే?"

"మళ్ళీ నీ మనసు ఆ భాగవతార్ గాడి మీద పోతోందా? పిచ్చి పిచ్చి వేషాలు వేసావంటే నేను......"

"నువ్వు నన్నేం చెయ్యఖ్ఖర లేదు. నేను నీ దగ్గర్నుంచి ఎక్కడికీ పోను, నరకానికి తప్ప పోలేను కూడా "

"డాక్టర్ ఏది ఏమైనా కొత్తవాళ్ళు ఇక్కడికి రావడం నాకిష్టం లేదు "

'ఏదో డాన్స్ప్రోగ్రామ్స్, సంపాదిస్తానంటోంది కదా! సంపాదించనీ మనకి డబ్బు కావాలి అంతగా ఆ అమ్మాయివల్ల ఏదేనా ప్రమాదం ఒస్తుందనిపిస్తే, మన దొరగారున్నారుగా అయనకి చెప్తే అయనే చూసుకుంటారు

"ఒద్దు - ఒద్దు మృదులని ఆ ఊబిలోకి ఈడవడానికి ఒప్పుకోను కావాలంటే ఇహముందు రావొద్దని చెప్తాను '

"రావడం జరిగి పోయింది కదా! ముందు ముందు ఏం చెయ్యాలో మేమాలోచించు కుంటాం నువ్వెళ్ళి డాన్స్ప్రోగ్రాం విషయం చూసుకో అడుగుల చప్పుడు విని ఏమీ ఎరగనిదాన్లా తన కుర్చీలో కూర్చుంది మృదుల తలుపు తీసుకుని బయటి కొచ్చింది దేవకి వెంటనే లోపల్నించి బోల్టు పెట్టేసుకున్నా రెవరో. బయటి కొచ్చి కూర్చున్న దేవకి ఒంటినిండా చెమటలు కళ్ళు పులిని చూసిన లేడి కళ్ళలా బెదురు తున్నాయి. నెర్వస్‌గా నవ్వుతూ,

"సారీ! ఫ్లెమింగ్ ఏదో పని మీద పిలిస్తే వెళ్ళ వలసి వచ్చింది ఎక్కడి



రేపటి మహిళ

మనిషో గాని తన రిసెర్చి వర్కులో సహితం అనుక్షణం నా అసిస్టెంట్స్ కావా లంటాడు."

"మంచిదేగా అలా అన్యోన్యంగా ఉండటం" ఏమీ ఎరగనిదాన్లా అతి మామూలుగా అంది.

"నేను క్లబ్స్‌లోనూ, హోటల్స్‌లోనూ డాన్స్‌లు చేస్తున్నందుకు మన వాళ్ళలో చాలా మంది నన్ను అసహ్యించు కున్నారు. అధునిక భావాలున్న దానివి గనుక నువ్వొక్క దానివి నన్నర్థం చేసుకున్నావు."

"సారీ! నా అధునిక భావాలు నువ్వు చేసే కేబరే డాన్స్‌లు చూసి హర్షించనూ లేదు, సమర్థించనూ లేదు. అధునిక సంస్కారం రావాలని కోరుకోవటంతో పాటు అధునికత అంటే ఏమిటో సరిగా అర్థం చేసుకోవాలి. సామాజిక ప్రగతికి– సర్వమానవాభ్యుదయానికి– దోహదం చేసేదే నిజమైన అధునిక సంస్కృతి. సామాజిక విధ్వంసనానికి దారితీసే అధునికతను ప్రోత్సహించ కూడదు అదిలోనే అణిచేయాలి కేబరే డాన్సులు సామాజిక పురోగతికి అవసరమని నేననుకోవడం లేదు." జేవురించింది దేవకి మొహం

"మీ అధునిక మహిళా మణులందరూ సరికొత్త ఫ్యాషన్‌లలో అలంకరించుకొని నేను చేసే డాన్స్‌లు చూడ్డానికి రావడం బాగుందేం?"

"బాగుందని నేనన్నానా? మొన్న మొన్నటి దాకా ఇలాంటివి మన అంధ్రప్రదేశ్‌లో కూడా విరివిగా సాగు తున్నాయని నేనూహించనే లేదు. ప్రస్తుతం నేను తలపెట్టిన ప్రణాళిక పూర్తయిపోయాక లాయర్ యశోధరాదేవి గారి సలహాతో కేబరేడాన్స్‌లు నిషేధించమని అందోళన ప్రారంభిస్తాము మా మహిళా సంఘాలు తల్చుకుంటే సాధించ లేని దేముంది?" మాట్లాడలేక పోయింది దేవకి. వీళ్ళిద్దరి మాటలు లోపల్నించి వింటున్న వాడిలా మృదుల మాటలు పూర్తికాగానే లోపల్నించి తలుపు తెరుచుకుని ముందు గదిలోకి ఒచ్చి కూర్చున్నాడు ఫ్లెమింగ్. యూరోపియన్‌లకు సాధారణమైన తెలుపులో ఎరుపు కలిసిన శరీర ఛాయ, గెడ్డం బాగా పెరిగింది కళ్ళకి నల్ల అద్దాల కళ్ళ జోడుంది. అప్పుడప్పుడు అది తీసి చేత్తో పట్టుకుంటున్నాడు. అలాంటప్పుడు అతడి కళ్ళు ఏమాత్రం మతి స్థిమితం లేక తీవ్రమైన అందోళనతో సంచలిస్తూన్న ట్లున్నాయి

"గ్లాడ్ టు మీట్ యూ!" అని చేతిని ముందుకు జాపాడు ఆ చేతిని అందుకోకుండా నిరసనగా చూసింది మృదుల

"సారీ! ఆ రోజు జరిగిన సంఘటన మీరింకా మర్చిపోనట్లుగా ఉన్నారు.



తాగిన మైకంలో భాగవతార్ పక్కన మిమ్మల్ని చూసి దేవకి అనుకొని తబ్బిబ్బు పడ్డాను మనలో మన మాట. దేవకికి మీ భర్తగారి మీద ఇంకా మోజు పోనట్లుంది. మీరు హెచ్చరికగా ఉండాలి" వెకిలిగా నవ్వాడు. బదులుగా నవ్వలేదు మృదుల. సీరియస్‌గా చూసింది. ఫ్లెమింగ్ పెదవుల మీది నవ్వు మధ్యలోనే ఎగిరి పోయింది. అతడు బయటి కొచ్చి నప్పట్నించీ దేవకి స్థిమితంగా కూర్చోలేక పోతోంది. కళ్ళల్లో మాత్రమే కాక అమె ప్రతీ చిన్న కదలికలోనూ అమె మనసులోని అందోళన స్పష్టంగా బయట పడుతోంది.

"మిమ్మల్ని డ్రాప్ చేస్తాను, పదండి" అన్నాడు ఫ్లెమింగ్. దేవకి వెంటనే, "నేనూ వస్తాను," అంది. ఫ్లెమింగ్, "నువ్వు రానక్కర లేదు" అన్నాడు తీక్షణంగా, బుట్టలో ఇరుక్కు పోయిన నాగినిలా బుసలు కొడ్తూ ఉండిపోయింది దేవకి కొన్ని నిముషాలు అలోచించుకొంది మృదుల. లేచి నిలబడి, "రండి డ్రాప్ చేద్దురుగాని," అంది చిరునవ్వుతో దేవకి విభ్రాంతితో చూసింది కాని మృదుల కళ్ళు అమెకు ఏమీ చెప్పలేదు

* * * * * * * * * *

పాతకాలపు సెకెండ్‌హేండ్ ఫోర్డుకారు అగ్నిపర్వతం బద్దలౌతున్న లాంటి చప్పుళ్ళతో ఎగిరెగిరి పడుతూ గతుకుల గతుకుల రోడ్డు మీద ముందుకు సాగుతోంది ఏ క్షణానికాక్షణం కారులో ఏ పార్టు కాపార్టు ఊడిపోయి బయటికి దొర్లిపోతుం దేమోనని భయం వెయ్యసాగింది మృదులకి. డ్రైవ్ చేస్తున్న ఫ్లెమింగ్ మృదుల వైపు తిరిగి, "మీరు భాగవతార్‌తో చెప్పి మా దేవకికి డాన్స్ ప్రోగ్రాంలు ఇప్పించ గలరా?" అన్నాడు.

"నో! అలాంటి ప్రయత్నమేదీ నేను చెయ్యను మొదటిది: కేబరే డాన్స్‌ని ఎంకరేజ్ చెయ్యడం నా కిష్టం లేదు రెండవది: భాగవతార్‌ని నేను ఏ విషయంలోనూ ఇన్‌ఫ్లుయెన్స్ చెయ్యడానికి ప్రయత్నించను." కొంచెంసేపు మాట్లాడ లేదు ఫ్లెమింగ్ అంతలో సడన్‌గా మృదుల రెక్క పట్టుకుని గుంజుతూ, " అయితే మిమ్మల్ని మా యింట్లో బంధించి, భాగవతార్ దగ్గిర రేన్‌సమ్ డిమాండ్ చేస్తాను. నాకు డబ్బు కావాలి". అన్నాడు అతడి కనుగుడ్లు ఎఱుపుకు తిరుగు తున్నాయి. త్వరలో ఉద్రేకానికి లొంగిపోతాడులా వుంది. మృదుల తన చెయ్యి విడిపించుకోడానికి ఏమాత్రం ప్రయత్నించకుండా శాంతంగా– స్థిమితంగా, "నన్ను బలవంతం చెయ్యడానికి ప్రయత్నించకండి. ఆ రోజు హోటల్ నాగార్జునాలో నా దెబ్బ మర్చి పోయారా?" అంది. ఎఱ్ఱబడింది ఫ్లెమింగ్ మొహం

"మర్చి పోలేదు. కాని నువ్వు అందంగా ఉంటావని, చిన్న పిల్లవని, మాకు ఎంతో కొంత సాయం చేస్తావని– నిన్ను తిరిగి దెబ్బ కొట్టలేదు." జేబులోంచి పిస్టల్ తీసి మృదుల కణతలకి గురిపెట్టి, "ఇప్పుడు కారు వెనక్కి తిప్పుతున్నాను. ఏమాత్రం అరిచినా దీనితో గుండు మీ కణతల్లో పేలుతుంది" అన్నాడు మృదుల ఏమాత్రం ఖంగారు పడలేదు. అతడిని ప్రతిఘటించనూ లేదు. కారు వెనక్కి మళ్ళించడానికి రైట్ టర్న్ తీసుకోబోయాడు ఫ్లెమింగ్. "అరెరె! గేదెమీద పెట్టేలా ఉన్నారు కారు, ఏక్సిడెంట్ అవుతుంది," ఖంగారు ఖంగారుగా అంది మృదుల స్టీరింగ్ చేతిలోకి తీసుకుంటూ. ఇండియాలో అందులోనూ అంధ్ర దేశంలో నడి రోడ్లమీద జంతువులు విశృంఖలంగా తిరగడం అలవాటై పోబట్టి అతడు కూడా ఖంగారుగా రోడ్డు వైపు చూశాడు. ఆ అదనులో అతని చేతిలో పిస్టల్ తను తీసుకుంది. అమెకి పిస్టల్ ఉపయోగించడం రాదు. కొద్ది క్షణాల క్రితం ఫ్లెమింగ్ గురి పెట్టడం చూసింది. అది చాలు అమెకి. పిస్టల్ ఫ్లెమింగ్ కణతలకి గురిపెట్టి, ట్రిగ్గర్‌పైన చెయ్యి వేసి, "చూశారుగా! పిస్టల్ ఇప్పుడు నా చేతిలో ఉంది. అదృష్టాలు ఇలాగే తారు మారు అవుతూంటాయి. తిన్నగా మా యింటికి పోనివ్వండి కారు." అంది. స్టీరింగ్ మీద ఫ్లెమింగ్ చేతులు బిగుసు కున్నాయి. అప్పుడు చూసింది అతడి రెండు చేతుల పైన ఎవరో కత్తితో గీరినట్లుగా ఉన్న చారికలు. అలాంటి చారిక కుడి చెవి పక్కన చెంప వెనుక గూడా ఉంది. మెడ మీద మరొకటి. ఇతడ్ని ఎవరేనా– ఎప్పుడేనా చిత్రహింసలు పెట్టేరా? శరీరం మీద మిగిలిన భాగాల్లో కూడా చిత్రహింసల గుర్తు లేమైనా ఉన్నాయా? సందేహిస్తూనే, "చేతుల మీద ఆ ఎఱ్ఱని చార లేమిటి?" అడిగింది. చూస్తూండగా ఫ్లెమింగ్ ముఖ భంగిమలు మారిపోయాయి. బిగుసుకున్నాయి ముఖంలో కండరాలు. క్రౌర్యం– కసి– ఉట్టిపడే కళ్ళతో అమెను చూసాడు.

రక్తం చిమ్మేలా క్రింది పెదవి పళ్ళతో కొరుక్కున్నాడు. మృదుల అనుమానం ధృడపడింది. ఇతడు ఎప్పుడో- ఎక్కడో చిత్రహింస లనుభవించాడు గభాల్న టాపిక్ మార్చేస్తూ, "నిరుత్సాహపడకు మై డియర్ ఫ్రెండ్! ఏదో ఒక రోజు నా అంతట నేనే నీ లోపలి గదుల్లోకి వచ్చేస్తాలే! అప్పుడు- అవసరమనుకుంటే- నీకు రేన్‌సమ్ దక్కే ఉపాయం నేనే అతో చెస్తాను " అంది నవ్వుతూ

మాట్లాడలేదు ఫ్లెమింగ్. ఏదో భయంకర దృశ్యం కళ్ళ ముందు కదిలి మాయమైనట్టు ఒక్కసారి నిలువెల్లా జలదరించాడు మృదుల డైరక్షన్స్ ఇస్తూంటే భాగవతార్ ఇంటి ముందు కారాపాడు పిస్టల్ అతడి ఒళ్ళోకి విసిరేసి, కారు దిగి "టా - టా" చెప్పింది మృదుల

* * * * * * * * * *

"హల్లో అనంగ్! ఎప్పుడొచ్చావు మా యింటికి? భాగవతార్ లేడా?" లోపలి కొస్తూ ప్లాస్టిక్ పంది ముఖంలో ఉన్న వ్యక్తిని పలకరించింది మృదుల ప్లాస్టిక్ ముఖం లోపల భాగవతార్ అసలు ముఖం మరింత వడిలి పోయింది. అయితే ప్లాస్టిక్ పందిముఖం తొడుక్కున్నవాడు అనంగ్ అన్నమాట.

కుంటుతూ నడిచింది అనంగ్ కాబట్టి వీడియోలో సొట్ట కాలుతో ఉన్నవాడు అనంగ్?

అతని ఎదురుగా మరొక సోఫాలో కూర్చుంది

"మాట్లాడవేం? దెబ్బలు బాగా తగిలాయా? ట్రైబల్ లైఫ్ చూస్తానంటూ వచ్చి డ్రింక్ పార్టీకి ఎగబడి నందుకు బాగా జరిగింది శాస్తి తప్పదు వర్షంతో బాటు తట్ట ఎండవలసిందే కాఫీ తాగుతావా?" వంట మనిషిని పిల్చి కాఫీ తెమ్మని చెప్తూంటే ఏండెటో వచ్చాడు భాగవతార్ పక్కన కూర్చుంటూ, "రెండు కాఫీలు చెప్పండి," అన్నాడు మృదులతో తరువాత భాగవతార్ వైపు తిరిగాడు-

"సారీ గురువు గారూ! చాలా పెద్ద పొరపాటు జరిగి పోయింది అయినా వెధవ కర్చీఫ్ కోసం మీరు నా కాళ్ళ దగ్గిర ఒంగుంటారని ఎలా ఊహించ గలను? ఏ వెయిటర్‌ని తీసిమ్మన్నా తీసిచ్చేవాడు కదా! ఐ యామ్ వెరీ వెరీ సారీ. ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ." అన్నాడు

ఏండెటో మాటలకి తెల్లబోయింది మృదుల. "ఏమిటీ! నువ్వు అవతార్‌వా? నువ్వు అనంగ్ అనుకుని నేను మాట్లాడుతూంటే కాదని చెప్పవేం? ఏం జరిగింది?" భాగవతార్ మాట్లాడలేదు కాని జరిగింది వివరించాడు ఏండెటో చెప్తూ చెప్తూ కష్టంమీద నవ్వు ఆపుకున్నాడు మృదుల నవ్వలేదు గౌరవం ఉట్టిపడేలా భాగవతార్‌ని చూసి, "ఐ యామ్ ప్రౌడ్ ఆఫ్ యూ అవతార్ డిగ్నిటీ ఆఫ్ లేబర్ అర్థం చేసుకున్నావు. కర్చీఫ్ కింద పడితే నడుము ముందుకు ఒంగని రోగిలా వెయిటర్‌ని పిలవకుండా నువ్వే తీసుకున్నావు. ఎంతో మంచి పని చేసావు దెబ్బ కేంలే. నిన్ను అవమాన పరచాలని ఎవరూ కొట్టింది కాదుగా. పొరపాటున తగిలింది అదే తగ్గి పోతుంది " అంది ఏండెటో మొహంలో కూడా నవ్వు ఎగిరి పోయింది తెచ్చిపెట్టుకున్న గౌరవంతో, "అవునుసార్! మీ అంత నిగర్వంగా ఎవరూ ఉండరు. మీ స్థాయిలో ఉన్నవాళ్ళు పది మందిలో తమ పనులు తాము చేసుకోవటం ఎక్కడా చూడలేదు- ముఖ్యంగా ఇండియాలో. మీరు మాకు మార్గదర్శకులు. అయితే నేను ముందుగానే కుర్చీలో కూర్చున్నవ్యక్తితో. 'ముందుకు ఒంగి కర్చీఫ్ తీసుకోబోతున్నాను,' అని చెప్పి మరీ తీసుకుంటాను," వినయంగా అన్నాడు

మృదుల భాగవతార్ దగ్గిరగా వచ్చి కూర్చుని ప్లాస్టిక్ పంది ముఖం తీసేసింది. ఒక కన్ను బాగా ఉబ్బి- పై పెదవి ఒక పక్క వాచి- చాలా ఫన్నీగా తయారైంది భాగవతార్ ముఖం ఆ ముఖం చూసి మృదుల నవ్వలేదు. దెబ్బలు తగిలిన చోట చేత్తో ప్రేమగా నిమిరింది ఆ వేళ్ళ ల్లోంచి తన నరాలలోకి ఏదో అమృతం ప్రసరించి నట్టైంది భాగవతార్‌కి వంట మనిషి ఛేత వేడినీళ్ళు పోయించిన హాట్ వాటర్ బేగ్ తెప్పించి దెబ్బల మీద తనే స్వయంగా కాపడం పెట్టసాగింది. చాలా ఉపశమనంగా ఉందతనికి

"ఏండెటోకి, మృదులకి మధ్య ఏమీ ఉండి వుండదు ఏమైనా ఉండి వుంటే అతని సమక్షంలో నే తన మీద ఇంత ప్రేమ చూపిస్తుందా?"

"ఎక్కడికెళ్తావు?" అడిగాడు మెత్తగా

"దేవకి ఇంటికి." చాచి కొట్టినట్టైంది. మృదుల చేతుల్లోని హాట్ వాటర్ బేగ్ కిందినించి తన ముఖం తప్పించాడు

"కార్లో వచ్చినట్టున్నావు. ఎవరు డ్రాప్ చేసారు?"

"ఫ్లెమింగ్." భాగవతార్ శరీరంలోని రక్తం ఒక్కసారి సలసల పొంగింది. మనసులో ఉడుకుతో పోలిస్తే శరీరం మీది వాపులు ఏమాత్రం బాధగా తో చలేదు


"కాపడం చాలు. వెళ్ళు," కరుగ్గా అనాలను కున్నాడు. దీనంగా వచ్చాయి మాటలు. ఎప్పుడూ అదే పరిస్థితి. ఈ అమ్మాయిని కఠినంగా ఎందుకు ఆజ్ఞాపించలేక పోతున్నాడు తను ?

"అయితే నే వెళ్ళి స్నానం చేసిరానా?" అడిగింది.

"వెళ్ళు." హాట్ వాటర్ బేగ్ భాగవతార్ పక్కనే పెట్టి, "నొప్పి అనిపిస్తే నెమ్మదిగా ఒత్తుకో," అని చెప్పి తన గదిలోకి వెళ్ళి పోయింది

మృదుల వెళ్ళి పోగానే, "రాజభూషణంగారి పార్టీకి ప్లాస్టిక్ ముఖాలతో వచ్చిన వాళ్ళెవరో నీకు తెలుసా?" అడిగాడు భాగవతార్ ఏండెటో ని.

"తెలీదు సార్. వాళ్ళు రావడమే అలా వచ్చారు. వెళ్ళేవరకూ అలాగే ఉన్నారు. మా అమెరికాలో అప్పుడప్పుడు పార్టీలలో ఇలాంటి తమాషాలు చేసుకుంటాము. ఇండియాలో చూడ్డం ఇదే మొదటిసారి. అయినా మీ ఆంధ్రదేశం అన్ని విషయాల్లోనూ అమెరికాను తలదన్నేలా తయారౌతోంది



లింది.' చెప్పాడు ఏండెటో.

పదిహేనేళ్ళ కుర్రాడు చేతిలో కవరు పట్టుకుని హాల్లో కొచ్చి, 'మృదుల గారున్నారా?" అని అడిగాడు

"ఉన్నారు ఎందుకు?" అడిగాడు భాగవతార్.

"లామా మింగియార్‌గారు ఈ కవరు మృదులగారి కియ్యమన్నారు." కవరు భాగవతార్ చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు. ఆ ఉత్తరం చింపి చదవబోయాడు భాగవతార్

"అది మృదుల గారి ఉత్తరం. మీరు చింప కూడదు," చటుక్కున అన్నాడు ఏండెటో. "మా మధ్య అలాంటివి లేవు." దురుసుగా అని ఉత్తరం చింపాడు.

"డియర్ మృదులా!

రేపు మా యింటికి రావొద్దు ఒక పని మీద ముఖ్యమంత్రి గారింటికి వెళ్తున్నాను. ఎల్లుండి సాయంత్రం నాలుగు- అయిదు మధ్య రండి, ఆ సమయంలో ఎవరూ ఉండరు

మీ

మింగియార్....."

రెండు చేతులతో జుట్టు పీక్కున్నాడు పాపం, భాగవతార్.

(ఇంకాఉంది)

మన సంస్కారాలు విశేషాలు

–ఖండవల్లి సూర్యనారాయణ శాస్త్రి

జాతకర్మ:

మగశిశువునకు బొడ్డు కోయకుండానే తండ్రి ఈ సంస్కారం శిశువునకు చెయ్యవలసి వున్నట్లును, పూర్వకాలంలో ఈ వైదిక సంప్రదాయం వ్యవహారంలో వున్నట్లును –

'ప్రాఙ్నాభికృంత నాత్పుంసోజాత కర్మ విధీయతే' అనే మనుస్మృతి వాక్యం నిరూపిస్తూంది ఇది పూర్వకాల విషయం ఈ సంప్రదాయం ప్రస్తుతం లో కవ్యవహారంనుంచి భ్రష్టమయింది

పుత్రుడు పుట్టాక తండ్రి పుత్రముఖాన్ని చూడడం అనేది మరొక వైదిక సంప్రదాయం ఈ సంప్రదాయంవెనుక ఎంతో వైదిక భావన దాగివుంది ఎట్లనగా పుత్ర ముఖ దర్శనంతో తండ్రికి అప్పటికి మిగిలివున్న "పితృఋణం" ("ఋణాత్పితావిము చ్యేత పుత్రస్య ముఖదర్శనాత్" – కపర్ది కారికలు) అనే ఆఖరి ఋణం తీరిపోతుంది కనుక "ఇక నాకు రుణం లేదు" అని తండ్రి విశ్వసించడానికి ఈ పుత్ర ముఖావలోకనం అనేది ప్రత్యక్షసాక్ష్యం వంటి దగుచున్నది ఇట్టి పుత్ర ముఖదర్శనంతో ఋణ విముక్తిని పొందిన తండ్రి కట్టుకున్న బట్టలతోనే స్నానం చెయ్యాలి. దీనినే "సచేల స్నానం" అంటారు ("పుత్రేజాతేపితుః స్నానం సచేలంతు విధేయతే") స్నాన సమయంలో తండ్రి ఎగిరి మొగ్గ వేసినట్లు చెరువులో నికి దుమికి స్నానంచెయ్యడం మరో వైదిక సంప్రదాయం దీనిలో ఉన్న వైదికభావన యిది ఈ స్నాన సమయంలో పైకి చిమ్మబడిన నీటిబిందువులు అతడి పితృదేవతలకు ఆహారంగా ఉపయోగిస్తాయి ఎట్లనగా ఆ శిశువు పెరిగి, పెద్దవాడై, పితృదేవతలను ఉద్దేశించి అతడు చేశే శ్రాద్ధతర్పణాది క్రియల ద్వారా వారు తృప్తిపొందుతారు కనుక ప్రస్తుతం పైకి చిమ్మబడిన నీటిబిందువులు పితృదేవతల భావితృప్తికి సూచకాలన్నమాట ఇలా స్నానం చేసివచ్చిన తండ్రి పురిటింటి గుమ్మంవద్ద అగ్నిని వుంచి అందులో తేడు, ఆవాలు కలిపిన ద్రవ్యంతో "ఫలీకరణ హోమం" చేస్తాడు. మీది ద్రవ్యం సమంత్రకంగా హోమం చేయగా అది అగ్నిలో హుతమౌతున్న (కరుగుతూన్న)ప్పుడు వచ్చిన ధూమం తాకిన శిశువులకు పుంటి ఏది రోజుల్లోగాని, తరువాతగాని భూత పిశాచాదుల వల్ల వచ్చే పీడలు, బాధలు కలుగవని ఆ హోమ మంత్రాలు తెలుపుతున్నాయి ఈ మంత్రార్థాల భావం 30 ఏళ్ళక్రితం వరకూ అమలులో వున్న "యెన్నెమ్మ కథలు' తెలుపును ప్రకృతి శాస్త్ర, వైద్యశాస్త్రాల నిర్ణయంకూడా అదే

ఈ సంస్కారం వలన కలిగే ప్రయోజనాలు:

మగశిశువునకు వారి పుట్టుకవేళనుబట్టి ఏర్పడిన దోషాలను "జాతారిష్టాలు" అంటారు ఈ జాతకర్మ" సంస్కారంతో సంస్కృతులైన శిశువులకు అట్టి అరిష్ట రూప దోషాలు అంతరిస్తాయి రానున్న రోగాలు తరచుగారావు దీర్ఘాయుర్దాయం, సంపత్సమృద్ధి మొదలైన భౌతికాభ్యుదయాలు ఈ సంస్కార నిర్వహణం వలననే ప్రాప్తిస్తాయి ఇంకా దీనివలన అశుభయోగాలంతరిస్తాయి ఈ చెప్పిన ప్రయోజనాలన్నీ ఈ జాత సంస్కారం వలన సంక్రమిస్తాయని, "బార్హస్పత్యసంహిత" ప్రకటిస్తూంది. (జాతస్యారిష్టనాశాయి నీ రోగ త్వాయ సర్వదా దీర్ఘాయుష్యాయ చాన్యత్ర సర్వసంపత్సమృద్ధయే జనన్యశుభయోగానాం వినాశాయ విశేషతః)

ఇట్టి సంస్కారాన్ని తండ్రి చేసినపిమ్మట తల్లి తన కుడివైపునగల స్తనమును హిరణ్యోదకంతో కడిగి దానిని యిలా అభిమంత్రిస్తుంది

"యస్మైత్వగ్గస్తన ప్రప్యాయాయుర్వర్చోయశో బలం" అనగా "ఓ పయోధరమా! నీవు ఈ బిడ్డడికి దీర్ఘాయుర్దాయము, శరీరకాంతి కీర్తిబలము లను ప్రసాదించగల పాలను స్రవించి ఈ అనుగుబిడ్డను అనుగ్రహించుము' అని అభిమంత్రించి ఆ తల్లి తన కుడి స్తనమును ముందుగాతన ముదుల బిడ్డడికి గుడుపుతుంది

ఇప్పటికి 50 ఏళ్ళక్రితం వరకూ శిష్ట కుటుంబాలకుచెందిన ఆంధ్ర స్త్రీలలో ఈ వైదికాచారం కొంతనిలిచివుంది ఈ సదాచారం వారికీ, వారి సంతానమునకూ 'శ్రీరామరక్ష'గా పనిచేసేది అసలు "సదాచారం' అనేది మానవులకు 'పరమధర్మంగా పరిణమించి అది వారి జీవిత కళ్యాణసిద్ధికి కమనీయ కారణమౌతుందని,


"ఆచారః ప్రథమోధర్మః, నృణాం కళ్యాణకారకః" అనే సూక్తి సుస్పష్టం చేస్తుంది ఈ సూక్తిలోని "నృణాం" అనే పద ప్రయోగం, మానవజాతి కంతటికీ సమంగా సమన్వయిస్తూ యిది మన మహర్షుల దూరదృష్టికి, విశ్వకళ్యాణకర దృష్టికి నిత్య నిదర్శనంగావుంది

ఇట్లు మానవజాతి యొక్క మహిత శ్రేయః ప్రాప్తికి 'పుట్టినిళ్ళైన" మన సదాచారాలు" 'సత్సంప్రదాయాలు" సన్నగిల్లిపోవడంతో బాటే నేడు, 'ప్రజాశ్రేయస్సు" కూడా సన్నగిలిపోతోంది (శాంతంపాపం)

ప్రస్తుత జాతకర్మ సంస్కారంలో ని ఈ "ఫలీకరణ హోమ సంప్రదాయం యిప్పటికి ముప్పది యేళ్ళక్రితం వరకూ ఆచారంలో వున్న 'యెన్నెమ్మ కథల' లోను, ఆడవాళ్ళ పాటల్లోను నిలిచి వుందనడానికి ఈ క్రింది ఆడవాళ్ళ పాటే పరమ నిదర్శనం ఇది జానపదగేయానికి చెందినది

" ఉల్లిపాట్లూ తెడావాలూ ఉగిదరొపొగ వైమి " (ఇది శ్రీ కృష్ణుని" పుట్టుకపాట"లోని భాగం)ఆ "ఫలీకరణ హోమం లోని తేడు ఆవాలు అనేవే, మీది పాటలో "ఉల్లిపాట్లూ తౌడావాలు "గా అవతరించాయనడానికి సందేహంలేదు మొత్తం మీద ఈ "జాతకర్మ సంస్కారం, శిశువుల అరిష్టాది దోషాలను అంతరింపజేస్తూ వారి భావి జీవిత వికాసానికి కావలసిన సర్వశక్తులను యోగ్యతలను వారికి కలిగిస్తూన్నట్లు స్పష్టమయింది ఈ సత్యాన్నే చాటుతూ కాళిదాసకవీంద్రుడు తన "రఘువంశ మహాకావ్యంలో "వశిష్ఠమహర్షి దిలీప చక్రవర్తి కుమారునికి "జాతకర్మ" సంస్కారం చేయగానే ఆ రఘుబాలుడు వజ్రపు సాగరతో రాపిడిపెట్టడంవంటి సంస్కారములు పొందిన రత్నమువలె పూర్వాధికముగా ప్రకాశించినాడు అని వర్ణించినాడు (3–18) కనుక ఈ జాతకర్మ సంస్కారం బాలురలో లీనమై వున్న సహజ శక్తులను అచిర భావిలో పైకి వికసింపజేస్తూ వారిని వుత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి సర్వవిధాలా సమర్థవంతమైవుందని ప్రకటితమయింది.

(ఇంకావుంది)




వేలాది
దీపాల వెలుగు
ఒక్క
ఆప్కో చీరలోనే
కలుగు!
ఆప్కో చీరల అపురూప రూపాలు
పడుగు పేకల నూనె దీపాలు
అందాల చందాల ఆట గీతులవి
తెలుగు వెలదులనాకట్టు
పద్య రీతులవి!
ఆప్కో
దివ్యమైన
దీపావళి కానుక
20%
ప్రభుత్వ రిబేటు
kiron/apco/87fd1/tc

మహిళా పాఠకుల శీర్షిక!

ఈకాలం పెళ్లిళ్లు

మహిళలే నడుంకట్టాలి

నేటి సామాజిక పరిస్థితుల్ని గమనిస్తే బోధపడే దేమిటంటే; తలసరి ఆదాయం పెరుగుతున్నా, రోజు రోజుకీ పెరిగిపోతున్న ధరలను అందుకోవడానికి ప్రతి ఒక్కరూ ఏదో ఒక మార్గంలో (అది సవ్యమా, అపసవ్యమా అని ఆలోచించకుండా) ఎక్కువ డబ్బు సంపాదించటానికి పోటీపడుతున్నారు శాస్త్రీయ విజ్ఞానం, సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందినకొద్దీ సుఖపడే సాధనాలూ, సదుపాయాలూ పెరుగుతున్నాయి. అందరూ కూడా వాటిని అందుకొని అనుభవించడానికి సరిపడేటంత డబ్బు సంపాదించే మార్గాలు వెతుక్కుంటున్నారు. కాని అతి శీఘ్రంగా రూపాయి విలువ పడిపోతూంది. అందుచేత నిత్య జీవితం సాగించటం, విద్యా, వివాహం, కుటుంబ సభ్యుల మధ్యవుండే బంధాలు మొదలయినవన్నీ పూర్తిగా వ్యాపారసరళిలోకి దిగజారిపోతున్నాయి నిజానికి సమాజం యొక్క సమిష్టి సంక్షేమంలో నే వ్యక్తుల క్షేమం యిమిడి వుంటుంది కాని దురదృష్ట వశాత్తు స్వార్థంతో వ్యక్తి క్షేమం కోసమే సమాజ శ్రేయస్సుని బలి పెట్టడం జరుగుతోంది నేటి సమాజంలో కృత్రిమమైన ప్రేమలూ, పైపై స్నేహ సంబంధాలు విషవాయువులా వ్యాపించి సమాజ వాతావరణాన్ని కలుషితంచేసి గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి

పైన వివరించబడిన పరిస్థితులలో – మన సంస్కృతిలో వివాహానికి వుండే ప్రాముఖ్యత, పవిత్రత కేవలం ఆశయాలలో, పుస్తకాలలో, పెద్దల హితబోధలతో నామమాత్రంగా మిగిలివున్నాయి

నేటి యువతీ యువకులలో తమ తమ ఆశయాలకీ, అభిప్రాయాలకీ సన్నిహితంగా వుండే భాగస్వాములని, నిజాయితీతో, చిత్తశుద్ధితో, ధైర్యంతో ఎన్నిక చేసుకొనేవారు చాలా అరుదుగా వున్నారనేది నిస్సంశయమే! ఏ కొద్దిమందో ప్రేమ వివాహాలు, కులాంతర, మతాంతర వివాహాలు ధైర్యంతో సమాజాన్ని లెక్కచేయకుండా చేసుకొంటున్నందుకు వారిని అభినందించకతప్పదు.

నేటి వివాహాలలో వరకట్నమే ముఖ్య సమస్యన్నది అందరికీ తెలిసిందే ఎవరి ఆర్థిక స్తోమతకి తగినట్టు వాళ్ళు తమ పరిస్థితులకి అనుగుణంగా ఏది కుదిరితే ఆ సంబంధమే కుదుర్చుకొంటున్నారు ఈ వివాహాలలో మనస్సు, ఇష్టాయిష్టాలు అనేవి కట్నం ముందు తలవంచుతున్నాయి ఆడపిల్లలు గల వాళ్ళు పెళ్ళి కొడుకుల మార్కెట్లో తమ శక్తినిబట్టి, ఒక్కొక్కప్పుడు శక్తిని మించీ కూడా పెళ్ళికొడుకులను కొనుక్కొని వాటి ఫలితాలు మంచివో, చెడ్డవో అనుభవిస్తూ వున్నారు.

ఇక మగపిల్లలు గలవాళ్ళు గొంతెమ్మ కోరికలు పెట్టుకొని కట్నాలు, లాంఛనాలు, ఖర్చులు అంటూ ఎంత ఎక్కువగా వీలైతే అంత ఎక్కువ రాబట్టాలనే దురాశతో వ్యవహరిస్తూ ఆడపిల్లలని, వాళ్ళని కన్న తల్లి దండ్రులని అనేక అగచాట్లుపాలు చేస్తున్నారు

అనునిత్యం జరిగే కట్నం చావులూ,



ఇతర హృదయవిదారకమైన సంఘటనలూ ఈ కట్నం వల్లనే జరుగుతున్నాయన్నది తేటతెల్లమే! అంతేకాదు; ఈ దుర్ఘటనలకు స్త్రీలకు శత్రువులైన స్త్రీలే కారకులవుతున్నారు అనేక సందర్భాలలో "పెళ్ళంటే నూరేళ్ళ పంట" అన్న సూక్తి సాధారణంగా విఫలమవుతూ వుండడం ప్రత్యక్షసత్యం ఎందుకంటే, మనస్సు ఇష్టాయిష్టాలన్నవి నామమాత్రమే రాజీపడిపోవడము సామాన్యమైపోయింది దానికి ఆడపిల్లలు గలవాళ్ళు ఆలోచనారాహిత్యం, అమ్మాయిల అసహాయత, నిరాసక్తత ఒకప్రక్క – మగపిల్లలు గలవాళ్ళ దురాశ, అబ్బాయిల నిర్లక్ష్యవైఖరి, అమానుషత్వం, చవటతనం యింకోప్రక్క ఇవన్నీ కారణాలు


ఈపరిస్థితులకి తోడు నేటి సినిమాలలో, కొన్ని పత్రికలలో కనిపించే అవాస్తవికమైన సంఘటనలూ, అసహజమైన పాత్రలూ, అసాధారణమైన కల్పనలూ, అసందర్భమైన సన్నివేశాలూ విరివిగా చోటు చేసుకొని కొందరు యువతీయువకులని ఊహాలోకాల్లో విహరింపజేస్తున్నాయి. మరికొన్నిటిలో శృతిమించిన జుగుప్సాకరమైన సెక్సు, మానభంగాలు, భయంకరమైన హింసతో కూడిన సన్నివేశాలు, పరిణతపొందని కొందరు యువతీయువకులకి మానసికమైన క్షోభ కలిగించి వారిని తప్పుదారి పట్టిస్తున్నాయి. మరి కొందరికి బ్రతుకంటే భయాన్ని కలిగించి నిరాశానిస్పృహలకు గురిచేస్తున్నాయి

ఈ పరిస్థితులు మారాలంటే సమాజంలో ప్రతి ఒక్కరూ పాటుపడాలి. ముఖ్యంగా యువతరాన్ని మంచివైపు మరలించే పనులు చేయాలి. వాస్తవాన్ని ప్రతిబింబించే సినిమాలు, వీడియోఫిల్ములు, కథలు, నవలలు రావాలి పత్రికలు కూడా యిందుకు దోహదం చెయ్యాలి

"ముఖ్యంగా మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్ది, తమ కాళ్ళమీద తాము నిలబడేటట్టు చూడాలి అంతేకాకుండా స్త్రీ జనోద్ధరణకీ, వరకట్న దురాచార నిర్మూలనకూ వివాహవ్యవస్థలో మంచి మార్పులు తేవడానికీ ముఖ్యంగా మహిళలే గట్టిగా నడుంకట్టాలి యువతీయువకులంతా స్వయం శక్తిమీద ఆధారపడి తమ నిర్ణయాలు తీసుకోవాలి పెద్దలు వివేకంతో వారికి తగు ప్రోత్సాహం యివ్వాలి. సమిష్టి కుటుంబాలలో వుండే వ్యక్తులంతా మహిళల ఎడల సహృదయంతో వ్యవహరించాలి. ఆ యా కుటుంబ పరిస్థితులను బట్టి అవసరమైతే వివాహితులు వేరువేరు కాపరాలు పెట్టుకోవాలి ప్రేమలూ, అభిమానాలు పెంచుకోవాలి.

సమాజం మొత్తంమీద హఠాత్తుగా ఏదో మార్పురావాలి అనుకొంటూ ఎవరూ చేతులు ముడుచుకొని కూర్చోకుండా, ఎవరి మట్టుకు వారు ఆ మంచి మార్పు కోసం తమతమ శక్తికొద్దీ నిర్విరామంగా కృషిచెయ్యాలి

"నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతిచ్చాను' అన్న



మహాకవి శ్రీశ్రీ ప్రవచనాన్ని అమలు చేయడానికి అందరూ ప్రతిజ్ఞచేయాలి. ముఖ్యంగా నేటి యువతీ యువకులంతా ఆత్మ స్థైర్యంతో, గుండె ధైర్యంతో ఈ లక్ష్యంవైపుకి ముందడుగు వేయాలి.

—చాగంటి గిరిజాదేవి,
విజయనగరం

* * *


వ్యాపార సరళిలో సాగుతున్న వివాహాలు

ఈ కాలం పెళ్లిళ్లు ఎక్కువ భాగం వ్యాపారంగా మారాయి అమ్మాయిని చూడకుండానే కట్నానికి బేరం పెడతారు అంటే ముందుగా నచ్చాల్సింది అమ్మాయి కాదు, కట్నమన్న మాట అమ్మాయికి అందము, చదువు, సంస్కారము, సద్గుణాలు అన్నీ వున్నా కట్నం లేకుంటే పెళ్లి చేసుకోమని పెదవి విరుస్తారు చివరికి ఉద్యోగం చేసి సంపాదించే స్త్రీలక్కూడా కట్నం ఇవ్వకుంటే పెళ్లికాదు ముహూర్త సమయానికి కట్నం సమర్పించ లేదని ఎన్నో పెళ్లిళ్లు పీటలమీదే ఆగి పోతున్నాయి. పెళ్లయ్యాక కూడా అనుకున్న ప్రకారం కట్న కానుకలు పూర్తిగా ఇవ్వలేదంటూ కోడళ్లను రాచి రంపాన పెట్టి బాకీలను వసూలు చేస్తున్నారు. అందువల్లే ఆడపిల్ల అత్త గారింటికి వెళ్లాలంటే కట్నమే వారధిగా నిలుస్తోంది కట్నాల కోరల్లో చిక్కుకోకుండా ఈ కాలం పెళ్లిళ్లు జరగటం చాలా అరుదు ఈ కాలం పెళ్లిళ్లు జరుగుతున్న తీరు తెన్నులను పరిశీలిస్తే కొంత బాధ కలుగుతుంది. ఎందుకంటే పెళ్లి పేరుతో అర్థంలేని ఆడంబరాలు, అనవసరమైన అట్టహాసాలు ప్రదర్శిస్తున్నారు ఊరేగింపుల్లో అర్భాటాలు ఏవగింపు కలిగిస్తున్నాయి కట్నాల బరువే మోయలేని వారిని ఈ ఖర్చులు మరింత కృంగదీస్తాయి ఈ కాలం పెళ్లిళ్లలో నిర్మలత్వం, నిరాడంబరత్వం లోపించి అర్భాటం పెరుగు తున్నాయి ప్రిస్టేజ్ పేరుతో ఎంతో వేస్టేజ్ చేస్తున్నారు

ఈ కాలం పెళ్లిళ్లలో అక్కడక్కడా కులాంతర, మతాంతర వివాహాలు జరగటం హర్షించ తగిన విషయం ప్రేమించుకొన్న జంట పెళ్లి చేసుకొనేందుకు కులం, మతం, ప్రాంతం, ఆస్తి మొదలైన వేవీ అడ్డుకారాదు వాటి కారణంగా కొన్ని పెళ్లిళ్లు ఆగిపోతున్నాయి కొన్ని పెళ్లయ్యాక వీగి పోతున్నాయి మారుతున్న సామాజిక పరిస్థితులలో కులానికి, మతానికి ప్రాధాన్యత తగ్గిపోతున్నది కనుకనే ప్రేమ వివాహాలు అక్కడక్కడే జరుగు తున్నాయి. అయితే ఈ కాలం పెళ్లిళ్లు కొన్ని విడాకుల వరకూ దారి తీస్తున్నాయి అందుకు కారణాలు అనేకం. అరవై ఏళ్లు కలిసి జీవించాల్సిన వ్యక్తిని అరగంట సమయంలో పెళ్లి చూపులు చూసి



నిర్ణయించటం వల్ల భార్యాభర్తలయ్యాక వారి అభిరుచులు, అలవాట్లలో తేడాలు వచ్చినపుడు ఒకరితో ఒకరు ఇమడలేక పోవచ్చు ఆ విభేదాలే విరోధాలై విడాకుల దాకా వెళ్తాయి.. కొందరు పంతాలు, పట్టింపులకు పోయి దూరమవు తుంటారు. విడాకులు పొందినా,



భార్యా భర్తలలో ఒకరు మరణించినా వారు పునర్వివాహం చేసుకోవటం తప్పుకాదు, ముప్పుకాదు అయితే అది ఆయా వ్యక్తుల మనస్థత్వాల్ని బట్టి వుంటుంది. ఈ కాలం పెళ్లిళ్లలో పునర్వివాహాలు కూడా ఒక భాగమే

ఈ కాలం పెళ్లిళ్లపై సినిమాల, పత్రికల ప్రభావం ఎక్కువగా వుందనే చెప్పాలి నిజ జీవితంలో కూడా సినిమాలో లాగానే జరుగుతుందని కొందరు యువతీ యువకులు హుషారుగా ప్రేమించుకొని పెళ్లి చేసుకుంటున్నారు అలాగే ఉద్యోగస్థుల్లో కూడా ప్రేమ వివాహాలు జరుగు తున్నాయి పత్రికలు, నవలలు చదివే వాళ్లు కూడా కొందరు ఊహల్లో తేలిపోతూ తమ జీవితం కూడా "థ్రిల్"గా వుండాలని ప్రేమలో పడి పెళ్లి దాకా వస్తారు సినిమాలలో చూసి, పత్రికలలో చదివి కొంత మంది ఉత్తేజితులై ఆయా పద్ధతుల ద్వారా వివాహాలు చేసుకుంటున్నారు. వివిధ పత్రికలలో "వధువు కావలెను', "వరుడు కావలెను" అను ప్రకటనల ద్వారా తగిన అర్హతలు, యోగ్యతలు వున్నవారు వారిని సంప్రదించి ఒకరి కొకరు నచ్చినచో పెళ్లి చేసుకుంటున్నారు ఈ పద్ధతి ద్వారా పునర్వివాహాలు, వితంతు వివాహాలు కూడా జరుగు తున్నాయి పత్రికల వలన చేకూరుతున్న ముఖ్య ప్రయోజనం యిది ఈ పద్ధతి నవలంభించుట వల్ల వ్యయ, ప్రయాసలు తప్పి తక్కువ కాలంలో ఎక్కువ మందిని సంప్రదించుటకు అవకాశ ముంది పరస్పర అవగాహన ఏర్పడుటకు వీలై తద్వారా ఇరువురు ఇష్టపడి పెళ్లిళ్లు చేసుకుంటున్నారు అంతేకాక పత్రికలలో కొందరు పెళ్లిళ్ల పేరయ్యలు పెళ్లి కావలసిన యువతీ యువకుల సమాచారం అందిస్తామంటూ ప్రకటనలు వేస్తారు అవి చూసి వారిని సంప్రదిస్తే వారు తగిన సంబంధాలను కుదుర్చుతారు ఈ పద్ధతిలో కూడా ఈ కాలం పెళ్లిళ్లు జరుగుతున్నాయి

అయితే ఈ అభ్యుదయ కాలంలో సమాజం ఇంకొక అడుగు ముందుకేసి అవివాహితులైన యువతీ యువకులను ఒక క్రమ పద్ధతిలో నిర్ణీత సమయాలలో ఒక చోట చేర్చి పరస్పర అవగాహనకు అవకాశ మిచ్చి, వారు నచ్చిన తరువాత పెద్దలు మిగతా విషయాలు విచారించి వివాహం జరిపిస్తే బాగుంటుంది ఈ పద్ధతి వల్ల భార్యాభర్తలయ్యాక వారిలో అపోహలకు, అపార్థాలకు తావుండదు. ఈ పథకాన్ని వివిధ సేవా సంస్థల ద్వారా జరిపించ వచ్చు కానీ ఈ విధానంలో ఎక్కడా అశ్లీలత, అసభ్యతలకు అవకాశ ముండ 'కూడదు ఇదే పద్ధతిలో పునర్వివాహాలు, వితంతు వివాహాలు కూడా సాధ్యమవుతాయి. కనుక రాబోయే కాలంలో సమాజంలో ఈ మార్పు వచ్చి సులభ పద్ధతిలో పెళ్లిళ్లు జరిగి సత్ఫలితాల నివ్వాలని ఆశిస్తున్నాను.

బొగ్గరపు ఇందిరాకృష్ణ,
పాములూరు □

కూపన్
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఈ కాలం పెళ్లిళ్లు


పంపిన వారి పేరు...

పూర్తి చిరునామా...


....

....

పిన్ కోడ్:.............................



బృందావన్ గార్డెన్స్ ప్రవేశద్వారము!



బృందావన్ గార్డెన్స్ పూర్తి దృశ్యం

మైసూరు బృందావన్ గార్డెన్స్!


ఆలనాటి గోలోకంలోని బృందావన రాస మండలాన్ని మరిపించే మనోహర ఉద్యానవనం మైసూరు బృందావనం! మానవకృతమే అయినా పరిణతి చెందిన కళా ప్రతిభ అనన్య సామాన్యమై జగజ్జేగీయమానంగా అలరించడం విశేషం కావేరి ఒడిలో రూపొందిన సకల కళా సాగర్ అనదగిన కృష్ణరాజ్ సాగర్‌లో మైసూరుకు పదిహేను కిలో మీటర్ల దూరంలో బృందావన్ ఉద్యానవనాలు అపారశేముషితో అపూర్వ సౌందర్య సోయగాలతో నిత్య నూతనంగా సకల యాత్రికులకు నేత్రపర్వం చేస్తూ ఉంటాయి వెన్నెల రాత్రుల్లో బృందావన తోపుల్లో విద్యుద్దీపాలంకరణ ముగ్ధమోహనంగా ఉంటుంది చిత్ర విచిత్రంగా కనిపించే జల విన్యాసాల హొయలు మధురానుభూతులను చిలికిస్తాయి కళా సామ్రాజ్యం విశ్వ స్వరూపాన్ని ప్రదర్శిస్తుంది రస హృదయాలు ఊహాతీతంగా స్పందిస్తాయి

బృందావన్ గార్డెన్స్‌లోకి ప్రవేశించడంతోనే ఏదో స్ఫూర్తి ఆవహిస్తుంది వాస్తు కళకు పరాకాష్ఠ అనదగిన ప్రవేశ గోపురం మనవారి కళాభినివేశానికి హృదయంగమ రసాస్వాదనకు ప్రత్యక్ష సంకేతంగా నిలుస్తుంది మురళీలోలుడైన పసులకాపరి గోపురాగ్రంపై ప్రసన్నవదనంతో ఆహ్లాదకరంగా ఉండడం బృందావన నేపథ్యాన్ని గుర్తు చేస్తుంది ఈ గోపురం చుట్టూ ఉన్న గులాబీలు పొన్నల తోపుల వలపుల మమతానురాగాన్ని చవి చూపిస్తాయి రంగు రంగుల పుష్పాలు పదహారు వేల గోపికలకు ప్రతీకలేమోనని అనిపిస్తాయి ఆ ద్వారం గుండా ఒక కిలో మీటరు నడచి వెళితే అమోఘమైన అపర రాసకేళీ విలాసవనం ప్రత్యక్షమవుతుంది ఉద్యానవనం వరకు కావేరి తల్లికి ఆనకట్ట కట్టి ఉన్నారు ఒకవైపు నిండు గర్భిణిలా నిశ్చలంగా కదలాడుతున్న కావేరమ్మ మరో వైపున చిరకుచ్చెళ్ళు ఎత్తిపట్టుకొని విరబిరమని పరిగెడుతున్న పడచు ఎల్లలా ఉరకలు వేస్తూ ఉంటుంది పరవళ్ళు త్రొక్కే ఆ ప్రవాహ తరంగాలు ఆనంద డోలికలను అపర ప్రపరాఖ్యులకైనా కలిగిస్తాయి శంభుదేవుని సయితం కదిలిస్తాయి

పూలవనాలలోకి హృదయం జొరపడే ప్రదేశంలో కావేరి తల్లి విగ్రహం ఉంది ఆ తల్లి దయతలచి అందిస్తున్న అమృతం అక్షయమై అన్నదాతై అఖిల జనావళికి ఆదరువు కలిగిస్తున్నది అసలు బృందావన్ గార్డెన్స్ లావణ్యమంతా కావేరిదేవి శృంగార తారుణ్యమే కదా! కావేరి సాత్విక లహరులు మందస్మిత మధుపవనాలు రమణీయమనిపించే వివిధ వర్ణాల దీపకాంతుల వి[illegible] శోభలు తీర్చిదిద్దిన పూల మొక్కల శాస్త్రీయ నృత్యాలు జాతి మత కుల భాషా ప్రసక్తులు లేకుండా చివరికి శిలవంటి మనిషినైనా పశు పక్ష్యాదులను సయితం ఆకట్టుకొంటాయి ఈ ఊహకు రూపకల్పనకు ప్రోత్సహించిన కళాతృష్ణకు ఆదరిస్తున్న రసపిపాసకు తలవంచి నమస్కరించాలనిపిస్తుంది మనిషి భావానికి ప్రకృతిపరమైన చిత్రణ ఇంత ఇంత అందంగా అనూహ్యంగా ఉండ అనంతమైన ఆనందాన్ని [illegible] కలిగిస్తుందా అని ఆశ్చర్యం వేస్తుంది [illegible] ఎక [illegible] సందేహం వస్తుంది


గర్వంతో [illegible] అతి [illegible] అధునాతనమైన [illegible] ఫౌంటెన్ కనిపిస్తుంది

మ్యూజికల్ ఫౌంటెన్!




అత్యధిక ఎత్తుకు కావేరి ఉరికే ఫౌంటెన్





ఉరకలేస్తున్న కావేరి లహరులు!



ఆనకట్టపై నిలచిన కావేరీ తల్లి!

వలయాలు వలయాలుగా కావేరి, కన్నెప్రాయంతో రంగు రంగుల పట్టు జిలుగులతో నర్తిస్తున్నట్లు గోచరించే ఈ ఫౌంటిన్ బృందావన్ గార్డెన్స్‌కు ఒక మేలిమి ముత్యం రాధా కృష్ణుల పాలరాతి బొమ్మలు శిల్పపరమైన ప్రతిష్ఠకు స్పష్టమైన ప్రతిబింబాలు ఈ బొమ్మలనుంచే మొదలవుతుంది కావేరి సౌందర్య ప్రవాహం! ఆ ప్రవాహంలోనే ఆవహిస్తుంది విద్యుద్దీప విన్యాస విక్రమం! జల సంగీతం పుష్పగానం విద్యుత్తేజం మారుతనైజం మానవ హృదయం అన్నీ కలిసి సౌందర్య దేవతా దర్శనానికి ద్వారాలు తెరుస్తాయి అప్పటి అనుభూతి మోక్షం ప్రాప్తించినప్పటి అనుభూతిని మించి ఉంటుందేమో! అది అనుభవైకవేద్యం! అందుకో గలిగినంత అనంత కళా సముద్రం!

కనిపించినంత మేరా బృందావన్ గార్డెన్స్ సంపూర్ణ సౌందర్య భరితమే! అమిత అందాల దర్పణమే! ఆనందాన్ని కలిగించే అందం మాత్రమే కాదు అనుభూతిని మిగిల్చే సౌందర్యం కూడ బృందావన్ గార్డెన్స్‌కు ఉండడం విచిత్రమనిపిస్తుంది మత్తగజాల తొండాలనుంచి కావేరి ఉరికివచ్చి సువిశాల తటాకంలా తీర్చిదిద్దుకొన్న వైనం ఎంతో హాయి నిస్తుంది ఈ తటాకంలో పడవ ప్రయాణం అందులోనూ పున్నమి కాంతుల చందమామ చల్లని కావేరి ఒడిలో కనిపించేటప్పుడు చేసే సమ్మోహన ప్రయాణం అత్యద్భుతం! ఆ విహరణ లిప్తకాలంపాటి ఆత్మ జాగరణ అక్షరాల కందని, ఇదమిత్థమని చెప్పలేని



రాధాకృష్ణులు!

రసస్ఫూరిత దివ్య భావాన్ని కలిగిస్తాయి. ఈ భావ ఆస్వాదనకై ఎవరికి వారే ప్రయత్నించాలి కాని, ఒకరు చెబితే ఆ అనుభూతిని చేరుకోలేరని నా అభిప్రాయం.


రెండు చివరలను కలుపుతూ కావేరి ఎత్తు తగ్గులను కదుపుతూ సుదూర బాటసారిలా కదలాడే సన్నని దారి అనుభూతుల రహదారి ఆ దారిగుండా నడుస్తున్నప్పుడు క్షీరాంబుధిలో తేలియాడు తున్నట్లు అనిపిస్తుంది బంగరు కాంతుల దీపాల మెరుపులు నయన తారకలై హృదయాలలో జ్యోతులు వెలిగించడం ఆహా 'పరమాద్భుతం!' అనిపిస్తుంది ఆ దారి నుంచి కనిపించే రక రకాల ఫౌంటిన్‌లు భావతాండవం చేస్తున్నట్లుగా అగుపిస్తాయి ప్రతి ఫౌంటిన్ ప్రత్యేకమై ప్రతిష్ఠాత్మకమై పరమ రమణీయమైన మధుర భావాన్ని కలిగించి మనస్సులో మోహన మురళీ రాగాన్ని పలికిస్తుంది

ఎంతసేపు చూచినా తృప్తి కలగదు ఎంత పెద్దవి చేసినా కళ్ళు ఆరడి తీర్చుకోలేవు భావోద్వేగన ఆపడం కష్టం ఆ రస పిపాస అనంతంగా కొనసాగిపోయే కళా వ్యాసంగం! అందుకే కృష్ణరాజసాగర్‌లోని బృందావన్ గార్డెన్స్ సాక్షాత్తు కృష్ణపరమాత్ముని బృందావన అమనలేక? అనడం!

(ఫొటోలు అందించిన శ్రీ కెంచం గోపాల కృష్ణారావు గారికి కృతజ్ఞతలు!)

-డా గుమ్మనూరు రమేష్‌బాబు

రాత్రిపూట రకరకాల ఫౌంటిన్‌ల దృశ్యం!



మత్త ఘీంకారాల నడుమ కావేరి తటాకం!
విహరణ కేంద్రం కూడా ఇదే!!



తోడు

అప్పటికే సాయంత్రం అవడంతో, సంధ్య చీకట్లు మెల్ల మెల్లగా అలుముకుంటున్నాయి ఇల్లంతా చీకటి ఆవరించినా లైటు వెయ్యాలన్న ధ్యాస కూడా లేకుండా ఏదో ఆలోచనలో మునిగిపోయింది లక్ష్మి.

అసలు ఆ ఉత్తరాన్ని చదివిన దగ్గర నుండి, ఆమె మనసు మనసులో లేదు అది భర్త పేరమీద వచ్చిన ఉత్తరమే అయినా, తను విప్పి చదివింది తమ మధ్య అరమరికలు లేవని

ఆయన తన దగ్గర ఏ విషయాలూ దాచరనుకుంది కానీ . కానీ. . తను ఆయన్ని పరిపూర్ణంగా అర్థం చేసుకో లేకపోయింది ఆయనకి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారన్న సంగతి ఈ ఉత్తరం చదివే వరకు తనకు తెలియదు

ఆయన తన మనసులో అగ్నిగుండాన్ని దాచుకుని, తనతో చిరునవ్వుతో సహ జీవనం చేస్తున్నారని ఇన్నాళ్ళు ఊహించ లేకపోయింది

తమకి పెళ్ళై ఆరు నెలలు గడిచినా, ఒక్కనాడు ఆయన తన పిల్లల గురించి చెప్పలేదు. పిల్లల సంగతి తనతో చెప్తే, తను వాళ్ళని ఈ ఇంటికి రావద్దంటుందనుకున్నారా! లేకపోతే పిల్లలు తన మీద అసహ్యాన్ని పెంచుకుంటారని ఈ విషయాన్ని దాచారో తెలియదు

ఈ రోజు ఏమైనాసరే తను నిజం రాబట్టాలి ఆయన నోటి ద్వారా ఆయనే తనకీ సంగతి చెప్పాలి.

ఆలోచిస్తున్న లక్ష్మి తలుపు తోసిన శబ్దం అవడంతో ఉలిక్కిపడింది

అప్పటికే గదిలోకి అడుగు పెట్టిన విష్ణుమూర్తి, చీకటిలో కూర్చున్న భార్యను చూసి" లక్ష్మీ! అదేమిటి లైటన్నా వెయ్యకుండా చీకటిలో కూర్చున్నావు" అన్నాడు షర్టు విప్పుతూ.

"అబ్బే! ఏంలేదు 'మరచిపోయాను' అంది తడబాటుగా

లైటు వేసి భార్య ముఖంలోకి పరిశీలనగా చూసాడు విష్ణుమూర్తి తెల్లగా పాలిపోయినట్టున్న ముఖం, ఎఱ్ఱగా జ్యోతుల్లా ఉన్న కళ్ళు, ఆమె ఏదో వేదనని అనుభవిస్తోందని చెప్పక చెప్తున్నాయి

"లక్ష్మీ! ఒంట్లో బాగులేదా! అసలేమైంది? ఈ రోజు ఇంత నీరసంగా ఉన్నావేంటి?" ఆత్రంగా అడిగాడు విష్ణుమూర్తి

'సుకన్య ఉత్తరం వ్రాసింది" అంది పొడిగా

"సుకన్యా!" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఔను‌ సుకన్య ఎవరండీ!" తెలియనట్టు అడిగింది.

'ఎవరైతే నీకెందుకులే! ఆ ఉత్తరం ఇటివ్వు" అన్నాడు కంగారుగా

'నాకెందుకేమిటండీ సుకన్య ఎవరో మీరు ఈవేళ చెప్పకపోయినా రేపైనా తెలుస్తుందిగా! సుకన్య రేపే ఈ ఊరు వస్తున్నట్టు ఉత్తరం వ్రాసింది.

"ఆ ఉత్తరం నువ్వు చదివావా!"

"క్షమించండి. ఆ ఉత్తరాన్ని చదవకూడదనుకునే చదివేను ఎందుకండీ నా దగ్గర ఈ నిజాన్ని దాచారు సుకన్య మీ బిడ్డ అని చెప్తే నేను తనని ఈ ఇంటికి రానివ్వననుకున్నారా! మీరు నాకు ప్రసాదించిన ఈ సౌభాగ్యానికి, నేను జన్మ జన్మలకు ఋణపడి ఉంటాను. అటువంటిది మిమ్మల్ని, మీ పిల్లల్ని ద్వేషిస్తానని ఎలా అనుకున్నారు?" ఆమె కంఠంలో సన్నని బాధ.

"లక్ష్మీ! బాధపడుతున్నావా నాకు పిల్లలున్నారన్న సంగతి నేనేనాడో మరచిపోయాను. వాళ్ళు నాకు బిడ్డలు కారు నా పాలిట శత్రువులు వాళ్ళు చేసిన అవమానాలు, నిరాదరణ తలచుకుంటే, మనసు ముక్కలైపోతుంది నా పిల్లలు ఏం ఉద్ధరిస్తున్నారని నీతో గర్వంగా చెప్పుకోవాలి? అందుకే. అందుకే వాళ్ళ గురించి నీకు చెప్పలేదు. నను మన్నించు" అన్నాడు విష్ణుమూర్తి

"వద్దండీ! అంత మాట అనకండి" అంది లక్ష్మి చప్పున

లక్ష్మీ! సుకన్య ఏం వ్రాసింది.

"ఇదుగో ఉత్తరం. మీరే చదువుకోండి అని ఉత్తరాన్ని అందించింది.

ఆ ఉత్తరాన్ని అందుకొని చదవసాగాడు విష్ణుమూర్తి

పూజ్యులైన నాన్న గారికి నమస్కారములు

నాకన్నా వయసులో పెద్దవారు, నన్ను కన్న తండ్రి కాబట్టి, మీకు నమస్కారం పెట్టే సంస్కారం నాలో ఇంకాపోలేదు.

మీరు చేసిన వెధవ పనికి, నేను చాలా సిగ్గుపడుతున్నాను. నాకు పెళ్ళిచేసి అత్తవారింటికి పంపేశారు అన్నయ్యలిద్దరూ మంచి ఉద్యోగాల్లో ఉన్నారు. వాళ్ళకి కూడా పెళ్ళిళ్ళు చేసేసి, మీ చెయ్యి దులిపేసుకున్నారు అటువంటిది ఈ వయసులో మీకు పెళ్ళి కావలసి వచ్చిందా! ఛీ! ఛీ! నాకు మీ ముఖం చూడాలంటేనే అసహ్యం వేస్తుంది. కాటికి కాళ్ళు చాపుకు కూర్చున్న ఈ వయసులో, ఒక ఆడపిల్లకి అన్యాయం చెయ్యాలని మీకెలా అనిపించింది?

అసలు మీరు పెళ్ళి చేసుకున్నట్టు మామయ్యగారు ఉత్తరం వ్రాసేంత వరకు నాకు ఈ విషయం తెలియలేదు.

ఉన్న ఊళ్ళో కళ్ళ ఎదుట ఉంటానని, మీ ఊళ్ళో సంబంధమే చేసారు. కానీ ఆయనకి ట్రాన్సఫర్ కావడంతో, నేను ఆ ఊరు వదలిపెట్టవలసి వచ్చింది. అసలు నేను ఆ ఊర్లో ఉంటే, మీచేత అంత ఘోరమయిన తప్పు పని చెయ్యనిచ్చే దాన్ని కాదు

నేను పండక్కి మీ ఊరు వస్తున్నాను కానీ మీ ఇంటికి మాత్రం రాను నేను అక్కడికి వచ్చినట్టు మీకు తెలిసినా, మీరు మా అత్తవారింటికి రావద్దు ఇక మీదట మీరు నన్ను చూడాలని ఆరాటపడ్డా, కన్న మమకారాన్ని త్రెంచుకోలేక నాదగ్గరకు రావడానికి ప్రయత్నించినా, మీ అల్లుడుగారు ఒప్పుకోరు ఇప్పటికే మీరు చేసిన పనివల్ల, నా అత్తవారింట్లోనూ, భర్త దగ్గర చులకన అయ్యాను ఇక నేను మీకు కూతురిని కాను నాకు మీరు తండ్రి కాదు ఇక జీవితంలో మీ ముఖం చూడను. ఇదే మీకు నేను వ్రాస్తున్న ఆఖరి ఉత్తరం.

ఇట్లు
సుకన్య

ఉత్తరాన్ని చదివి దీర్ఘంగా నిట్టూర్చాడు విష్ణుమూర్తి

అప్పటికే సజల నయనాలతో తనని చూస్తున్న లక్ష్మిని చూసి "లక్ష్మీ! సుకన్య ఏం వ్రాసిందో చూసావా!" అన్నాడు బాధగా

"ఔనండీ! ఇదంతా నావల్లే జరిగింది. నావల్ల మీరు అప్రదిష్టపాలయ్యారు. నాలాంటి దురదృష్టవంతురాలు ఈ ప్రపంచంలో బ్రతకకూడదు". అంది లక్ష్మి కన్నీళ్ళను తుడుచుకుంటూ.

"లక్ష్మీ! వద్దు నువ్వు నాకు దూరంగా వెళ్ళిపోవద్దు. ఈ చివరి దశలో లభించిన నీ సాహచర్యాన్ని నాకు దూరం చెయ్యొద్దు" అర్థిస్తున్నట్టు అన్నాడు

"నా మూలంగా మీ పిల్లలు మీకు దూరం అయ్యారు. కన్న బిడ్డల చేత ఛీ! అనిపించుకోవడం కన్నా, దుర్భరమైనది మరొకటి ఉండదు. నన్ను పెళ్ళి చేసుకోబట్టే, ఆఖరికి మీ పిల్లలు కూడా మీకు దూరం అయ్యారు". అంది గద్గద స్వరంతో.

"లేదు లక్ష్మీ! వాళ్ళు నన్ను దూరం చేసుకోబట్టే, నేను నీకు దగ్గరయ్యాను. వాళ్ళు చిన్న పిల్లలు.

ఆవేశం తప్ప, ఆలోచన ఉండదు. వాళ్ళు ఎప్పటికైనా నేను చేసిన పనిని సమర్థించకపోరు. నువ్వు అదేం మనసులో పెట్టుకోవద్దు. నాకు అలసటగా వుంది కాస్త కాఫీ తీసుకురా!" అన్నాడు.

"అలాగే" అంటూ అక్కడ నుండి కదిలింది లక్ష్మి.

★ ★ ★ ★ ★

సుకన్య, శ్రీధర్, ఆ ఊరు వచ్చి రెండు రోజులయింది సుకన్య మనసంతా చికాకుగా వుంది. ఆమె ఎక్కడికి బయలుదేరి వెళ్ళినా "సుకన్యా! మీ నాన్న మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడట! ఈ వయసులో ఆయనకి పెళ్ళేమిటి? ముసలోడికి దసరాపండుగ అన్నట్టుంది" అన్న అమ్మలక్కల మాటలు, ఆమె హృదయాన్ని అంపపు కోత కోసేవి

పోనీ ఎక్కడికి వెళ్ళకుండా ఇంటి .దగ్గర కూర్చుందామంటే, ఇంట్లో అత్తగారి సాధింపులు అలాగే వుండేవి

'సుకన్యా! ఈ వయసులో మీ నాన్నకిదేం బుద్ధి? ఇలాంటి వెధవ వేషాలు వెయ్యబట్టే, మీ అన్నయ్యలు ఆయన్ని ఇంట్లోంచి తగలేసి ఉంటారు. జవసత్వా లుడిగిపోయిన ఈ వయసులో మీ నాన్నకి పెళ్ళి కావలసి వచ్చిందా! ఆ అమ్మాయి పాపం నీళ్ళు కూడా పోసుకుందట! అంటే నీకు త్వరలో తమ్ముడో, చెల్లెలో పుడతారన్నమాట!" అంది

"సుకన్యా! మొత్తం మీద మీ నాన్న మంచి. గ్రంధసాంగుడే నన్నమాట!" అన్న భర్త హేళన ఆమెనెంతో వేదనకి గురిచేసేది

అందుకే ఇంక అక్కడ ఉండలేక, తమ ఊరికి వెళ్ళిపోదామంది సుకన్య

"ఈ రెండు రోజులు ఎలాగో ఓపిక పట్టు పండగ వెళ్ళిపోగానే మనం వెళ్ళిపోదాం' అన్న భర్త మాటకు మరి జవాబు చెప్పలేక మౌనంగా ఊరుకుండి పోయింది

'అసలు తండ్రి ఎందుకిలా చేసాడు?' అన్న ప్రశ్న ఆమెను అనుక్షణం వేధిస్తోంది

అప్పుడు ఆమెకు గుర్తు వచ్చాడు రంగనాథం

ఔను: రంగనాథం, నాన్న చిన్నప్పటి నుండి స్నేహితులు వాళ్ళిద్దరి మధ్య అరమరికలు లేవు. ఇంతవరకు ఒకరికి తెలియకుండా, మరొకరు ఏ పనీ చెయ్యలేదు తను రంగనాథం బాబాయ్ దగ్గరికి వెళ్తే అన్ని విషయాలు తెలుస్తాయి ఆలోచిస్తూ అన్యమనస్కంగా గడిపిందా రోజంతా!

★ ★ ★ ★ ★

ఆ రోజు పనిగట్టుకుని రంగనాథం ఇంటికి బయలుదేరింది సుకన్య

సుకన్యను చూస్తూనే ఏమ్మా! సుకన్యా! రా! రా! చాన్నాళ్ళకి వచ్చావు", అన్నాడు రంగనాథం

"పిన్ని ఇంట్లో లేదా! తమ్ముడు, చెల్లి ఎక్కడికి వెళ్ళారు అంది సుకన్య.

"మీ పిన్నికి ఎప్పుడూ ఉండేదేగా దైవభక్తి ఈ రోజు శివ కోవెలకి వెళ్ళింది. నాగార్జున, విజయ కాలేజీకి వెళ్ళిపోయారు ఈ ఇంట్లో తీరుబడిగా నేనే కూర్చున్నాను" అన్నాడు రంగనాథం.

అయ్యో! నేను వచ్చేసరికి ఎవ్వరూ లేరన్నమాట! అంది నిట్టూరుస్తూ!

"సుకన్యా! మీ నాన్న బాగున్నాడా! వాడిని చూసి చాన్నాళ్ళయ్యింది. ఈ మధ్య నాకు సుస్తీ చేసింది. నెల రోజులబట్టి, ఇల్లు దాటి బయటకు వెళ్ళలేదు" అన్నాడు

"ఆయనకేం బాగానే ఉంటారు. ఆయన చేసిన పనికి మధ్యన మేమేగా తల వంచుకోవాలి" అంది సుకన్య విసురుగా.

'తల దించుకోవలసినంత తప్పు పని వాడేం చేసాడమ్మా!" విస్మయంగా అడిగాడు.

'బాబాయ్‌గారూ! ఈ విషయం మీకింకా తెలియలేదా! నాన్న.. నాన్న. మళ్ళీ పెళ్ళి చేసుకున్నారు' అంది వణికే గొంతుతో

'ఓష్! అదా! ఆ సంగతి నాకు తెలియక పోవడమేమిటి? నేనే కదా దగ్గరుండి వాళ్ళ పెళ్ళి జరిపించాను". అన్నాడు రంగనాథం తేలిగ్గా!

"సుకన్యా! నేను చెప్పేది వింటున్నావా! మళ్ళీ అన్నాడు రంగనాథమే

"బాబాయ్‌గారూ! మీరేం చెప్తున్నారో నాకర్థం కావడం లేదు అసలేం జరిగిందో వివరంగా చెప్పండి" ఆత్రంగా అడిగింది సుకన్య!

'మీనాన్న, నేను ప్రతిరోజూ సాయంత్రం వేళ బీచ్‌కి వెళ్తుండేవాళ్ళం. ఇద్దరం ఆ సముద్రపు ఒడ్డున కూర్చుని గంటలు గంటలు గడిపే వాళ్ళం."

"మీ అన్నయ్యలు వాడిని నిర్లక్ష్యంగా చూస్తున్నారని, తన పొడ అంటే గిట్టడం లేదని, నాతో చెప్పుకొని, తనలో బాధ కొంత తగ్గించుకునే వాడు'

'ఆరోజు అలాగే మీ పెద్దన్నయ్య దగ్గరకి వెళ్ళి వచ్చానని, పెద్ద కొడుకు తనని కన్న తండ్రిగా కాక పోయినా, సాటి మనిషిగానన్నా గౌరవించలేదని, పైగా తనని అక్కడ నుండి వెళ్ళిపొమ్మన్నట్టు ట్రైన్ టికెట్ కొని మరీ ఇచ్చాడని, నాతో చెప్పి బాధపడ్డాడు'

"ఒరేయ్! విష్ణూ! సెలవులని పెద్ద కొడుకు దగ్గరకి వెళ్ళేవు. నాలుగు రోజులు సరదాగా కాలక్షేపం చేసి వచ్చేసావు ఐనా నీకిప్పుడేం తక్కువ మరో ఐదారేళ్ళ వరకు నీకు సర్వీసు వుంది పైగా నలుగురి పిల్లలకి ట్యూషన్స్ చెప్తున్నావు. నువ్వు సంపాదించిన దాంట్లో, కాస్త వెనకేసు కున్నావంటే చాలు, నిన్ను వాళ్ళు నెత్తిమీద పెట్టుకుంటారు. నీ తర్వాత ఆస్తి ఏ కొడుకుకు వ్రాస్తావో అని, వాళ్ళిద్దరూ నిన్ను ఆప్యాయంగా చూసుకుంటారు" అన్నాను నేను

"అంటే! వాళ్ళు అభిమానించేది నన్నుకాదు నాడబ్బునన్నమాట" అన్నాడు పేలవంగా నవ్వుతూ!

"విష్ణూ! బాధపడకురా! ఇది నీ ఒక్కడికి ఎదురైన సమస్య కాదు నీకన్నా అధ్వాన్నమైన పరిస్థితిలో మరెంతమంది ఉన్నారో ఒకేసారి ఊహించు"

అదికాదురా నాబాధ! నేను రిటైరు అయిపోయాక,



కోహినూర్



ఝుల్లు మనే చల్లగాలులు విసిరి వీచే వేళ
జగమంతా ప్రకృతి ఒడిలో నిదురించే వేళ
వెచ్చని సుతిమెత్తని నీ వలపు వెలుగు
అలముకుంటుంది నా హృదయాన్ని చలి తెలియకుండా
అనురాగం చిందే నీ హృదయం నాకు వేయి విధాల విదితం

KOHINOOR®


గులాబీరంగు
సుఖదాయకమైన లూబ్రికేటెడ్
కాండోమ్ ఎలెక్ట్రానిక్
ఉపకరణాలతో పరీక్ష
చేయబడినది




ఇప్పుడు
ఖర్చు ఆదా చేసే
విధంగా ఒకే
ప్యాక్‌లో పది

ttk తయారీ

MAA (S) LRC1A TEL 8





ఏ కొడుకు దగ్గరకో, ఒక కొడుకు దగ్గరకు, వెళ్ళిపోయి, మనవలతో చీకూ చింతా లేకుండా కాలక్షేపం చెయ్యాలను కున్నాను కట్టుకున్న భార్య ఏనాడో కాలం చేసింది. వాళ్ళ ముగ్గురిని తల్లి, తండ్రి, నేనే అయిపెంచాను. ప్చ్! ఏమిటో! ఒక్కడికీ నామీద అభిమానం లేదు. నిట్టూరుస్తూ అన్నాడు.

ఇంతలో ఒక అమ్మాయి సముద్రం వైపుకి వెళ్తోంది. ఆ అమ్మాయి సరదాకి వెళ్తుంది. అనుకొని కాస్సేపు ఊరుకున్నాం పెద్ద, పెద్ద అలలు మీదకి వస్తున్నా, ఆ అమ్మాయి కదలకుండా నిశ్చలంగా నిలబడింది

బీచ్‌లో ఎవరి హడావుడిలో వాళ్ళున్నారు అప్పటికే కాస్త చీకటి పడడంతో, ఎవ్వరూ ఆమెను గమనించలేదు

ఆమె ఇంకా ముందుకి వెళ్తోంది. ఇంతలో మరొక పెద్ద కెరటం వచ్చి, ఆమెను పూర్తిగా తడిపేసింది

ఆమె వ్యవహారం, ఏదో అనుమానాన్ని కలిగించిందేమో, విష్ణు గబగబా, అటు పరిగెత్తి, ఆమెను ఒడిసిపట్టుకున్నాడు

"వదలండి నన్ను వదలండి నేను. నేను చచ్చిపోవాలి " అందామె పెనుగులాడుతూ!

"విష్ణు ఆమె మాట వినిపించు కోకుండా బలవంతంగా ఆమెను ఒడ్డుకి తీసుకు వచ్చాడు

ఆ అమ్మాయి ఇసుకలో కూలబడి సన్నగా ఏడుస్తోంది

"ప్లీజ్! ఏడవకండి. మీ ఇల్లు ఎక్కడో చెప్తే, మిమ్మల్ని అక్కడికి తీసుకు వెళ్తాను." అన్నాడు విష్ణు!

'వద్దు. నాకెవరూ లేరు నన్ను చచ్చిపోనివ్వండి మీకు దణ్ణం పెడతాను " వెక్కిళ్ళ మధ్య అందా అమ్మాయి

"అంటే! ఇప్పుడు మిమ్మల్ని మేము వదిలేస్తే, మీరు నిశ్చింతగా సముద్రంలోకి వెళ్ళిపోయి ప్రాణాలు తీసుకుంటారన్నమాట! మీ చావు మేము కళ్ళారా చూస్తూ ఊరుకోవాలన్న మాట!" తీక్షణంగా అన్నాడు విష్ణు!

ఆమె ఏమీ జవాబు చెప్పకుండా ముడుకుల్లో

తోడు

తలదాచుకొని ఏడుస్తోంది.

"మీకభ్యంతరం లేకపోతే, మీ కొచ్చిన కష్టమేమిటో చెప్పండి. నాకు సాధ్యమైతే, మీ బాధ తీరుస్తాను" అన్నాడు విష్ణు

"ఇది ఒకళ్ళు తీర్చవలసిన బాధకాదు నేను చేసిన పాపానికి నన్నే బలికానివ్వండి. కన్న తల్లి దండ్రులకి దూరమై, ప్రేమించిన వాడితో వెళ్ళి పోయినందుకు, నాకు తగిన శాస్తి జరిగింది అతని తియ్యని మాటలకు మోసపోయి, నా శీలాన్ని అతడికి కానుకగా అర్పించాను నాతో అవసరం తీరగానే అతడు నన్ను గాలికి వదిలేసి వెళ్ళిపోయాడు. ఇటు తల్లి, దండ్రులకి ముఖం చూపించలేను అటు ప్రేమించిన వాడికి దూరం అయ్యాను ఇక ఈ లోకంలో ఎలా బ్రతక మంటారు? మీరే చెప్పండి." దుఃఖో ద్వేగంతో ఆమె పెదవులు అదురుతున్నాయి.

"మీకభ్యంతరం లేకపోతే, నా ఇంట్లో మీకు ఆశ్రయం కల్పిస్తాను" అన్నాడు విష్ణు

"విష్ణూ! నువ్వేం చేస్తున్నావో తెలుసా!" అన్నాను ఆశ్చర్యంగా!

'ఔనురా! తెలిసే చేస్తున్నాను ఈ అమ్మాయికి నా ఇంట్లో ఆశ్రయం కల్పించి నంత మాత్రాన నాకు వచ్చేనష్టమేమీ లేదు" అన్నాడు దృఢ స్వరంతో!

ఆ అమ్మాయి ఆశ్చర్యంగా విష్ణువైపు చూసింది.

"పదండి ఇప్పటికే చాలా చీకటి పడింది " అని లేచాడు విష్ణు

"అలా విష్ణు ఆ అమ్మాయిని, తన ఇంటికి తీసుకు వెళ్ళాడు. ఆత్మహత్య చేసుకోబోయిన, ఆ అమ్మాయిని రక్షించి, తన ఇంట్లో పెట్టుకున్నందుకు, విష్ణు మీద లోకం పెద్ద అభాండం వేసింది. విష్ణు ఎవరో ఒక అమ్మాయిని ఉంచుకున్నాడని, చాటు, మాటుగా చెవులు కొరుక్కునే వారు "

ఈ విషయం విన్న లక్ష్మి మళ్ళీ ఆ ఇంటి నుండి వెళ్ళిపోవాలని ప్రయత్నం చేసింది కానీ విష్ణు ఆ అమ్మాయిని అడ్డుకొని, తన ఒంటరి బ్రతుక్కి జీవితాంతం తోడుగా నిలవమని, అర్థించడంతో, ఆ అమ్మాయి మౌనం దాల్చింది.

ఆ తర్వాత వెంకటేశ్వరుడి గుడిలో వాళ్ళిద్దరికి పెళ్ళి నేనే జరిపించాను.

చెప్పడం ఆపి దీర్ఘంగా నిట్టూర్చాడు రంగనాథం

"మరి.. లక్ష్మి.... అదే.... ఆమె గర్భవతి. అనివిన్నాను. అదీ నిజమేనా?" అంది సుకన్య తడబాటుగా!

"అక్షరాలా నిజం. విష్ణు ఆమెను పెళ్ళి చేసుకున్నాడే తప్ప, ఆమెను ఏనాడూ ఆదృష్టితో చూడలేదు నీ చిన్నప్పుడే మీ నాన్న వాసక్టమీ చేయించుకున్నాడు."

"బాబాయ్‌గారూ! మీరు చెప్పేది నిజమా!" అంది సుకన్య ఆశ్చర్యంగా!

"ఔను! సుకన్యా! ఆ అమ్మాయి వాడికి పరిచయం అయ్యే నాటికే నెల తప్పిందట! నీకు తెలిసింది, నువ్వు అర్థం చేసుకున్నది వాడు మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడన్న ఒక్క నిజాన్నే! కానీ ఆ నిజం వెనుక ఇంత కథ ఉందని నీకు తెలియదు ఈ విషయాన్ని తనకు తానుగా నీతో చెప్పు కోలేదు నువ్వు వాడు మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడని ద్వేషాన్ని పెంచుకొని ఉంటావు కానీ వాడు కోరుకున్నది ఒక్క తోడు మాత్రమే! తన అంతిమ కాలంలో, నిశ్చింతగా ప్రాణాలు వదిలెయ్యాలన్న ఆరాటంతోనే బ్రతుకు చెడిన ఆ అమ్మాయి మెడలో పసుపుత్రాడు కట్టాడు తన తోడు తానే వెతుక్కునే స్వార్థపరుడు కాదమ్మా మీ నాన్న! తన అనంతరం, ఉన్న కొద్ది పాటి ఆస్తి ఆ అమ్మాయి పేరనే విల్లు వ్రాసాడు ఆ అమ్మాయికి భవిష్యత్తు బంగారు బాట చేసే ప్రయత్నంలోనే ఉన్నాడు" అన్నాడు రంగనాథం

"బాబాయ్‌గారూ! నేను నిజంగా నాన్నని అపార్థం చేసుకున్నాను. కన్నకొడుకులు లాగే, నేను నాన్నని దూషించాను " అంది పశ్చాత్తాపం నిండిన స్వరంతో!

"సుకన్యా! ఇప్పటికైనా మీ నాన్న దగ్గరకి వెళ్తావా!" అన్నాడు రంగనాథం

"తప్పకుండా వెళ్తాను బాబాయ్ గారూ! నాన్న చేసిన పనికి నేను గర్విస్తున్నాను." అంది సుకన్య లేచి నిలబడుతూ! □

సీరియల్

డి.ఎస్.పి. విజయ్

ఆమూరి సావిత్రి



(గత సంచిక తరువాయి)

ఆ రోజు పూర్వపు చలాకీతనంతో తిరిగి ఆఫీస్‌లో అడుగుపెట్టింది సౌందర్య..

తనే ఏదో పని కల్పించుకుని శ్రీధర్ ఛాంబర్‌లోకి వెళ్ళింది.

ఏం జరగనట్లు మామూలుగా నవ్వుతూ మాట్లాడుతున్న సౌందర్యను చూసి "పర్లేదు. అనుకున్నదానికన్నా త్వరగానే దార్లోకొచ్చింది! రాక ఛస్తుందా? వేరే దారేది? నలుగురిలో పడితే దానికే అవమానం" గర్వంగా అనుకున్నాడు శ్రీధర్

"సారీ శ్రీధర్. ఆ రోజు చాలా మూర్ఖంగా ప్రవర్తించాను అలాంటివి నా కలవాటులేవుగదా. ఉక్కిరి బిక్కిరయ్యాను. మీ మనసు నొప్పించినందుకు మన్నించండి.

అసలు.. మన దేశంలో పతివ్రతలు భర్త ఏది చెపితే దాన్ని.... అది ఎంతకష్టమైనా ... మంచో చెడో కూడా ఆలోచించకుండా ఆచరించేవారట

అలాచూసినా మీరు నా కాబోయే భర్త మీ రెలా చెపితే అలా నడుచుకోటం నా ధర్మం.

కాలంతో పాటు భర్తల ఆలోచనా విధానాలు, భార్యలను యిది చెయ్యమని నిర్దేశించే పద్ధతులు మారాయి

ఈ చిన్న విషయాన్ని గుర్తించలేకే నే నలా తిక్కగా ప్రవర్తించాను. సారీ.. " అమాయకంగా అన్నది సౌందర్య.

"డర్టీ బిచ్! పతివ్రతట! తనతో దానికి పెళ్ళట తను దానికి కాబోయే భర్త గనక తనెలా చెపితే అలా నడుచుకుంటుందట.

చాలా ఆశలున్నాయి దీనికి తనమీద.

ఇంత జరిగాక కూడా దీన్ని తను చేసుకుంటాడనుకుంటోంది అమాయకపుముండ!

ఈ అమాయకత్వం తనకు చాలా ఉపకరిస్తుంది.

దీని శరీరం చాలా సౌంకంగా వుంటుంది. ఇలాంటి అందం ఆడవాళ్ళలో నూటికి ఒక్కతికి కూడా వుండదు ...

దీనితో బ్లూఫిలిం తీస్తే..... ఓహ్! డబ్బేడబ్బు!

ఫారిన్‌కంట్రీస్‌కు కూడా పంపొచ్చు.

దీన్ని బ్లూస్టార్‌లో పెడితే... తస్సాదియ్యా! షేక్స్ ఒక్క రాత్రికి వేలుగుమ్మరిస్తారు.

ఈదెబ్బతో రంగారావు చిత్తయిపోవాలి తన తెలివితేటలకి

శ్రీధర్ మనసులో ఎలాంటి క్రూరమైన ఆలోచనలు చెలరేగుతున్నాయో ... ఆ అందమైన మొహం వెనుక ఎంతటి కపటత్వం దాగివుందో సౌందర్యకు అర్థమవుతూనేవుంది.....

'ఒథెల్లో'లో షేక్స్పియర్ వాడిన కొటేషన్ గుర్తొస్తోంది.

తన భావాలన్నీ ఒక్కత్రుటిలో అణిచేసుకుంటూ 'మీరేమిటీ? నన్నెదురుగా వుంచుకునే ఆలోచనల్లో మునిగిపోతున్నారు?" గారంగా అన్నది సౌందర్య

"నువ్వెదురుగా లేకున్నాకూడా నా ఆలోచనలన్నీ నీ చుట్టూనే. ఇప్పటికైనా నువ్వు నన్నర్థం చేసుకున్నావు నువెళ్ళిపోయాక ఎంత బాధపడ్డానని!

బి. సి నాటి యువతిలా శీలం, సింగినాదం అంటూ దేవుళ్ళాడితే ఎలా సౌందర్యా! నేను చెప్పినట్లు వింటుంటే కుప్పతిప్పలుగా డబ్బుసంపాదించొచ్చు. డబ్బుతో వచ్చే సుఖాలన్నీ మనకమురుతాయి మనం పెళ్ళి చేసుకుని ఎంతరాయల్‌గా బ్రతకొచ్చో ఆలోచించు సౌందర్యా నీలాంటి అద్భుత సౌందర్యవతి నివసించే బంగ్లా కూడా ఎంతో ప్రత్యేకంగా వుండాలి. రవ్వలు వజ్రాల నగల్లో నవ్వు ధగధగలాడిపోవాలి. విదేశీకార్లలో నే తిరగాలి ..

ఇది నా కోరిక

ఒక మామూలు ఎం. డి. యివన్నీ తీర్చగలడా చెప్పు? కాకపోతే మనం మధ్యతరగతికన్నా ఒక మెట్టు పైనుంటాం అంతేగదా?

అంతతో నే మనమెందుకు సరిపెట్టుకోవాలి? మనతెలివితేటలు.... మన శారీరక సంపద ఉపయోగించుకుని మనం యింకా ఎత్తుకు ఎందు కెదగ్గూడదు?

నీకు తెలుసా సౌందర్యా? ఉన్నదానితో నే సరిపెట్టుకునేవాడిని 'అల్పసంతోషి' అంటారు. కానీ.. నా దృష్టిలో మాత్రం అలా సరిపెట్టుకునేవాడుట్టి 'సోమరిపోతు', ఎదగటానికి భయపడే పిరికిసన్నాసి" ఆవేశంగా అంటున్నాడు శ్రీధర్

"నీ ఎదుగుదల మండిపోయినట్లే ఉంది " అనుకుంటూ "నిజం శ్రీధర్ నేనూ నీతో ఏకీభవిస్తాను ఈ విషయాలన్నీ ఇంత విపులంగా ఆనాడే చెప్పిఉంటే నేనలా ఎదురు తిరిగేదాన్నికాదు మీరే మరీ మోటుగా ప్రవర్తించారు" అన్నది సౌదర్య.

"ఔను సౌదర్యా. అలా ప్రవర్తించినందుకు ఇప్పుడు సిగ్గుపడుతున్నాను నువ్వింత 'బ్రాడ్‌వ్యూస్' కలదానివని నేను ఊహించలేదు నిన్ను అంచనా వెయ్యటంలో పొరపాటు పడ్డాను క్షమించు

గతం నాస్తి, ఇప్పటికైనా ఇద్దరం రియలైజయ్యాం నయంకదూ?" అన్నాడతను.

"అతను త్వరగా డేటు ఫిక్స్ చేస్తే బాగుండును. తనే ముందు అడిగితే. ఆ తొందరపాటు అనుమానానికి దారి తీస్తుందేమో!

ఆ రోజు అంతలా ప్రతిఘటించి హఠాత్తుగా ఇప్పుడు ఆతృత ప్రకటిస్తే అసహజంగా ఉండొచ్చు, అనుకుందామె

"ఈ శుభ సమయంలో మీకు నేను పార్టీ ఇస్తాను " అన్నది సౌదర్య

"ఓ కే నేను పే జేస్తాను." అన్నాడు శ్రీధర్

"అదేమిటీ?"

"అంతే గదా మరి భార్య ఏం చేసినా భరించే వాడినేగదా భర్త అంటారు ఇక్కడా అంతే నువ్వు పార్టీ ఇస్తే ఆ ఖర్చు నేను భరించాలన్నమాట "

"ఓ అదా?? సరే అలాగే "

అతను పదే పదే "భర్త" 'పెళ్ళి' అనే మాటలను ఎరగా వాడటం చూసి నవ్వుకుంటోందామె

పూర్ ఫెలో!! ఇంకా తను అప్పటి సౌదర్యే అనుకుంటున్నాడు ఎంతో తెలివైన వాడినని విర్రవీగే మగాడు ఒక్కోసారి ఆడదాని తెలివితేటల ముందు

జరిగిన కథ- 12: కొత్త ఎం. డి గా వచ్చిన శ్రీధర్‌తో సౌందర్య స్నేహం శారీరక సంబంధం దాకా సాగుతుంది. శ్రీధర్ సౌందర్యను పెళ్ళి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి వాడుకుంటాడు. చివరికి మోసంతో బ్లాక్‌మెయిల్ చేసి వదిలించుకోవడానికి ప్రయత్నిస్తాడు. పగ తీర్చుకునేందుకై సౌందర్య డి. ఎస్ పి విజయ్‌ను కలిసి వివరాలు చెపుతుంది. శ్రీధర్‌కు, బ్లూ స్టార్‌కు సంబంధం ఉందని విజయ్‌కు తెలుస్తుంది.

ఎంత ఘోరంగా ఓడిపోతాడో, ఎంత తెలితక్కువగా ప్రవర్తిస్తాడో తలుచుకుంటే నవ్వొస్తోందామెకు

శత్రువు ఉనికిని గమనించి సమయం కోసం పొంచి ఉన్న పులిలా ఉన్నది సౌందర్య.

శ్రీధర్‌తో పూర్వంకన్నా సన్నిహితంగా అభిమానంగా ఒక్క క్షణం కూడా అతన్ని వదలలేనట్టుగా ప్రవర్తిస్తోందామె

"ఇదంతా డబ్బుమీద పెళ్లిమీద గల మోజు" అని నవ్వుకుంటున్నాడు శ్రీదర్

"ఇద్దరూ రాజీ పడ్డట్టున్నారే! ఇది వరకటికన్నా అతుక్కు పోతున్నారు!!"

"ఆ సౌందర్యకేం పొయ్యేకాలం? పెళ్లి కావాల్సిన పిల్ల ఇలా బరి తెగిస్తే ఎవడు చేసుకుంటాడు "

"పెరుగుట విరుగుట కొరకే అన్నారు పెద్దలు దాని మిడిసిపాటు త్వరలో నే అణుగుతుంది

ఆఫీస్‌లో మళ్లీ రన్నింగ్ కామెంటరీ మొదలయింది

★★★★★★

"రేపు మనం అక్కడికెెడదామా?" అన్నాడు శ్రీధర్

"మీ ఇష్టం " సంతోషాన్ని పైకి పొంగనివ్వకుండా జాగర్తపడుతూ అన్నది సౌందర్య

ఎంత తొందరగా ఈ నాటకానికి తెరపడుతుందా అని ఆతృతగా ఎదురు చూస్తోందామె

"రేపెడదాం మామూలు టైంకే మామూలు చోటనే ఎదురు చూస్తుండు "

"అలాగే "

"పింక్ కలర్ డ్రస్ వేసుకో అఫ్‌కోర్స్ అప్పుడే డ్రస్సు అవసర ముందదనుకో, కానీ నేనో చిన్న ట్రిక్కు ప్లే చేస్తాను "

"ఏమిటది?"

"ఇప్పుడు చెప్పను "

"దాచుకోండి "

★ ★ ★ ★ ★ ★

"రెడీ?" అన్నాడు శ్రీధర్

లోపల బ్లూ ఫిలిం తియ్యటానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చెయ్యబడి ఉన్నాయి

అక్కడ ఆ తతంగం ప్రారంభమవుతోంది



డి. ఎస్. పి. విజయ్

క్షణాలు లెక్క పెట్టుకుంటూ టిన్సన్‌గా ఎదురు చూస్తోంది సౌందర్య.

అతనికి తెలిసిందా?? వస్తున్నాడా?

ఫోన్ కూడా చెయ్యిద్దన్నాడు!

అసలతనికి గుర్తుందా?

రాకపోతే!

ఊహు! అతనలాంటి వాడుకాదు. తప్పకుండా వస్తాడు. అన్య మనస్కంగా వాళ్ళు చెప్పినట్టు చేస్తున్న సౌందర్య చెవులు ఏ శబ్దం కోసమో ఆతృతగా ఎదురు చూస్తున్నాయి...

* * * * * *

ఒక ఫియట్ కారు అజంతా ఎంటర్ ప్రయిజెస్ ముందు ఆగింది.

దానికి కొంచెం ముందు ఓ అంబాసిడర్ వెళ్ళి పోయింది వెనుక కాస్త దూరంలో ఇంకో కారు దీన్ని ఫాలో అవుతోంది.

డ్రైవరు, వెనక సీట్లో ఉన్న ముగ్గురు వ్యక్తులూ కార్లోనే ఉన్నారు మఫ్టీలో ఉన్న విజయ్ కారు దిగి, షాపులో కొచ్చాడు.

"హెరాల్డ్ రాబిన్స్ నవలలున్నాయా. " అంటూ పేర్లు చెపుతున్న ఆ యువకుడిని ఎగాదిగా చూశాడు నరహరి

డిస్కో క్రాఫ్.. విమల్ అడ్వర్టయిజ్‌మెంట్ డిజైన్ ప్రకారం కుట్టించి ఇన్‌షర్ట్ చేసినడ్రస్... మెడలో సన్నని గోల్డ్ చెయిన్.. పెదవుల మధ్య నిర్లక్ష్యంగా వెలుగుతున్న సిగరెట్... కళ్ళకు పెద్ద ఫ్రేమున్న గాగుల్స్.. ఒక పక్కకు ఒరిగి కీ చెయిన్ తిప్పుతున్న విజయ్‌ని చిరునవ్వుతో ఆహ్వానించాడు నరహరి

"ఎక్కడి నుంచొస్తున్నారు?" అన్నాడు.

"కర్నూల్ నుంచి" అన్నాడు విజయ్

"ఏ ఊరెడుతున్నారు?"

"విజయవాడ."


పుస్తకాల ర్యాక్ దగ్గర అటు తిరిగి నిలబడ్డ నరహరి వెనక్కు పుస్తకాలు చూసే నెపంతో సమీపంగా వెళ్ళాడు విజయ్.

నరహరి బుజం మీదుగా చెయ్యి చాపి "అదుగో ఆ పుస్తకం తియ్యండి." అన్నాడు విజయ్.

అలా చూపించటానికెళ్ళిన విజయ్ చెయ్యి వెనక్కు వస్తున్నట్లే వచ్చి కత్తిలా మారి నరహరి మెడను బలంగా తాకింది.

ఊహించని ఈ పరిణామానికి ఉక్కిరిబిక్కిరయిన నరహరి తేరుకోక ముందే వరసగా పడ్డ దెబ్బల కతని తల నిశ్శబ్దంగా పక్కకు వాలిపోయింది.

అతన్ని బీరువా చాటుకు లాగి వైరుతో బంధించాడు విజయ్ ఈ లోగా మఫ్టీలో ఉన్న ఎస్.ఐ., మిగతా కానిస్టేబుల్స్ అక్కడికొచ్చారు...



ఒకతను బయట తిరిగేవాళ్ళకు అనుమానం రాకుండా నరహరి సీట్లో కూర్చుని ఏదో పుస్తకం చదువుతున్నట్టు నటిస్తున్నాడు.

అంబాసిడర్‌లో నుంచి దిగినవాళ్ళు, మిగతావాళ్ళు షాపులో దాక్కున్నారు. వెనకున్న కారు ఆగి, పరిస్థితిని గమనిస్తోంది.

సౌందర్య చెప్పిన గుర్తులో సారి మనసులోకి తెచ్చుకుని, గోడను వెతికి ఒక స్విచ్ నొక్కాడు విజయ్.

నరహరి జేబులో నుంచి తీసిన తాళం చెవితో అక్కడ ఏర్పడ్డ తలుపు తెరిచాడు.

అతనివంక సాంతం చూడకుండా "కమాన్ నరహరీ, షాపు క్లోజ్ చేశావా?" అన్నాడు శ్రీధర్.

అక్కడున్న మరో ఇద్దరు వ్యక్తులు తల ఎత్తి చూసి కెవ్వున అరవబోయేంతలో మెరుపులా రివాల్వర్ బయటకు లాగాడు విజయ్.

సౌందర్య నడ్డుపెట్టుకోటానికి కొద్దిగా కదలబోయిన శ్రీధర్ విజయ్ కాలు అడ్డం పెట్టటంతో బోర్లా పడ్డాడు. చీర అందుకుని అస్తవ్యస్తంగా ఒంటికి చుట్టేసుకుంది సౌందర్య

ఒక్క సెకను కూడా వ్యవధి ఇవ్వకుండా మొత్తం పోలీసులంతా ఆ ప్రదేశాన్ని కమ్ముకున్నారు

అక్కడున్న ప్రతివస్తువునూ, ప్రతి కాగితాన్ని స్వాధీనం చేసుకుని, ఆ గదికీ, షాపుకీ సీళ్ళు వేశారు

అందరితో పాటు నరహరిని కూడా తీసుకొచ్చి కార్లో పడేశారు

వెనకో కారు ముందో కారూ ఎస్కార్ట్, పైలట్‌లాగా వస్తుండగా మధ్యనున్న ఫియట్‌ను ముందుకు కదిలించాడు విజయ్ అందులో శ్రీధర్, నరహరి ఉన్నారు

* * * * * *

రంగారావు ఒళ్ళంతా కారం రాసుకున్నట్టుంది

ఈ డి ఎస్ పి గాడిని పాతాళంలో పారేసినా తప్పించు కొచ్చేశాడు.

వీడు మనిషా?? రాక్షసుడా???

అసలే వీడొచ్చాక తన వ్యాపారాలన్నీ మందకొడిగా ఏడుస్తున్నాయి పులిమీద పుట్రలా ఈ బ్లూ ఫిలిం కేసొకటి! ఆఫ్టాల్!! ఒక డి. ఎస్ పి. గాడిని తను ఎదుర్కోలేక పోవటమా!!

వాడు రాక్షసుడయితే. తను రాక్షస రాజు!

సాధ్యమైనంత త్వరగా వీడి బెడద ఒదిలించుకోవాలి.

"వాళ్ళందర్నీ తప్పించుకొచ్చెయ్యనా?" అన్నాడు నాగూ

"ఒద్దు. ప్రతిసారీ విజయం మననే వరించదు ఇంకోసారి నిన్ను తప్పించినట్టు వాళ్ళను విజయ్‌గాడి చేతుల్లో నుంచి తప్పించుకు రావటం కుదరదు

మనకేం సంబంధం లేనట్టు దూరంగా ఉండటం మంచిది. వాళ్ళ మీద తిరుగులేని సాక్ష్యాలు సంపాదించాడు ఆ డి. ఎస్. పి. అయినా వాళ్ళకా శిక్ష పడాల్సిందే. అంత కేర్లెస్‌గా ఎందుకుండాలి? శ్రీధర్‌కీ, నరహరికీ ఈ మధ్య వాళ్ళ తెలివితేటల మీద వాళ్ళకి నమ్మకం బాగా పెరిగి ఉంటుంది. అందుకే మనం ఇరుక్కోవద్దు" అన్నాడు రంగారావు

"వాళ్ళు మన పేర్లు చెపితే??"

"ఏం చెపుతారు? మన గురించి ఒక్క విషయమైనా వాళ్ళకి తెలిసేడుస్తే గదా??

ఇలాంటి వాటిని ఊహించే వాళ్ళలాంటి చిల్లర దేవుళ్ళకు మన ఉనికీ, రహస్యాలు తెలియకుండా పకడ్బందీగా ఉంచాను.

పట్టుబడితే వాళ్ళు పోవలసిందే గానీ, మన అరికాలి కింద దుమ్ముకూడా కదలదు.

వాళ్ళు మన పేర్లు చెప్పినా.. సాక్ష్యం చూపించలేరు.

అయితే... మనకి కొంత నష్టం భరించటం మాత్రం తప్పదు. ఏది ఏమయినా.. ఈ డి.ఎస్.పి.గాడిని మాత్రం ఇహ వదలగూడదు.

ఉట్టి నీటిపామనుకున్న వీడు తాచుపాములా మారి మనని కాటెయ్యటానికి సిద్ధంగా ఉన్నాడు. వాడు విజయం సాధించేలోపల మనమే వాడి పడగ చితక్కొట్టి పారెయ్యాలి.


నాకు నచ్చిన సన్నివేశం

అంతా వెతికి వచ్చి నిస్పృహగా ఆఖరి మెట్టు మీద కూర్చొని మోకాళ్ళ మీదికి తలవంచుకున్నాడు .

రెండు అశ్రు బిందువులు జారి మోకాళ్లను తాకాయి. అంతగా కదిలిపోయాడతనా ఊహకి.

ఎంత పోలీసు ఆఫీసరయినా.. అతనూ మనిషే అతనిలోనూ చీమూ . నెత్తురే ప్రవహిస్తుంది అతనికీ కోరికలూ అనుభూతులూ ఉంటాయి

'ఎంత పోలీసు ఆఫీసరయినా అతనూ మనిషే' అనే భావ వ్యక్తీకరణం. అతని బాధ ఆ సన్నివేశం ప్రతి వ్యక్తి మదిలో ఒక క్షణమయినా సంచలనం



కల్గించడం అక్షర సత్యం మంచి చెడు అన్ని వర్గాల్లోనూ ఏదో ఒక పద్ధతిలో ఉండనే ఉంటుంది

కీర్తి కిష్టయ్యా, లక్ష్మిదేవిపల్లి (ఖమ్మం)

"ఓరోరి టోడిగా! పదం పాడు" అన్నారు ఎవరో మైకంలో

వెంటనే టోడిగాడు

"సెట్టూ లిక్కి గలవా....
ఒనర అరి పుట్టా లిక్కి గలవా....
చెట్టూ లిక్కి ఆ సిటార్ కొమ్మన" ...

అంటూ డాన్స్‌తో సహపాట అందుకున్నాడు...


"సెంచులచ్చిమి మాదేవత
నరసిమసామి మాదేవుడు
అలిద్దరూ . మనోల్లు
మనొళ్ళల్లకే "

అని గుండెల మీద కొట్టుకుంటూ చెంచులక్ష్మీ నరసింహస్వాముల కథ చెప్పనారంభించాడు ...

అందులో లీనమై ఉన్న కులపెద్ద దగ్గరకు గోచీ పెట్టుకున్న కుర్రాళ్ళిద్దరొచ్చి ఏదో చెప్పారు.

"ఎక్కడ్రా?" అంటూ లేచి బాణాలందుకున్నాడు పెద్ద

ఏమిటేమిటంటూ ఆ పిల్లల వెంట బయల్దేరారు కొందరు అంతా కలిసి చిత్ర భానునది దగ్గర కొచ్చి, పొదల్లో స్పృహ తప్పి పడున్న విజయ్, నానీలని



చూశారు ....

ముక్కు దగ్గర వేలు పెట్టి చూసి ఊపిరుందని నిర్ణయించుకున్నాక

పెద్ద అజ్జ అందుకుని అడవిలో కెళ్ళి కొన్ని ఆకులు తెచ్చారు నలుగురు మనుషులు

ఆ ఆకుల పసరును విజయ్, నానీల మొహానికి, ఒంటికీ పట్టించారు

అంతలో విజయ్‌కి, నానికి, చదువుచున్న నాకు, "స్పృహ" రావడముతో

ఈ లోకానికి వచ్చాను!

—బోర్డ వెంకటరామన్‌గౌడు, కర్నూలు

వెనుకా ముందూ ఆలోచించకుండా విజయ్, నానీతో సహా బిలం లోకి దూకేస్తాడు చాలా ఇరుకైన దారిలో వేగంగా దూసుకొస్తున్న మురుగు నీటి ప్రవాహమది. ఆ చీకటిలో దుర్గంధ పూరితమైన ప్రవాహంలో అనేక కీటకాలు, పాములు వళ్ళంతా కాట్లు వేస్తుండగా భయంతో కూడిన పసివాడు నానీ ఏడుపు గుండెల్ని కోసేస్తుండగా, కనీసం నోరు తెరిచి ఓదార్చలేని స్థితిలో వీపు మీద నానీని మోస్తూ గమ్యాన్ని అన్వేషిస్తూ సాగిపోతాడు విజయ్ ఒళ్ళు జలదరింప



చేసే ఈ సన్నివేశం నాకు మరీ మరీ నచ్చింది

—కె. మాధవి, గుంటూరు

"నా కొదిలెయ్యండి వాడి సంగతి "

"నీ వల్ల కాదు ఇలాంటి మోట ప్రయోగాలు వాడిమీద ఫలించవు. వాడి సంగతి నేనే చూస్తాను '' అన్నాడు రంగారావు

విజయ్ పట్టుదల, శ్రమ పని చేసి శ్రీధర్ మీద కేసు చాలా త్వరగా హియరింగ్ కొచ్చింది

విజయ్ సబ్‌మిట్ చేసిన ఆధారాలు.. సాక్ష్యాలు తిరుగులేనంత బలంగా ఉండటం వల్ల రంగారావు జోక్యం చేసుకోనందువల్ల శ్రీధర్‌కు కఠిన శిక్షపడింది మిగతా వాళ్ళక్కూడా శిక్షలు పడ్డాయి.

"ఏం జరిగినా తనను ఆదుకుంటాడనుకున్న రంగారావు దూరంగా జరిగి చేతులు దులుపుకోటంతో నిస్సహాయంగా అయిన శ్రీధర్ కటకటాల వెనక్కు తొ య్యబడ్డాడు.

"ఇప్పటికి నా పగ చల్లారింది. బయటకొచ్చాక కూడా నీ బ్రతుకు కుక్క బ్రతుకే. జీవితాంతం కుళ్ళి కుళ్ళి చావు. నీలాంటి వెధవలందరికీ ఇలాంటి కఠిన శిక్షలు పడ్డనాడు ఇహ జన్మలో ఎప్పుడూ ఏ మగాడూ ఆడదాన్నిలా పైశాచికంగా తన స్వార్థానికాహుతి చెయ్యటానికి సాహసించడు

నీ పెళ్ళాన్నింక ఆ రంగారావు బ్యూస్టార్‌కే లాక్కెడతాడేమో చూడు అవన్నీ తలుచుకుని కుమిలి కుమిలి ఏడు.. " ఆవేశంతో ఉత్తుంగ తరంగంలా విరుచుకు పడుతున్న సౌందర్యను అక్కడ నుంచి అవతలికి తీసికెళ్ళి పోయాడు విజయ్.

"ఇహ నేనేం చెయ్యను?? ఎలా బ్రతకను?? ఈ ప్రపంచానికి నా మొహ మెలా చూపించను?? నడి బజారు పాలయిన నా కళంకిత చరిత్రను కళ్ళారా చూసిన ఈ మనుషులు నన్ను బ్రతకనిస్తారా? ఏం చెయ్యాలి నేను??" అంటూ హిస్టీరిక్‌గా ఏడుస్తోంది సౌందర్య

శ్రీధర్‌కు శిక్షపడగానే ఆమెలో అప్పటి వరకూ ఉన్న పగ తాలూకు బింకం సడలిపోయి పూర్వపు పిరికితనం చోటు చేసుకుంది

సౌందర్యా! ఇంతవరకూ నేను కూడ ఊహించనంతటి ధైర్యాన్ని ప్రదర్శించారు ఇప్పుడు హఠాత్తుగా ఇంత పిరికివారయి పోతున్నారెందుకు?

ఈ ప్రపంచం ముఖం చడ్డానికేమయింది మీకు?

కుళ్ళు . క్రూరత్వం దగా వంచనలతో నిండివున్న ఈ సమాజం మీలాంటి అమాయకురాళ్లని చూసి తనే సిగ్గుతో తల వంచుకోవాలి

జరిగిందాంట్లో మీ తప్పేముంది ?

యవ్వనం ఒక పూదోటలాంటిది

ఆ తోట విరబూసిన పూలతో కళకళలాడుతున్న వేళ జాగ్రత్తగా సంరక్షిస్తాడని, దానికి బాధ్యత వహిస్తాడనీ నమ్మి మీరొక తోటమాలిని ఆశ్రయించారు

కానీ మానవత్వంలేని ఆ మనిషి పశువుగా మారి, తనలాంటి కొన్ని పశువుల సాయతో తోటను ధ్వంసం చేశాడు అలా జరిగిందని నెత్తిన చేతులు పెట్టుకొని ఏడుస్తూ నిరాశతో ఏ మూలో మిగిలి వున్న పచ్చదనాన్ని కూడా నాశనం చేసుకునేవాళ్ళు నా దృష్టిలో శుద్ధ మూర్ఖులు. . అవివేకులు. ధైర్యం తెచ్చుకుని... కాస్త శ్రమపడి ఓర్పుతో ఆ తోటను బాగు చేసుకుని, తిరిగి అలాంటి పశువులకు అవకాశము ఇవ్వకుండా. గడిచిన అనుభవం తాలూకు చేదు ఇచ్చిన వివేకంతో మనిషికి పశువుకీ తేడా తెలుసుకుని జీవితాన్ని గడపగలవాళ్ళు వివేకవంతులు .. బ్రతక నేర్చినవాళ్ళు.

మీరు రెండో రకంగా ఉండాలని నా ఆశ..." అన్నాడు విజయ్.

"సరే మీరు చెప్పినట్టే ధైర్యం తెచ్చుకుని, పట్టుదలతో తోటను కళకళలాడేలా చేసుకుంటాను. ఆ తోట ఇంకొకరి రక్షణలో ఉండాలని కోరుకొనే నాకు అలాంటి రక్షణ నెవరిస్తారు? నావరకూ ఆ ధైర్యమున్నా . చెడిపోయిన


నూనె, క్రొవ్వు పదార్థాలు తగ్గించుకోండి
రుచిని మాత్రం తగ్గించుకోకండి.

నిర్లేప్. మీకు రుచి, దాంతోటే ఆరోగ్యం అందిస్తుంది
ప్రత్యేకమైన నాన్‌స్టిక్ పూత కల్గినది కనుక నూనె పదార్థాలు
తక్కువగా వాడినప్పటికీ, మీ కుటుంబం వారికి పసందైన
భోజనం రుచికరంగా తయారుచేసుకోవచ్చు

అవునండీ, మీ కుటుంబానికంతా మంచి ఆరోగ్యానికి
హామీ ఇస్తుంది నిర్లేప్

● వంట పాత్రల విస్తృత శ్రేణి
● తక్షణ విక్రయానంతర సేవ
● ఐఎస్ఐ మార్కు పొందిన ఉత్కృష్ట నాణ్యత

నిర్లేప్
నాన్‌స్టిక్ కుక్ వేర్

అన్ని ప్రసిద్ధి చెందిన దుకాణములలో లభించును



ఆంధ్రప్రదేశకు డిస్ట్రిబ్యూటర్లు
Mahavir Enterprises
కాంచన్‌జంగ కాంప్లెక్స్, కింగ్ కోఠి రోడ్,
హైదరాబాద్-1 ఫోన్స్: 231198, 235856.

డి. ఎస్. పి. విజయ్

నన్ను స్వీకరించడానికే మగాడు ముందుకొస్తాడు?"

"ఎవరైనా చెడగొట్టగలిగేది శరీరాన్ని కానీ.... మనస్సును కాదు.

మనిషికి మనసు ప్రధానం గ్నానీ... ప్రాణం లేని కట్టె గాదు. మనసును ఏ దౌర్భాగ్యుడూ పాడు చెయ్యలేడు..."

"నిజమే కావచ్చు. కానీ... పవిత్రత అనే దాన్ని కేవలం మనసుకే ఆపాదించి... బలవంతాన చెరపబడ్డ ఆడదాన్ని... ఒక మగాడి వంచనకు గురయి శీలం కోల్పోయిన స్త్రీని స్వీకరించగల విశాల హృదయులు దయార్ద్ర స్వభావులూ మగాళ్లలో ఉన్నారా? నాకలాంటి ఆశలు లేవు..."

"మీరు చాలా నిరాశావాదంలో ఉన్నారు."

"పోనీ... మీరు నన్ను చేసుకోగలరా? చెప్పండి". సవాలు చేస్తున్నట్లుగా అన్నది సౌందర్య.

"నేను మామూలు పరిస్థితుల్లో ఉంటే తప్పకుండా మీ మాటకు విలువనిచ్చే వాడిని.

మిమ్మల్ని తిరస్కరించటానికి కారణం మీరు చెడిపోయారని కాదు. నేను వైజయంతి మనిషిని.." అంటూ వైజయంతి గురించి, ఆమె ప్రస్తుత పరిస్థితి గురించి తన వేదన గురించి నిస్సంశయంగా సౌందర్యకు చెప్పాడు విజయ్.

ఇప్పుడీ విషయం దాచిపెడితే సౌందర్య తనను అపార్థం చేసుకుంటుంది

మీరు ఇప్పటికీ ఆమెను మీ జీవితంలోకి యధాతథంగా ఆహ్వానిస్తారా?!"

వైనాట్?!"

సౌందర్య కళ్లలో గిర్రున నీళ్లు తిరిగాయి విజేయ్ వ్యక్తిత్వం మహోన్నతంగా అనిపిస్తోందామెకు

అప్రయత్నంగా చేతులెత్తి నమస్కరించిందతనికి

"ఛ! ఏమిటిది? సిల్లీ! నేనేదో పెద్ద త్యాగధనుణ్ణనుకుంటున్నారా? అలా ఊహించుకోకండి వైజయంతి పట్ల అది నా బాధ్యత

ఏదో సాకుతో బాధ్యతల నుంచి పారిపోవాలనుకునే వాళ్లంటే నాకసహ్యం అంతే

మీరు ధైర్యంగా ఉండండి సౌందర్యా ప్రస్తుతం 'పెళ్లే' మీ జీవిత పరమావధి కాదు

ప్రస్తుత పరిస్థితుల్లో మీరిహ ఇక్కడి నుండి ఆ ఆఫీసులో ఉద్యోగం చెయ్యలేరు

దూరంగా వెళ్లిపోవటం మంచిది నా స్నేహితుడు జగదీష్ హైదరాబాదులో ఉన్నాడు. అతని ఆఫీస్ బ్రాంచీలు చాలా చోట్ల ఉన్నాయి. ఆ ఊళ్లలో కాస్త ప్రశాంతంగా ఉండే చోట మీరుందురు గాని. అతనే ఉద్యోగమిస్తాడు నేను ఫోన్ చేసి చెపుతాను ముందు హైదరాబాదెళ్లి అతన్ని కలవండి.

మిమ్మల్ని అర్థం చేసుకుని ఆదరించేవాడు దొరికేవరకూ వేచి ఉండండి

మగాళ్లంతా నూటికి నూరు పాళ్లూ దుష్టులూ, దుర్మార్గులే కారు అంతా శ్రీధర్‌లాంటి వాళ్లే ఉండరు."

"నిజమే. మిమ్మల్ని చూడకపోతే... మీరు పరిచయం కాకపోతే. మగాళ్లు నూటికి నూరు పాళ్లు వంచకులే అనుకునేదాన్ని. ఇప్పుడలా అనుకోటంలేదు. మగాళ్లలో విజయ్‌లాంటి వాళ్లు కూడా ఉంటారు. అలాంటి మరో విజయ్‌ని పొందగలిగే అదృష్టం కోసం ఎన్ని సంవత్సరాలైనా ఓపికగా... ఆశగా ఎదురు చూస్తుంటాను" అన్నది సౌందర్య

"విష్ యూ ఆల్ ద బెస్ట్. మీకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా.. నేనున్నాను

జీవితాన్ని ఛాలెంజ్‌గా తీసుకుని ధైర్యంగా ఎదుర్కోండి." అన్నాడు విజయ్.

జగదీష్‌ని కలుసుకుని అతని బ్రాంచిలున్న ఊర్లలో దూరంగా ఉన్న ఊరు నెన్నుకుని తల్లిదండ్రులతో సహా ఆ కొత్త ప్రదేశానికి కొత్త నాహ్వానిస్తూ వెళ్లిపోయింది సౌందర్య

(ఇంకా ఉంది)

YOGAKSHEMAM VAHAMYAHAM

హరిహరాదుల బలమే

పార్థసారధి సిమెంటు


పలనాటి నరసింహపురి - భాగ్యనగర్

CHAKRI BRAND

ఉభయగోదావరి జిల్లాలకు పంపిణీదార్లు:
కృష్ణ బాలాజీ ట్రేడర్స్ - ఏటూరుపాడు (ప॥గో॥ జిల్లా)

మిద్దే రామారావు సారధ్యంలో

శ్రీ వినయ్ ఆర్ట్ పిక్చర్స్



మావూరి మగాడు

శ్రీ చిత్ర

దర్శకత్వం: కె.బాపయ్య
నిర్మాత: టి.శ్రీనివాసరెడ్డి

కథ-మాటలు: పరుచూరి బ్రదర్స్
సంగీతం: చక్రవర్తి సాహిత్యం: వేటూరి
కెమెరా: ఎ.వెంకట్ కూర్పు: డి.వెంకటరత్నం కళ: పి.సాయికుమార్
నృత్యం: సలీమ్ ఫైట్స్: సాహుల్ కో-డైరెక్టర్: జె.హేమాంబర్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: ఎన్.వెంకటేశ్వరరావు

Bhaskar • CHITRA PUBS

మహానీయుడు

కె. తాయారమ్మ

సంజ దీపం వెలిగించి వీధి గేట్లోకి వచ్చి నిలుచుంది మంజీర భర్త ఆఫీసు నించి ఇప్పుడప్పుడే రాడు అతను వచ్చే సరికి రాత్రి తొమ్మిది గంటలవుతుంది పిల్లలిద్దరూ సినిమా కెళ్ళారు ఇంట్లో ఒంటరిగా మిగిలిపోయింది మంజీర

వంట మనిషి కాంతమ్మ ఇరుగు పొరుగు వాళ్ళతో పిచ్చాపాటీ మాట్లాడుతూ కూచుంటుంది ఈ సమయంలో బర్తకి వంటకాలన్నీ వేడిగా వుండాలి! అందుచేత ఎనిమిది గంటలకి వంట మొదలెడుతుంది కాంతమ్మ అందరూ భర్త వచ్చేకే భోజనాలు చేస్తారు కవిత, నవత పక్కన లేందే భోజనం సహించదు భార్గవకి

భార్గవ ఒక కంపెనీకి మేనేజింగ్ డైరక్టర్. వారి సంతానం కవిత, నవత

వచ్చే పోయే వాహనాలతో సందడిగా వుంది రోడ్డు అటు వైపే చూస్తూ నిలుచుంది మంజీర ఆమెను కందిరీగల్లా చుట్టుముడుతున్నాయి ఆలోచనలు ఇవాళ ఆ అబ్బాయిని చూసిన దగ్గర నించీ ఆమె మనస్సు మనస్సులో లేదు.

జీవన ప్రవంతిలో ఎన్నో సంఘటనలు కొట్టుకు పోతూ వుంటాయి కాని ఈ సంఘటన సరికొత్తగా వుండి మనసును కలచి వేస్తున్నది

ఉదయం తను ఏదో పనిలో మునిగి వుంది అప్పుడొచ్చాడు ఆ అబ్బాయి "మేడమ్ ఈ ఉద్యోగం నా కెంతో అవసరం! ఇంటర్వ్యూ కూడా బాగా చేసేను! మెరిట్ కూడా వుంది! మీరు నా మీద దయ చూపించి సార్‌కి చెప్పండి!" సన్నని అభ్యర్థన తొంగి చూసింది ఆ అబ్బాయి గొంతులో

మంజీర హృదయం ద్రవించింది

ఆ అబ్బాయి ముఖంలోకి ఓ సారి చూసింది పలుచని పెదవులు, సూటి ముక్కు, విశాలమైన నుదురు, అందంగా దువ్వుకున్న క్రాఫు, చక్కని పలువరస, నాజూకుగా వున్నాడు ఆ రూపం ఎప్పుడో ఎక్కడో చూసినట్టనిపిస్తోంది

'ఎక్కడ?' జ్ఞాపకం మసక మసకగా వుంది

ఆ అబ్బాయికి ఇరవై ఏళ్ళుంటాయి

మగబిడ్డలు లేని తనకి ఆ అబ్బాయిని చూస్తూ వుంటే ఎంతో ముచ్చటగా వుంది "తనకి మగబిడ్డ అంటే నిజంగా అంత అభిమానమా?" అంతరాత్మ వేసిన ప్రశ్నకి నిలువుగా కుంచించుకుపోయింది హృదయంలో సన్నని బాధ మెలి తిరిగింది

"మేడమ్ నేను మా తాతయ్యని, నాన్నమ్మని పోషించాలి! వాళ్ళు అష్టకష్టాలు పడి నన్ను పెంచి పెద్దవాణ్ణి చేశారు!"

'మీ అమ్మా నాన్నా?' మంజీర ప్రశ్నించింది

"మా నాన్న నేను పుట్టక ముందే పోయారు! మా అమ్మ తరువాత పోయింది!'

మీదే వూరు?'

"రాజమండ్రి దగ్గర ఒక పల్లెటూరు!

గతుక్కుమంది మంజీర అయితే ఈ అబ్బాయి ? కన్నులలో సన్నని నీటి తెర మెరిసింది

ఆ అబ్బాయి దీనంగా తన వైపే చూస్తున్నాడు "నేను ఆయనతో మాట్లాడుతాను! నువ్వెళ్ళిరా!' అంది అప్పటికి

మంజీర మనస్సు పరిపరి విధాల పరుగెడుతున్నది ఇంత వరకు తను భర్తను ఏమీ అర్థించ లేదు నోరు విప్పి ఏదీ అడగలేదు అతనే అన్నీ తెలుసుకుని సమకూరుస్తున్నాడు తన మనస్సును ఏ నాడూ నొప్పించలేదు కాని కాని అతని ఆఫీసు విషయాలలో తల దూరిస్తే ఏమంటాడో? తలుచుకుంటే ఈ ఉద్యోగం వేయించడం భర్తకేమీ ఘన కార్యం కాదు! కంపెనీ ఫుల్ పవర్స్ ఇచ్చింది అతనికి

ఆ అబ్బాయి దీనమైన ముఖం ఆమె కన్నులలో మెదులుతూంది

"ఎలాగైనా అతనికి ఉద్యోగం వచ్చేలా చూడాలి!"

దృఢ నిశ్చయం చోటు చేసుకుంది మంజీరలో

ఇంతలో పిల్లలు వచ్చేరు "మమ్మీ మంచులో నించున్నావేం?" అంటూ పలకరించేసరికి, ఆలోచనలనుండి తేరుకుని వాళ్ళ వెంట లోపలికి నడిచింది మంజీర

మరి కొద్ది క్షణాలలో భార్గవ కూడా వచ్చాడు అందరూ కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు ముగించారు

"ఈ సంగతి భర్తతో ఎలా చెప్పాలి?" అన్న సమస్య వేధించసాగింది మంజీరని

భార్గవ వక్కపొడి నోట్లో వేసుకుని తన గదిలోకి నడిచాడు పిల్లలు వాళ్ళ గదిలోకెళ్ళి పుస్తకాలు ముందేసుకు కూచున్నారు

మర చెంబుతో మంచినీళ్ళు పట్టుకుని భర్త గదిలోకి నడిచింది మంజీర.

బిజినెస్ జర్నల్ తిరగేస్తూ పడుకున్నాడు భార్గవ మంచం మీద అతని కాళ్ళ దగ్గరగా కూచుంది మంజీర.

"ఏమోయ్ ఏమిటి విశేషం?" అంటూ కొంటెగా నవ్వాడు భార్గవ

"ఏమండీ మీ ఆఫీసులో ఉద్యోగం ఎవరికిచ్చారు?"

"హతోస్మి! రస భంగం!" అంటూ లేచి కూచున్నాడు భార్గవ

మంజీర ముఖం ప్రశ్నార్థకంగానే వుంది భర్త సమాధానం కోసం ఎదురు చూస్తున్నట్టున్నాయి ఆమె కళ్ళు

"ఏ ఉద్యోగం మంజీరా?" ఆమె భుజం చుట్టూ చేతులు వేస్తూ అడిగాడు భార్గవ

"నిన్న ఇంటర్వ్యూలు జరిగిన ఉద్యోగం!"

"ఇంకా ఎవర్నీ వెయ్యలేదు! మెరిట్ వుంటే అనుభవం లేదు అనుభవం వుంటె మెరట్ లదు ఈ రెండూ వుంటే ఇంకొకటి లేదు!"

"మీ దృష్టిలో ఎవరైనా వున్నారా?"

"లేరు! నేను రికమెండేషన్లకి లొంగనన్న సంగతి నీకు తెలుసుగా?"

"ఏమండీ నేనొక్క మాట అడుగుతాను ఏమీ అనుకోరుగా?" నెమ్మదిగా అంది మంజీర

"అనుకోను చెప్పు!" భార్గవ భరోసా ఇస్తూ వుంటే పులకరించి పోయింది మంజీర ఉదయం తన దగ్గరికి ఆ అబ్బాయి వచ్చినది మొదలు వెళ్ళే వరకూ జరిగిన సంగతంతా అతనితో చెప్పింది

భార్గవ ఆలోచనలో పడ్డాడు

వారం రోజులు దొర్లిపోయాయి

భర్త దగ్గరనించి ఏ విధమైన సమాధానం రాలేదు అతను కంపెనీ వ్యవహారాలతో బిజీగా వున్నాడు ఇంటి పట్టునే వుండడం లేదు

మంజీర మనస్సు పరి పరి విధాల పోతోంది అసలు తనెందుకు అలా ప్రవర్తించింది ఈ విషయంలో? ఇన్నేళ్ళ కాపురంలోనూ భార్గవని ఏమీ కోరలేదు అది అతనికీ తెలుసు! కాని ఈ విషయంలో ఎందుకు అతను ఉదాసీనంగా వున్నాడో అర్థం కావడం లేదు మంజీరకి

"మమ్మీ నువ్వు ఈ మధ్య ఏదోలా వుంటున్నావు?" అన్నారు పిల్లలిద్దరూ

నిజమే ఈ మధ్య తన మనసు స్థిమితంగా వుండడం లేదు ఈ నిర్లిప్త వైఖరి తనకే కొత్తగా వుంది వింతగా కూడా అనిపిస్తోంది.

రోజూ ఆ అబ్బాయి వచ్చి వెళ్తున్నాడు ఆ అబ్బాయిని చూస్తూ వుంటే మనస్సు ఏదో భావనకి లోనవుతూంది అనిర్వచనీయమైన వాత్సల్యం ఏదో పొంగి పొరలుతోంది. అనుక్షణం ఆ అబ్బాయి మంజీర కనులలోనే మెదులుతున్నాడు

ఎప్పుడూ ఆ బాబు తన కళ్ళ ముందే కదలాడితే? తన ఆలోచనకి తనే నవ్వుకుంది మంజీర "తనెవరు? అతనెవరు?"

ఆ రోజు ఉదయం భర్త ఎవరితోనో ఫోన్లో గట్టిగా మాట్లాడుతున్నాడు

చెవులు రిక్కించి ఆ మాటలు వినసాగింది మంజీర





"నో సార్! ఆ ఉద్యోగం అప్పుడే ఒకరికి ఆఫర్ అయిపోయింది! సారీ! ఏమనుకోకండి! ఉన్నది ఒక్క ఉద్యోగం! మూడు వేల అప్లికేషన్లు వచ్చాయి! వారం రోజులుగా తల బద్దలు కొట్టుకుంటున్నాను అనుకోండి! అబ్బే! మినిష్టర్‌గారి రికమండేషన్ కాదండీ! ఇక ఉంటా!"

మంజీర చేతిలోని గాజు కప్పు క్రింద పడి పగిలిపోయింది

ఆ శబ్దానికి అటు వైపు ఒకసారి చూసి వీధిలోకి నడిచి కారు స్టార్ట్ చేశాడు భార్గవ

సన్నని బాధ మెలి తిరిగింది మంజీర హృదయంలో "ఆ అబ్బాయికి తన ముఖం ఎలా చూపిస్తుంది? పెద్ద మేనేజింగ్ డైరెక్టర్ భార్య తను! కాని కాని ఈ చిన్ని సహాయం చెయ్యలేకపోయింది"

అవమానంతోటీ, సిగ్గుతోటీ, కోపంతోటీ ఆమె ముఖం జేవురించింది

మరో నాలుగు రోజులు దొర్లాయి ఈ నాలుగు రోజుల్లోనూ ఆ అబ్బాయి ఒక్కసారి కూడా రాలేదు 'ఉద్యోగం ఇంకొకరికి దక్కిపోయిందని తెలిసిపోయి వుంటుంది "

సన్నని నిట్టూర్పు వెలువడింది మంజీర నుండి

చాలా రోజుల తరువాత అన్నాడు భార్గవ-

"మంజీరా నువ్వు మునపట్లా వుండడంలేదు! ఒంట్లో ఆరోగ్యం సరిగ్గా లేదా? డాక్టర్ దగ్గరకి తీసికెళ్లనా?" లాలన, మార్దవం పుట్టిపడ్డాయి భార్గవ గొంతులో.

మంజీర కనులలో నీరు తొణికిసలాడింది తనెందు కిలా వుందో భర్తకి తెలీదా? ఎంత అందంగా మోసగించాడు భార్గవ?

చిన్నగా నవ్వి వూరుకుంది

నెల రోజులు తిరిగాయి ఆ రోజు ఉదయం మంజీర ఏదో పని చేసుకుంటూవుంటే వచ్చాడు ఆ అబ్బాయి

మంజీర కళ్ళు వెలిగాయి

'మేడమ్!" మెల్లగా పిలిచాడు

ఊ!" అంది నిర్లిప్తంగా! అతగాడికి తనేం సమాధానం చెప్తుంది? షణకాలం మౌనంగా వుండిపోయింది

"మేడమ్! నాకు ఉద్యోగం వచ్చింది!

ఎక్కడ? ఎప్పుడు?" లాంటి ప్రశ్నలు ఉదయించాయి మంజీరలో

మేడమ్ మీ దయవల్ల నేను మా తాతయ్యనీ, నాన్నమ్మనీ పోషించుకునే శక్తి గలవాడి నయ్యాను!'

విచిత్రంగా చూసింది మంజీర 'ఏమిటి బాబూ నువ్వంటున్నది? నీ ఉద్యోగానికీ నా దయకీ ఏమిటి సంబంధం?'

"నాకు భార్గవగారు ఆ ఉద్యోగం ఇచ్చారు!

వెంటనే వచ్చి మీకు చెప్పాలనుకున్నాను! కాని మర్నాడే ఆఫీసు పనిమీద కేంప్ కెళ్ళాల్సి వచ్చింది! తరువాత నాన్నమ్మనీ, తాతయ్యనీ తీసుకురావడానికి వెళ్ళాను! నా ఈ ఆలస్యానికి నన్ను మన్నించండి!"

అవాక్కయింది మంజీర.

ఆక్షణంలో భర్త ఔన్నత్యం ఆమెను ఏ మనోజ్ఞ లోకాలకో తీసుకు పోయింది

వస్తాను మేడమ్!" అన్న ఆ అబ్బాయి మాటతో వాస్తవంలోకి వచ్చింది

మీ నాన్నమ్మ, తాతయ్య!" అంటూ ఏదో అడగబోయింది మంజీర

'వాళ్ళు మిమ్మల్ని చూడాలంటున్నారు మేడమ్!

'ఆ దేవతని మాకు ఒక్కసారి చూపించు బాబూ!" అంటున్నారు 'ఒకసారి తీసుకు వస్తాను' అంటూ వెను దిరిగాడు అతను

తను దేవతా?" వేదాంతిలా నవ్వుకుంది మంజీర భర్త బార్గవమీద చిరుకోపాన్ని ప్రదర్శించింది తనని జోక్ చేసినందుకు.

మంజీర చుబుకం పట్టుకుని బుజ్జగించాడు భార్గవ తనని క్షమించమంటూ

'లోకంలో ఎందరు స్త్రీలకి ఇలాంటి భర్తలు లభిస్తారు?" అనుకుంది మంజీర గర్వంగా

రోజులు దొర్లి పోతున్నాయి ఆ అబ్బాయి అప్పుడప్పుడు వచ్చి వెళుతున్నాడు

ఒకరోజు వాళ్ల నానమ్మని తాతయ్యనీ తీసుకు వచ్చాడు ఆ అబ్బాయి అప్పుడు భార్గవ ఇంట్లో

మహనీయుడు

లేడు!

వాళ్ళిద్దరూ పండు వృద్ధులు' వాళ్ళ దగ్గిరకి నడిచింది మంజీర

"అమ్మా! మిమ్మల్ని గురించి అబ్బాయి అంతా చెప్పాడు! తల్లి తండ్రులు లేని ఆ బిడ్డకి మీరే తల్లి దండ్రులు!" అన్నారు వాళ్ళు ఇద్దరు.

"బాబు మా బిడ్డలాంటి వాడు"అంది మంజీర వాళ్ల ముఖాలలోకి చూస్తూ. అంతే ఒక్కసారి ఝల్లిపడింది వాళ్ళిద్దర్నీ ఎప్పుడో, ఎక్కడో చూసిన గుర్తు.. గతం తీలగా.. మసకగా అంతా అయోమయం అగమ్య గోచరంగా వుంది!

ఆ వృద్ధురాలు కూడా ఒకసారి ఈమె ముఖంలోకి. చూసి, "నువ్వు నువ్వు మంజీర కదూ?" అంది కళ్ల జోడు సవరించుకుంటూ

"అవును!" అంది. సందేహం లేదు! వీళ్ళు వీళ్ళు. వాళ్లే ఎప్పటిదో చిన్న చిన్న జ్ఞాపకం అలా అలా గతాన్ని తాకింది

పదహారేళ్ల పడుచు పిల్ల మంజీర నును సిగ్గు దొంతరల నూత్న వధువుగా ఆ ఇంట అడుగు పెట్టింది మంజీర భర్త సత్యమూర్తి వ్యవసాయం చేస్తున్నాడు ఆ ఊర్లో బంగారు బొమ్మ లాంటి కోడల్ని చూసి పొంగి పోయారు సత్యమూర్తి తల్లిదండ్రులు

నెల రోజులు సరదాగా గడిచాయి ఆ రోజు పక్క ఊరు జాతరకెళ్ళిన సత్యమూర్తి తిరిగి రాలేదు ఎవరో చెప్పారు ఏరు దాటుతూ వుంటే కొత్త నీరు వచ్చి సత్యమూర్తిని పొట్టన పెట్టుకుందని

తల్లి దండ్రులిద్దరూ నేల కూలిపోయారు దుఃఖోద్వేగంతో

చిత్తరువులా నిలుచుండిపోయింది మంజీర

తరువాత మంజీర తల్లి దండ్రులు వచ్చి ఆమెను తీసుకు వెళ్ళిపోయారు.

పుట్టినింట్లో దుర్భరంగా రోజులు వెళ్లదీస్తున్న మంజీర ఒక్క సంగతి తెలిసి వేదాంతిలా నవ్వుకుంది తన నెల రోజుల సంసారిక జీవితానికి గుర్తుగా తను తల్లి కాబోతోందని!

ఆసుపత్రిలో మగ బిడ్డను ప్రసవించింది మంజీర మంజీర భవిష్యత్తుకి బిడ్డ అడ్డు కాకూడదని, వీలైతే ఆమెకు మళ్ళీ పెళ్ళి చెయ్యాలనీ నిశ్చయించుకున్నారు ఆమె తల్లిదండ్రులు!

బిడ్డను దూరం చేసుకోలేనని ఏడ్చింది మంజీర ఇంతలో అత్త మామలు వచ్చి అర్ధించారు బిడ్డని ఇమ్మని

మౌనంగా వుండిపోయింది మంజీర


నెత్తురు కండలా వున్న ఆ పసి బిడ్డని తీసుకు వెళ్ళిపోయారు సత్యమూర్తి తల్లి దండ్రులు

కొన్నాళ్ళు గడిచిపోయాయి

తరువాత భార్గవ కోరి పెళ్ళి చేసుకున్నాడు మంజీరని

ప్రస్తుత జీవితంతో రాజీ పడి, ఆదర్శ గృహిణిగా

ఎల్లప్పుడూ ఇంటా బయటా -
మీకు అందుబాటులో ఉండేవి ప్రకాష్‌లైట్స్
కరెంటు లేని సమయంలో కళ్ళు మిరు మిట్లు గొలిపే వెలుగునిస్తాయి ప్రకాష్‌లైట్స్



ప్రకాశ్ లైట్స్ ఎసి డిసి లాంతర్లతో సైతం అనేక సైజులలో, రంగులలో నమూనాలలో దొరుకుతున్నాయి సొగసైన ఆకారంలో దీర్ఘకాల మన్నికకు, వినియోగానికి నాణ్యమైన, గట్టిదనం గల పరికరాలతో తయారు చేయబడ్డాయి అంజలీ కిచెన్‌వేర్ తయారీదారుల ప్రత్యేక కానుక ప్రకాశ్ లైట్స్ అన్ని జనరల్, ఎలక్ట్రికల్, నావెల్టీ దుకాణాలలోనూ లభిస్తున్నాయి

Prakash

Distributors for Andhra Pradesh
Mahavir Combines
5 9 1115 Kanchenjunga Complex King Kothi Road,
Hyderabad-500 001
Tel 231198 235856

జీవితాన్ని గడుపుతూ కాలచక్ర పరిభ్రమణంలో గిర్రున తిరిగి పోతోంది మంజీర.

"అమ్మా మంజీరా బిడ్డలెంత మంది?" మెల్లగా ప్రశ్నించింది వృద్ధురాలు

ఉలిక్కి పడింది మంజీర. గతం ఒక్క సారి కరిగిపోయింది వర్త మానం కర్తవ్యాన్ని బోధిస్తూంది "ఇద్దరు ఆడపిల్లలు!" అంది తల వంచుకుని

"సంతోషం తల్లీ! కన్నెరిగించకపోయినా కడుపు ఎరిగిస్తుందంటారు! అనాటి నెత్తురు కండలాంటి బిడ్డ నీకేం గుర్తుంటాడూ?" అంది ఆమె.

"బాబు తన బిడ్డ! అతన్ని చూసిన దగ్గర నించీ అనుకుంటోంది, ఏదో విడదీయరాని బంధం తమ మధ్య వుందని! కాని కాని.. ఇప్పుడు ఆ బిడ్డని తన బిడ్డగా ప్రకటించగలదా? ఇప్పుడు తను భార్గవ ఇల్లాలు! సత్యమూర్తితో తన గతం చాలా స్వల్పమైనది

భార్గవతో తన సంసారిక జీవితం ఇరవై ఏళ్ళు. ఇప్పుడు తనకో మగబిడ్డ వున్నాడని చెప్తే అతనేమనుకుంటాడు? ఈ సంగతి ముందే ఎందుకు చెప్పలేదని నిలదీస్తాడు.

"భగవాన్ నాకీ కొత్త సమస్యని ఎందుకు తెచ్చి పెట్టావయ్యా?" అనుకుంది మంజీర హృదయగతంగా.

తన కళ్ల ముందే తన బిడ్డ వున్నా ఏమీ చెయ్యలేని దుస్థితి తనది!

ఈ విషయం గుప్తంగా వుంచమన్నట్టు చూసింది మంజీర ఆ వృద్ధ దంపతుల వైపు.

అంగీకార సూచకంగా తల ఊపారు వాళ్ళిద్దరు అంత వరకూ కవిత నవతలతో కార్డ్సు ఆడుతున్న బాబు "వెళ్దాం!" అంటూ వాళ్ల దగ్గరకు వచ్చాడు.

అందరూ వెళ్ళిపోయారు

"అప్పుడప్పుడు వస్తూ వుండండి!" అంది మంజీర వాళ్లని.

తరువాత అన్ని విషయాలూ వాళ్లనుండి గ్రహించింది మంజీర సత్యమూర్తి పోయిన తరువాత దాయాదుల వలన భూములన్నీ పోయాయనీ, ఒక మహనీయుడి దయా ధర్మాలతో బాబు ఇంత వాడయ్యాడనీ, ఆ వ్యక్తిని దైవమే తమకు చూపించాడనీ చెప్పారు వాళ్ళిద్దరు

ఆరోజు మంజీర ఆ వృద్ధ దంపతులతో మాట్లాడుతూంది ఇంతలో భార్గవ వచ్చాడు

బాబూ మీరా ?" అంటూ ఆశ్చర్యాన్ని ప్రకటించారు వాళ్ళు


ఇదేమీ అర్థంకాని మంజీర తెల్లబోయి చూస్తూ వుండిపోయింది

"అమ్మా మంజీరా ఈయనే ఆ దేవుడు! మా మనవణ్ని ఇంతవాణ్ని చేసింది ఈ మహానుభావుడే!' ఆనందంగా చెప్తున్నారు ఆ వృద్ధ దంపతులు.

అవాక్కయింది మంజీర "తన బిడ్డని ఇంత వాణ్ని చేసింది భార్గవా? భార్గవ నిజంగా దేముడు!"

ఆరాధనా గౌరవం నిండిన చూపులతో భార్గవని చూస్తూ వుండిపోయింది మంజీర

ఇవేమన పద్యాలు



మదము వలన గలిగి మాటలు బహుపలికి
ముచ్చుసుద్దులాడి మోసపుచ్చి
కాసురాబెరికెడు కష్టుండు గురుడౌన
విశ్వదాభిరామ వినురవేమ

చిన్నగా నవ్వి లోపలికి వెళ్ళిపోయాడు భార్గవ

ఆ రాత్రి అలా ఆలోచిస్తూ పడుకుంది మంజీర భార్గవ ఆమె దగ్గరగా వచ్చాడు "మంజీరా ఈ రోజు వరకూ మన ఇద్దరి మధ్యా ఏ రహస్యాలూ లేవు! ఉండకూడదనే నా అభిప్రాయం! బాబు నీ బిడ్డ అని నా అభిప్రాయం! బాబు నీ బిడ్డ అని నాకు తెలుసు! మన పెళ్ళికి ముందే మీ నాన్నగారు నాకు చెప్పారు!

కొడుకు పోయిన దుఃఖంలో వున్న సత్యమూర్తి తల్లి దండ్రులకి బిడ్డనిచ్చామని చెప్పారు! నాకు ఈ సంగతి తెలిసినట్టు నీకు తెలియకూడదన్నారు. నీ బిడ్డని నీకు చూపించాలనే, ఉద్యోగం మిషతో బాబుని నీ దగ్గరకు వచ్చేలా చేశాను! నిజానికి ఆ ఉద్యోగం ముందుగా బాబుకే రిజర్వు చేయబడింది!" అన్నాడు

ఆనందం ఆశ్చర్యం మిళితమైన చూపులతో భార్గవనే చూస్తూ వుండిపోయింది మంజీర.


"మంజీరా ఒక్క మాట! రేపటి నించీ బాబు కవిత, నవతలతో ఇక్కడే వుంటాడు! బాబు నా బిడ్డ మంజీరా! బాబు నా బిడ్డ!"

సజల నయనాలతో భార్గవ వైపు చూస్తూ వుండిపోయింది మంజీర

"మంజీరా బాబుతో పాటు వాళ్ల నాన్నమ్మా, తాతయ్యలు కూడా మన ఇంట్లోనే వుంటారు!" అన్నాడు భార్గవ.

"ఏమండీ మీరు నిజంగా దైవం!" అంటూ భార్గవ ఎద మీద వాలిపోయింది □

నిత్య నూతన సీరియల్



పంద్రెండవ అధ్యాయము

(గతసంచిక తరువాయి)

పురపాలక సంఘ సౌధ నిర్మాణము పూర్తి అయ్యెను కోటకు దేవాలయమునకు మధ్యనున్న వీధికెదురుగా ఉత్తర దిక్కున ఉన్న పొలాలలో నిర్మించబడిన ఆ సౌధము గ్రామమున అంతయు చూచుచున్నట్లుండెను కడచిన సంవత్సర మెనిమిది వేలును రాచరికము వారికి చెల్లించలేద కనుక ఈ యేడు రెండెనిమిదులు పదునార వేలొక్కసారిగా చెల్లించవలయునని చంద్రా రెడ్డిగారికి లేఖ వచ్చెను వ్యవహారములకన్న సౌధ ప్రవేశోత్సవము ముందుగా విచారించవలసి వచ్చెను ఆ ఉత్సవము వేళ ఖర్చునకుగాను నాలుగు వేలు నిలువ ఉంచబడెను ఆ ఉత్సవము వేళ గవర్నరుగారు వచ్చి సౌధమును తెఱతురు సుబ్బన్న పేట రైల్వే స్టేషను గుండేటికి దగ్గఱగా ఉండెను క్రమముగా ఊరు గుండేటి దగ్గఱకు వ్యాపించుచుండెను గుండేరు వఱదలు వచ్చినచో నిరుడు పొలాలన్నియు పోయినవి మరల పదేండ్లకు వఱదలు వచ్చినా కొన్ని యిండ్లు చుట్టబెట్టుకొని పోవునేమో!

రైలు స్టేషను నుండి ఎఱ్ఱ కాగితముల తోరణాలు, గొలుసులు నూత్న సౌధము పఱకు వ్రేలాడదీయబడి ఉండెను రక్షక భటులు ప్రతి గజ మెడ మెడముగా కాపలా నిలుచుండిరి కాలేజి, హైస్కూలు, కోట, పోలీసు స్టేషను, పురపాలక సంఘ సౌధముననన్ని చోట్ల స్వాగతములు వ్రాసి ద్వారముల యందు కాగితములతో "అర్చులు' కట్టబడెను బెజవాడ నుండి ఆహ్వానముల మీద పెద్ద ఉద్యోగస్థులందరును వచ్చిరి జిల్లా బోర్డు సంఘ సభ్యులు, తాలూకా బోర్డు సభ్యులు విచ్చేసిరి పెద్ద ఉత్సవము జరిగెను రెండు బ్యాండు మేళాలు కుదుర్చబడెను

గవర్నరుగారు విచ్చేసిరి వారికి స్వాగత పత్రము చదువబడెను వారు నూత్న సౌధమును తెఱచిరి ఆ సమయమున ఒక ఉపన్యాసము గావించిరి రాజధానిలో ఎచ్చటను పురపాలక సంఘమున కంత సౌధము లేదనియు, కార్పొరేషనుకు తగినంత సౌధమనియు, సుబ్బన్నపేట మహా నగరము కా గలందులకిది సూచక మనియు అనిరి సుబ్బన్నపేట నగరమైనట్లే కరతాళ ధ్వనులు చేసిరి పేట నాలుగు వైపుల పదిమైళ్ళు పెరుగును రాజధాని అగును ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రము వచ్చినప్పుడు సుబ్బన్నపేటలో ఆంధ్రదేశపు గవర్నరు నివాస ముండుననెను సభ్యులందరును కరతాళ ధ్వనులచేత మిన్ను పగిలించిరి బవిష్యత్తులో సుబ్బన్నపేటలో ట్రాములు తిరుగును, సోల్జర్లు తిరుగుదురు ఎల్ఫిన్స్టను వారి సినిమాలు ప్రబలును మ్యూజియములుండును ఆంధ్ర దేశమున ప్రధాన నగరమగునని చమత్కృతిగా ఉపన్యసించెను సభ్యులందరు అన్నియు అయినట్లే సంతసించిరి జమీందారు గారి సాహాయ్యము వలన నగరములో కళాశాల ఏర్పడినట్లే, వారే సుబ్బన్న పేటను సర్వ విధముల మహా నగరము చేయుటకు హేతు భూతులు కాగలరని ప్రసంగించెను చేతులతో బల్లల మీద కొట్టిన మ్రోతకు గ్రొత్త బల్లలు పూసిన వార్నీషు కొంత చెరుపుకొన్నవి సభయగు వఱకు ప్రొద్దున్న తొమ్మిదిన్నర అయ్యెను చంద్రారెడ్డిగారును, రంగారావుగారును చెరి ఒక వైపున నడువగా గవర్నరుగారును, శశియు కలసి పురపాలక సంఘములో నుండి బయటికి వచ్చుచుండిరి

గణాచారి తల ముడి వేసుకొని, మొగమున పెద్ద కుంకుమ బొట్టు పెట్టుకొని, పసుపు రంగు చీర కట్టుకొని, యెఱ్ఱనిరైక దాల్చి, నిరాభరణ సుందరమైన శరీరముతో, దేవతామహిమ ప్రకాశించు ముఖరేఖలతో, అనార్తవము, అమానుషభోగ్యమైన యౌవనముతో, మహా శిల్పి చెక్కిన పార్వతీ విగ్రహము వోని కఠిన వక్షముతో, సన్నని నడుము మందహాస సుందర వదనార విందముతో, చిక్కని చేతులు కదలించినపుడు దండమువలె ఉండుటతో నడచిన నడక రాజహంసీ విలాస సుందర మందయాన సాదృశ్యములు తరుముకొనుటతో వారికడ్డముగా వచ్చి వేపమండ సౌధ ద్వారమున కెదురుగా వదలి, యెంత నిశ్చలముగా వచ్చెనో అంత మంది ఉన్నను అంతే నిశ్చలముగా వెనుకకు తిరిగి పోయెను రక్షక భటుల కాజ్ఞయేమనగా ఎవ్వరిని గవర్నరుగారి త్రోవ యందు రానీయవలదని, గణాచారి యెట్లు వచ్చినదో ఎవరును చూడలేదు ఆమెను చూచి చంద్రారెడ్డి కలతపడెను జమీందారు భ్రూయుగము మెలిపెట్టెను

గవర్నరుగారామె ఉనికిని గమనించలేదు ఆయన శశితో ఏదియో మాటాడుచుండెను గణాచారి వచ్చుటయు మఱల వెళ్ళుటయు రెండు నిమేషములలో జరిగెను చంద్రారెడ్డి రెండడగులు ముందు వేసి, వేపమండ కాలితో త్రోసివేసెను అతనికి కాలిలో ఏదియో గ్రుచ్చుకొనెను ఏమి గ్రుచ్చుకొన్నదో విచారించుటకు వేళ కాదు

గవర్నరుగారు సుబ్బన్నపేట కదివఱ కెన్నడును రాలేదు కోటయంతయు తిరిగి చూచిరి శశి వచ్చిన తరువాత కోటలో చాల మార్పులు జరిగెను అన్నియు యూరపుదేశస్థుల మనస్సునకు నచ్చినట్లుండెను గవర్నరుగారు చాల సంతోషించెను హరప్పనాయని కుమారరాజా అని చూపించిరి హరప్ప సన్నని ధోవతి కట్టి, గులాబీ రంగు గల పట్టు జరీ ఉత్తరీయము వెనుక కొంగు విడిచి తలపాగా చుట్టెను చేతులయందు జరీ పని చేసిన కోటు తొడిగెను మెడలో రతనాల హారమొకటి వేసికొనెను ఈ దుస్తులు హరప్ప తనకు తా

జరిగిన కథ :-27-రంగారావుగారు భార్య పోయిన తరువాత ఇంగ్లాండు పోయి ఒక దొరసానిని తెచ్చి వివాహం చేసుకుంటాడు పురపాలక సంఘం వారు ప్రజలపై ఎక్కువ పన్నులు వేస్తారు ధర్మారావు హరప్పనాయనికి చదువు చెప్పడానికి కోటలోనికి రోజూ వెడుతుంటాడు గుండేటికి వరద వచ్చి సుబ్బన్నపేటను ముంచెత్తుతుంది పంటలన్ని నాశనం అవుతాయి పసిరికకు జబ్బు చేస్తుంది ధర్మారావు పుష్కరాలకి బెజవాడ వెడతాడు దసరా ఉత్సవాలు బాగా జరుగుతాయి హరప్పనాయడు నాటకాలు చూడటానికి తండ్రి అనుమతితో వెడతాడు కేశవరావుగారు జాతీయ కళాశాలకు ఒక పాలనా సంఘాన్ని నియమిస్తాడు ఒకరోజున హఠాత్తుగా కేశవరావు గుండె జబ్బుతో మరణిస్తాడు కేశవరావు మరణంతో జాతీయ కళాశాలకు గట్టి దెబ్బ తగులుతుంది హరప్పనాయడు తెలుగులో మంచి ప్రవేశాన్ని సంపాదిస్తాడు

నిర్ణయించుకొనినవే హరప్పను చూచి గవర్నరు చాల సంతోషించెను ఈట్సను దొరతో "నీకు మంచి చురుకైన విద్యార్థి దొరకె"నని ప్రశంసించెను గవర్నరుగారికి వంగి సలాము చేయవలయునని హరప్పకు తండ్రి చెప్పెను హరప్ప సలాము మాత్రమే చేసెను హరప్ప యెట్లు చేసినను గవర్నరుగారి కతని చూచినచో ఆనందమే యైనది

గవర్నరుగారు కళాశాలకు పోయెను ఎఫ్ ఏ రెండవ సంవత్సరము కూడ జరుగుచుండెను ముందునాటికి బి ఏ క్లాసు గూడ పెట్టెదము అని నాగేశ్వరరావుగారు చెప్పిరి గవర్నరుగారు ప్రశంసించిరి విద్యార్థులకు హితము చెప్పిరి

గవర్నరుగారు వెళ్ళిపోయిన తరువాత మరునాడు చంద్రారెడ్డికి కాలిలో గ్రుచ్చుకొన్నదేదో మోపు చేసెను వైద్యులను పిలిపించి చూపెను వారికేమియు తెలిసినది కాదు ఎవరినో పిలిచి మంత్రములు వేయించెను, తగ్గినది కాదు, మూన్నాళ్ళు మంచము నుండి లేవలేదు

చంద్రారెడ్డి కాలితో నెట్టిన వేప మండ నాల్గు రోజుల నుండి యెండి, నూత్న పురపాలక సౌధ బహిర్ద్వార సమీపమున గోడకానుకొని ఉండెను అయిదవనాడు ప్రొద్దున, చంద్రారెడ్డికి మరియు బరువు చేసెను గణాచారి తెల్లని కోక తాల్చి, సన్నని బొట్టు పెట్టి, పయ్యెద కొంగు నడుమునకు బిగించి యింటి నుండి కోట ముందుగా నడిచి వచ్చి, యెండిన వేపమండ తీసికొని మఱొక రావి మండతో కలిపి కట్టి తెచ్చి, చంద్రారెడ్డి వాకిట నుంచెను. చంద్రారెడ్డికి మనస్సులో గణాచారి అన్న భయమును, గోపముగా నున్నది అతడా ఊరి వాడే. ఆ ఊరి సంప్రదాయములు తెలియును విశ్వాసము లేకపోలేదు తిరస్కృతి హృదయములో లేదు. పైకి సాటి వారితో వాక్కునందు మాత్రమే తిరస్కృతి ప్రదర్శించును తన వాకిలి దాక వచ్చి, గణాచారి వెళ్ళుచున్నదని యెవరో చెప్పగా ఆమెను లోనికి రమ్మని కబురంపించెను గణాచారి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి లోపల ఎరుగును తనయన్నగారి యింటిలోపల ఎరుగును తక్కిన గ్రామములోని యింటి గడప లే గాని, గడప లోపల ఏమున్నదో యెరుగదు, ఆమె యెవ్వరింటికి పోదు ఎవ్వరు ఆమెను రమ్మనరు ఆమె చంద్రారెడ్డి యింటిలోనికి పోక యింటికే పోయెను గణాచారి యనవసరముగ నన్నతో గాని వదినగారితో గాని మాటాడదు. వారామె నొక్క చెదురు మాట అనరు ఆమె ఎప్పుడో, ఎందుకో మాటాడును. ఆ యింటిలో ఆమె మాట్లాడినట్లే జరుగవలయును ఆమె యొడలు దాచుకొనదు వదినగారితో పాటుగా ఇంటిలో పని యంతయు తాను చేయును. రాటము మీదదారము తీసి తన కూడు గుడ్డలకు తాను సంపాదించును అన్నగారికిద్దరు కొడుకులున్నారు వారి పోషణ తానే చేయును అన్నగారి పేరు రంగయ్య, వదినగారి పేరు రంగమ్మ. గణాచారికి గణాచారి అని పేరు మొదటి గణాచారి పేరు నాగమ్మ అప్పటి నుండి యిప్పటి వరకు మరల గణాచారికి పేరు లేదు ప్రతి గణాచారిని దండ్రి మాత్రము నాగమ్మ అని పిలుచును వారి వంశములో ప్రతివారికి ప్రథమ సంతానమున స్త్రీ, తక్కిన వారు పురుషులు పెద్ద గణాచారి చచ్చిపోవు వరకు ఈ పిల్ల పేరు నాగమ్మ తరువాత ఆమె గణాచారి రంగయ్యకు మాత్రము ప్రథమ సంతానము స్త్రీ సంతానము కాదు. మరి యింత వరకు అతనికి స్త్రీ సంతానమే లేదు ఇది చూచి కొందరు సంప్రదాయమును నిరసించిరి. కొందరీమెయే చివరి గణాచారి అనిరి. కొందరీమెతో సుబ్బన్న పేట నశించిపోవుననిరి. పది మంది పది రీతుల ఆడిరి

అనాడు సాయంకాలము చంద్రారెడ్డికి కాలు తేలిక యిచ్చెను. అతనికి భయము తగ్గెను. మరునాడు సాయంకాలము పొలమునకు పోయెను జాతీయ కళాశాల వెనుక కళాశాల కిచ్చినదిగాక ఎనుబది ఎకరముల మెట్ట ఆయనకు కలదు మెట్టలో జొన్న, మొక్కజొన్న పెరిగి యుండెను. కొంత మేర కందివేసెను. మరికొంత మిరప వేసెను మిరప చేను సన్నని తెల్ల పూలతో నిండియుండెను పసపాకు పొట్లముల వలె విచ్చియుండెను మొక్కజొన్న పసపు పొట్టల మీద ఉండెను జొన్న, ప్రతి దినము కోసి పశువులకు వేయుచుండుట వలన సగము కోయబడి తక్కిన సగేము గాలికి వెనుకకు వ్రాలి జుట్టుగదువ్వుకొన్నట్లుండెను రెడ్డి పైరు నాలుగు వైపుల తిరిగి మిరప పసపు చేల మధ్య గట్టున నడచుచుండెను ఎడమ వైపున మిరప తోటలో ఏదో గలగలలాడెను రెడ్డి పరిశీలించి చూచెను. ఏమియును లేదు. రెడ్డి నాలుగడుగులు వేసెను కుడి వైపున పసపు తోటలో ఏదో



వేయిపడగలు

ప్రాకినట్లయ్యెను రెడ్డి నిలిచి చూచెను. ఏమియును లేదు రెడ్డి మరల రెండడగులు వేసెను ఏదో తన వెంట వచ్చుచున్నట్లు తోచెను •తాను నడచినచో గలగలలాడును నిలుచున్నచో చప్పుడు లేదు రెడ్డి మరల నడచెను చప్పుడు పోయినది రెడ్డి వంద గజములు నడచెను ఎడమ వైపునగాని కుడి వైపునగాని గలగల వినిపించలేదు రెడ్డి యేదో ఊహించ మొదలు పెట్టెను, "గణాచారి వేప మండతో రావి మండ కలిపి నా వాకిలి యందు వదలెను, నాకు నెమ్మదించెను. మా పూర్వులెల్ల నీ ఊరికి బెత్తనదారులు నేను పురపాలక సంఘాధ్యక్షుడను .. ఈ పదవి నేనను కొన్నంత స్వతంత్రము కాదు... రెండు లక్షలు పెట్టి యింత సౌధ నిర్మాణ మెందుకు? ఇట్టి సంఘమే లేక పేటలో మూడ వందల యేండ్లు జరిగిన నష్టమేమి?.. పూర్వము పేటలో స్వామికి ఉత్సవములు జరిగెడివి ఇప్పుడు మానివేసిరి .. జమీందారుగారు ఇంగ్లీషు స్త్రీని వివాహము చేసికొనిరి

పూర్వపు రాణుల్ల తరహా వేరు దేశము వృద్ధి పొందు చున్నది కేశవరావుగారిది వృద్ధి కాదనెదు 'వాడు ప్రతి వారికి నుద్యోగాభిలాష, ధనాభిలాష, అధికారాభిలాష వృద్ధి పొందుచున్నవి నాకే చూడరాదా? పురపాలక సంఘాధ్యక్ష పదవి నేను వదలి పెట్టలేను... నా కుమారుడు క్రొత్త మేడలు వేయించును. తోటలు వేయించును రెండు వేల యకరముల భూమి కొందుము మా వంటి ధనవంతులుండరు. జిల్లాయంతయు మేము చెప్పినట్లే వినును తరువాత ఏమి జరుగును? తరువాత అతనికి కుమారుడు పుట్టును అతడు పెద్దవాడై గొప్ప యుద్యోగము చేయును. అతడును సంపాదించుచు .. నే నెంతసేపు తలచినను ధనము అధికారమును గూర్చియే తలచుచుంటిని దైవమును గూర్చియే విచారించను... తెలుగు చదువుల నిండ భక్తియు, దేవుడు ఉందురు ఇంగ్లీషు చదువులలోనది లేదేమో.. తెలుగు చదువులలో నా... పర ములు, వారి ధర్మములు తెలుపబడును. ఇంగ్లీషు చదువులో సర్వ మానవులు ఒకటే అందుచేత దయ మొదలగు విశాల గుణములే యందు బోధింపబడుచున్నవి మన దేశపు చదువులలో దయలేదా? మునుపు పదేండ్ల క్రింద ఇంత ఊరేలేదు ఇంత మాగాని లేదు ఇంత నాగరికత లేదు పేద వారును ఇంత మంది లేరేమో! . ఇన్నిపన్నులు లేవు, సుఖములు లేవేమో!

నడుచుచున్న రెడ్డికి మరల గల గల వినపడెను రెడ్డి నిలుచుండెను నిలుచున్న రెడ్డితో ఈసారి చప్పుడాగలేదు. తన దారికడ్డముగా ఏదో వెళ్ళినట్లు తోచెను. రెడ్డి నిదానించి చూచెను పాము తన దారి కడ్డముగా పోవుచున్నది, తల కనబడలేదు తోక మాత్రము దారికడ్డముగా ఉన్నది. రెడ్డి ఒకడుగు వెనుకక వేసెను. పసపు చేనిలో నుండి పాము మెడ వంచి త్రోవ లోనికి తిరిగెను. రెడ్డికొక తల కనబడెను రెడ్డి చేతిలో కఱ్ఱ లేదు అటునిటు చూచెను. కనుచూపు మేరలో మనిషి కనబడలేదు పారిపోవుటకు బుద్ధి పుట్టలేదు. కాళ్ళు వడకు చుండెను కన్నులు నిర్నిమేషముగ చేసి రెడ్డి కదలుచున్న పాము వంకనే నిదానించి చూచెను పాము నల్లగా ఉండెను తల యొకటి, రెండు, మూడు, నాలుగుగా గోచరించెను. నాల్గు తలల పామును చూచినంతనే రెడ్డి దానిని దేవ సర్పమనుకొనెను అనుకొన్నవాడు తల గుడ్డ తీసి నమస్కరించ నూహించలేదు. అట్లే దిగ్భ్రాంతుడై చూచుచుండెను. సర్పమ తోక మీద లేచి నిలుచుండెను. అటు పసుపు,ఇటు మిరప మొక్కలు గజమెత్తున పెరిగి ఉండెను సర్పరాజు కూడా అంతియే యెత్తున లేచెను రెడ్డి కనులు మూసికొని మరల దెరచి సర్పమును పరిశీలించెను స్వామి నాలుగు తలలును చితుక పొడిచి నట్లుండెను. నాల్గు నోళ్ళ నుండి జిహ్వలో, నెత్తురు చారికలో! పాము కదా చంపవలయునని యూహ రెడ్డికి వచ్చెను దివ్య సర్పము కదా! మనము చంపగలుగుదుమా అని యూహించెను అసలీ పాము చేత, కరవబడకుండ బయట పడినప్పుడు కదా అన్న ఊహ వచ్చెను అప్పుడే నిలుచుండి రెండు మూడు నిముసములయ్యెను ముందుకు సాగి పోవుదమా! సర్పమెదురుగా నిలుచున్నది వెనుకక తిరిగి పోదమా! వెంటపడి కరుచునేమో!

కొంతసేపైన తరువాత రెడ్డికొక ఊహ తోచినది వెనుక వెనుకగా జరిగి పోవలయునని , కాని యొడలంతయు వణకిపోవుచుండెను అయినను ప్రయత్నించివెనుక కడుగులు వేసెను నాలుగడుగులు వేసిన తరువాత తనతో సర్పము కూడ ముందునకు సాగుచున్నట్లూహించెను చంద్రారెడ్డికి గుండెలో ధైర్యమాగలేదు బిగ్గరగా కేక వేయుటకు నోట మాట రాలేదు రెడ్డి నిలుచున్న వాడు నిలుచున్నట్లే స్తంభీభూతుడయ్యెను ఇంతలో దూరమున నుండి యెవరిదో మాట వినపడెను సర్పరాజు నాల్గు వ్రేళ్ళు దగ్గరకు పెట్టినట్లు తలలు నాల్గును ముడుచుకొని పడగవోలె పట్టుకొని,తల వంచి పసపు తోటలో నుండి మిరపతోట లోనికి పోయెను రెడ్డి చూచుచుండెను కాని కదలలేదు దూరము నుండి వచ్చిన మనిషి రెడ్డిని పలుకరించెను రెడ్డికి మాట రాలేదు. అర గంట సేపటికి మాట్లాడి యెదుకో చెప్పకుండ అతనిని వెంట పెట్టుకొని మిరపతోట అంతయు తిరిగెను ఎంత వెదికినను చిన్న పురుగు కూడ కన్పించలేదు చిక్కనిది, పచ్చనిది, కళ్యాణ హేతువు, వెడల్పయిన ఆకులు కలది, అప్పుడే తడిసినది, పసపుతోట వదలి- సర్పరాజు యెడమెడముగా నున్నది దుమ్ము కొట్టుకొన్నది, శోభన హేతువు కానిది, దున్నిన చాళ్ళలో ఎండినది, తేలికగా తానెచటికి పోయెనో తెలియజేయునది, నోరు మండించునదైన యీ మిరప తోటలలోనికి పోయెనేమో మాట పలుకు లేకుండ రెడ్డి యింటికి పోయెను ఆనాడు భోజనము లేకుండ తన్నెవరును నిద్ర మేల్కొలుప వలదని చెప్పి పోయి పండుకొనెను. ప్రాణము లేమూలకు పోయెనో!

రామేశ్వరముగారికి ధర్మారావన్నచో ఎందుకో భయమైనది తన ప్రతి ఊహకును ధర్మారావు పరి ఎంథిగా దోచెను ధర్మారావు పసి వాడుగా ఉన్నప్పుడే తాన తనిని ఏమియు చేయలేకపోయెను అతడు బి ఏ పరీక్ష యిచ్చి, జీత మెంతైన నేమి- ఒక కళాశాలలో ఉపాధ్యాయుడై, కవియని పేరు వడసినవాడు తనకతడు సాధ్యుడు కాడు అయిదేండ్ల నుండి తన మనస్సులో ఉన్న ఊహకు ధర్మారావడ్డువచ్చుచుండెను అతడేమి అడ్డు వచ్చెను? అతనిని చూచి తానే భయపడుచుండెను రామేశ్వరమునకు భయము వదలి వ్యవహరింత మనియున్నది కాని యా యూహ వచ్చినప్పుడెల్ల భయమే ఆవరించియున్నది ఇంతలో వర్షర్తువు వచ్చెను మందార తరువులు పూచి మేఘాచ్ఛాది తాకాశమున అవ్యక్త సంధ్యారాగచ్ఛటలకు బదులు రక్తిమలు కల్పించెను దుర్దినముల గృహాంతర దీపికలు సూర్య కిరణములబదులు ప్రజ్వలించెను

కూపన్

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి

వైద్య సలహాలు

ప్రశ్న: . . . .

. . . .

పంపినవారి పేరు: . . . .

పూర్తి చిరునామా . . . .

. . . .

వేయిపడగల నేపథ్యం



6

నీ వొక పెద్ద వెల్గువయి, నీ వెలుగారిన నాదు జీవిత
వ్యావృతి ఈ కవిత్వ మనునట్టి విచిత్రపు నీడ పాఱె, నో
దేవి! యరుంధతీ ప్రముఖ దివ్య మహః పరిలీనమూర్తి, ఆ
నీ వెలుగుల్ పరోక్షమయి, నేటికి నీడలు పారజొచ్చెడున్

–ఇది వేయి పడగలులోని అంకితం పద్యం మా నాయనగారు మా అమ్మగార్ల కంకితం చేశారీ కావ్యాన్ని

వెలుగారిన– అంటే వెలుగు ఆరిపోయిన అని అర్థంకాదు ఆరు– అంటే నిండిన, అతిశయించిన అని అర్థం

నీ వొకపెద్ద వెలుగువయి

నీ వెలుగు నిండిన నా జీవిత సర్వమూ

ఇలా కవిత్వమనే విచిత్రపు నీడ వ్యాపింప జేసింది

ఆనీ వెలుగులు నేడు ప్రత్యక్షంగా లేవు పరోక్షమైనాయి కాని దాని నీడలు ఇంకా వ్యాపిస్తూనే ఉన్నాయి

ఇదీ దీని అర్థం

వెలుగులు ఉంటేకదా నీడలు! వెలుగులు లేని నీడ లేమిటి? అంటే– ఆ వెలుగులు పరోక్షమైనా, ఆ స్థానంలో వేరే వెలుగులు అల్లాంటివే ఉన్నాయి అరుంధతీ ప్రముఖ దివ్యమహః పరిలీనమూర్తి ఏమిటి? అరుంధతీ దేవి మహా పతివ్రతయే కాక, భస్మసాత్కృతయై– పూర్వపు శరీరాన్ని విడిచి, నూతన శరీరాన్ని ధరించి, వశిష్ఠుడిని చేపట్టింది

ఇదీ దీని వివరణ

అంకితము

సత్యనారాయణగారికి రెండు వివాహాలు మొదటి ఆవిడ పోతే రెండో ఆవిడని చేసుకున్నాడు ఆ మొదటి ఆవిడకూ, ఈ రెండో ఆవిడకూ భేదం లేదన్న మాట భార్య అనే భావం ఒక్కటే

ఇదీ దీని వ్యాఖ్యానం

మొదటి వివాహం నాటికి మా నాయనగారి వయస్సు పదకొండు సంవత్సరాలు ఆవిడ వయస్సు ఎనిమిది సంవత్సరాలు గొప్ప ప్రేమైక జీవులు వీళ్ళకి ముగ్గురు సంతానం లేమివల్లనైతే నేమి, ఆయుర్దాయం లేమివల్ల నైతేనేమి ఆవిడ క్షయ వ్యాధిగ్రస్తురాలై మరణించింది బండెడు సంసారం పిల్లలు చిన్నవాళ్ళు మా చిన్నక్కయ్య ఏడాది పిల్ల మా పెద్ద మేనత్తగారి భర్త ప్రాయోపవేశం చేసినంత పని చేసి, మళ్ళీ మా నాయనగారికి వివాహం జరిపించాడుట.

మా నాన్నగారు చెప్పేవాడు:– "నాయనా! సంసారంలో ఒత్తిడులు చమత్కారంగా ఉంటాయి మనస్సు దారి మనస్సుదే; సంసారం దారి సంసారందే మనస్సు ఒప్పడం లేదని ఆ పని చెయ్యకుండా ఉండటానికి వీలులేదు అప్పుడు రెండే దారులు ఒకటి మృత్యువు రెండు ఆ పని చేసి తీరటం ఆ భార్య పోయిన దుఃఖం అల్లాగే ఉంది, ఈవిడను చేసుకోవాల్సి వచ్చింది పెళ్ళికి ముందుగాని, పెళ్ళి పీటల మీదగాని ఈవిడ ముఖం కూడా సరిగ్గా చూడలేదు నేను. ఎల్లా చూడను? ఆమెకి ద్రోహం చేస్తున్నానో ఈమెకు ద్రోహం చేస్తున్నానో తెలియదు ఆమె పోయి ఏడాది కాలేదు, ఈమె నాకన్నా ఇరవై ఏళ్ళు చిన్నది ఈ విషయం పీటల మీద తెలిసింది ఏం చెయ్యను? బావగారి బలవంతం మీద పీటల మీది కొచ్చిన నేను అప్పటికే శిలాకృతిని తరువాత తరువాత తెలిసింది నాకు ఆమెకూ, ఈమెకూ భేదం లేదని ఈవిడ ఎప్పుడూ తాను రెండో భార్యలా ప్రవర్తించలేదు ఎల్లప్పుడూ మొదటి భార్యననే అనుకునేది పిల్లల్ని అల్లాగే చూసేది రెండో ఆవిడ ఈవిడ కాకపోతే నా బ్రతుకు నరకమయ్యి ఉండేది. నేనింతటివాణ్ణి అయ్యేవాణ్ణి కాదేమో! ఇది విచిత్రం ఇదే వ్రాశాను వేయి పడగలులో – అని

నేనూ, మా అన్నగారు అచ్యుత దేవరాయలు గారూ సవతి అన్నదమ్ములమని నాకు పధ్నాలుగు సంవత్సరములు వచ్చేదాకా తెలియదు తెలిసిన తరువాత అది అర్థం కాని విషయంగా మిగిలి పోయింది మా అన్నయ్య, మా అక్కయ్య ఇద్దరు, నేను, మా చెల్లెలు– ఐదుగురం ఒక తల్లి బిడ్డలమనే నేటికీ మా భావం ఇదే కాబోలు

'ఆనీ వెలుగుల్ పరోక్షమయి"

"అరుంధతీ ప్రముఖ దివ్య మహః పరిలీనమూర్తి" అనే వాక్యాలకి అర్థం. (ఇంకా ఉంది)

–విశ్వనాథ పావనిశాస్త్రి

మధ్యాహ్నము వరకు వర్షము కురిసి వెలిసెను. వీధులన్నియు జలమయములై పంక సమ్మర్దితము లయ్యెను కోట ముందు మాత్రము రోడ్డు పొడిగా నుండెను

దేవదాసి తల దువ్వుకొని, చౌళ్ళము చుట్టి, మూడు మందార పూవులు తలలో తురిమి, ఫాలమున విభూతిపై కుంకుమతోడి యెర్రని నిలువు బొట్టు పెట్టుకొని, కను రెప్పలయందు సన్నని రేఖగా కాటుకనలంది, కొలుకులయందు గండోపరి భాగము వరకును సన్నని కాటుక రేకగీసి, దక్షిణ కపోలమున నీనకర్రపుల్లతో సన్నని కాటుక బొట్టు శృంగార భూమిగానద్ది, తాంబూల రక్తచ్ఛాయ లధరాధర పరివ్యాప్తములై తొంగలించగా, తెల్లని పట్టు చీర దాల్చి, నడుమునకు బంగారు మెలనూలు నల్లని రైకపై కట్ట కాసుల దండ విచిత్ర ప్రభాభాసమానమై యెసంగ స్వామి సన్నిధికి బయలుదేరెను గిరిక దారి వంక చూచెను తదపాంగ రేఖాపటలియే సితాసిత కాంతులు ప్రబలించుకొని, మేఘములు తటిల్లతలు పెనగొనినట్లు వర్షాశోభకు బౌనః పున్యమ్ములు ఘటించెను ఆమె వక్షోమండలము నల్లని రైకచే కప్పబడి బంగారపు గాసుల పేరుచే అలంకరించబడి యుండుటచే సౌదామనీ సహిత నీలస్నిగ్ధ మేఘపరిచ్ఛన్న గిరిశృంగద్వయోపరి భాగమువలె కొట్టవచ్చెను ఆమె తాల్చిన తెల్లనిచీర వర్షర్తువు నడుముకొని వచ్చిన శరత్కాలమువలె రెల్లు తెల్లదనములు, ఆతపధావళ్యములు వెల్లి విరిసెను ఆమెనడచినది మేఘమునకు ముందు పోయిన యింద్ర రథమువలె మంజీర ధ్వని నినాదముతో చేలాంచల పతాకలతో ఆమె యింద్రుని రథమే అనిపించెను పారాణిచేత ద్విపార్శ్వములందు మధురారుణచ్ఛవు తీనుచున్న ఆమె పాద పద్మములు నడుచుచున్నట్లు లేవు సిద్ధ లేపము పూయబడుటచేత నామె నప్రయత్నముగా తీసికొని పోవుచున్నట్లుండెను. దేవదాసి కోట మలుపు తిరిగెను కోట ముందు నుండి దేవాలయమునకు పోవలయును దూరము నుండి రామేశ్వరమామెను జూచెను చూచిన చూపు త్రిప్పకయ చూచి సరాసరి బయలుదేరి యెదురుగా వచ్చుచుండెను దేవదాసి అతని వంక చూచుటయే లేదు ఈమె దుర్గ ప్రాక్ప్రాకారమునకు సగము నడచెను అతడాసగము వచ్చెను. దేవదాసి తలయెత్తి యెవ్వరిని చూడదు ఆమె యెవరో పురుషులెదురుగా వచ్చుచున్నారని తొలగబోయెను రామేశ్వరము వెనుక ముందులు పరిశీలించెను అటునిటు కొంత దూరము వరకు ఎవరును లేరు. దేవదాసికి వచ్చిన పురుషుడే మరల అడ్డము వచ్చుచున్నట్లు తోచెను ఆమెతల యెత్తి అతనిని చూచి, తన్నిది వరకే అవమానించిన అతని యెదుట నుండుటచే భయపడి, మరల స్వామిని ఎదలోనికి తెచ్చుకొని నిలబడెను. రామేశ్వరము "పిల్లా! నీకు బదునేడేండ్లు వచ్చినవి. కన్నెరికమెవరు పెట్టిరి?" అని అడిగెను గిరిక నమస్కారము చేసి, కనులు మూసికొని "వేణుగోపాల స్వామివారు" అని ప్రత్యుత్తర మిచ్చెను రామేశ్వరము పకపకాలుమని నవ్వెను ఆకాశమావరించి యున్న మహా నీల మేఘము నుండి పట పటాలుమని పగిలి దిగ్దిగంతములు దద్దరిల్లిపోవునట్లు మహా శనిపాతము జరిగెను రామేశ్వరము కంగారు పడి పరవళ్ళు త్రొక్కెను గిరిక నిశ్చలయై తనదారిని దాను పోవుచుండెను గిరిక కోట ముందు నుండి అడ్డము తిరిగి దేవాలయము వంకకు చనుచుండెను శ్రీ వేణుగోపాలస్వామి యాలయము ముందు నిలుచుండెను


హరప్ప కాలి నడకతో జాతీయ కళాశాలకు పోయి, ధర్మారావుతో మాట్లాడి, తిరిగి మరల నడచి వచ్చుచుండెను వెనుక పరిచారకుడొకడు నడచి వచ్చుచుండెను గిరిక యెందుకు నిలుచున్నదో తెలియదు ఇంతలో హరప్ప సమీపించెను

హరప్పకు పదమూడేండ్లు పూర్వము కన్న కొంచె ముదలు చేసెను. మనిషి యందు పురుషాకృతి ఏర్పడుచుండెను అతని దృష్టి దేవదాసి మీద పడెను హరప్ప యెన్నడు కోట వదలి యెరుగడు దేవదాసిని ఎప్పుడును చూడలేదు దేవదాసి సంపూర్ణ యౌవనవతియై ఉండెను ఆమె మహారాజ్ఞివలె భ్రూనేత్ర గోళముల యందు ఠీవియు, మూపులయందు నిక్కును, శరీరము నందు తగినంత స్థౌల్యమును, నుదుపుల యందైశ్వర్యమును గలిగి, నేత్రములు కలిగినందుకు చూడదగిన వ్యక్తిగా నుండెను ఆమె మొగమున పెట్టిన నిలువు బొట్టు వైష్ణవియని చెప్పెను యాదృచ్ఛికముగా ఆమె హరప్ప వంక చూచెను ఇద్దరు- కన్నులు కలసెను హరప్పకు దేవదాసికి నమస్కరించవలెనని తోచెను. ఆమె కన్నులలో భగవంతుడాడుచుండెను దేవదాసి హరప్పను గుర్తించెను ఆయన జమీందారుగారి కుమారుడు కావలయును స్వామి కుత్సవములు మానివేసిరి ఈయనయైన పెద్దవాడైన తరువాత చేయునేమో! గిరిక ఆలయములోనికి పోయెను హరప్ప కోట వైపునకు నడచిపోయెను.

ఆ సాయంకాలమున మరల మేఘములు పట్టలేదు అంత పిడుగు పడినట్లురిమిన మేఘము దక్షిణ దిశాయాత తీవ్ర మారుతరంగముల చేత చిద్రుపలు చిద్రుపలై పోయెను. పోయి, పశ్చిమ సంధ్యావరించెను అచ్చట మరల చెదిరిపోయిన సైన్యమును కూర్చుకొన్న రాజువలె బుంజీభవించి, నల్లనై వెనుదిరిగిన పశ్చిమ దిక్కాంతా శిరోజ భారమువలె, ఒరిగిన యంజనాచలమువలె ధగద్ధగన్నీలరోచిః ప్రసారమున, రాబోవు రాత్రికి పూర్వాదేశమట్లు విజృంభించెను

మరల దసరా పండుగలు వచ్చెను. జాతీయ కళాశాలో పాధ్యాయులు మరల చందాల వసూళ్ళకు పోయిరి. అందరును సెలవులైన తరువాత వారము రోజులదాక దిరిగి రాలేదు అధికృత సంఘ సమావేశ మయ్యెను వ్యయము పూర్వము వలెనే ఉండెను ధర్మారావభ్యంతర పెట్టెను. తక్కిన వారికి కోపము వచ్చెను ఆరుగురిలో ధర్మారావు తన వోటు వ్యతిరేకమని నమోదు చేసెను శతగోపాచారికి, నారాయణరావుకు, ధర్మారావు మీద పట్టరానంత కోపము వచ్చెను

పాలనా సంఘములో ఈ విషయము చర్చనీయాంశ మయ్యెను నాగేశ్వరరావుగారు ధన విషయమున చాల నీతిశాలి అనినచో జమీందారు ధనము అపహరించడని కాదు అపహరించుటలో మార్గమున్నది, తాను చెన్నపురికి రైలులో రెండవ తరగతిలో ప్రయాణము చేయును మొదటి తరగతికి రెట్టింపు వసూలు చేయును తాను గవర్నమెంటులో ఏదైన మహోద్యోగములో నున్నచో తన కట్టి కదా గిట్టవలయును పెద్దలివరికి నిట్టి రాబడి అన్యాయముగా కనిపించకపోవుట ఎవరికి వారికి ప్రత్యక్ష వేద్యమే కాని నిజముగా అన్యాయముగా ధనము



వేయిపడగలు


అపహరించుట ఆయన వప్పుకొనడు అదియుగాక, లోకమంతయు ఇతరుల విషయమున న్యాయ మాచరించవలయునని చూచునుగదా!

నాగేశ్వరరావు గొప్ప నీతిశాలి అని పేర్వడిన వాడు అందుచేత ఈ విషయములో న్యాయమే చేయవలయుననెను. నెలకు వేయి రూపాయలు జీతము తెచ్చువాడు మొదటి తరగతికి రెట్టింపు రైలు ఛార్జీలు వసూలు చేయవచ్చును అది అతని పదవికి తగినపని అట్టిచ్చుటకు రాచరికము వారే నిర్ణయించిరి అది పుచ్చుకొనుటలో దోషము లేదు తక్కువ జీతము వాడు మూడవ తరగతిలోనే ప్రయాణము చేయవలయును అంతియే తీసికొన వలయును. ఆసారి దసరా వసూళ్ళకు పోయిన వారి ప్రయాణపు ఖర్చులలో సగమునకు సగము విరుగ కోయబడెను. పాలనా సంఘము వారట్లు చేసిరి ఈ సందర్భముతో నాగేశ్వరరావు, రాధాకృష్ణయ్య, చంద్రారెడ్డిగార్లకు ధర్మారావు నెడల చాల ఆదరమును, తక్కిన యుపాధ్యాయులకు ఇతడన్న మంటయు బయలుదేరెను ఒకనాడు ధర్మారావు తరగతిలో కూర్చుండి పాఠము చెప్పుచుండెను బాలురకు హృదయాకర్షముగా ఉండవలయునని పద్యములు సంగీతముతో బిగ్గరగా పాడుచుండెను నారాయణరావుగారు వచ్చి, "మీరట్లు సంగీతములు తీసినచో వీలు లేదు తక్కిన పాఠములు సాగవలయునా, వలదా?" అని మందలించెను సరేయని ధర్మారావూరకుండెను. మరియొకనాడు ధర్మారావు కళాశాల కాలస్యముగా వెళ్ళెను ఆ రోజు ధర్మారావును గైరు హాజరుగా గుర్తు పెట్టి ఆ పూట జీతములో విరుగ గోయించెను హృదయములలో నొకరియందొకరికి తీక్ష్ణ క్రోధములు బలిసెను. ధర్మారావు నారాయణరావుతో ఒకనాడిట్లనెను; "నే నాలస్యముగా వచ్చితినని ఆ పూటంతయు జీతము విరుగ గోయించితిరి కదా!

శతగోపాచారిగారు కళాశాల కాలస్యము లేకుండ వచ్చినదెప్పుడు ప్రతి రోజును మొదటి గంటయైన తరువాత వచ్చును. ఒక గంట గుమాస్తాల గదిలో కూర్చుండి అధికారము చలాయించును. మూడవ గంట కాళ్ళు బల్ల మీద చాపి పిల్లలతో కబుర్లు మాత్రమే చెప్పును. పది గంటలకు కాలకృత్యములు నిర్వర్తించుటకు పోవును. మధ్యాహ్నము సైతమాలస్యముగానే వచ్చును ఆయన చదువు చెప్పునదెప్పుడు? తమకు కోపము రాకున్నచో ఒకటి మనవి చేసెదను ఆచార్యులుగారు చదువు వచ్చి పిల్లలకు చెప్పుదువారికి వచ్చినది రాదన్న మాట యట్లుంచి మీరు మాత్రము శ్రద్ధగా జెప్పెదరు నేనొకపూట రానందుకు జీతము విరుగ కోయుట న్యాయమే అయిన యెడల శతగోపాచారిగారికి అసలు జీతమే యీయరాదు" నారాయణరావుగారి కనులలో ధర్మారావిట్లనుచుండగా ప్రసన్నత తాండవించెను అతడు నెమ్మదిగా "శతగోపాచారి యారీతిటండీ? నాకు తెలియదు" అనెను. ధర్మారావున కీకుత్సితము చూచినంతనే ఒడలు మండెను అతడన్యాయము నెదుట, మోసము నెదుట, కృత్రిమము నెదుట నిలువలేడు అతని మంచితనమంతయు దద్దుష్టగుణ సంఘర్షణ సమయముల పటాపంచలై అతడు క్రోధమూర్తి యగును అట్లు కోపమును బ్రకటించుట లౌక్యము కాదు అతడు హృదయములో లౌక్యుడు కాడు అతడు ప్రకృతి చేత నిష్కల్మషుడు మనస్సులో ఎంతయున్న అంతయు బయట బెట్టను అది లోకమునకు గిట్టదు. అతడు విద్యార్థి దశలో నున్నన్ని నాళ్ళు వాని యీ గుణము తెచ్చిన నష్టము లేదు కాని ఉద్యోగములో చేరినంతనే యీ గుణమొకానొక కృత్రిమ మార్గమున నడుచుచున్న లోకమున కనుకూలించునట్లు కనిపించలేదు. ప్రతి వాడును స్వలాభపరాయణుడే! చివరకు న్యాయమైన మార్గమున పోవు వానిది తప్పగు చున్నది దేశము మీద ఒక యాదర్శము నుద్ధరించుటకై ప్రోగు చేసి తెచ్చిన ధనము అది న్యాయముగా వ్యయ పెట్టవలెననుట తప్పయ్యెను. మొగమునెదుట తీక్ష్ణముగా ప్రసంగించుచున్నను ఆయనకు కోపమేరాదట. లోకమునందు సచ్చీలు డనగా అట్లుండవలయును గాబోలు! ఇది యంతయు లౌక్యమో!

ధర్మారావన్నగారితో ఈ సంగతి అంతయు ప్రస్తావించెను. అతడు "నేనేమి చేసినను బాగుండదు. నీవు పోయి చంద్రారెడ్డితో చెప్పు" మనెను. ధర్మారావు చంద్రారెడ్డితో చెప్పెను అతడు "అవును మీకు తెలియదు లోక మార్గమింతే. నేనెవరితో చెప్పుదును? నేనును మీయన్నగారు నిద్దరమే. తక్కిన ముగ్గురు ఒకటి. రాధాకృష్ణయ్య గారు మనవైపున చేరినచో కళాశాల బాగుపడు ప్రయత్నములు కొన్ని చేయవచ్చును" అనెను. ధర్మారావు కళాశాలను గురించి దీర్ఘముగా యోజించనారంభించెను

(ఇంకా ఉంది)


McDowell's
McDowell
ఫస్ట్ క్లాస్!
నాటికీ, నేటికీ ఎన్నటికీ ఇది No.1



"ముట్టాలబ్బాయి"లో రాధ, కృష్ణ

మారుతీరావు, గిరిబాబు. రాజీవ్, వేలు, విద్యాసాగర్, నర్రా, చిట్టిబాబు, శాయికుమార్, వై. విజయ, జయశీల వగైరా నటవర్గం. ఎం. వి. ఎస్. హరనాధరావు మాటలు, వేటూరి పాటలు, చక్రవర్తి సంగీతం, నందమూరి మోహనకృష్ణ ఛాయ, రఘు నృత్యాలు, స్వామినాధం శిల్పం, సాహుల్ సాహసాలు, త్యాగి సంయుక్త దర్శకత్వం, కె. వెంకటేశ్వరరావు సహకార దర్శకత్వం, వై. మోహన్ ప్రసాద్– కె. గంగాధరరావు ప్రొడక్షన్, వై. చిన్నబ్బాయి నిర్వహణలో ముత్యాల సుబ్బయ్య దర్శకుడు.

"చలాకీ మొగుడు– చాదస్తపు పెళ్లాం"

"అక్టోబర్ 16 నుండి నవంబర్ 16 వరకు ఒకే షెద్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు భీమవరపు బుచ్చిరెడ్డి. ఈయన సమర్పణలో బి.

బాలకృష్ణతో కృష్ణ చిత్ర చిత్రం

"అక్టోబర్ 2 విజయదశమి రోజున హైదరాబాద్‌లో షూటింగ్ ప్రారంభించాం" అన్నారు ప్రముఖ పంపిణీదారుడు హరికృష్ణ. ఈయన సారధ్యంలో వై. అనిల్‌బాబు నిర్మిస్తున్న కృష్ణచిత్ర వారి పై చిత్రంలో బాలకృష్ణ, విజయశాంతి, జగ్గయ్య, శరత్‌బాబు, సత్యనారాయణ, గొల్లపూడి



"భక్త కబీర్‌దాస్"లో చాముండేశ్వరి, విజయ్‌చందర్, శుభ

"అభినందన"లో సోమయాజులు, రాజ్యలక్ష్మి, శరత్‌బాబు



కౌసల్య నిర్మించే కౌసల్యా పిక్చర్స్ వారి పై చిత్రంలో రాజేంద్రప్రసాద్, కల్పన, జీవిత, నూతన్‌ప్రసాద్, వీరభద్రరావు, వై. విజయ ఆదిగాగల వారు పాల్గొంటారు. చక్రవర్తి సంగీత దర్శకుడు. రేలంగి నరసింహారావు దర్శకుడు.

"శ్రీమతి ఒక బహుమతి"లో ఆత్మాభిమానం

"కృష్ణా! మీ మామగారొచ్చారురా. వెళ్లి పలకరించు" అన్నాడు సుబ్బారావు (చంద్రమోహన్)

"ఎవడొస్తే నాకేంటీ– నేనెవ్వరినీ పలకరించ నక్కర్లేదు" అన్నాడు కృష్ణ (తులసీరాం)

ఇంతలో ఉమ (జయసుధ) ఫలహారం తీసుకొస్తూ "అమ్మా, దివ్యా! మీ నాన్నగారేరీ! ఇప్పుడేగా పైకొచ్చారు? ఇంతలో ఎక్కడికెళ్లారు? ఆయన కోసం టిఫిన్ కూడా తెచ్చానే!" అంది.

భార్య దివ్య (కల్పన) మౌనంగా ఉండడంతో ఆగ్రహం చెందిన కృష్ణ 'ఏయ్' పెద్దవాళ్ళు అడుగుతూంటే, బెల్లం కొట్టిన రాయిలా కూర్చుంటావే? ఎక్కడే నీ యబ్బ?" అన్నాడు

అప్పటికిగాని దివ్య పెదవి విప్పింది కాదు "లుక్ మిస్టర్ కృష్ణా! గుప్పెడు మెతుకులకు కూడా అక్కా బావా మీద ఆధారపడ్డ మీ కెందుకింత రోషం? పని పాటలేని చవట దద్దమ్మచేత తాలి కట్టించుకున్న ఆడది కేసరికి, వడలకు ఆశపడితే ఎలా కుదురుతుంది? మీరే పౌరుషమున్న మగాడైతే, కష్టపడి ఒళ్ళువంచి సంపాదించి, మీ పెళ్ళానికి ఒక్క ఇడ్లీ- ఒకే ఒక్క ఇడ్లీ కొనిపెట్టి, మీ ముందు నిలుచొని మాట్లాడిన వారి నోరు మూయించి, ఆ తర్వాత నా దగ్గరకొచ్చి మాట్లాడండి అందాకా ఈ ఇంట్లో పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టను గుడ్‌బై! రుసరుస లాడుతూ వెళ్ళిపోయింది

స్మిత, చంద్రమోహన్- పూర్ణిమ, సత్యనారాయణ ముఖ్య భూమికలు నిర్వహించారు పూసల కథ, ఆదివిష్ణు సంభాషణలు, రాజ్- కోటి సంగీతం, ఎన్ ఎస్ రాజు ఛాయతో త్రిపురనేని వరప్రసాద్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించారు

"చిన్ని కృష్ణుడు" నవంబర్‌లో

"సెంటిమెంట్‌తో పాటు హాస్యం మేళవింపబడిన చిత్రం- ఓ యువకుని తల్లి దండ్రులు చిన్నతనం లోనే విడిపోతారు తల్లి మన దేశంలోనూ, తండ్రి అమెరికాలో స్థిరపడడం వల్ల ఆ యువకుడు మిమిక్రీ ఆర్టిస్ట్‌గా పేరు తెచ్చుకొని, అమెరికా వెళ్తాడు చివరికి తన తల్లి దండ్రులను ఏ విధంగా కలిపేడో ఎంతో రసవత్తరంగా చిత్రీకరింపబడింది ఈ చిత్రం సగానికి పైగా అమెరికాలోని న్యూయార్క్, డెట్రాయిట్, సెయింట్‌లూయిస్, అట్లాంటిక్ సిటీ వగైరా ముప్పై చోట్ల చిత్రీకరించాం," అన్నారు



"శారదాంబ"లో స్వాతి, శారద

సుబ్బారావు, ఉమ స్థాణువుల్లా నిలుచుండి పోయారు భార్య వెళ్ళిన వైపే కోపంతో చూస్తుండి పోయాడు కృష్ణ

విశు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎ వి కె రెడ్డి సమర్పించే పవన్ ఎంటర్ ప్రైసెస్ 'శ్రీమతి ఒక బహుమతి' చిత్రానికి దయాకర్, కరుణాకర్ నిర్మాతలు అక్టోబర్ విడుదల

రాజేంద్ర ప్రసాద్, స్మిత "ప్రేమించి చూడు"

"పూర్తి హాస్య కథా చిత్రం ఇదివరకటి 'బ్రహ్మ నీ రాత తారుమారు'ను 'ప్రేమించి చూడు'గా మార్చాం ఇంత వరకు 75 శాతం చిత్రీకరణ జరిగింది అక్టోబర్‌లో మొత్తం షూటింగ్ పూర్తవుతుంది" అన్నారు డాక్టర్ రాధాకృష్ణ ఈయన నిర్మాతగా సిల్క్ స్మిత సమర్పించే ఎస్సార్ ఎంటర్ ప్రైసెస్ వారి పై చిత్రంలో రాజేంద్రప్రసాద్- జంధ్యాల ఈయన రచన, దర్శకత్వంలో జి సుబ్బారావు నిర్మించిన విజయ సినీ క్రియేషన్స్ వారి పై చిత్రంలో రమేష్, కుష్బూ, శరత్‌బాబు, వేలు, వీరబద్రరావు, పి ఎల్ నారాయణ, వై జి మహేంద్ర, భారతి, శుభ, శ్రీలక్ష్మి, కాకినాడ శ్యామలతో పాటు అమెరికాలోని తెలుగు కళాకారులు డాక్టర్ ఇందిర, విజయ్, గుమ్మలూరిశాస్త్రి, శేషగిరిరావు, ఆర్లిన్ అనే అమెరికన్ తార నటించారు బమిడిపాటి రాధాకృష్ణ కథ, వేటూరి గీతాలు ఆర్ డి బర్మన్ సంగీతం, యు వి పాణి సంయుక్త దర్శకత్వం, బి ఎన్ నిష్టల సహకార దర్శకత్వం, సురేఖ- ప్రకాష్ నృత్యాలు, యోగానంద్ ప్రొడక్షన్, గౌతంరాజు కూర్పుతో అమెరికాకు చెందిన డాక్టర్ కె సుజాత సమర్పిస్తున్నారీ చిత్రాన్ని నవంబర్ విడుదల

"పుష్పక విమానం"

మాటలు లేకుండా కేవలం అభినయంతోనే రసస్ఫూర్తి కలిగించే ప్రయోగాత్మక చిత్రం ఇది



ఈ రోజుల్లో డబ్బింగ్ సినిమాలు బాగా డబ్బులు చేసుకుంటున్నాయి. అంచేత మనం మొదట అరవంలో తీసి తెలుగులో డబ్ చేద్దాం

ప్రేక్షకులకు వింత అనుభూతిని కల్గిస్తుంది తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ, హిందీ తారలందరూ పాల్గొనడం మరో విశేషం" అన్నారు సింగీతం శ్రీనివాసరావు ఈయన కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వంలో ఈయనతో కలిసి శృంగార నాగరాజు నిర్మించిన ఈ మందాకినీ ప్రైవేట్ లిమిటెడ్ చిత్రం స్రవంతి మూవీస్ సమర్పణ కమలహాసన్, అమల, టీనూ ఆనంద్, ప్రతాప్ పోతన్, ఫరీదా జలాల్, సమీర్ కక్కడ్, రమేష్, రమ్య, పి ఎల్ నారాయణ, సుందీప్‌రాయ్, లోకనాథ్ ఆదిగాగల వారు పాల్గొన్నారు గౌరీ శంకర్ ఛాయ, ఎల్ వైద్యనాదన్ సంగీతం, తోటతరణి శిల్పం, పూర్ణప్రజ్ఞ సంయుక్త దర్శకత్వం, వాసు కూర్పు నిర్వహించారు □


మీరు సన్నం కావాలా? లావు అవాలా ?
పొడుగు ఎదగాలా? మీ వయస్సుకుతగ్గ
అవయవములు పెరగాలా?

మా మందులతో చాలమంది కోరిన విధముగా అందము గను, ఆకర్షణీయముగను మారినారు

మీకు ఏ మార్పు కావాలో వ్రాస్తూ మందుల వివరములకై 1 రూ స్టాంపులు అంటించిన మీ ఎడ్రసు గల కవరు పంపండి

అమృత నిలయము
డాక్టరు సి శ్రీనివాసరావు, హోమియో వైద్యులు
22-13-9, వెంకయ్యనాయుడు వీధి,
భీమవరం-534 201


ప్రేమ్
మీకోసమే
NEW
PREM
ఇప్పుడు అనువైన ఆకారంలో క్రొత్త పరిమళంతో వస్తోంది



శతచిత్ర నటి సుమలత సమాధానాలు!

వి. యాదయ్య, నందలూరు

ప్ర : చూడగా – కొంత మంది పత్రికలో తమ పేరు చూసుకుని మురిసిపోవడానికే మీకు ప్రశ్నలు పంపిస్తున్నట్లున్నది. ఏమంటారు?

జ : మరి... మీ విషయమేమిటో ...?

ఎం. చిన్నారావు, స్తూర్యాపేట

ప్ర : సుమలతగారూ! ఆప్తమిత్రులుగా నటించి, అటుపైన ద్రోహం చేసే వారిని ఏమని పిలవాలి?

జ : ఏమనైనా పిలవడం కన్నా వారిని పూర్తిగా మరచిపోవడమే మంచిది కదా?

బి. రామకృష్ణ, ఏలూరు

ప్ర : మీ ఇంట వివాహమెప్పుడు? విందైన వంటకంబు ఎప్పుడు?

జ : వివాహమప్పుడే విందైన వంటకంబు!

కె. గంగాధరం, రాయచూరు

ప్ర : సుమగారూ! విత్తు ముందా? చెట్టు ముందా?

జ : ఈ ప్రశ్న చాలా పాతది. ఈ విత్తనం ఎన్నో ఏళ్ళ క్రితమే నాటబడింది. ఇంకా మొలకెత్తలేదు. అంచేత, విత్తే ముందు అనుకోవాలి.

జి. శేషగిరిరావు, బద్వేలు

ప్ర : మీరు పుస్తకాల పురుగటగా?

జ : పురుగేమిటి? పుస్తకాల రాక్షసిని. తీరుబడి దొరకితే చాలు – నా చేతిలో ఎప్పుడూ ఏదో ఒక పుస్తకముంటుంది.

అద్దంకి రాజ్యలక్ష్మి, కుప్పం

ప్ర : నేనొక ప్రశ్న అడుగుతాను. దానికి మీరు జవాబు ఇవ్వలేరు లెండి ప్రశ్న : బ్రహ్మదేవుడికి అన్ని తలకాయలు ఎందుకండీ?

జ : సృష్టి బ్రహ్మ ఆయనేగా? అందుకని తనకు అదనంగా మరికొన్ని తలలు తగిలించుకొని ఉంటాడు. మీ ప్రశ్నకు జవాబిచ్చానా?

సి హెచ్. గణపతిప్రసాద్, ఖుర్దారోడ్

ప్ర. మీ చక్కటి ఫోటో ఆశించడం తప్పా?

జ : తప్పుకాదు గాని, అందుకు మీ నుంచి చక్కని ప్రశ్నను ఆశిస్తాను. తప్పా?

ఉత్తమ ప్రశ్న

కిలాని విజయేశ్వరి, విశాఖపట్నం-2

ప్ర : సుమలతగారూ? తల్లీ తండ్రీ దేవునితో సమానమంటారు కదా? మరి తల్లిదండ్రులనే పూజించవచ్చు కదా?

జ : తల్లిదండ్రులను పూజించే వాళ్ళున్నారే?

డి. ఝాన్సీ, మోపిదేవి

ప్ర వేదికలపై స్త్రీలకు సమానత్వం కావాలని ఉపన్యాసాలు ఇచ్చే స్త్రీలే తమ పేర్ల చివరన భర్తల పేర్లు ఎందుకు తగిలించుకుంటారు?

జ : అది మొదట్నుంచీ వస్తున్న సాంప్రదాయం కదా?

వి. కవితాదేవి, నరసరావుపేట

ప్ర : అక్కా! మీకు ఇష్టమైన కలర్ చెప్పవూ?

జ : ఆకుపచ్చ రంగు.

కొండా అప్పారావు, డోర్నకల్

ప్ర సారం లేని సంసారం ఎలా ఉంటుంది?

జ : మీ ప్రశ్న లాగే ఉంటుంది.

కె. సుధ, చేబ్రోలు

ప్ర. సమాజాన్ని మార్చే శక్తి సాహిత్యానికున్నదా?

జ : ఉంది.

టి. మంజుల, పూణే–6

ప్ర. మేడమ్! మీరు జవాబివ్వలేని ప్రశ్న ఏది?

జ : ఏ ప్రశ్న అయినా అడగడం మీ వంతే.

ఏల్చూరి సరోజాదేవి, శ్రీకాకుళం

ప్ర ఆరోగ్యం మహాభాగ్యమా?

జ : వైద్య వృత్తిలో ఉన్న వారికి మాత్రం కాదు.

ఎం. మాణిక్యం, ఏటిపల్లి

ప్ర అమ్మా? దేవుని మహిమకు ఒక్క దృష్టాంతం చెప్పండి

జ : ఆయన అదృశ్యంగా ఉండడమే.

ఎం. అప్పారావు, కిర్లంపూడి

ప్ర మిమ్మల్ని అనేక ఆలోచనలతో నింపిన స్త్రీ పాత్ర ఏదో తెలుపుతారా?

జ : క్లియో-పాత్ర.

కె. ఎ. మురళీధర్, సోంపేట

ప్ర : స్వర్గానికీ, నరకానికీ ఎంత దూరముందండీ, సుమలతగారూ?

జ : యమ దూరముంది. □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సుమలత సమాధానాలు

ప్రశ్న..

....

....

పంపినవారి పేరు..

పూర్తి చిరునామా.. ....

బాల్ ఈజ్ ఇన్ మైకోర్ట్

మత్తి భానుమూర్తి

సాయంత్రం ఆరు గంటలు ఇందిరా పార్క్ వెనక్కి వాలి ఏటవాలుగా తిరుపతి గోవిందరాజుల స్వామి విగ్రహం ఫోజులో పడుకున్నాడు మూర్తి గోవిందరాజులు వచ్చే పోయే ఆడభక్తుల్ని ఆపాదమస్తకం తిలకిస్తాడో లేదో తెలీదు గాని మూర్తి మాత్రం కనుచూపు ఆ వృత్తంలో ఉన్న ప్రతి స్త్రీని వీలయినంత పరిశీలనగా చూస్తున్నాడు

అప్పుడతని పక్క ఓ అమ్మాయి కూర్చొనుంది ఆమె ఊర్మిళ

దిక్కులు చూస్తున్న మూర్తికి పక్కనున్న అమ్మాయి ప్రేమికురాలు – ప్రేమికురాలు పక్కనున్న అతను అటూ ఇటూ పోయేవాళ్ళని చూస్తున్నాడంటే ఆ ప్రేమ ముదిరి పెళ్ళి వరకూ వచ్చిందని, ఆ పెళ్ళికి పెద్ద అవాంతరం వొచ్చిందని, అందులో అతనికేం బాద్యత లేదని అతను బావిస్తున్నాడని మనం బావించవచ్చు

శరీరాన్ని మోస్తోన్న చెయ్యి నొప్పి అని అరవడంతో వెనక్కి వాలి వెల్లకిలా పడుకున్నాడు మూర్తి అలా పడుకుంటూ ఓసారి ఊర్మిళ వంక చూసి నవ్వాడు ఆ నవ్వులో కసాయితనం ఉంది అలా నవ్వుతున్నప్పుడు అతని ముఖంలో సరదాగా పీక పిసికి ఆనందించే శాడిజం తొణికిసలాడింది పైకి చూస్తోన్న అతని ముఖం ఇప్పుడు చిద్విలాసంగా ఉంది ఎలక్కి ప్రాణసంకటం కల్పించి చెలగాటమాడే పిల్లిలా ఉన్నాడిప్పుడు మూర్తి

ఏం మాట్లాడవేంటి? అంది ముందుగా ఊర్మిళ అప్పటికి ఆమె వచ్చి అరగంట అయ్యింది ఈ పూట ఇదే మొదటి మాట మళ్ళీ నవ్వాడు చిరునవ్వు ఏడ్చేవాడు ఇంకా ఏడిస్తే చూడాలన్న ఆసక్తిగల నవ్వు

'నన్నేం చెయ్యమంటావ్ అన్నాడు నిస్సహాయత ప్రకటిస్తూ– అది నటన అని, నేను చాలా అమాయకుడనని అంటూ ప్రాణాలు తీసింది నా చేతులే గాని తీయించింది ఆ దేవుడే అనగల కర్మ సిద్ధాంతి మూర్తి అని స్పష్టంగా ఊర్మిళకు అర్థమయింది

అతని మీద చెప్పరానంత అసహ్యమేసింది ఆమె రుస రుసల్లో ఓ సాధారణ ఆడపిల్ల అమాయకత ఉంది మొగుడ్ని కొనుక్కోలేని బీద పిల్ల బతుకు భయం ఉంది మగాడి ప్రేమ మాటలు నమ్మి ఇప్పుడతను గోతిలోకి తోసేయబోతున్నాడని గుర్తించిన గుండె కోత ఉంది వలలో చిక్కాక తప్పుకోవడానికి పెనుగులాడి మరింతగా వలలో బిగుసుకు పోయిన బంగారు పిట్ట ఆర్తనాదం ఉంది ప్రేమికుడు తడి గుడ్డ మెడ చుట్టూ అందంగా చుడుతున్నా ఏమీ చెయ్యలేని నిస్సహాయత ఉంది

కట్నం లేందే మన పెళ్ళి కుదరదని మీ నాన్నగారు చెప్పారట . అంది ఊర్మిళ ఆ సంగతి ఊర్మిళను ప్రేమించక ముందే, అంతకు ముందు శారద, కాంతి, వనజ, సరోజ, వగైరా వగైరాలకు ప్రేమిస్తున్నానంటూ ఉత్తరాలు రాయక ముందే మూర్తికి తెలుసు

ఆ సంగతి ఊర్మిళకు తెలీదు

అందుకే ప్రేమిస్తున్నాను అంటే నమ్మింది ప్రేమించేది పెళ్ళి చేసుకోవడానికే అనుకొనే అజ్ఞాని ఊర్మిళ థ్రిల్లు కోసం ప్రేమిస్తారని, 'ఓ ఆడపిల్ల నన్ను ప్రేమిస్తోంది' అని సాటి మగాళ్ల ముందు చెప్పుకోవడానికి ప్రేమిస్తారని ఊర్మిళకు తెలియదు అలాంటి వాళ్ళలో మూర్తి ఒకడని కూడా తెలియదు మూర్తి సినిమాల గురించి, రాజకీయాల గురించి, లెక్చరర్లు, ఫ్రెండ్సు గురించి చెత్త గురించి చెదారం గురించి మాట్లాడుతాడు గాని పెళ్ళి గురించి మాట్లాడడని మధ్యతరగతి ఆడపిల్ల ఊర్మిళ త్వరలోనే గుర్తించింది తర్వాత తనే అడిగింది పెళ్ళి సంగతేమిటి? అని

"అప్పుడు తెలిసింది కట్నం కొట్టే ఇనుప కమ్చి దెబ్బల రుచి

ప్రేమ కదా కట్నం ఉండదనుకుంది అమాయకురాలు

మన పెళ్ళి మా వాళ్ళకి ఇష్టమే ఊర్మిళా కాని కట్నం అడుగుతున్నారు నన్నేం చెయ్యమంటావ్ ' అని మూర్తి అన్నప్పుడు ఆమెకతను కోటి పడగల కాలసర్పంలా తోచాడు తన స్థాయివాడిని చేసుకోడానికి వాళ్ళిద్దరి ప్రేమ అప్పటికే ఊరంతా తెల్సింది ఇతన్నే పెళ్ళి చేసుకోవడానికి అతన్ని కొనగల దమ్ము ఊర్మిళకి లేదు

మా వాళ్ళను కాదని నేను ఏమీ చెయ్యలేను అని మూర్తి ఊర్మిళ ఏడ్చి ఏడ్చి ఎక్కిళ్ళు పెడుతున్నప్పుడు చెప్పాడు

చురుగ్గాచూసింది

'బలే వాడివి ఎందుకు చెయ్యలేవూ రీములకొద్దీ లవ్ లెటర్స్ రాయగలవు వెదవ నవలల్లో, దరిద్రపు సినిమాల్లో చెప్పినట్లు, ఆడపిల్ల కళ్ళలోకి ప్రేమగా, లాలనగా, సెక్సీగా చూడగలవు నీటుగా తయారై అందమయిన కబుర్లతో బులిపించగలవు లెక్చరర్లపై జోకులేయగలవు సైకిల్‌తో ఆడపిల్లలకి డాష్‌లిచ్చి హీరోయిజం ప్రదర్శించగలవు వినయంకొద్దీ అలా అన్నావు గాని ఈ నీ శక్తియుక్తులు నీకూ తెలుసు మై డియర్ మూర్తీ అనలేదు ఊర్మిళ

మరి ఏం చెయ్యాలో చెప్పు అంది చేత చిక్కిన ఆవును ఆప్యాయంగా నాకిన పులిలా ఊర్మిళను హత్తుకున్నాడు మూర్తి

నాకు లక్షలు ఇస్తామని సంబంధాలు వస్తున్నాయి అయినా ఉద్యోగం వచ్చే వరకు మా నాన్న నాకు పెళ్ళి చెయ్యడు నేను మాత్రం నిన్నే చేసుకుంటాను అని తెగేసి చెప్పాను మీ నాన్నను వెళ్ళి కలవమను ఇంతే ఇవ్వగలను అనమను మా ఫాదర్ వొప్పుకుంటారు నాకా నమ్మకం ఉంది అన్నాడు

చెప్పింది చేయడం తప్ప తాను ఆలోచించగలిగి, ఆలోచించింది ఆచరించగలిగే స్థితిలో ఊర్మిళ లేదు

తండ్రితో మూర్తి చెప్పిన వైనం చెప్పింది ఊర్మిళ తండ్రి ఐదుగురు ఆడపిల్లల తండ్రి సాక్షాత్తు దరిద్ర నారాయణుని అపరావతారం ఈ సొసైటి అతనికి విధించిన శిక్ష ఏవిటంటే కూతుళ్ళ పెళ్ళి కోసం ఏ అధమాధమమైన పనైనా చేయవలసిన స్థితి కల్పించడం ఎలాగోలా ఇద్దరికి పెళ్ళి చేశాడు ఇంకా మూడు కుంపట్లు గుండెల మీదున్నాయి

ఊర్మిళ చెప్పినట్లు మూర్తి తండ్రిని కలిశాడు ఊర్మిళ తండ్రి

అమెరికా అధ్యక్షుడు ఆంధ్రా కుష్ఠువాడ్ని చూసినట్లు చూశాడు మూర్తి తండ్రి

వంకాయలు కొనేవాడు వజ్రాలు కొనడానికి వచ్చినట్లు ఈసడించాడు వేలం పాటలో నీ శక్తికొలది రేటు పలకొచ్చు కాని దేవుడి పాటకంటే తక్కువ పాడడానికి రూల్స్ ఒప్పుకోవు మూర్తిని కొనడానికి దేవుడి పాట లక్షల్లో ఉంది

ఇది టెంపరరీ రేటు వాడికి ఉద్యోగం వొచ్చాకగాని పెళ్ళి చెయ్యను అప్పుడు రేటు అప్పుడే అన్నాడు మూర్తి తండ్రి

అప్పుడు ఇప్పుడు ఏ రేటు ఉన్నా ఊర్మిళ తండ్రి వద్ద చెల్లని పావలాలు కూడా లేవు " అస్సలు పెళ్ళి పురోహితుడికి తాంబూలంలో పెట్టడానికైనా ఓ రూపాయి ఉందా?" అని మూర్తి తండ్రి ఈసడించి పంపేశాడు

ఆ కోపంతో ఉందావేళ ఊర్మిళ అసలు మగ జాతినే తిడదామని, సినిమాల్లో హీరోయిన్ మాదిరి పుంజీడు డైలాగులు చెప్పి మూర్తిని చంపుతామని పార్క్‌కొచ్చింది కాని ముక్కు పుటాలు హీటెక్కడం మినహా ఏమీ చెయ్యలేకపోయింది చాలా అమాయకంగా, జరిగినదానికి జరుగుతున్న దానికి తానెంతో బాధపడుతున్నట్టుగా భారీగా జీవించాడు మూర్తి

"వైజాగ్ నుంచి ఓ సంబంధం వచ్చింది నాకు జాబ్ ఇప్పించి రెండు లక్షలు కట్నం ఇస్తారట. మా ఫాదరు ఆయన చిన్ననాటి ఫ్రెండ్సట " అన్నాడు బాధగా ఊర్మిళ గుండెల్లో ఆటంబాంబు పడి పేలినప్పుడు కళ్ళ వెంట నీళ్ళు రాలేదు నిప్పులు కురవడంతో రెప్పలు కాలాయి

ఇది జరిగి ఓ నెలయ్యింది.

-నెల తర్వాత ఇవ్వాళ..

ఆంధ్రా బ్యాంకు... ఉదయం పన్నెండు గంటలు .

బ్యాంకంతా హడావిడిగా ఉంది. కాష్మీరీ వాతావరణం... ఏ సి చల్లదనం.. ఉద్యోగులు, కస్టమర్లు అంతా నీటుగా ఈ దేశం అంతా ఇలాగే ఉందేమోనన్న భ్రమ పుట్టిస్తూ ఆహ్లాదంగా కనిపిస్తున్నారు

మూర్తి బ్యాంకులో అడుగుపెట్టాడు, అటూ ఇటూ మెల్లగా వెదుకుతున్నాడు. చర్చిలోకి


పురుష అహం పొంగింది కాని తండ్రి మాటలు గుర్తొచ్చాయి

"ఆ పిల్ల ఇప్పుడు బంగారు గుడ్లు పెట్టే బాతు ఉద్యోగం సద్యోగం లేని నీకు పిల్లనివ్వడానికి దాని బాబు ఒప్పుకోవడం లేదు. ప్రేమ దోమ అని ఏడ్వావుగా.. పో, పోయి ఆ పిల్లనెలాగైనా లోబరచుకో. "

ఎవరో కస్టమర్ ఏదో అడిగాడు హుందాగా నవ్వి అతనికి సమాధానం చెప్పి మళ్ళీ ఆ యువకుడితో కబుర్లు కంటిన్యూ చేసింది.

పది నిముషాలు చూశాడు మూర్తి.

ముందుకొచ్చి 'ఊర్మిళా" అన్నాడు అప్పుడే



ప్రవేశించిన పురోహితుడిలా, ఎవరైనా చూస్తే ఊరుకోరేమో అన్న ఫీలింగ్‌తోనూ కాస్త బిడియంతోనూ అతనున్నాడు

నెలనాటి ధీమా లేదు . కళ్ళలో దైన్యం లాంటిది ఉంది గాని అది సహజంగా వచ్చింది కాదు తెచ్చి పెట్టుకున్నది ఆ దైన్యత వెనక క్రౌర్యం వున్నది. వీలయితే ఈ దైన్యంతో దగ్గరకు లాగి ఆ క్రౌర్యంతో కాటేద్దామన్న తత్వం ముఖంలో పల్చగా కదలాడుతోంది దూరంగా చూసి వెదుకుతున్నదేదో కనిపించినట్టు ఆగాడు. పరిశీలనగా అటే చూశాడు.. ఆ చూపులో చూడరానిదేదో కళ్ళలో పడ్డట్టు కోపం లాంటిది ఉంది

కదిలి మెల్లగా అటే చూస్తూ వెళ్లాడు.

ఊర్మిళ ఎవరితోనో మాట్లాడుతూంది . మగవాడితో.. బహుశా పెళ్ళికాని కుర్రాడితో .. ఏదో ఉద్యోగం వెలగబెట్టడం వల్ల మూర్తికంటే ధీమాగా కనిపిస్తున్న వాడితో.

ఈ ఊర్మిళ నెల క్రిందటి ఊర్మిళ కాదు.. అమె ముఖంలో ఇప్పుడు మధ్యాహ్నపు సూర్యుడికాంతి ఉంది పౌర్ణమి వెన్నెల జిలుగు ఉంది- సెలయేరు కెరటాల నవ్వులున్నాయి. మల్లె జాజి మందారాల ఫ్రెష్‌నెస్ ఉంది.

జాగ్రత్తగా కట్టుకున్న కాటన్ చీర మాచింగ్ జాకెట్ అందంగా దువ్వి పూలు ముడిచిన తల . గ్రేస్‌తో కూడిన నవ్వు-

ఆమె ఇప్పుడు మామూలు ఊర్మిళ కాదు. ఉద్యోగి ఊర్మిళ. నెలకు వెయ్యి రూపాయల సంపాదనతో తనకో వ్యక్తిత్వాన్ని సంపాదించుకున్న ఊర్మిళ

నిలబడ్డాడు కాస్త ఇవతలగా.. మాట్లాడుతూ మూర్తిని చూసి చూడనట్టుగా జుత్తు సవరించుకొని స్టైల్‌గా తల తిప్పి అతనితో గడగడా మాట్లాడుతోంది... సున్నితంగా నవ్వుతోంది.

చూసినట్టు చూసింది ఏవిటన్నట్టు కనుబొమలు ఎగరేసి అంది, "ఏవిటి? అని.

"ఏవిటి?" అంటే ఏవనాలో తెలీలేదు మూర్తికి. లవర్‌ను పట్టుకొని ఎందుకొచ్చావ్ ఏమిటి అంటే ఏ లవర్ మాత్రం ఖంగుతినడు. మూర్తి తిన్నాడు.

"సీ.. మీట్.. మిస్టర్ రవికాంత్ మా కో వర్కర్. మిస్టర్ రవి! . ఇతను మూర్తి"

"గ్లాడ్ టు మీట్ యూ"

నైస ఘటింగ యూ . నేను మళ్ళీ కలుస్తాను ఊర్మిళగారూ బై. "

"బై. " నవ్వి. ఆపేసి ముఖం నిర్వికారంగా మార్చి, "ఆఁ. చెప్పు మూర్తి.. ఏవంటున్నాడు మీ నాన్న?" వేళ్ళు సున్నితంగా విరుచుకుంటూ కుర్చీలో కూర్చునీ అడిగింది

నెల క్రితం పార్క్‌లో ఊర్మిళ ముఖం గుర్తొచ్చింది అతనికి .. ముక్కుపుటాలు అదిరాయి

నీతో కొంచెం మాట్లాడాలి ఊర్మిళా "

చిరాగ్గా ఇష్టంలేనట్లు చూసింది. ఇంతలోనే చిరునవ్వు నవ్వింది అచ్చు నెలనాడు పార్క్‌లో మూర్తిలా నవ్వింది

"అదిగో అక్కడ కూర్చో నేను ఐదు నిముషాల్లో వస్తాను .'

ఐదు నిముషాలకు కాదు ఇరవై నిముషాలకు వచ్చింది. కాస్త ఆవలగా అంటీ ముట్టనట్లుగా కూర్చుంది

మూర్తే ప్రారంభించాడు "నిన్న మా నాన్న మీ నాన్నగార్ని కలిశారట ." అంతే అన్నాడు . మీ నాన్న మా నాన్నని తిట్టాడని, దెప్పాడని, పో పొమ్మన్నాడని మూర్తి చెప్పలేదు . ఏం జరిగిందో ఇద్దరికీ తెలుసు.

"ఊ రెండు నిముషాలాగి అంది " ఎంత వరకూ వచ్చింది నీపెళ్ళి విషయం?"

'నీపెళ్ళేమిటి మనపెళ్ళి అను

బాల్ ఈజ్ ఇన్ మై కోర్ట్

"అప్పుడెవరో మీ నాన్న ఫ్రెండ్.. రెండు లక్షలు .. ఉద్యోగం. . కూతురు... అని చెప్పావ్"

"సంబంధాలకేవిటిలే . ఆడపిల్లల తండ్రులు బోల్డుమంది అయినా ప్రేమ పెళ్ళి అనుకున్న వాడ్ని నాకవన్ని ఎందుకు.. నీ ప్రొబేషన్ అయ్యాక మంచి లగ్నాలున్నాయి ఊర్మిళా '

"అవునట రవి చెప్పాడు రవి అంటే ఇందాక పరిచయం చేశానే. అతనే బావున్నాడా నా హజ్బెండ్‌గా ఎలా ఉంటాడు?'

"ఊర్మిళా ."

"ఇష్ . ఇది బ్యాంకు ఇందిరా పార్క్ కాదు.. అతను నా చుట్టూ తిరుగుతున్నాడు నాకేమో మరీ నాతో పాటు క్లర్క్‌నే చేసుకోవటం ఇష్టంగా లేదు. ఇద్దరు ఆఫీసర్లు మా నాన్నగార్ని కలిశారు ఎవరో వొకర్ని నిర్ణయించుకోవాలి..."

"ఊర్మిళా "

'ఇష్ అబ్బబ్బ . ప్రతి పెళ్ళికాని మగ వెధవ నా వంక చూసేవాడే మూర్తి. ఆఫీసర్లే వెంటబడుతూంటే ఇక ఉద్యోగం సద్యోగం లేని నజ్జుగాళ్ళనేం చూడను చెప్పు "

"ఊర్మిళా నేను నీ లవర్‌ని మనిద్దరం ప్రేమించి పెళ్ళి చేసుకుందామనుకున్నాం . '

నెల క్రితం పార్క్‌లో మూర్తి నవ్వినట్లు అమాయకంగా నవ్వి, 'ఏం చెయ్యమంటావ్ మూర్తీ .. నా చేతుల్లో ఏముంది. మా నాన్నగారి ఇష్టం .. ఆయన ఎవరిని చేసుకోమంటే వారినే చేసుకుంటాను.. "

పిచ్చెత్తినట్లు అరిచాడు మూర్తి "ఊర్మిళా '

అప్పుడరిచింది స్పష్టంగా ఊర్మిళా "డోంట్ టాక్ రబ్బిష్ ..' యూ బ్లడీ ఫూల్ గెటవుట్ ఫ్రం హియర్. ఓ ఆడపిల్ల కట్నంతో మగాడ్ని కొనుక్కోలేని ఓ అబల నీ పిచ్చి మాటలు నమ్మి నిన్ను ప్రేమించి నువ్వు కట్టే తాళికోసం నువ్వు పెట్టిన చిత్రహింసలు ఎన్ని భరించిందో గుర్తు తెచ్చుకో ఆ ఆడపిల్ల ఇవ్వాళ నీ తల్లో జేజమ్మలాంటి మగాడ్ని కొని ఇదిగో. ఈ వెంట్రుక్కి ముడేసుకోగలదు . అఫ్టాల్ నువ్వో నిరుద్యోగి వెధవ్విప్పుడు ప్రేమ దోమలాంటి నంగి వాగుడు వాగకిప్పుడు. ఛో ఇక్కడ్నుంచి . ఇక అమాయకత నటించకు. గెటౌట్ .

కళ్ళు బైర్లు కమ్మగా లేచి తడబడుతూ నడిచాడు మూర్తి.

తరతరాలుగా సాగుతున్న మగాడి దౌష్ట్యం మీద, జులుంమీద, మాయోపాయం మీద, ప్రేమలాంటి శాడిజం మీద ఆర్థిక స్వేచ్ఛతో పొందిన ఆత్మవిశ్వాసంతో కసి తీర్చుకున్న ఊర్మిళ గర్వంగా ఠీవిగా నడిచింది తన సీటు దగ్గరకు □



కార్టూనిస్టులకు సూచనలు !

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి.

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి !

★ వ్యాఖ్య చిన్నదిగా, క్లుప్తంగా వుండాలి. అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి ! కార్టూన్ మీదే పేరూ, వూరూ అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామాగల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పి పంపడం జరుగుతుంది. దారిలో పోయేవాటికి మా బాధ్యత లేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది. పరిశీలనకు ఐదారు వారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

ఉత్తర అమెరికా తెలుగువారి రెండేళ్ల పండుగ

ఉత్తర అమెరికాలోని తెలుగువారు 'తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఆధ్వర్యంలో రెండేళ్ళ కొక సారి సమావేశమవుతూ వుంటారు ఇవి 'తానా సభలు' అనేపేరుతో అక్కడ అమెరికాలోనూ, ఇక్కడ ఇండియాలోనూ ప్రసిద్ధి చెందాయి ఇప్పటికి ఇటువంటివి ఆరు సమ్మేళనాలు జరిగాయి ఆరవ ఉత్తర అమెరికా సమ్మేళనం మిస్సోరి రాష్ట్రంలోని సెయింట్ లూయిస్ నగరంలో జులై 11, 12 తేదీలలో జరిగింది ఉత్తర అమెరికా లోని తెలుగువారు దాదాపు మన తెలుగు పండుగలన్నీ జరుపు కుంటున్నప్పటికి ఈ తానా సభలు వారికి పెద్ద సామాజిక పండుగవంటివి

సెయింట్ లూయిస్‌లో జరిగిన ఈ ఆరవ ఉత్తర అమెరికా తెలుగు మహాసభలలో సుమారు ఐదు వందల ముప్పదికి పైగా తెలుగు కుటుంబాలు పాల్గొన్నాయి ఇండో- అమెరికన్ సంస్కృతుల సమ్మేళనంతో కూడిన ఉత్తర అమెరికా తెలుగు వారి పండుగ కొంత గమ్మత్తుగా వుంటుంది

ఈసారి జరిగిన ఆరవ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనంలో అమెరికన్ తెలుగు యువత ప్రదాన పాత్ర వహించింది సమ్మేళనం కన్వీనర్ డాక్టర్ మంతెన నరసరాజు ఈ సమ్మేళనాన్ని అమెరికన్ తెలుగు యువతకు అంకిత మిస్తున్నామని చెప్పారు ఉత్తర అమెరికా తెలుగు వారి ఆలోచనలను ప్రతిబింబించటానికి, అమెరికన్ తెలుగు యువతకు తెలుగు సంస్కృతిని గురించి తెలియ చెప్పటానికి, వాళ్ల బవిష్యత్తు తీర్చి దిద్దటానికి ఈ సమ్మేళనం ఉద్దేశింప బడిందని డాక్టరు నరసరాజు తెలియ చేసారు ఈ స్ఫూర్తిని నిజం చెయ్యటానికా అన్నట్లు సభల నిర్వహణలో అమెరికన్ తెలుగు యువత పెద్దవారిని త్రోసి రాజవటం కూడా కనిపించింది

ఈ సమ్మేళనంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఆంధ్రవిశ్వ విద్యాలయకులపతి ఆచార్య కోనేరు రామకృష్ణారావు భారతీయ సాంస్కృతిక గరిమను గూర్చి తెలుసుకోమని, ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కార మార్గాలు బారతీయ సంస్కృతిలో నిక్షిప్తమై వున్నాయని అమెరికన్ తెలుగు యువతకు విజ్ఞప్తి చేసారు

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి డా యస్ చంద్రశేఖర్ ఆంధ్రప్రదేశ్‌లో వైద్య ఆరోగ్య సదుపాయాల పెరుగుదలకు, గ్రామీణ వికాసానికి ఉత్తర అమెరికా తెలుగు సంఘం చేస్తున్న కృషిని కొనియాడారు

ఈ సబల సందర్భముగా భారతదేశంలో పరిశ్రమల స్థాపన, ఆంద్రప్రదేశ్‌లో వైద్య సదుపాయాల మెరుగుదల, యువజన మహిళా సమస్యలు మొదలగు వాటిపై గోష్టులు నిర్వహించ బడ్డాయి

ఆంద్రప్రదేశ్ నుండి ఈ సబలకు చలన చిత్ర ప్రముఖులు కాశీనాథుని విశ్వనాథ్, మురళీమోహన్, యస్ జానకి, ప్రఖ్యాత నర్తకి సరళకుమారి, వంశీబృందం పాల్గొని సాంస్కృతిక ప్రదర్శనలతో అమెరికన్ తెలుగు వారిని అలరించారు


అమెరికా సందర్శించటానికి వున్న 'వీసా' ఇబ్బందులను అదిగమించటానికి, కోరి ఆహ్వాన పత్రాలు తెప్పించుకున్న కొందరు తెలుగువారు తీరా అక్కడకు వచ్చి, తమకు సరి అయిన మర్యాదలు, సన్మానాలు జరగలేదని ఆరోపించటం వంటివి తమకు తల నెప్పిగా పరిణమించాయని, వాస్తవానికి ఈ సభలు ఉత్తర అమెరికా తెలుగువారికి సంబంధించినంత వరకు ఒక సామాజిక కలయిక వంటిదని, వీటికి ఆంద్రప్రదేశ్‌కు ఏవిదమయిన సంబందం లేదని నిర్వాహకులొకరు బాధతో చెప్పారు

ఈ సబలో అమెరికా తెలుగు బాల బాలికలు తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే విదంగా బరతనాట్యం జానపద నృత్యాలు, నాటికలు, మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించటం హర్షణీయం

ఈ సబలలో బారతీయ దౌత్య అదికారి యస్ యస్ ముఖర్జీ పాల్గొని రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి ప్రభృతులు పంపిన సందేశాలను వినిపించారు

ఈ సభల సందర్భంగా ఆంద్ర సంస్కృతిని జీవిత విధానాన్ని, కళారీతులను ప్రతిబింబించే విదంగా ఏర్పాటు చేయబడిన ప్రదర్శన అద్భుతంగా వుంది సబికుల ఆకర్షణకు కేంద్రంగా బాసిల్లింది జాతీయగీతాలు, తెలుగు ప్రముఖుల చిత్రాలు, జీవన విధానాన్ని ప్రదర్శించే వస్తువులు, ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేయబడ్డాయి

—డా. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్



తన గాన మాధుర్యంతో శ్రోతలని ముగ్ధులని గావించిన ఎస్. జానకి.

సభలలో పాల్గొన్న అమెరికా తెలుగువారి మాతృమూర్తులు.



ప్రదర్శనల విశేషాలు.



పత్రికాలోకంలో విశిష్ట తారక ఆంధ్ర సచిత్ర వారపత్రిక
విద్యా ప్రపంచంలో విశేష దీపిక రవి కళాశాల వేదిక
సంయుక్త ఆధ్వర్యంలో

సరి కొత్త సైన్స్ క్విజ్!

తెలుగు పాఠక లోకానికి ఎనిమిది దశాబ్దాలుగా సేవ చేస్తూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక, విద్యార్థి లోకానికి మూడు దశాబ్దాలుగా వెలుగు చూపిస్తూ ఒక నిర్దిష్ట స్థానాన్ని పొందిన రవి కళాశాల, బ్రాడీపేట, గుంటూరు- కలిసి తెలుగువిద్యార్థి పాఠక ప్రపంచం కోసం ఒక సరి కొత్త సైన్స్ క్విజ్‌ను నిర్వహిస్తున్నాయి.

ప్రముఖ విద్యావేత్త, రవి కళాశాల డైరక్టర్ శ్రీ సి. వి. ఎన్. ధన్ ఈ క్విజ్‌కి సంబంధించిన ప్రశ్నలను ఇస్తారు. బహుమతులు కూడా వారే ఇస్తారు. సైన్స్ ప్రోగ్రామ్‌లు- క్విజ్‌లు, ఎగ్జిబిషన్‌లు, సెమినార్‌లు వంటివి- ఎన్నో నిర్వహించిన శ్రీ ధన్ ఈ క్విజ్ వేదిక "ఆలోచనాపరులకు ఏ పనినైనా దీక్షగా కొనసాగించే కార్యశీలురకు ఎంతయినా ఉపకరిస్తుం"దంటున్నారు. శక్తి సామర్థ్యాల పరిశీలనకి ఇదొక **అవకాశం కాగలదు.**

ఈ క్విజ్‌లో ఇరవై ఏళ్ళు నిండని స్త్రీ పురుషులు ఎవరైనా పాల్గొనవచ్చు. క్విజ్‌కి సంబంధించిన మొత్తం 25 ప్రశ్నలు ఒక్కొక్క వారం 5 ప్రశ్నలు చొప్పున వరుసగా 5 వారాలపాటు ఇవ్వబడుతాయి. ప్రతి **వారం క్విజ్‌కి** సంబంధించిన ఒక ప్రత్యేక కూపన్ ఉంటుంది.

అయిదు వారాలూ పూర్తయ్యాక పాఠకులు 25 ప్రశ్నలనూ వాటి సమాధానాలను సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-520003 **అనే** చిరునామాకు పంపాలి. ప్రతి 5 ప్రశ్నల సమాధానాలతో పాటు ఆ వారపు క్విజ్ ప్రత్యేక కూపన్ జతపరచి తీరాలి. అంటే మొత్తం 25 ప్రశ్నల సమాధానాలతో వాటికి సంబంధించిన 5 కూపన్‌లు విధిగా ఉండాలి కూపన్‌లు జత చేయకుండా వచ్చిన సమాధానాలను ఎట్టి పరిస్థితులలోనూ పరిశీలించడం జరగదు మొత్తం అన్నీ కలిపి ఒకేసారిగా గడువు తేదీలోగా పంపాలి.

గడువుతేది: 31 అక్టోబరు,1987

పాఠకులు పంపిన సమాధానాలను నిష్ణాతులైన విద్యావేత్తలకు పంపి వారి అభిప్రాయాలకు అనుగుణంగా ఉత్తమమైన సమాధానాలను రాసిన వారికి ఈ కింది బహుమతులను ఇవ్వడం జరుగుతుంది:

మొదటి బహుమతి రు. 750/-
రెండవ బహుమతి రు. 500/-
మూడవ బహుమతి రు. 300/-

రెండు నాలుగవబహుమతులు ఒక్కొక్కటి రు. 200/-
మూడు ఐదవబహుమతులు ఒక్కొక్కటి రు. 100/-
15 ప్రత్యేక బహుమతులు- పత్రిక ఇయర్‌బుక్‌లు 15

నిబంధనలు:

ఈ క్విజ్‌లో పాల్గొనే వారు ఈ కింది నిబంధనలను విధిగా పాటించాలి

- ★ క్విజ్‌లో పాల్గొనే వారి వయస్సు కచ్చితంగా 20సం లోపే ఉండాలి ఈ మేరకు ఒక ధ్రువ పత్రాన్ని విధిగా జతపరచాలి
- ★ క్విజ్‌లో గెలుపొందిన వారు ప్రచురణ నిమిత్తం తమ జీవిత విశేషాలను తెలుపుతూ తమ ఫొటోలను పంపడానికి సిద్ధపడి ఉండాలి
- ★ ప్రతి వారం ప్రచురించే 5 ప్రశ్నలకు సంబంధించిన కూపన్ మరచిపోకుండా జత చేయాలి ఈ లెక్కన 5 వారాలకు 5 కూపన్‌లు ఉండాలి ఏ ఒక్క కూపన్ లేకపోయినా వారి సమాధానాలను పరిశీలించడం జరగదు 'అన్నీ కలిపి ఒకేసారి గడువు తేదీలోగా పంపాలి
- ★ క్విజ్‌కి సంబంధించిన సమాధాన పత్రాలు ఎటువంటి పరిస్థితులలోనూ తిప్పి పంపబడవు కాబట్టి తగిన టపా ఉన్న తిరుగు కవర్లను జత చేయనక్కర-లేదు
- ★ సమాధానాలు స్పష్టంగా పూర్తి తెలుగు లిపిలోనే ఉండాలి కాగితానికి ఒకే వైపున రాయాలి అర 'టావు సైజు కాగితాల మీద అయితే అనువుగా ఉంటుంది వ్రాత ప్రతిపై పూర్తి చిరునామా రాయాలి చిరునామా పూర్తిగా తెలుగు లిపిలోనే ఉండాలి
- ★ ఉత్తమ సమాధానాల ఎంపికలో, బహుమతుల నిర్ణయంలో సంపాదకునిదే తుది తీర్పు ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు
- ★ గడువు తేదీ దాటాక అందిన సమాధానాలను ఎట్టి పరిస్థితులలోనూ పరిశీలించడం జరగదు
- ★ క్విజ్ ఫలితాలన్ను గడువు తేదీ తర్వాత సాధ్యమైనంత త్వరగా వీలును బట్టి ప్రచురించడం జరుగుతుంది ఈ విషయంలో కూడా ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు

—సం.

ఈ వారం ప్రశ్నలు

21. దేవాలయాల్లో హారతి ఇస్తారు. దాని ప్రత్యేకత ఏమిటి?
22. గడపలకి పసుపు పూయటం మంచిదా? పసుపు రంగు వేయటం మంచిదా?
23. కాయ, పండు, విత్తనము వీటికి గల తేడాని వివరించండి. జీలకర్ర, మిరియాలు, మెంతులు, ఆవాలు, ధనియాలు, ఏలక్కాయలు- ఇవి పువ్వులా, కాయలా, గింజలా తెలపండి?
24. కాలము పెరిగిన దూరము పెరుగును. కాలము తరిగిన దూరము పెరుగును. దూరము పెరిగిన కాలము తరగును. దూరము తరిగిన కాలము పెరుగును. ఎలాగో సోదాహరణంగా వివరింపుడు?
25. అనంత దూరంలో ఉన్న సూర్యుని శబ్దాలు మనం వినగలమా? బాగా ఆలోచించి సమాధానం చెప్పాలి.

కూపన్-5

ఆంధ్ర సచిత్ర వారపత్రిక - రవి కళాశాల

సరికొత్త సైన్స్ క్విజ్

పేరు...

వయస్సు...


చిరునామా..

....

....

సంతకం...

గడుసులోకం —బాబు



డా॥ కె. యల్. నారాయణ

వైద్య విద్వాన్, వైద్యాచార్య



చర్మ వ్యాధులకు, సుఖ వ్యాధులకు, సెక్సు, నరముల బలహీనత, పక్షవాతమునకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు.

L. K. క్లినిక్

మెయిన్ రోడ్డు, తెనాలి-522 201.

వారఫలం

16–10–1987 శుక్రవారం నుండి 22–10–1987 గురువారం వరకు

★ **మేషం :** వారమంతా 'రవి, బుధుల' వలన వృత్తిలో అనుకూలం తెల్లని వస్తు విక్రేతలకు అనుకూల వారం సుఖశాంతులకు అవకాశం ఉత్తరాల మూలంగా పలు విషయాలు తెలిసికోగలరు స్త్రీలకు ప్రయాణావకాశాలు, కళారంగావకాశాలు

★ **వృషభం :** బంధు వర్గం రానున్నది వారికి సంబంధించిన పనులు నెత్తికెక్కనున్నవి అవసరాలకు డబ్బు అందుతుంది ఆ విధంగా ఎలాంటి ఇబ్బంది రాదు ఉద్యోగరీత్యా మేలు చేకూరుట నిశ్చయం 'ఇది జరుగునా' అని సందేహించవద్దు స్త్రీలకు ఆదాయం, అనుకూలం, సుఖ శాంతులకు ఆస్కారం

★ **మిధునం :** నూతన వ్యక్తులు దరిచేరుతారు అనుకొన్న విధంగా పనులు జరుగుతాయి ఉద్యోగ రీత్యా అనుకూల సమయం వారమంతా మేలుగా ఉంటుంది సుఖ సంపదలకు ఆస్కారమున్నది స్త్రీలకు సర్వానుకూల సమయం దరిదాపుల్లో మీకు అనుకూలత చేకూరుట నిశ్చయం

★ **కర్కాటకం :** అన్ని రంగాలలో విజయమున్నది అప్పుల వారి బెడద తగ్గుతుంది రాజకీయవాదుల వలనగాని ప్రభుత్వోద్యోగుల వలనగాని మేలు చేకూరుట నిశ్చయం సభాగౌరవం కొందరకు, పత్రికా గౌరవం కొందరకు స్త్రీలకు శుభ కార్యాలోచనలు, ప్రస్తావనలు

★ **సింహం :** సుఖ శాంతులుంటాయి అభివృద్ధికరమైన మార్పులు అన్ని రంగాలలో ఉంటాయి నూతన వృత్తి వికాసం చెందగలదు ఇంట శుభం జరిగే అవకాశమున్నది దూర భారాల నుండి బంధుమిత్రుల రాక చెప్పనైన వారం స్త్రీలకు కళారంగానుభవం గల వారికి సదవకాశాలుంటాయి

★ **కన్య :** శుభయుతమైన వారం గ్రహానుకూలతగల వారం ఆదాయమున్నది అవకాశవిందుల పరిచయం ఏర్పడుతుంది నూతనోత్సాహమున్నది అప్రయత్న ధనాదాయమున్నది ఈ 'రాశిఫలం' నెరవేరునా అని సందేహించవచ్చు స్త్రీలకు 'అనుకూలం, ఉద్యోగ రీత్యా మేలు, సాహితీ రంగావకాశాలకు ఆస్కారం

★ **తుల :** దూరభారాలకు ప్రయాణించే అవకాశం గలవారం శుక్రగ్రహానుకూలత వలన కళాసాహితీ రంగాలలో సదవకాశాలు లభ్యమవుతాయి మాటకు విలువ పెరుగుతుంది స్త్రీలకు · గమనించండి, వృత్తిగాని, ఉద్యోగంగాని జాగరూకత అవసరమని తెలిసికోవాలి

★ **వృశ్చికం :** 'ఇవి చదివిన ప్రకారం జరుగునా? అని సందేహించకండి విశ్వాసం సగం బలం సాధించినట్లు రాజకీయంగా ఏ విధంగా మేలుగాదు, మేలు జరగదు, అనవసరమని భావించాలి విద్యా విషయంగా అనుకూల సమయం. ఏమి వాంఛిస్తారో దాన్ని సాధించుకోండి శ్రమ అవసరం స్త్రీలకు ధనాదాయం గల వారం నాట్య, నాటకాలందు సదవకాశాలు.

★ **ధనుస్సు :** ఆరోగ్యరీత్యా అంత మేలైన సమయంగాదు మందు మాకులు తీసికోవలసిన సమయం ఏనాడో చేసిన అప్పులు త్రిప్పుకొనుటకు యత్నించవలసిన అవశ్యముంటుంది వాహనం కొనదలిచారా? ప్రయత్నించండి లాభిస్తుంది స్త్రీలకు వృత్తియందు రాణింపు, ఉద్యోగమందు అవకాశం కోరినట్టి రీతిగా లభ్యం

★ **మకరం :** విద్యా విషయంగా చెప్పరాని అనుకూలం శనిగ్రహాశీస్సులకు ఎత్తిన సమయం సుఖ శాంతులకు ఆస్కారం చిత్ర రంగావకాశాలు లభ్యమయ్యే సమయం, యత్నిస్తారుగా రచయితలకు, పత్రికా రంగంలో పని చేసే వారికి అనుకూల వారం స్త్రీలకు ప్రయాణానుకూలత, ధనాదాయం సానుకూలం.


★ **కుంభం :** దూరభారాలకు పోగల అవకాశం కొందరకు ఉంటుంది సాగించండి మేలే నల్ల వస్తు విక్రేతులకు అనుకూలమే గ్రహించండి ఉత్తముల పరిచయం ఏర్పడుతుంది శుభం యింట జరిగే అవకాశమున్నది నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది స్త్రీలకు సర్వ విధాలా, సర్వ రంగాలలో అనుకూల సమయం, వారమంతా మేలని గ్రహించాలి

★ **మీనం :** మంచి హోదాలో ఉన్న వారి పరిచయం ఏర్పడుతుంది వృత్తియందు వికాసం లభ్యమవుతుంది కొందరకు ఉద్యోగరీత్యా అనుకూలం సుఖ శాంతులుంటాయి కుటుంబానందం, ధనరీత్యా అనుకూలం. స్త్రీలకు ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి ఆనందానికి లోటురాదు గ్రహించండి

–విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

A Real Adventure With **AIR-PISTOLS**

LICENCE NOT REQUIRED



"WEB-87" Rs 520/-

"OLYMPIC-85" Rs 395/

22 Bore Rifled Barrel

Postage Rs 30/ Extra

High Quality at Low Price

For more details write to

PRIME TRADERS

114, Rabindra Sarani, Calcutta-700 007

తాజా వార్తలకు

నిజమైన వార్తలకి

న్యాయమైన

వ్యాఖ్యలకి

ఆంధ్రపత్రిక

చదవండి!

పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు


సాంఘిక వ్యవస్థ మారాలి

నేటి మన సమాజంలో దీనులైన బాలల స్థితిగతులు చాలా దయనీయంగా వున్నాయి చిన్న వయస్సులోనే సంపాదన బాధ్యతలు నెత్తిమీద వేసుకోవాల్సిన అవసరం వచ్చిన వీళ్ళు కార్ఖానాల్లోను, వర్కుషాపుల్లోను, చిన్న చిన్న హోటళ్ళలోను ఇంకా ఇతరత్రా మనకు దర్శనమిస్తారు ఇంకా కొందరు బిచ్చమెత్తుకుంటూ జీవం గడుపుతారు కొందరు బాల బాలికల్ని చిన్నప్పుడే ఎత్తుకు పోయి కుంటి వాళ్ళను గాను, గుడ్డివాళ్ళను గాను చేసి తమ పబ్బం గడుపుకుంటారు బాలికల్ని పడుపు వృత్తిలోకి



దింపుతారు. స్వార్థం, ధనార్జన ముఖ్యంగా పరిగణింపబడుతున్న నేటి సమాజంలో ఇటువంటి దురంతాలు జరగడం విడ్డూరం కాదు చివరికి అనాథ శరణాలయాల్లోను, జైళ్ళలోను బాల బాలికలపై అత్యాచారాలు జరుగుతున్నట్లు మనం పేపర్లలో చూస్తూనే ఉంటాం.

అయితే దీనికి బాధ్యులెవరు? ఒకరు కాదు ఇద్దరు కాదు. మన సమాజమే దీనికి ముఖ్య కారణం నిరక్షరాస్యత, అధిక సంతానం, నిరుద్యోగం, పిల్లల కష్టార్జితంతో తాగి తందనాలాడే తల్లిదండ్రులు, పిల్లలచేత వెట్టి చాకిరి చేయించుకుని శ్రమకు తగ్గ జీత భత్యాలు యివ్వకుండా తాము అధిక లాభాలను గడించే ధనాశాపరులు,



అన్యాయాల్ని అక్రమాల్ని చూస్తూ 'మనకెందుకులే' అని ఊరుకునే మనస్తత్వం గల ప్రజలు - దీనబాలల ప్రస్తుత స్థితికి కారణభూతులు.

ఇటువంటి పరిస్థితుల్లో చిక్కుకు పోయిన బాలల మనస్సులు ఆ వాతావరణానికే పరిమితమై పోతాయి. దీని ఫలితంగా వాళ్ళు ఎదుగు బొదుగు లేకుండా, మనోవికాసం లేకుండా, బుద్ధి వక్రితలలు వేసి చివరికి సమాజానికి పనికిరాని వారుగా మారి పోతారు చిత్ర విచిత్ర ప్రవృత్తులకు లోనవుతారు.

చిన్న పిల్లల్ని నిర్లక్ష్యానికి, కర్కశత్వానికి బలి కాకుండా చూసే బాధ్యతని ప్రభుత్వం చేపట్టాలి. ప్రభుత్వ యంత్రాంగం ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలి ప్రజలు కూడా ఈ చిన్నారులకు జరిగే అన్యాయాల్ని, అరికట్టడానికి ముందుకు రావాలి. అన్నింటినీ ప్రభుత్వానికి వదిలెయ్యడం మాను కోవాలి. "మనకెందుకులే వీళ్ల గొడవ" అనుకునే తత్వాన్ని విడనాడాలి మానవత్వాన్ని పరిరక్షించడం కూడా తమ కర్తవ్యంగా భావించాలి స్వచ్ఛంద సేవా సంస్థలుబాలల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చెయ్యాలి సమాజంలో మార్పులు తీసుకు వచ్చేందుకు ప్రయత్నాలు జరగాలి. సమ సమాజ వ్యవస్థలో మాత్రమే అన్యాయాలు అడుగంటే అవకాశం ఉంది కాబట్టి అందరూ దాని కోసం నడుములు బిగించాలి.

- వేమూరి మాధవ,
సికిందరాబాదు

* * *

ఎవరు బాధ్యులు

పిల్లలు దేవుడితో సమానమంటారు కానీ ఆ పిల్లలనే తమ స్వార్థానికి వాడుకుంటూ వారి జీవితాన్ని ఎందుకూ పనికి రాకుండా చేస్తున్నారు కొందరు తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురై ఆప్యాయత అంటే ఏమిటో తెలియని చిన్నారి బాలలను చూస్తుంటే మనసున్న వారికెవరికైనా జాలి కలుగక మానదు

హాయిగా ఆడుకుంటూ, చదువుకుంటూ తల్లిదండ్రుల చాటున గారాబంగా పెరగవలసినది పోయి మానవత లేని మనుషుల స్వార్థానికి బలై చీకటి బ్రతుకులను గడుపుతున్న వారెందరో తల్లిదండ్రుల ఆదరణకు నోచుకోక వారి నిర్లక్ష్యానికి బలై దొంగతనాలు, పేకాట లాంటి దురలవాట్లకు బానిసలై కొందరు, వెట్టి చాకిరి చేస్తూ కూడా కడుపు నింపుకోలేక కొందరు ఇలా పదిమందిచేత హీనంగా చూడబడుతూ పోషణ లేక బక్కచిక్కి దరిద్రానికి మారు పేరుగా మనకి



కనిపించే బాలలు కోకొల్లలు. చీకటి తప్పులు చేసి బిడ్డలను కని చెత్త కుండీల్లోనో, ముళ్ళ కంచెల్లోనో పడేయటం, వారు అనాధలుగా పెరిగి పొట్ట కూటి కోసం అడ్డమయిన పనులు చేస్తూ హింసింపబడటం కూడా జరుగుతూంది ఇలా తమ స్వార్థం కోసం చిన్నారి బాలలను బలి చేసే రాతి గుండెకల మనుష్యులను దేవుడు క్షమించకూడదు పిల్లలను ఆప్యాయతగా చూసుకుంటూ క్రమశిక్షణ అలవరిస్తే వారి భవిష్యత్తుకు పూలబాట వేసిన వారవుతారు

-శ్రీమతి సీతాలక్ష్మి
తూర్పు తక్కెళ్ళపాడు □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీనగాథలు

రచన పంపిన వారి పేరు: ....

పూర్తి చిరునామా: ....

....

....

సంతకం:

చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి వైద్య సలహాలు

పట్నం నారాయణ, తిరుపతి

ప్రః మెడకు కుడి వైపు భుజం, కుడి తుంటి నొప్పి

జ చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి బృహద్వాత చింతామణి ఏకాంగవీర రసం దొరుకు చోటు దుర్గా ఆయుర్వేద ఫార్మశీ, నేతాజీ రోడ్డు, తిరుపతి •

వి. గోపాలరావు, నాగర్ కర్నూలు

ప్ర పర్లాంగు నడిచిన యెదలో నొప్పి నివారణ?

జ చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి మహాయోగ రాజగుగ్గులు వాడవలయును

వై. వి. కె. ఎస్. జి. ఎస్. ఆర్. ఎం. శర్మ, భీమవరం

ప్ర మోకాలి నొప్పి, నివారణ?

జ బృహద్వాత చింతామణి చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి ఔషధము వాడవలయును

ఎస్. ఎ. కె., తెనాలి

ప్ర తలలోంచి పొట్టులాగ రాలుతుంది (చుండ్రు) సోరిమాసిస్ అన్నారు ఇంగ్లీషు వైద్యులు సంసారము చేసిన తరువాత బలహీనముగా ఉంటుంది

జ చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ వారి చంద్రోదయం మాత్రలు రెండు పూటలా వాడవలయును నమిలి మ్రింగి పాలు త్రాగవలెను మదుసన్నిహిరసామనం 200 గ్రా పెద్ద ఉసిరి కాయంత నమిలి మ్రింగవలెను శారిబాద్యా సవం మూడు మూతలు అరఖు మంచినీరు కలిపి త్రాగవలయును రెండు పూటలా త్రాగవలెను రసోత్తమాది లేపనం కొబ్బరి నూనెలో కలిపి తలకు రాయవలెను నలభై రోజులు వాడి చింతలూరు ఆయుర్వేద -ఫార్మసీకి తెలియ పరచవలెను మరి కొంత కాలం వాడ వలసి యుండును నీరసం తగ్గి చుండ్రు తగ్గును

వి. రంగారావు, ఒంగోలు

ప్ర నా వయస్సు 38 సం లు షుమారు రెండు సంవత్సరముల నుండి విపరీతమైన జిల వస్తున్నది గీరుట వలన శరీరం ఎఱ్ఱగా మారడం, గీతలు పడడం, వాయడం కొద్ది సేపటికి శరీరం మామూలుగా రావడం జరుగుచున్నది ఇంగ్లీషు మందుల వలన తాత్కాలికముగా తగ్గుట గాక, మరలా వస్తున్నది పూర్తిగా తగ్గిపోవుటకు సలహా ఇవ్వ ప్రార్ధన పథ్యం తెల్ప ప్రార్థన

(2-8 అక్టోబరు, '87 సంచికలో పడిన ఈ ప్రశ్నకి జవాబుని పొరపాటున వదలి వేయటం జరిగింది అందువల్ల ప్రశ్న- జవాబు తిరిగి ఇక్కడ వేస్తున్నాము పొరపాటుకి చింతిస్తున్నాము –సం)

జ చింతలూరు ఆయుర్వేద పార్మసీ వారి స్వర్ణవంగం 5 గ్రా (హేమసుందరరసం) కాంతాభ్రకం 5 గ్రా కలిపి 21 పొట్లాలు చేసి ఉదయం ఒకటి సాయంత్రం ఒకటి పంచదారలో మధుస్నుహి రసాయనం పెద్ద ఉసిరి కాయంత తీసుకోవలెను శారి బాద్యాసవం 3 మూతలు అరఖు మంచినీరు కలిపి సేవించ వలెను 4 మాసములు వాడవలసి ఉంటుంది పైన చెప్పిన మందులు వాడిన తరువాత గుణం ఎలా ఉన్నది చింతలూరుకు లెటరు రాసి తెలుప గలరు □

చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ
హెడ్డాఫీసు: చింతలూరు-533 232 (A.P)

అనువంశికముగా వచ్చు ఆయుర్వేద వైద్యమునందు, ఔషధ నిర్మాణము నందు, రోగనిర్ణయము నందు, "55" సంవత్సరముల అనుభవముతో.....
వైద్యవిద్వాన్, ఆయుర్వేద భిషక్
డాక్టర్ ద్విభాష్యం కాశీవిశ్వనాథం & సన్స్ చే
స్థాపింపబడి అతితక్కువకాలములో
పలువురిప్రశంశలు అందుకున్న సంస్థ!

ఔషధములన్నియు
సీల్డుప్యాకింగులలో
మాత్రమే లభించును!

మా ప్యాకింగులు



GAYATRI
Shah

హైదరాబాదు నోట్‌బుక్

కేంద్ర మంత్రి శ్రీ అన్సారీ సలహా

కేంద్ర సహాయ మంత్రి శ్రీ జడ్ ఆర్ అన్సారీ సెప్టెంబర్ 20వ తేదీన ఇండో- అరబ్ ఇస్లామిక్ యూత్ అసోసియేషన్‌ను ప్రారంభిస్తూ, మత ...ేమ్యం వదలి, అన్ని మతాలను సమానంగా ...డాలని ఉద్బోధించారు ఈ సంస్థను ...ంలోని వివిద విశ్వ విద్యాలయాల విద్యార్థులు ...చారు భారత- అరబ్ దేశాల మత సంస్కృతులు పెక్కు విషయాలలో పరస్పరం సమాన మైనవి ఈ అన్ని దేశాలు సామ్రాజ్యవాద దేశాల ఒత్తిడికి గురి అయాయి అందువలన ఉభయ జాతులు మరింత సన్నిహితం కావలసిన అవసరం వుంది- అని శ్రీ అన్సారీ అన్నారు ముఖ్య అతిదిగా విచ్చేసిన గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషీ ప్రసంగిస్తూ మతమంటే సరైన అవగాహన లేనివాళ్లే మతోద్రేకాలను రెచ్చగొడు తున్నారని, మతాతీతత్వం గురించి కేవలం ప్రసంగించినంత మాత్రాన ప్రయోజనం లేదని, ప్రజల హృదయాలలో ఆ బావం నెలకొని వుండాలని అన్నారు భారత దేశంలో టునిసియా రాయబార కార్యాలయం ప్రదమ కార్యదర్శి శ్రీ కెమాయిూస్ థినోవీ తన ప్రసంగంలో హైదరాబాద్ నగరం భారత- అరబ్ మైత్రిని పెంపొందించడంలో నిరంతరం ప్రముఖ ...త్ర వహిస్తున్నదని అన్నారు ఈ నాయకులు, ...లు మత సామరస్యాన్ని గురించి, ...తత్వం గురించి ప్రసంగాలు చేస్తున్నప్పుడు ...ంగా వుంటుంది ఇలాటి ప్రసంగాలన్నీ వీరు ...తంగా వున్న స్థలాలలో చేస్తారు, కల్లోల ...ాలలో చేయరు మన దేశం, మన ప్రజ ... పరమతాలను సహిస్తూనే వున్నాయి మన సహనమే ఇతర మతాలు విస్తరించడానికే కాక మనపై పెత్తనం చెలాయించడానికీ అవకాశం కలిగించింది అరబ్ దేశాలలో ఇతర మతస్థుల దుస్థితిని అక్కడికి డబ్బుల కోసం వెళ్లి, ఎన్నో అవమానాలు బరించి తిరిగి వచ్చిన ఇంజినీర్లు, డాక్టర్లు, సాంకేతిక నిపుణులు స్వయంగా చెప్పగా పెక్కుసార్లు విన్నాను అరబ్ దేశాలలో, అమెరికా, రష్యాల వంటి పైచేయి దేశాల వారికి మినహా మరొకరికి మర్యాద లేదు ముస్లిమైనా, అరబ్బేతరుడు తక్కువే వారిని వారు గడప లోనికి రానివ్వరు ఇక హిందువుల దుర్గతి చెప్ప నక్కర లేదు తమ మత చిహ్నాలేవీ ధరించరాదు గట్టిగా మంత్రోచ్చారణ చేయరాదు పంచకట్టుతో ఉద్యోగానికి రారాదు పట్టుబడితే ఉద్యోగం నుంచి ఉద్వాసన దీపావళి, సంక్రాంతి వంటి పండుగల నాడు భారతీయులు పరస్పరం సంతోషం ప్రకటించుకొనే అవకాశం లేదు మన దేశంలో అరబ్బులుగాని, తక్కిన ముస్లింలు గాని అలా వున్నారా? వారికి ఎన్ని సౌకర్యాలు? అంతా ప్రత్యేకమే మనం మత ప్రాతిపదికమై జరిగిన దేశ విభజనతో బ్రిటిష్ పరిపాలన నుండి విముక్తుల మయ్యామనే విషయం మరువరాదు అలాంటప్పుడు మన మతం ప్రచారం చేసుకోడానికి గాని, ఏవో ఘర్షణలు వస్తే ఆత్మ రక్షణలు చేసుకోడానికి గాని అవకాశం వుందా? కనుక మన నాయకులు మత సామరస్యాన్ని గుర్తించి అరబ్ దేశాల్లో ప్రసంగించడం, సలహాలు ఇవ్వడం మంచిది

శ్రీమతి రంగనాయకమ్మకు నష్ట పరిహారం:-

తెలుగులోని గోరింటాకు అనే చలన చిత్రం, హిందీలోని మెహందీ రంగ్ లాయేగీ అనే చలన చిత్రం తమ ఇదేనా నా న్యాయం" అనే తెలుగు నవల ఆధారంగా నిర్మించ బడినాయని, ఆ చలన చిత్ర నిర్మాతలు కాపీరైట్ నియమ నిబంధనలను ఉల్లంఘించి తనకు నష్టాన్ని కలిగించారు గనుక తనకు నష్ట పరిహారం ఇవ్వాలని సుప్రసిద్ధ రచయిత్రి శ్రీమతి ముప్పాళ్ల రంగనాయకమ్మ గారు క్రింది కోర్టులలో దావా వేసి నెగ్గనందున హైకోర్టుకు అప్పీలు చేశారు ఆ అప్పీలును సమర్థిస్తూ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె రామస్వామి గారు చిత్ర నిర్మాతలు ఆమెకు 50 వేల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని సెప్టెంబర్ 25న తీర్పు చెప్పారు ఈ మొత్తంలో 30 వేలు గోరింటాకు చలన చిత్ర రచయిత్రి శ్రీమతి కె రామలక్ష్మి, దర్శకుడు శ్రీ దాసరి నారాయణ రావు, నిర్మాతలు శ్రీయుతులు కె మురారి, కె నరసింహులు నాయడు, లక్ష్మీ ఫిలిమ్స్ సినీ డిస్ట్రిబ్యూటర్లు ఇవ్వాలని, తక్కిన 20 వేలు హిందీ సినిమా నిర్మాత శ్రీ ప్రదీప్ శర్మ చెల్లించాలని న్యాయమూర్తి తీర్పులో వివరించారు ఈ తీర్పు చెప్పడానికి న్యాయమూర్తి శ్రీ రామస్వామి గారు శ్రీమతి రంగనాయకమ్మ గారి నవలను చదివారు, తెలుగు, హిందీ చిత్రాలు గోరింటాకును, మెహందీ రంగ్ లాయేగని చూచారు శ్రీమతి రంగనాయకమ్మ గారిని ఈ సందర్భంలో అబినందించ వలసిందే

– తిరుమల రామచంద్ర

...ల జరిగిన 49 వ త్యాగరాజోత్సవాలలో ...్య ప్రదర్శన ఇచ్చి 'నాట్య కిశోరి' బిరుదు ...ందుకున్న చి జొన్నలగడ్డ శ్రీనివాస నిర్మల (10)



ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం 116వ జయంతి సందర్భంగా ప్రకాశం అబివృద్ధి అధ్యయన సంస్థ (హైదరాబాదు)వారు కొత్త ఢిల్లీలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో నృత్య ప్రదర్శన ఇచ్చిన శ్రీమతి మద్దాళి ఉషా గాయత్రిని అభినందిస్తున్న రాష్ట్ర పంచాయితీరాజ్ మంత్రి శ్రీ కరణం రామచంద్రరావు, వావిలాల గోపాల కృష్ణయ్య, మిమిక్రీ, ఇంద్రజాల ప్రదర్శన చేస్తున్న శ్రీ చిల్లర సుధాకర్‌లని చిత్రాలలో చూడవచ్చు.





దూరదర్శనం
లత

హమ్ హిందూస్తానీ

పిల్లలు పోయారనీ – పుట్టలేదనీ కొన్ని సీనులు.. ఇంకా నాటకం ఒక దారిన పడలేదు గాని భారతీయ భాషల ఆడవాళ్ళందరినీ సంతానవంతులుగానో నిస్సంతానవంతులుగానో చూపించేట్లున్నారు. ఒక బ్రాహ్మడు ఒక ముస్లిం – ఒక క్రిష్టియన్ – మొదలైన వారి చేత హమ్ హిందూస్తానీ అనిపిస్తున్నారు.

తెనాలి రామకృష్ణుడికి జలుబు చేస్తే వైద్యుడు వంద బంగారు నాణాలు అడుగుతాడు. కేసు రాయల వారి దగ్గరకు వెళ్ళింది వైద్యుడు చెంపలు వేసుకుంటాడు కొత్త కథలు ఇవి. కాని ఇంకా మంచి కథలు కావాలి. ఉన్నాయి. బాలి వాడికీ వైద్యుడికీ బుద్ధి చెప్పటం లాటి టుమ్రీ కథలు బాగుండవు సారథి – రచన. పి. గోవిందరావు – ఈ సీరియల్ నాటిక బాగానే ఉన్నట్లుంది – సారథి అనే రచయిత – నేటి రచయితల్లాగా డబ్బు కోసం చెత్త రాయడు. సమాజ దురాచారాన్ని నిర్మూలించటం అతని ధ్యేయం. కాని రత్నప్రసాద్ అనే వాడి మీద వ్రాస్తే కవిగారి కాళ్ళూ చేతులూ తీయించాలనుకుంటాడు. సినిమా నిర్మాత కవి కథని మెచ్చడు. కవికి ఒకళ్ళో ఇద్దరో శిష్యులు ఉంటారు. అందులో ఒకడు కట్నం తీసుకోడు – నాటిక బాగుంది.

కిస్సాఖాట్మండూమే

రచన సత్యజిత్‌రాయ్ – ఇది మూడో కథ. మొదటి కథ రెండు వారాలు దాంట్లో అర్థరహితమైన సైన్సు ఉంది తరువాత కథ మూడు వారాలు వచ్చింది అది దీర్ఘ జీవితం కనిపెట్టిన దెయ్యం కథ – ఇందులో నూ కాస్త సైన్సు ఉంది బాగానే ఉన్నాయ్ కాని పబ్లిసిటీ ఎక్కువ సరకు తక్కువ ఇవాళ నుంచీ మూడో భాగం – ఇందులో ఉత్పల్‌దత్ మున్నగు వారు నటించారు – మూన్ మూన్ సేన్ ఉంది – శశికపూర్ – అనుపమఖేర్ – ఉన్నారు ఖాట్మండులో దొంగ నోట్లు చెలామణీ అవుతున్నాయని ఒకరూ, దొంగ మందులుతో ప్రాణాలు పోతున్నాయని ఒకరూ మిత్రబాబు అనే అపరాధ పరిశోధకుడైన శశికపూర్‌కి చెప్పుకుంటారు ఇదేదో బాగానే ఉంటుందని ఆశిద్దాం మొదటి భాగం బాగానే ఉంటుంది

చునౌతీ

చివరి భాగం – దర్శకత్వం సంజీవ్ భట్టాచార్య. స్టూడెంట్స్ ఆటలూ నాటికలూ వేసి ప్రిన్సిపాల్ శర్మ చేత శభాష్ అనిపించుకుంటారు. కొఠారీ బలవంతం వల్ల ఎవరికి వారే ప్రిన్సిపాల్ అవాలని. నో కాన్ఫిడెన్స్ లాటి దాని మీద సంతకం పెడతారు. చైర్మను మాత్రం కమిటీ కుట్రని తెలుసుకొని ప్రిన్సిపాల్‌నే సమర్థిస్తాడు. ఈ నాటకం ఒక యూనివర్శిటీ



"చునౌతీ"లో ఒక దృశ్యం

లెవల్లో – లేదా కాలేజీ కమిటీల్లో విద్యారంగం ఏ విధంగా ఉన్నదీ చక్కగా చూపించారు.

బహదూర్‌షా జాఫర్

అఖరి మొగల్ సామ్రాట్ బహదూర్‌షా ఇంగ్లీషు వాళ్ళు అయన్ని అవమానపరిచి రంగూను పంపించారు ఢిల్లీ నుంచి ఆ అమాయకపు చక్రవర్తి రంగూనులో నే పోయినాడు ఈ కథ తలుచుకుంటే ఇప్పటికీ భరించలేం. 1837 లో రాజ్యానికి వచ్చాడు కాని గత చక్రవర్తు లయిన తాతలు లాగా యుద్ధవీరుడు కాదీ రాజ్యం లేనిరాజు. కాని అతని ఊహలో అక్బర్ జహంగీర్ నూర్జహాన్ షాజహాన్లు మెదలటం వల్ల వాళ్ళని మనం చూశాం రసవత్తరమూ కరుణాపూరితమూ అయిన ఈ కథలో బహదూర్‌షాగా ప్రముఖ నటుడు అశోక్ కుమార్ అద్భుతంగా నటించాడు మొదటి బాగమే అకట్టుకుంది

శ్రీరామ పాదం

రచన లక్ష్మీరమణ పాడినది ఎమ్. ఎస్. రామారావు. రచనా గానం ఒకదాని కొకటి దీటుగా ఉన్నాయి. జాతీయోద్యమంలో సాహిత్యం.

శ్రీ దాశరథి రంగాచార్యులుగారు డా. కొత్తపల్లి వీరభద్రరావుగారు పాల్గొన్నారు.

శ్రీ రంగాచార్యులు – జాతీయోద్యమం ఈ మనం అనేది నిజానికి జాతీయ విముక్తి ఉద్య అన్నారు.

తెలుగులో ఆధునిక కవిత్వం జాతీయోద్యమం ఒకసారే పుట్టినయ్ – గత శతాబ్దపు ఉత్తరార్థంలో కవులు చాలా కృషి చేశారు ఉద్యమంలో ఉదాహరణకు చిలకమర్తి వారు. బెంగాలీ విభజన జరిగింది. అప్పుడు 1907 లో బిపిన్ చంద్రపాల్ రాజమండ్రి వచ్చారు – ఆయన ఉపన్యాసానికి చిలకమర్తి వారు అనువాదం చేశారు. అప్పుడే "భరత ఖండము చక్కని పాడియావు తెల్లవారను గడుసరి గొల్లవారు. పితుకుచున్నారు మూతులు బిగియగట్టి" అన్న పద్యం అప్పుడే వ్రాశారు. ఆ మహానుభావుడు – బిపిన్‌కి చందా కూడా ఇచ్చారు అన్నారు వీరభద్రరావుగారు.

రాజులందరూ బహదూర్ షాజఫర్ నాయకత్వం ప్రథమ పితూరీ జరిగింది. నా జన్మభూమిలో నాగ్ రెండు గజాల స్థలం దొరకలేదు అని బాధ పడ – అని శ్రీ దాశరథి చెప్పారు. బర్మామాండలే జై పెట్టింది లాలాజీయా? తిలక్‌నా? స్వాతంత్ర్యమే నా జన్మహక్కు అన్నందుకు ఇ వారు చాలా బాధపెట్టారు – అన్నారు దాశ

గాంధీజీకి ముందే 1895 లో చిలకమ పన్నుల సహాయ నిరాకరణ మీద పద్యాల అన్నారు వీరభద్రరావుగారు. గాంధీజీ ఉద్యమ స్వరూపం మారింది గుర చిలకమర్తి –ఉన్నవ ఓబయ్య నవల అయనా – వీళ్ళందరూ ఉద్యమంలో పాల్గొన సైమన్ గోబాక్ అన్నది మన ప్రకాశంగారు. మ ఆంధ్రకేసరి.

అంటరాని వారెవరు కారు మా వెంటరాని వారు అని బుచ్చి సుందరరామశాస్త్రి గారు దేశమును ప్రేమించుమన్నా అన్న గురజాడ రాయప్రోలు – విశ్వనాథ –తుమ్మలవారు – ఈ దాశరథిగారు లాటి వారు జాతీయోద్యమంలో పాల్గొన్నారు అన్నారు పండితులిద్దరూ అయినా ఇంకా చాల లేదు ప్రోగ్రాం బాగుంది

హిందీ వార్తలు

ఆంధ్రుడైన శ్రీ నాగిరెడ్డి గారికి దాదా ఫాల్కే అవార్డు రావటం ముదావహం ఈ బిట్ అయినా తెలుగు వార్తల్లో చూపించాల్సింది శ్రీ నాగిరెడ్డి గారికి అభినందనాలు

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667